వ్యవస్థాపకులు

కీ॥ శే॥ వి. వి. రాఘవయ్యగారికి

స్మృత్యంజలి



(ఆగష్టు 1928—ఫిబ్రవరి 1971)

మిమ్ము మానుంచి నిర్దయగా తీసుకుపోయిన
కాలానికి కరుణే కాదు, కళ్ళెమూ లేదు.
మీరు మమ్ము వీడి అప్పుడే నాలుగేళ్ళయిపోయింది.
అయినా
మీ క్రమశిక్షణా, కార్యదీక్షా, సహృదయతా,
మాకు ఆదర్శాలుగా నిలబడి మమ్ము నడిపిస్తూనే ఉన్నవి.

స్టాఫ్ మెంబర్లు, 'జ్యోతి'.

ఫిబ్రవరి 1975

సచిత్ర మాసపత్రిక   సంపుటి 13;   సంచిక. 1

విషయ సూచిక

ధృవ చిత్రవారి 'చిన్ననాటి కలలు' చిత్రంలో కృష్ణంరాజు, జయంతి.

సంస్థాపకులు: కీ. శే. వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్: శ్రీమతి వి. లీలావతి రాఘవయ్య

జ్యోతి, 40/1 మూసాపెయిట్ స్ట్రీట్, టి. నగర్, మద్రాసు-600017.

విడి ప్రతి: రు 2-00; సంవత్సర చందా (ప్రత్యేక సంచికతో) రు. 28/-

ఉత్తరాలు

"ప్రేమాయణం" నవల మొదటి భాగం చదివాక నవ్వాపుకోలేక పోయాము.

—పోమాల పరమేశ్వర్ బి. కాం.
(షాద్‌నగర్)

కథల్లో "సిలితెర" కథ చాలా బాగుంది. చిన్నప్పటినుంచి పెంచి పెద్దచేసి, విద్యా బుద్ధులు చెప్పించి, ఓ ఉద్యోగాన్ని ఇప్పించి, సంఘంలో తనను ఓ పౌరుడిగా నిలబెట్టిన తండ్రిని, తనకోసం ఎలాంటి ఆస్తి సంపాదించి పెట్టలేదని అసహ్యించుకొనే భాస్కరంలాంటి వారికి చక్కని కనువిప్పు ఈ కథ

జ్యోతి నవలాను బంధంలో పోలా ప్రగడ సత్యనారాయణ మూర్తిగారి

జ్యోతి సప్లిమెంటు - 5

ఫిబ్రవరి, '75 సంచికలో

చదవండి!

'చదరంగంలో మనుష్యులు'

(నవల)

—రామాచంద్రమౌళి.

"నేనొక మంచి వెధవను" శీర్షిక ఎంతో ప్రయోజనాత్మకంగా ఉంది

"కబుర్లు" శీర్షికలో చలసాని ప్రసాదరావుగారు చెప్పిన కథ నేటి వాస్తవిక పరిస్థితులకు దర్పణం పట్టింది.

—"మంజుప్రియ" మరియు మిత్రులు (మహబూబ్‌నగర్)

జనవరి "జ్యోతి" లో ముద్దంశెట్టి హనుమంతరావుగారి కథ "నీలితెర", ఎమ్మెస్ బాబూరావ్‌గారి "ముద్దబంతి నవ్వింది" కథలు నన్నెంతో ఆకర్షించాయి

సినిమా శీర్షికలో చిత్రాల బొమ్మల క్రింద చిత్రం పేరు మాత్రమే వ్రాశారు తారల పేరు కూడ వ్రాస్తే బాగుంటుంది

-కాసోజు ప్రభాకరరావు, హైదరాబాద్-27

జనవరినెల జ్యోతిలో 'నీలితెర', 'రాగ వసంతం' కథలు బాగున్నాయి. రాగవసంతం కథలో వేదవతి వంటి స్త్రీలకీ కథ కనువిప్పు ఇటువంటి కథలు ముమ్ముందు కూడా ప్రచురిస్తారని ఆశిస్తున్నాను.

—వై. లక్ష్మి. (విజయవాడ)

డి కామేశ్వరిగారి "చీకటిపొద్దున వెలుగురేఖ" సీరియల్ ఊహించని కొత్త కొత్త మలుపులతోమా మనసులను ఆనందపరుస్తూ ముందుముందు ఏమి జరుగుతుందో అన్నటువంటి ఉత్కంఠనూ మాలో కలుగ జేస్తున్నది.

—సిరికొండ వెంకటేశం, కరీంనగర్.

జ్యోతి సంపాదకులకు, ఈనెల జ్యోతి రకరకాల శీర్షికలతో ఆనందదాయకంగా వుంది "విజ్ఞానవీధుల్లో" అనే శీర్షిక క్రింద ఆలపాటిగారు పాఠకులకు విజ్ఞానాన్ని అందజేసారు "ముద్దబంతి నవ్వింది" కథను చదువుచున్నప్పుడు మేము నవ్వలేక చచ్చాము

—కేశవ్.సుదర్శన్ జనార్ధన్ జబల్‌పూర్ ఎం. పి.

జనవరి 'జ్యోతి' శోభన్, శారద. ముఖచిత్రంతో ముగ్ధ మనోహరంగా మమ్ములను ఆకర్షించింది. జనవరి నెల కథలన్నీ బాగున్నవి 'ముద్దబంతి నవ్వింది' కథ చాల చక్కగ ఉంది

—యస్ మాధురి, ఎ. రాజయ్య సుల్తానాబాదు.

★

ప్రయోజనాత్మకమైన మంచి శీర్షిక!



నేనొక మంచి వెధవను!

ప్రొద్దున లేవగానే పరిగెత్తాను పంచదారకోసం సంచి అందుకొని అక్కడ చాలమందేం లేరు గాని అల్లరి మాత్రం తక్కువలేదు షాపతను కొలుస్తూ ఒక్కొక్కరికే పోస్తున్నాడు పంచదారని. అందరికి అరకిలో లేక కిలో అంతే. అంతకంటే ఎక్కువ ఇవ్వనంటున్నాడు కార్బారి.

''అయ్యా ఈ అరకిలో నెలకు ఏ మూలకు సరిపోద్ది. ఇంకో సగం పొయ్యయ్యా''

ఏయ్! ఇంతే. ఇంతకంటే ఎక్కువ ఇవ్వరు. అందరికి రావద్దూ'' అని దులిపేస్తున్నారు కుర్చీమీది సర్పంచ్‌గారు అడుగుతున్న వాళ్ళని.

''అయ్యో బత్తాలకు బత్తాలే కదయ్యా అచ్చేవి ఏం జేత్తారు ఆటిని'' అంది ఆరా తీస్తూ ఓ అమాయకి.

''నీ నెత్తిన రుద్దుతారు ముండా నోరు మూసుకొని పో ఇచ్చింది పట్టుకొని'' వ్యాపారి దాని నోరు మూయించి అరకిలో పోయించాడు.

నాకు చిర్రెత్తుకొచ్చింది. ఊరంతా కొద్దే తొంభై యిల్లు. దీని సంకటంగా మరో రెండు ఊళ్ళను ఈ పంచాయితీ కిందే ఉంచారు అయినా ఆ ఇచ్చేవారు మూడు బస్తాలను పంపిస్తారు. ఆ మూడు బస్తాలుకు బదులు ఏ రెండో ఒకటో చేరుతాయి అందులో వీళ్ళు తమాయించగా మిగిలేది ఏపాటి పోనీ ఆపాటిదైనా సక్రమంగా పంచుతారా అంటే అదీ లేదు.

నే కాస్త చదువుకొన్నాననో లేక మరే కారణం చేతనో తెలీదు గాని నా సంచిలో కిలో నింపారు

''నాకు రెండుకిలోలు పోయండి సరిపోదు ఇంట్లో'' అన్నాను.

''ఎట్లా అందరికి రావద్దా. ఇంకా నీకు కిలో పోశాను అందరికి అరకిలోనే గదా'' అని విశదీకరించారు తను నాకు చేస్తున్న న్యాయాన్ని, లాభసాటిగా.

''మరి నాకు కిలో వాళ్ళకు మాత్రం అరకిలో ఎందుకు నాతోపాటే వాళ్ళకు కిలో కొలవండి, ఇదేం మీ సొత్తా మీ ఇష్టానికి గవర్నమెంట్‌ది తెలిసిందా'' ఇలా అందామనుకొని ఆగిపొయ్యాను. కారణం నేను ఇలా అంటే ఆ కాస్త

అరకిలో లాక్కుంటే? ఇంతలో పట్వారి గారికి స్వయాన ఊరి సుంకరి వచ్చాడు.

''దొరగారికి శక్కరియ్య మన్నారు'' అన్నాడు వస్తూనే.

''ఏయ్ శావుకారి దొరగారికి శక్కరి కొలూ.''

''ఎంత''

''పన్నెండు కిలోలు.''

అంతే! చెవులు మూసికొన్నాను వింటూనే నేను తిరగబడొచ్చు కాని మిగతా అరకిలో తోనే బాధ. లాక్కుంటే —అసలికివ్వకపోతే — ఆ(నా కెందు కొచ్చిన గొడవ నాకైతే ఓ అరకిలో ఎక్కువొచ్చిందీ అని బయటకొచ్చాను

—శాయి చందన్, కరీంనగర్.

ఈ పత్రిక చదివి ఇది కేవలం మగవారికే (స్త్రీలకు ప్రత్యేక శీర్షికలున్నట్లు) అనుకు న్నాను. కానీ కొంచెం ఆలోచించిచూస్తే ఈ నవభారతంలో మంచివెధవో మరో వెధవో కానిదెవరు?అనిపిచింది (మం వె. లు కానివారు మన్నించండి) ఎందుకంటే యింతవరకు వచ్చిన 'ఆర్టికల్స్'లో ఏదో ఒక అవినీతి పనిని చూచికానీ, తాను దానివలన నష్టాన్ని పొందికానీ, మరొకరు నష్టాన్ని పొందుతుంటే చూచికానీ, దాన్ని వారించలేనివారు, వెల్లడి చేయలేనివారు ఉన్నారు మరి అదే విధంగా ఒకర్ని మోస గించడంకానీ, ఒకరిచేత మోసపోవడం కానీ, ప్రతివారికీ ఎప్పుడో ఒకప్పుడు అనుభవమే.

'పెద్దచేప చిన్నచేపను మ్రింగినట్లుగా' ఎవరికి లోకువగా ఉన్నవారిని, వారు మోసగించో బెదిరించో, అదరగొట్టో, జీవితం గడుపుకోవడం మనం చాలాచోట్ల చూస్తుంటాం.

దక్షిణాయణంలో ఉద్యోగాలు కొనుక్కొని (తప్పని తెలిసికూడా) మరో రెండేళ్లలో దక్షిణాయనాన్ని రెండింతలుగా (బల్లకింద చేతులు) పొందే మం. వె లు కొంతమంది.

ఒక్కొక్క మాటు దక్షిణాయణాన్ని సమర్పించికూడా ఉద్యోగం రాకపోతే అది పుచ్చుకున్నవాణ్ని లోలోపల శాపనార్థాలు పెడతూ బయటికిచెప్పుకోలేని మం.వె లు. కొంతమంది.

రేషన్ షాపువాడికి పైసలెక్కువిచ్చి మంచి బియ్యం, గోధుమలు, చాటుగా చేజిక్కించుకునే,మరికొందరు మం వె.లు.

షాపులోవచ్చినరేషన్ను 10 రోజుల్లోనే 'స్టాకులేదు'అంటూ బోర్డుతగిలించి బ్లాకుగా అమ్మే మం వె. లు. మరికొందరయితే-

కాగితంధర పెరిగిందంటూ పుస్తకాల ధరలు పెంచేసి, ఆ పుస్తకాల్లోకూడా సగం పేజీలు ఎడ్వర్టయిజుమెంట్సుకే అంకితం చేసినవారు మహానుభావులుకారా? అయినా ఆ పుస్తకాలను ఆ ఎక్కువ ధరలకే కొని, చదివి (ఎడ్వర్టయిజ్మెంట్లను కూడా) తరించేనాలాంటివారు మం. వె. లు కారా?

—శ్రీమతి వై. సుశీలాదేవి, పూనా-2.

హైదరాబాదులో హాలీవుడ్

ఈనాటి యాంత్రిక జీవితంలో
మరవలె మనిషి మారిపోకుండా కాపాడేవి - కళలు
అందరికీ చవగ్గా అందుబాటులోవున్న కళ - సినిమా
అందుకే
తెలుగు సినిమా పరిశ్రమను
తెలుగుగడ్డ మీదనే అభివృద్ధి పరచాలని ప్రభుత్వ ప్రయత్నం
రాష్ట్ర రాజధానీ నగరంలో ఒక చిత్రపురిని రూపొందిస్తోంది
ఏటేటా వచ్చే ఉత్తమ తెలుగు చిత్రాలకు బహుమతులు ఇస్తోంది
రాష్ట్రంలో తీసే చలన చిత్రాలకు లక్ష రూపాయల సబ్సిడీ అందజేస్తోంది
ఒక చలన చిత్ర అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేస్తోంది

సమాచార, పౌర సంబంధశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు.

'బలిపీఠం' నిర్మాత సునీల్ చౌదరితో ఇంటర్వ్యూ-

నవలలు చిత్రాలుగా నిర్మించడం తెలుగు చలన చిత్ర పరిశ్రమలో నూతనంగా జరుగుతున్నది కాదు. కాని రంగనాయకమ్మ నవల 'బలిపీఠం' చిత్ర నిర్మాణం పొందడంలో మాత్రం ఓ ప్రత్యేకత వున్నది. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న యువ నిర్మాత సునీల్ చౌదరి దాదాపు ఆరేడేళ్ళ క్రితం ఈ నవల చదివినప్పుడే యీ నవలను చిత్రంగా నిర్మించబడగా చూడాలని కోరికపడ్డారు. (అప్పటి కాయన సినీ పరిశ్రమలో ప్రవేశించలేదు). తర్వాత డైరక్టరుగా తర్ఫీదుపొందే అభిలాషతో చలన చిత్రరంగ ప్రవేశం చేశారు సునీల్ చౌదరి. సుఖదుఃఖాలు చిత్రానికి సహాయ దర్శకత్వం నెరపిన తర్వాత చిత్ర నిర్మాణంలో ప్రవేశించి కొంత అనుభవం గడించాక స్వంతంగా మేనకోడలు చిత్రం నిర్మించారు. ఇంతకాలమూ బలిపీఠం నవలపై యీయనకుగల మక్కువ తగ్గలేదు. తానే యీ చిత్ర నిర్మాణానికి పూనుకొనక ముందు తనకు బాగా మిత్రులైన ఒకరిద్దరు నిర్మాతలకు యీ నవలను సూచించడమూ, ఆ నిర్మాతలు అంత ఉత్సాహం చూపక పోవడమూ జరిగిందట కూడా! చివరికి తానే ఆ నవలను రంగుల్లో చలన చిత్రంగా రూపొందిస్తున్నారిప్పుడు. ఆయనతో ఇటీవల మీ విలేఖరి జరిపిన ఇంటర్వ్యూ విశేషాలు

''బలిపీఠం నవల మిమ్మల్నెందుకు అమితంగా ఆకట్టుకొంది?''

''ఛాందసభావాల సంకెళ్ళను తెంపుతూ 'కులాంతర వివాహం' ప్రధానంగా వుండటం. అంతేకాదు ఆ వివాహం తర్వాత 'ఆఫ్టర్ ఎఫెక్ట్స్'—సంసారంలో తల ఎత్తే సమస్యలు అత్యంత వాస్తవికంగా (కేవలం నవలలో 'డ్రామా' తెప్పించేలా గాక) మలచబడటం''

''నవలలో మార్పులు?''

''చలన చిత్రంగా రూపొందేందుకు ఏ నవలలోనయినా కొన్ని మార్పులు తప్పవు. సాంకేతికంగా చిత్రీకరణ సాధ్యం కాని కొన్ని అంశాలు, సెన్సారు నిబంధనల ననుసరించి చిత్రనిర్మాణం చేయవలసి రావడం (ప్రియుడు ప్రేయసిని గాఢంగా ముద్దుపెట్టుకొన్నాడన్నది నవలలో రాయొచ్చు తెరమీద చూపగూడదు మరి!) మొదలైన కారణాలవల్ల. అయితే నవల



శ్రీ సునీల్ చౌదరి

'స్పిరిట్' దెబ్బతినకుండా సాధ్యమయినంత తక్కువమార్పులతోనే నిర్మించే ప్రయత్నం చేస్తున్నాము.''

''లక్షలు పెట్టుబడి పెట్టిన నిర్మాత, 'క్రియేటివ్ టాలెంట్'తో వున్న దర్శకుడు

వీరి మధ్య చిత్రీకరణ విషయంలో ఏదైనా విభేదం పొడ సూపినప్పుడు 'న్యాయంగా' ఎవరిమాట వెల్లాలంటారు ''

''అప్పటి పరిస్థితినిబట్టి వుంటుంది. 'బలిపీఠం' నిర్మాణం విషయంగా నాకా విధమైన ఇబ్బంది లేవీలేవు నాకూ, దర్శకుడుకీ (దాసరి నారాయణరావు) మధ్య ఎటువంటి 'ఫ్రిక్షనూ' రాలేదు

''నవలలు చిత్రాలుగా రూపొందించటం పై మీ అభిప్రాయం?''

''ఆరోగ్యకరమైనదే యీ ఆలోచన. అయితే ఈ ఆలోచన సాహిత్యరంగంపై చాలా దారుణమైన ప్రభావం తెస్తోందని నా అనుమానం ఇప్పుడు నవలలు సాహిత్యపరంగాగాక 'సినిమా సాహిత్యం' గావస్తున్నాయి. అంతేగాక నా అనుమానం ముందు ముందు నవలా చిత్రాలు తగ్గుతాయని. సినిమాల కోసంగా రాసిన నవలలు ఒకే మూసలో పోసినట్లుండటమేగాక, నవలా రచయితలకూ, నిర్మాతలకూ 'రీగల్'గా పేచీలొచ్చే అవకాశాలున్న దృష్ట్యా నేనలా అనుకొంటున్నాను''

''సినిమాలలో పాటలు?'

''కొన్ని సినిమాకోసం అవసరం.కొన్ని వ్యాపారంకోసం తప్పనివి. పాటలుండాలి మరి. సమాస భూయిష్టమయి, దాదాపు ఓ పేరాపాటు నడిచే ఒక వాక్యంలోవుండే కామాలు, సెమీకోలన్‌లూ చేసేపని పాటలు చేస్తాయనుకుంటాను ''

''డైరెక్షన్‌లో మీకు అనుభవముంది. మరి మీ తర్వాత చిత్రాలకు దర్శకత్వం చేస్తారా?''

'చెయ్యను. 'నిర్మాత' పని కేవలం డబ్బు పెట్టడమే అనుకోను నిర్మాతగా వుండటమే ఒక'ఫుల్ ఫ్లెడ్జెడ్ జాబ్'.నిర్మాతగా వుంటూ దర్శకత్వం చెయ్యడం అనే ఆలోచనే లేదు.'

'దాదాపు డెబ్బై ఎనభై తెలుగుచిత్రాలు నిర్మితమవుతున్నాయి ఏటా? అధికభాగం వ్యాపారచిత్రాలే. తక్కువఖర్చుతో కళాత్మకంగా కొన్ని ఇతరభాషల్లో వచ్చే చిత్రాల్లా కనీసం నాలుగైదు చిత్రాలన్నా నిర్మితమవడం లేదు మనకు. యువకులు మీరు. అటువంటి చిత్రాన్నైదైనా నిర్మించే ఉద్దేశ్యం ఉందా?'

సునీల్ చౌదరి ఆలోచనలో పడ్డారు. ఓ నిమిషం తర్వాత సమాధానమిచ్చారు

'ఆశయాలుండటం వేరు. అవి ఆచరణలోకి రావడం వేరు నేను చిత్రరంగంలోకి కేవలం వ్యాపారదృష్టితో రాలేదు. అయితే ఇక్కడి పరిస్థితుల్ని చవిచూచాక ముందు 'ఆత్మరక్షణ' చూసుకొంటే గాని ఏపనైనా సాహసంతో చెయ్యలేమని తెలుసుకొన్నాను మీరు చెప్పిన చిత్రం లాంటిది ప్రొడ్యూస్ చెయ్యాలనే వుంది. కానిఎప్పటికి చేస్తానో అనేది తెలియదు. ఆ'ఎక్స్‌పెరిమెంట్స్' చేయగలిగిన 'స్థోమత' వచ్చిననాడు తప్పక చేస్తాను.

'బలిపీఠం అయినంతవరకూ ఎలా వచ్చిందనుకుంటున్నారు మీరు.'

'చాలా తృప్తికరంగా వచ్చింది.'

'ప్రేక్షకులకు బలిపీఠాన్నెప్పట్నుంచి చూపిస్తారు?'

'ఫిబ్రవరినెలచివరగానీ మార్చి మొదట్లో గానీ విడుదల చేయాలనుకుంటున్నాం.'

'చివరిగా మాగురించి, ఫిల్మ్‌జర్నలిజమ్ ఎలా ఉండాలని నిర్మాతగా మీ ఉద్దేశ్యం.'

'నిర్మాతగా నా ఉద్దేశ్యం ఫిలిమ్ జర్నలిజం నిర్మాతకు సహకరించేదిగా ఉండాలనే.' —వేమూరి సత్యనారాయణ

కుశల ప్రశ్న

నిన్నరాత్రి నాకో వుత్తరం వచ్చింది,
'నువ్విక్కడికి ఎప్పుడొస్తావంటూ.'
జవాబు ఏమి వ్రాయాలని ఆలోచిస్తున్నాను
నాకు నేనే గుమాస్తానీ, నేనే ఆఫీసర్నీ.
అంచేత యీ జవాబు నేనే వ్రాయాలి
పోస్టులో వేయక గుండెలో దాచుకోవాలి
అది మంచుగా మారి వణికిస్తే ఓర్చుకోవాలి.
పెద్ద మంటగా లేచి కాలిస్తే తట్టుకోవాలి.

వ్రాయడం కాస్త ఆలస్యంగానీ జవాబు తెలుసు.
''వస్తాను, మీరు నన్నొదిలినా నే వస్తాను.
మనసువిప్పి మాటాడక ఎగపినా వస్తాను.
కానీ త్వరగా వద్దామంటే కుదరడం లేదు.
ఎన్నో పనులు. ఇనుపగొలుసుల బంధాలు.
ప్రయాణానికి తీరుగా సర్దుకుందామంటే,
చిందర వందరగా కాలికి తగిలే సామాన్లు.
అబ్బా, ఇవన్నీ పాతపనికిరాని చెత్తేనని
ఒక్కటొక్కటే విసరి పారేస్తోంటే.
జంట కలువలు రెండు కంటి కగుపించాయి ''

గాలి వీచినా, వాన కురిసినా గజగజలాడే గువ్వల్లా,
కన్నీటి మంచులో తడిసి ముడుచుకొన్న నవ్వుల్లా,
సంసారం కాసారం జడిలో నలిగిన పసిమొగ్గలు:

'ఇవి ముద్దుగా, ఏపుగా ఎదిగేదెప్పుడో?
చంద్రుని కిరణం సోకేదెప్పుడో?
తెల్ల కలువలై విరిసేదెన్నడు?
అందం, హొయలు, విసురు, చెణుకు,
లజ్జ, మురిపెం, వూహా కలిగిన కళాప్రసూనాలై,
నడిచే మెరుపులుగా, కురిసే తేనియ చినుకులుగా
కంటికి యింపౌ వెలుగులుగా తేలేదెప్పుడు?'


అని నిట్టూరుస్తూ, పయనం ఎల్లాగ అనుకున్నాను.

జ్యోతి

'నీకిప్పుడు ఎల్లావుందన్న'ది రెండో ప్రశ్న.
కొనగోటితో కంటి బిందువు విదిపాను,
మరోటి క్రమ్ముతున్నా జవాబు సిద్ధం, చెబుతాను
"మీరిక్కడ లేరు-మీరు లేనట్లుగానే వుంది.
దేముడు లేని గుడి, చంద్రుడు లేని ఆకాశం
అంటూ చెబుదామంటే, ప్చ్! అవి అరిగిన
పాత మాటలు, రంగువెలిసిన చిత్రాలు!
సరిక్రొత్త ఉపమానం మనసులోకొచ్చింది
మీరులేని యీ లోకం
బొట్టులేని రాణి ముఖంలా వుంది."

—జానకీరాణి.

కార్టూనొకటీ, కాస్ట్యూమొకటీ!





'బాబు' చిత్రంలో లక్ష్మి, శోభన్‌బాబు.

సరాగమాల పోటీ 26

రూ. 1890-00 బహుమతులు

నిబంధనలు తు. చ. తప్పక వ్రాయాలి

శ్రీ లక్ష్మి ప్రొడక్షన్స్ — **దేవుడు చేసిన పెళ్లి**

రెండు నగదు బహుమతులు రూ 102-00లు, ఇరవైరెండు తదుపరి బహుమతులు.

సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్ — **పరివర్తన**

ఒక నగదు బహుమతి రూ. 102-00 లు, పదునొకండు తదుపరి బహుమతులు.

అందరూ అతి స్వల్ప వ్యయ ప్రయాసలతో పాల్గొనదగిన అతి సులభమయిన నిబంధనలు.

1. పోస్టు కార్డుపై మీకు ఆ సినిమాలో నచ్చిన పాట ఒకటి, నచ్చని పాట ఒకటి వ్రాసి, వాటి ప్రక్కనే దానికి కారణం (రచన, వరస, వాద్యగోష్టి, పాడటం, సన్నివేశం, చిత్రీకరణ, నృత్యదర్శకత్వం. సెట్ లేక ఔట్‌డోర్—ఇవే, వీటిలో ఒకచే వ్రాయాలి)
2. దాని క్రిందుగా ఆ సినిమా గురించి ఒకే ఒకవాక్యం స్లోగన్ లాంటిది వ్రాయాలి'
3. అడ్రసు వ్రాసే చోట దిగువ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయటమేగాక దానిపైన ఫలానా సినిమా పోటీ అని వ్రాయాలి. దానికి యెడమ ప్రక్క ఖాళీ జాగాలో పిన్‌కోడ్ నెంబరుతో సహా మీ పూర్తి అడ్రసు, ఇంతకు ముందు గెలుపొందిన పోటీల వివరాలు వ్రాయాలి
4. ఒక కార్డులో ఒక సినిమా గురించే వ్రాయాలి.

ముగింపు తేదీ మార్చి పదిహేను. ఆ నెల 25 వ తేదీకంతా బహుమతులు (రూ. 48-00 విలువ చేయు రికార్డులు, పుస్తకాలు) రిజిస్టర్ పోస్టుద్వారా. నగదు మనియార్డరు ద్వారా విజేతల కందగలవు ఏప్రిల్ 1975 సంచికలో విజేతల జాబితా చూడనగును.

V. A. K. Ranga Rao
'Ram Mahal'
Pycrofts Gardens
Madras-600 006.

సీరియల్



నా గాయంనించి రక్తం ప్రవాహంలా కారుతూంది ఎడంచెయ్యి నొక్కి పట్టి నెమ్మదిగా లేచాను. అమ్మ వచ్చి నన్ను పట్టుకుంది. 'అయ్యయ్యో. ఎంత రక్తమో అమ్మో. ఎలా కోసుకుపోయిందో. ఎంతపని చేశావయ్యా'' –అమ్మ గోల పెడ్తూ అంది. తలమీదనుంచి నుదుటి వరకు సీసా లోతుగా దిగింది మోపయిన గాయమేనని అర్థమైంది నాకు. నాకు కలిగిన శరీర బాధకంటె ఆయన ప్రవర్తన. ఆయనమాటలు, బావ ఆయన కొట్టుకోడం. మా చదువులు, సంస్కారాలు అన్నీ మరిచి మేము అలగా జాతివాళ్ళకంటె కనాకిష్టంగా. పనివాళ్ళ ముందు ఎంత దిగజారి ప్రవర్తించామో. రేపొద్దున మా పరువు నడివీధి కెలా ఎక్కుతుందో తలుచుకుంటే శరీర బాధకంటె మనసు అవమానంతో దహించుకుపోయింది. నాయర్ గబగబ మెడిసన్ చెస్ట్ తెచ్చాడు.

ఆయన అలా అందరిని ఒక్కక్షణం చేష్టలు దక్కినవారిలాగ చూస్తూ నిల్చుని తరువాత తల ఎగరేసి, విసురుగా కదిలి

· జరిగిన కథ

డాక్టర్ కల్యాణి దగ్గర హౌస్ కీపర్ సుజాత కల్యాణి దగ్గర అసిస్టెంటుగా చేరిన రామకృష్ణ, సుజాతలు ప్రేమించుకున్నారు వారి పెళ్లి కళ్యాణే జరిపించింది. కళ్యాణి భర్త డాక్టర్ రంగారావు తాగుబోతు భార్యను చాలా హీనంగా చూస్తుంటాడు బావ ఆనంద్ వచ్చి తన దగ్గర వున్నంతకాలం ఉత్సాహంగా ఉండేది కల్యాణి. ఎంతో మంచిదనుకున్న కల్యాణి భర్తను మోసంచేస్తూ బావతో ప్రేమకలాపాలు సాగించడం వింతగా అనిపించింది సుజాతకు సుజాత అనుమాన నివృత్తిచేస్తూ తనకథ చెప్పసాగింది కల్యాణి

కల్యాణి మామయ్య కొడుకు ఆనంద్ బీదవాడు కల్యాణి ఇంట్లోనే ఉండే వాడు యౌవనంలో ప్రవేశించిన కల్యాణి ఆనంద్‌లు ప్రేమించుకొన్నారు కల్యాణి తండ్రి వారి పెళ్ళికి వప్పుకోలేరు కల్యాణి ఎదురు తిరిగింది ఆనంద్ ఇంట్లోంచి వెళ్ళ గొట్టబడ్డాడు కళ్యాణిని బలవంతాన పెళ్లికి వప్పించారు కల్యాణిని చూడటానికి ఆనంద్ చాలా కాలానికి రావడంతో ఆనందం, బాధపట్టలేక అతన్ని కౌగలించుకొని ఊరటచెందింది కల్యాణి అదిచూచిన ఆమెభర్త రంగారావు వీరిదరినీ అనుమానించి, ఆనంద్‌ను అవమానించి పంపాడు. యుద్ధంలో గాయపడ్డ ఆనంద్‌ను కల్యాణి ఇంటికి తీసుకురావడంతో భార్యాభర్తల మధ్య కలత లెక్కువయ్యాయి

చేయండి, కానీ పసిపిల్లల్ని మాత్రం వద లండి. పాలుత్రాగే పసిపిల్లలని నా నించి విడదీయకండి '' అంటూ ప్రాధేయపూర్వ కంగా అంటూ ఆమె చేతిలోంచి రేఖని అందుకోవాలని ప్రయత్నించాను. ఆ రాక్షసి జలగలా రేఖని పట్టుకుంది. ఆయన క్రూరంగా చూసి ''వదులు ముందు, నీ పిల్లలు. నీకు పిల్లలు, సంసారం కూడా కావాలా? వీళ్ళు నా పిల్లలు! నా కంఠంలో ప్రాణంవుండగా వీళ్ళని నీకు దక్కనీయను. నా దారికి అడ్డంరాకుండా మర్యాదగా వదులు ఇది నీ యిల్లు నీ యింట్లో నీ ప్రియుడితో హాయిగావుండు యింక! లే, ముందు అడ్డం లే!'' కఠినంగా అన్నారు.

''లేవను, నా కంఠంలో ప్రాణం వుండగా నా పిల్లలని మీరు ఎలా తీసికెళ తారో చూస్తాను. ఆఖరికి యింత నీచానికి దిగజారారా? పాలుతాగే పసిపిల్లల్ని తల్లి నించివిడదీయడానికి సిద్ధపడ్డారా!నా పిల్లలని దూరంచేసి మీ కసి దీర్చుకోవాలనుకుంటు న్నారా. యీయండి. మర్యాదగా వాళ్ళని వద లండి లేకపోతే పోలీసులని పిలుస్తాను.''

''పిలు. పిలు. నా పిల్లలని నేను తీసి కెళ్లే హక్కుని ఏ పోలీసులు కాదంటారో నేనూ చూస్తాను. నీ బెదిరింపులు నాదగ్గిర కావు!తండ్రిగా నా హక్కులు నాకు తెలుసు. నీవు కాదు నీ బాబువచ్చినా యీ పిల్లలమీద హక్కు నాకు లేదని ఎవరూ అనలేరు.'' గర్వంగా, అంటూ కసిగా నవ్వారు.

''అమ్మా బావా'' నిస్సహాయంగా భోరు మన్నాను. అమ్మ. బావ తెల్లపోతూ చూస్తూ నిల్చుని వున్నారు. అమ్మ గబగబ ముందుకి

వెళ్ళు! కోర్టుకెక్కు!" అంటూ విషపునవ్వు నవ్వి వెళ్లిపోసాగారు. నేను నోటంట మాటరాక అలాగే క్రింద కూలబడ్డాను. నా పిల్లలని నా పసిపిల్లలని అతి నిర్దయగా, నా కళ్లముందు వించే తీసికెళ్లి పోతుంటే, తొమ్మిదినెలలు కని మోసినతల్లిని ఆ పిల్లలు ఏడుస్తూ గిలగిలలాడుతూంటే, బలవంతంగా తిసికెడుతూంటే చూడలేక అక్కడే అలాగే తెలివితప్పి పడిపోయాను. ఆయన కొట్టిన బలమైన దెబ్బకి శరీరం తట్టుకోగలిగింది కాని యీ దెబ్బని తట్టుకునే శక్తి మనసుకి లేక మనసు చైతన్యం తప్పింది

నేను మళ్లీ కళ్లు విప్పేసరికి ఏముంది? పిల్లలులేని యిల్లు.

నా మనసులాగే శూన్యంగా కనిపించింది. తెలివి వస్తూనే—పిల్లల కోసం చుట్టూ వెదకాను ఆరాటంగా 'అమ్మా పిల్లలు..పిల్లలేరి తీసుకెళ్లి పోయారా?' అంటూ భోరుమన్నాను. అమ్మ ఏడుస్తూ "ఎంత బ్రతిమిలాడినా, ఎంత అడ్డుకున్నా తీసికెళ్లిపోయాడే బలవంతంగా" అంది బావ నా చెయ్యి నిమురుతూ కళ్ల నీళ్ళు వింపుకున్నాడు. 'ఎక్కడ కెడుతున్నాడో, ఏమిటోనని చూడమని నాయరుని సైకిలు మీద వెంటనే పంపాను, టాక్సీ ఎక్కారట. సైకిలులో ఎంతకని వెళ్లగలడు. కాస్త దూరం వెళ్లాక టాక్సీ అందకుండా పోయిందట' అమ్మ కళ్లు తుడుచుకుంటూ అంది.

ఆ తర్వాత నాలుగు రోజులు రాత్రింబగళ్లు—నా దుఃఖం, నా బాధ ఏమని చెప్ప గలను? కన్నతల్లి, పిల్లలని దూరం చేసుకుని పడే ఆరాటాన్ని ఆవేదనని మాటల్లో ఎలా చెప్పగలను? పిల్లలు-జ్ఞానం వచ్చిన పిల్లలన్నా కాదు. పాలుతాగే పసిపిల్లలు. అశుభము శుభమూ తెలియని పసివాళ్లు. అమ్మకోసం ఎలా ఏడుస్తారో, ఎలా ఆరాటంగా తల్లికోసం వెతుక్కుంటారో. తల్లి కనపడకపోతే ఎలా దైన్యంగా బిక్కుబిక్కుమని ఏడుస్తారో, ఆకలికి ఏడుస్తూంటే ఆయన పట్టించుకోకపోతే, క్రొత్తవాళ్లు పాలుపాడితే త్రాగకుండా ఏడుస్తున్న పసిపిల్ల రేఖ, అమ్మ లేక అమ్మమ్మ చేతిలో తప్ప భోజనం తినని రవి అన్నం తినకుండా మారాము చేస్తూ ఆకలికిఎలా ఏడుస్తున్నాడో. పిల్లల ఏడుపు మాన్పించలేక ఆయన విసుక్కుంటూ కసురుతూంటే బిక్క మొహాలతో ఏడిచే పిల్లలు. తండ్రి దగ్గర అసలు చేరికలేని ఆ పిల్లలు క్రొత్త చోటులో, క్రొత్త మొహాలమధ్య అమ్మ కనపడక ఏడిచే ఆ పిల్లల మొహాలు తలుచుకుంటే గుండెలు బ్రద్దలయ్యేవి. కళ్ల ముందు ఆ దృశ్యాలు కదలాడుతూంటే భరించలేక పిచ్చిగా వెక్కి వెక్కి ఏడ్చేదాన్ని. అన్నం పాలు త్రాగని ఆ పిల్లలు గుర్తువచ్చి నోట్లో పచ్చి మంచినీళ్లు పోసుకోలేక పోయేదాన్ని ఒక్కముద్ద అన్నం తినలేక పోయేదాన్ని అనుక్షణం పిల్లల కోసం చిత్రహింస ననుభవిస్తూ రాత్రింబగళ్లు ఏడుస్తూ నాలుగు రోజులు నరకం అనుభవించాను. తిండి తిప్పలు లేకుండా కుమిలి కుమిలి ఏడుస్తున్న నా గర్భశోకాన్ని అమ్మ, బావ ఏం చెప్పి ఉపశమింప చేయగలరు? ఎవరికీ ఏం చెయ్యాలో దిక్కుతోచని స్థితి అది. పిల్లల తండ్రిగా ఆయన హక్కుని కాదనే హక్కు ఎవరికుంది? నే కోర్టుకెక్కినా పిల్లలను సంపాదించుకో

గలనా? కోర్టుకెక్కినా అంత సుళువుగా, అంత తొందరగా యీ సమస్య పరిష్కారం అవుతుందా? కనీసం ఆర్నెల్లు అయినా లేకుండా కోర్టు గొడవ తేలుతుందా? తండ్రి పిల్లలని యీయడానికి యిష్టపడక పోతే కోర్టు ఏం చెయ్యగలదు? నేను సంపాదన పరురాలిని. పిల్లలని పోషించుకోగలను అని అన్నా పిల్లలని యీయడానికి యిష్టపడని తండ్రిని కాదనగలదా కోర్టు ఒకవేళ యిచ్చినా యిద్దరు పిల్లలను చెరొకరూ పొందవచ్చు అని తీర్పు ఇవ్వచ్చు. అసలు కోర్టు గొడవలు తేలేదాక ఏ ఆరునెలలో, ఏడాదో పిల్లలని విడిచి నేను ఎలా బ్రతకగలను? అసలు ఆయన బెదిరించినట్లు కోర్టు వచ్చుకున్నా-మూర్ఖంగా ఆయన పిల్లలని నాకీయనంటే-చంపనైనా చంపుతానని బెదిరించిన ఆయన-పసిపిల్లలని నానించి బలవంతంగా తీసికెళ్ళిన ఆయన, మూర్ఖంగా ఆవేశంలో అంతపని చేస్తే మాట పట్టింపు కోసం, నామీద కక్షతో ఆయన అన్నంత పని చేస్తే నేనేమవుతాను! ఆ ఊహకే వళ్లు జలదరించి వణికిపోయాను

యిలా నన్ను నమిలి మింగే ఆలోచనల్తో, అనుమానాలతో, బాధతో, ఆవేదనతో, దుఃఖంతో నాలుగు రాత్రిం బగళ్లు కన్నీరు మున్నీరుగా యేడ్చాను. నన్ను ఓదార్చలేక, నాకు ధైర్యం చెప్పలేక చెప్పే మార్గంలేక, నిస్సహాయంగా అమ్మ, బావ నాతోపాటు ఏడవడం మినహా ఏం చెయ్యలేకపోయారు. ముగ్గురం ఆలోచిస్తూ, ఏం చెయ్యాలో చర్చించుకుంటూ, ఏం చేస్తే ఏ పరిణామాలను యెదుర్కోవాలో నని అనుమానిస్తూ నాలుగు రోజులు గడిపాం. పోలీసులకి రిపోర్టు యిచ్చినా-తండ్రి తీసి కెళ్లిన పిల్లలని గురించి ఏమని చెప్పం వాళ్ళకి!

అసలు ఆయన యెక్కడున్నారో తెలిస్తే బ్రతిమిలాడో భంగపడో కాళ్లు పట్టుకునో ఆయన్ని ప్రార్థించడానికన్నా వీలుండేది. ఆయన యెక్కడి కెళ్లారో మాకు అంతుబట్టలేదు. ఏ హోటల్లోనూ వుండి వుంటారని ఆ వూర్లోవున్న ప్రతి హోటలుకి ఫోనుచేశాడు బావ ఆయన తన విషయం యెవరికీ చెప్పడానికి వీలు లేదని కట్టడి చేసన్నా వుండాలి లేక, అక్కడెక్కడా వుండక పోయన్నా వుండాలి-ఏ హోటల్లోనూ లేరు. ఎక్కడన్నా ఇల్లు అద్దెకు తీసుకుని వుండి వుండాలి. ఆ మహానగరంలో ఏ యింట్లో వున్నారో ఎక్కడని వెతకడం? ఆ మర్నాడంతా ఆయన కోసం, బావ నేను వెతకని హోటలులేదు ఎక్కడా జాడదొరకలేదు. ఆ మనిషెవర్తో. పోనీ ఆమె పేరన్నా తెలియదు ఆమె యింట్లో వున్నారేమో వెతకడానికి ఆమె యెవరో తెలియదు దిక్కుతోచక. ఆయన జాడకనుక్కునే మార్గం లేక ఆ నాల్గు రోజులు నేననుభవించిన నరకం ఏమని చెప్పను? పిచ్చిదాన్నయి పోయాను తిండిలేదు. నిద్రలేదు ఏడుపు. ఏడుపు అదొక్కటే మిగిలింది నేను చేయగల్గింది.

"కళ్యాణీ, ఆయనెక్కడ వున్నారో తెలిస్తే నేను వెళ్ళి ఆయన కాళ్ళన్నా పట్టుకుని ఎంత అవమానం అన్నా సహించి, ఏ పరిణామానికన్నా సిద్ధపడి, నా ప్రాణా

లయినా యిచ్చి నీపిల్లలని నీ కప్పగిద్దును. నీ యీ దుఃఖం, యీ బాధ నేను చూడ లేను కళ్యాణీ, నా మూలంగా, నా కారణంగా నీవింత చిత్రహింస ననుభవిస్తావని తెలిస్తే నీ జీవితం దరిదాపుల్లోకి కూడా వచ్చేవాడిని కాను, నిన్ను కళ్లారా ఒక్కసారి చూడాలన్న కోర్కెని అదుపులో పెట్టుకోలేక నేను చేసిన చిన్న పొరపాటు నీ జీవితాన్ని యిలా నరకంలో పడేస్తుందని ముందు ఊహించి వుంటే యిలా జరిగేది కాదు'' అంటూ, జరిగిన దానికంతటికీ తనే బాధ్యుడనని, నా బాధ చూడలేక పశ్చాత్తాపంతో, ఆవేదనతో, నాతో సరి సమానంగా కుమిలిపోయాడు పాప. అమ్మ నా కాపురం ఇలా మారినందుకు, నా బ్రతుకు యిలా బండయినందుకు, నా దుఃఖాన్ని చూసి భరించలేక, పిల్లల్ని నా కంటె యెక్కువగా చేరదీసి వాళ్ళ ఆలనా పాలనా స్వయంగా చూసే అమ్మకి పిల్లలు దూరమైన దుఃఖం తక్కువది కాదు!

ఆ యింట్లో స్మశాన నిశబ్దం ఆవరించింది. ముగ్గురం మూలమూలల ఏడుస్తూ కూర్చునేవాళ్లం. ఒకరితో ఒకరం మాట్లాడుకోడానికి కూడా ఏంలేనట్టు అలా నిశబ్దంగా కూర్చునే వాళ్ళం! ముందు కర్తవ్యం ఏమిటో యెవరికి తెలియదు. అతి బలవంతంమీద బావ యేదో ఒక పూట నాచేత యిన్ని పాలో, యింత మజ్జిగ అన్నమో కలిపి స్వయంగా తినిపించేవాడు నా కన్నీళ్ళు తుడుస్తూ ఏదేదో చెప్పి ధైర్యం చెప్పబోయేవాడు. నాతలనిమురుతూ నన్ను ఓదార్చడానికి ప్రయత్నించేవాడు యేం చెప్పినా, ఎన్ని చెప్పినా ఆ దుఃఖం తగ్గేదా, తీరేదా? నే చేసిన చిన్న నేరానికి యింత శిక్ష విధించిన ఆ దేముడినే పిల్లల కోసం ప్రార్థించడం మినహా యేం చెయ్యగలను! పిల్లలు చచ్చిపోతే అదోరకం దుఃఖం! కొన్నాళ్లకి మనసు రాయి చేసుకుంటుంది తల్లి. కాని, బ్రతికివున్న పసిపిల్లలు తన కోసం యేడిచే పిల్లలు యెక్కడో వున్నారని తెలిసి యేంచెయ్యలేక నిస్సహాయంగా యేడిచే ఆ దుఃఖం అనుభవిస్తేగాని తెలియదు!

ఆయన యింట్లోంచి వెళ్ళిన మర్నాడే నాకు అనుమానంతోచి బ్యాంకికి ఫోను చేశాను నే ననుకున్నట్టే మా జాయింట్ ఎకౌంట్ నించి వున్న డబ్బంతా పదిహేను వేలు కేష్‌చేసి తీసుకున్నారు. ఆ డబ్బుతో ఇంకేదన్నా వూరు వెళ్లిపోతే నే నెక్కడ వెతక గలను, యెక్కడని పట్టుకోగలను? ఈ సంగతి తెలిసి మరింత దుఃఖపడ్డాను. ఆయన జాడ తెలియడం కోసం నిరీక్షిస్తూ నాలుగు రాత్రిం బగళ్లు దుర్భరంగా గడిపాను

ఆఖరికి నా యేడుపుకి ఆ దేముడే కరిగి జాలిపడినట్లు ఆయన ఆ చూకీ దొరికింది.

49

ఆరోజు నాయుడు బజారుకి కూరలకి వెళ్లాడు. అక్కడ ఓ మందుల షాపులో మందులు కొనుక్కుని బయటికి వస్తున్న ఆయన కనిపించారట నాయుడు కాస్త తెలివయినవాడే, ఆయన కంటబడకుండా వెంటనే ప్రక్కకి తప్పుకుని ఆయన టాక్సీ ఎక్కాక ఓ ఆటో రిక్షాలో ఆయనని వెంబడించాడట, ఆయన యెక్కడికి వెళ్ళింది

ఆ వీధి, ఆ యింటి నంబరు అవి గుర్తు పెట్టుకుని ఉరుకులు పరుగులతో యింటికి వచ్చి చెప్పాడు. ఆ నాలుగు రోజులుగా నా దుఃఖం చూసి తనా మాత్రం సహాయ పడగలిగినందుకు బ్రహ్మానంద పడుతూ ఆ శుభవార్తని అందించాడు. ఆ క్షణంలో నా ఆనందం ఏమని చెప్పను. మరు నిమిషంలో నాయరుతో అక్కడికి వెళ్లడానికి బయలుదేరాను కారులో. అక్కడికి వెళ్లాక ఆయన పిల్లలని యీయ రేమో నన్న అనుమానం ఆ క్షణాన రాలేదు నాకు ఎలాగైనా సరే, ఏం జరిగినా సరే, నేనేమయినా సరే ఆయన ఏ షరతులు పెట్టినా అన్నింటికి సిద్ధపడి వప్పుకుని పిల్లలని తెచ్చుకోవాలని ఆ నాలుగు రోజులుగా నిర్ణయించు కున్నాను. జన్మంతా ఆయన క్రింద దాసీ దాసిలా అయినా వుండి ఆయన ఏ బాధలు పెట్టినా సహించి పిల్లల కోసం వుండగలనని అనుకుని ఆయన ఏమన్నా పడడానికి సిద్ధమైయ్యే వున్నాను నాలుగు రోజులుగా ఆయన కావాలంటే నా యావదాస్తీ ఇచ్చి, నేను ప్రాణ సమానంగా ప్రేమించిన బావని దూరం చేసికోడానికైనా సిద్ధపడాలనుకున్నాను. ఆయన అంక్షలన్నింటికి తలవొగ్గి పిల్లలని తెచ్చుకుంటానని ఆయన కనిపిస్తే చాలని నాలుగు రోజులుగా నిర్ణయించు కున్నాను.

"ఒక్కర్తివీ వెళ్లద్దు. నేనూ వస్తాను పద" అంది అమ్మ.

"పరవాలేదమ్మా నన్నేం చేస్తారు."

"అది కాదే నన్ను రానీ, అతనేదో అంటాడు, నీకూ ఆవేశం ఎక్కువ. పెద్ద దాన్ని కాస్త నచ్చచెపుతాను" అంది.

"అత్తయ్యను - తీసికెళ్లు కళ్యాణీ ఎందుకన్నా మంచిది. ఇదిగో చూడు కళ్యాణీ, ఆవేశపడకుండా శాంతంగా ఆయనకి కోపం తెప్పించకుండా వ్యవహారం జరిగేట్టు చూడు. ఆయనేమన్నా- ఏం షరతులు పెట్టినా అంగీకరించు. పిల్లలని దూరం చేసుకుని నీవు బ్రతకలేవు ఆ పిల్లల కోసం దేనికన్నా సిద్ధపడాలి నీవు. నా కోసం ఆలోచించకు" అన్నాడు బావ. ఆయనతో రాజీ అంటే బావని శాశ్వతంగా దూరం చేసుకోడమని నాకు తెలుసు. ఆ సంగతి తెలిసిందే కనక బావ అలా అంటూంటే బావవంక దీనంగా, విషాదంగా చూస్తూ తలాడించాను. అప్పుడు నాన్న తృప్తికోసం నన్ను నేను త్యాగం చేసుకుని ఆయనకి అర్పించుకున్నాను. ఇప్పుడు పిల్లలకోసం బావని త్యాగం చేయాలి ఇంక ఈ బ్రతుకులో మిగిలిన చిన్న ఆనందాన్ని-బావని కళ్లతో చూసే చిన్న సంతృప్తిని కూడా పిల్లల కోసం వదులుకుని ఆయనతో రాజీ పడాలి. తప్పదు! నా జీవితం అంతా ఇంకొకరి కోసం అర్పణ చేయడంలోనే సరిపోతూంది. విషాదంగా నవ్వి, "అంతకంటె నేను చెయ్యగల్గింది ఏమీ లేదని యీ నాలుగు రోజులు స్పష్టపరిచాయి బావా!" అన్నాను "బావా, నా నిస్సహాయతని అర్థం చేసుకో. ఏమీ చెయ్యలేని ఆడదాన్ని" అన్నాను గొంతునిండా దుఃఖం పొంగగా.

"నా పిచ్చి కళ్యాణీ, అది వేరే నీవు చెప్పాలా? ఓ తల్లి హృదయం ఎలా వుంటుందో నేనర్థం చేసుకోగలను. నా

కోసం విచారించకు. నీవు కనీసం పిల్లలతో నన్నా కలిసి బ్రతికితే నాకంతకంటె ఆనందం ఏమీ వుండదు. వెళ్ళు" అన్నాడు నా బుజం తట్టి

"అమ్మ, నేను, నాయరు ఆ ఇంటికి వెళ్లేసరికి వీధిలోకే రేఖ యేడుపు వినిపించి నా గుండెలు తరుక్కుపోయి. పరుగున లోపలికి వెళ్లాం. ముందు గది తలుపు తీసేవుంది. అక్కడొక ముసిలిది రేఖకి పాలు పట్టడానికి ప్రయత్నిస్తూంది. రేఖ త్రాగకుండా తోసేస్తూ యేడుస్తూంది. లోపలికి అడుగు పెట్టిన నన్ను చూస్తూనే ఆ పసి దాని మొహంలో కనపడిన వెలుగు, ఆనందం యేమని చెప్పను. 'అమ్మా' అంటూ రెండుచేతులూ చాచింది. గభాలున రేఖని యెత్తుకుని గుండెల కదుముకున్నాను. ముద్దులతో ముంచెత్తాను. యేడుస్తూ ఆప్యాయంగా వళ్లంతా నిమిరాను. నా మెడని తన రెండు చిట్టి చేతులతో బిగించి గట్టిగా వాటేసు కుంది రేఖ. అక్కడే ఓ మంచంమీద పడుకున్న రవిని అప్పుడు చూశాను. 'నాన్న రవీ' అంటూ అటు పరిగెత్తాను. అమ్మ అప్పటికే రవి దగ్గిర కూర్చుని "అయ్యోయ్యో పీడి వళ్ళు కాలిపోతూందే జ్వరం గాబోలు. బెంగెట్టుకున్నాడు కాబోలు" అంటూ ఆదుర్దాగా వళ్లంతా తడిమింది. 'నాన్న బాబూ రవీ' అంటూ ఆదుర్దాగా వళ్లోకి తీసుకున్నాను. రవి కళ్లు విప్పి నన్ను చూసి 'మమ్మీ' అంటూ గభాలున మెడపట్టేసుకున్నాడు. 'మమ్మీ. మమ్మీ. అంటూ యేడవడం మొదలుపెట్టాడు. 'మమ్మీ. యెక్కడికి వెళ్లిపోయావు మళ్లీ వెళ్లిపోతావా' అంటూ యేడవసాగాడు. వాడివళ్లు జ్వరంతో కాలిపోతూంది బహుశా బెంగపెట్టుకుని వుంటాడు అనుకొన్నాను "లేదు నాన్నా యింకెప్పుడూ వదిలిపెట్టను మిమ్మల్ని. ఇంకెప్పుడూ వదలను" ఇద్దర్నీ గట్టిగా హత్తుకుని యేడుస్తూ అన్నాను. 'మమ్మీ మన యింటి కెళ్ళిపోదాం మమ్మీ. యిక్కడొద్దు రా" అంటూ నావడిలోంచి దిగి నన్ను లాగసాగాడు "వెడదాం నాన్న, వుండు వెడదాం, డాడీకి చెప్పి" అన్నాను. రవి మొహంలో భయం కన్పించింది డాడీకి తెలిస్తే వద్దంటారమ్మా నేను అడుగుతూంటే మమ్మీ లేదు, ఇల్లులేదు ఇదే యిల్లు యింక యిక్కడే వుండా లన్నారు. రా, మమ్మీ. వెళ్లిపోదాం డాడీకి తెలియకుండా' అంటూ గాభరాగా అన్నాడు. నాలుగేళ్ల పిల్లాడు. వాడికింత తెలిసింది అంటే ఆ నాలుగు రోజులు ఆ పసివాళ్ళు అనుభవించిన నరకం యెంతో అర్థమై గుండె తరుక్కుపోయింది. ఆ ముసిలిది బహుశా పిల్లల కోసం పెట్టిన మనిషి గాబోలు నోరు తెరుచుకుని యింతసేపు చూసింది నన్ను. "యీ పిల్లల అమ్మవా నీవు యింత పసివాళ్లని వదిలి యాడకి పోయావు తల్లీ. అయ్యో. బిడ్డల దుఃఖం సూడనేకపోయా. పాలు తాగరు, అన్నం తినరు. అమ్మ,అమ్మా అంటూ ఒకటే ఏడ్చి నారు యెట్టా మనసొప్పింది తల్లీ నీకు యీళ్లని వదిలి పోవడానికి ఆ బుడతడు నీకోసం కలవరించి కలవరించి జొరం తెచ్చుకున్నాడు. ఆళ్ల నాన్న మంచిగా

చెప్పినా యినుకోరు. కసిరినా యినుకోరు అన్నంనోట పెట్టలేదు.' అంటూ చెప్పడం మొదలు పెట్టింది. నా కళ్ల నీరు ఆపుకో లేక 'అవునా నాన్నా. ఎంత పాపిష్టిదాన్ని. నావల్ల మీ కెన్ని కష్టాలు?' అంటూ ఏడిచాను

యీ గొడవకి, మాటలు విని ఆమె ముందు గదిలోకి వచ్చింది. మమ్మల్ని చూసి ఒకక్షణం నోరెళ్లబెట్టి అంతలోనే తేరుకుని 'రావ్,' అంటూ లోపలికి కేక పెట్టి పరిగెత్తింది. మరు నిమిషంలో ఆయన ఆ గదిలోకి వచ్చారు. నన్ను చూస్తూనే ఆయన కళ్లు ఎర్రబడ్డాయి విస విస వచ్చి నానించి పిల్లలని లాక్కో బోయారు. ''ఎందుకొచ్చావు. ఇక్కడికి వచ్చి నా పిల్లలను ముట్టుకునే అధికారం నీకెవరిచ్చారు? ముందు బయటికి వెళ్లు. నడు. ఐసే గెటౌట్' అంటూ కోపంగా అరిచారు రేఖను లాక్కుంటూ నేను పిల్లల్ని వదలలేదు. ఆయన నేను కాసేపు పెనుగులాడాం పిల్లలు భయంతో కెవ్వు మని ఏడవటం ఆరంభించారు 'ముందు వెడతావా లేదా, ఏ మొహం పెట్టుకుని వచ్చావు నన్నింట్లోంచి వెళ్లమన్న దానివి. నా ఇంటికి రావడానికి మొహం ఎలా చెల్లింది నీ మొహం చూడను. ముందు నా ఇంట్లోంచి కదులు '

'మీకు నమస్కారం పెడతాను పిల్లలు లేకుండా నేను బ్రతకలేను ఆ పిల్లని యీ యండి. మీరేం చెయ్యండి. మీకెలా కావలిస్తే అలా వుండండి నేనడ్డురాను కానీ ఆ పిల్లలని తల్లినించి విడదీసి ఏడ్పించకండి. చూడండి వాళ్లెలా బెంగ పెట్టుకున్నారో ఎలా ఏడుస్తున్నారో చూడండి' నామీద కోపంతో వాళ్లని, ఆ నోరెరుగని పసివాళ్లని హింసించకండి. వాళ్ళ మొహం చూసన్నా వాళ్ళని నానుంచి విడదీయకండి' దీనాతిదీనంగా కన్నీళ్లతో ప్రార్థించాను చేతులు జోడించి

'రంగారావూ, నీకిది న్యాయం కాదు, పసిపిల్లలని కన్న తల్లినించి విడదీయడం పాపం, చూడు బెంగపెట్టుకుని రవికి ఎంత జ్వరం వచ్చిందో, చూడు ఆ పసిది పాలన్నా త్రాగడం లేదు. ఇలా బెంగపెట్టుకుని వాళ్లేమన్నా అయితే ఆ పాపం నీది నీవు వాళ్ళకు తండ్రివే, ఆమాత్రం వాళ్లమీద జాలన్నా లేదా, దానికోసం కాకపోయినా పిల్లల మొహం చూసన్నా దాన్ని క్షమించు. ఆ పిల్లలు దక్కాలంటే తల్లికి యియ్యి. ఈ నాల్గు రోజులనించి అది పిల్లలకోసం ఏడ్చింది ఏడ్చినట్టే వుంది. పచ్చి మంచి నీళ్ళు ముట్టలేదు. తల్లీ పిల్లలని ఇలా విడదీయడం పాపం రంగారావూ' అమ్మ అల్లుడి చేతులు పట్టుకుని ప్రార్థించింది. ఆయన బుసలుకొడ్తూ నావంక చూశారు. ''ఈబుద్ధి ముందేడిస్తే ఎంత బాగుండేది. ఏం ఆ పొగరు అణిగిందా ఇంకా వుందా?'' హేళనగా అడిగారు 'చదువుంది, ఉద్యోగం వుంది, ఆస్తి వుంది ఈ మొగుడు లెక్క ఏమిటని కదూ . ఆ మిడిసిపాటు పడ్డావు. ఏం ఇప్పటికయినా మొగుడు అంటే ఏమిటో తెలిసి వచ్చిందా? కట్టుకున్న మొగుడ్ని కాదని ఏ ఆడదీ బ్రతక లేదని అర్థం అయిందా?' ఆయన విజయ

గర్వంతో విసురుతున్న వ్యంగ్యపు బాణాలకి ఆవేశం వస్తున్నా అణచుకున్నాను నిజమే. యీ పవిత్ర భారతదేశంలో పుట్టిన పాపానికి, ఆడది అబలగా తప్ప సబలగా బ్రతికే అర్హత లేదు! కట్టుకున్న మొగుడిని కాదని బ్రతికే అవకాశం, హక్కు లేదు! ఆ బ్రతుకు నరకమైనా స్వర్గమని ఆత్మవంచనలో బ్రతకాల్సిందే కాని మనిషిగా తలెత్తుకుని ఆత్మస్థైర్యంతో బ్రతికే హక్కు లేదు యీ దేశంలో ఆడదానికి! ఆ నిజం అర్థం అయ్యాక ఇంక మాట్లాడడానికి నాకేం వుంది! అందుకే ఆయన అంటున్నవన్నీ భరిస్తూ తలదించుకున్నాను ఆ పసివాళ్ళకోసం నా పౌరుషాన్ని, అహాన్నీ అన్నీ వదిలేసుకుని కేవలం తల్లిగా తల్లిహృదయం మాత్రం మిగుల్చుకుని, ఆయనముందు చేతులు జోడించి భిక్ష పెట్టమని నిల్చున్నాను.

అమ్మ ఇంకా అల్లుడిని బ్రతిమిలాడుతూ, నచ్చచెపుతూంది ఆ మాటలన్నీ నా చెవికి ఎక్కడంలేదు. శిక్షకి ఎదురుచూసే ముద్దాయిలా ఆరాటంగా ఆయన నిర్ణయంకోసం ఎదురుచూస్తున్నాను.

"ఇదిగో నాయనా ఇంక పంతం మాను. కన్నతండ్రివి ఆ బిడ్డలకోసం నీ పట్టుదల వదులు ఆ పిల్లలని అన్యాయం చేయకు. అది నీ మాటకి ఎదురు చెప్పదు. నీవెలా చెపితే అలా వింటుంది. జరిగిందంతా మరిచిపోండి. భార్యా భర్తల సంబంధం అంటే ఇంత తేలిగ్గా పోయేదికాదు అబ్బాయి. ఏదో అనుకున్నంతమాత్రాన కాపురం చేయక తప్పుతుందా" అమ్మ అంటున్నవి సగం మాత్రమే.

మనసుకి ఎక్కుతున్నాయి. ఆయన ఎంతో సేపటికి మాట్లాడడం ప్రారంభించారు.

"పిల్లలని యీయాలంటే నా షరతులకి మీ అమ్మాయి అంగీకరించాలి."

"అంగీకరిస్తున్నాను" అమ్మకంటె ముందు జవాబు చెప్పేశాను ఆరాటంగా.

"పిల్లలు కావాలంటే పిల్లల తండ్రిని భరించాలి"

"భరిస్తాను."

"పిల్లలని తీసుకోవాలంటే- కోర్టులో విడాకుల ప్రసక్తి తేవడానికి వీల్లేదు"

"తీసుకురాను"

"నా ఇష్టాయిష్టాలకి దేనికి అడ్డు రాకూడదు"

"రాను"

"నీ యిల్లు అన్నావు- ఆ నీ యింట్లో పిల్లలతోపాటు నన్ను పోషించాలి. నేను అడిగినప్పుడల్లా డబ్బిస్తూండాలి" నేను ఊ అనే లోపల అమ్మ ఆశ్చర్యంగా,

"అదేమిటి నాయనా, మొగాడివి నీకు అది డబ్బియ్యడం ఏమిటి, పోషించడం ఏమిటి. ఇంటి యజమానివి, పెళ్లాం బిడ్డల్ని పోషించాల్సిన నీవు" అంది.

'టట్. నా మాటకి అడ్డు రాకండి. ఆ యిల్లు మీ అమ్మాయిది. మీ అమ్మాయికి పిల్లలు కావాలంటే ఆ పిల్లలతోపాటు నన్ను పోషిస్తుంది. పిల్లలు కావాలంటే నే అడిగిన డబ్బు యిస్తూండాలి నా దారికి ఏ విషయంలోనూ అడ్డు రాకూడదు"

(సశేషం)

ఈ నెల విడుదలలు

"దేవుడు చేసిన పెళ్లి" పాటల గురించి యెన్నో వుత్తరాలు వస్తున్నవి. బావున్నవని, "రైతు కుటుంబ" మంత బాగా లేవని, తప్పక పోటీ నడవాలని యిత్యాది. ప్రజలకోర్కె ననుసరించి నిర్మాత ద్విగుణీకృతమైన బహుమతులతో పోటీ నడపటానికి నిశ్చయించారు వివరాలు మామూలు చోట. సూదిలో దారం సందులో బేరం అమ్మ చూడలేదు పాటలున్న రికార్డు త్వరలో రావాలి. ఎప్పుడు? సరస్వతి లీల!

* * *

ఇప్పుడే వేడివేడిగా వచ్చిన పాలిడార్ రికార్డులు తెలుగువి "పరివర్తన" ఎస్.పి. (2067 229)లో ఒక చిలిపి యుగళ గీతం 'ఒంటరి తనానికిక సెలవు' అందులో శృంగారాన్ని పొదివినది రచయిత రెడ్డి. ఉత్సాహాన్ని పురకలు వేయించినది స్వర, స్వన కర్తలు, చలపతిరావు, రామకృష్ణ, సుశీల రెండవ ప్రక్క మత్తు పాట 'ఎవరు నీవు. అందులో విషాదం, నైరాశ్యం, వేదాంతం రంగరించినది రెడ్డి-రావులు, బాలసుబ్రహ్మణ్యం. తక్కిన పాటలూ (మరి నాలుగు) యీ స్థాయిలో వుంటే "పరివర్తన" సంగీత పరంగా మంచి చిత్రమే కాగలదు

"పుట్టింటి గౌరవం"లో యింతకు ముందే ఒక ఇ పి విడుదలైనది. అందులో మణిపూస 'అన్నయ్యా నను కన్నయ్యా' (ఆత్రేయసత్యం, బాల, శీల)తో జతపరచి మరొక తాగుడు పాట 'తాగు మనసైతే మధువుతాగు, వీల్లేకుంటే విషం తాగు' విడుదల చేశారు (2067 232)మధువు మత్తెక్కిస్తుంది. విషం గత్తెక్కిస్తుంది అని ఎవరు వ్రాయగలరు, ఆత్రేయ తప్ప. సుశీలకు తాగుడు కొత్తేమీ కాకపోయినా అరుదే. సత్యం చేసిన వరసకూ వాద్యగోష్టికి ఆ అరుదైన అందం నగిషీలు చెక్కింది.

* * *

"రామాంజనేయ యుద్ధం" రికార్డులు ఇంకా రాలేదేం అని వ్రాస్తున్నారు కొందరు శ్రోతలు దానికి జవాబు చెప్పగల వారెవ్వరూలేరు. వస్తే యీ పాటికే వచ్చి వుండవచ్చు. లేకపోతే రెండు నెలలకూ రాక పోవచ్చు. అందులో మొదటి మేలుకొలుపు, బాలమురళి నారద గీతాలు, రఘురామయ్య హనుమద్గీతమూ (హిందీ డబ్బింగ్ పాటకాదు, మొదటిది) బాగున్నవి. పద్యాలు సాధారణం. పిల్లలపాట పాటగా విన్న పాటలాగానే వుంది.

* * *

"యశోదకృష్ణ"లో నోము పండింది" (45GE 13118) మరి నాలుగు పాటలూ "రామయ్యా తండ్రి" లో 'ఏమండోయ్ బావగారు' (జానకి 13104), మల్లి విరిసింది (శీల, బాల 13105) చెప్పుకోదగిన పాటలు. చివరి రెండు మల్లెమాల కట్టిన

మరుల మల్లెల దండలు.

*　　*　　*

పాలిడార్ విడుదలలు. హిందీ సినిమాలు ఇ పి లు

"చల్తే చల్తే" 2221 128 సంగీతం బప్పిలాహిరి. సాహిత్యం అమిత్‌ఖన్నా 'దూర్ దూర్' (లత) 'జానాకహా హై' (సులక్షణా పండిట్. బప్పిలాహిరి) మళ్లీ మళ్లీ వినాలనిపించే పాటలు "ఖలీపా" (2221 112) సం. ఆర్. డి. సా గుల్షన్ బావ్రా. తక్ ధిన్ తక్ (కిశోర్, మన్నాడే) ఆపలేని ఉత్సాహానికి సంగీత రూపం 'దిల్ మచల్ రహా'(కిశోర్, ఆశా) పాల కోవాలాంటి ప్రేమగీతం ఇవే ఎస్ పిల పైనా (2067 218,220) వున్నవి. "లవిన్ బాంబే' (6284 009) సం శంకర్‌జై కిషన్ సా, మజ్రూహ్ 'మాజానావ్' (కిశోర్) మరారీలోక్ గీన్ పద్ధతిలో భలే సరదాగా వుంది. 'సైయా సైయా' (ఆశా) మామూలు పాటయినా పాడటంలో యిది లేకపోలేదు. ఒక ఎస్ పి లో (6158 035)యీ నాల్గింటిలో రెండు పాటలున్నవి

ఈ అన్నిటిని మించిన యిపి "త్యాగ్" (6284013) దీనికి సంగీతం ఎస్. డి. బర్మన్. సాహిత్యం ఆనంద్ బక్షి అని తెలిస్తే చిత్రమేమీ వుండదు నాలుగూ యుగళ గీతాలే లత, కిశోర్ రెండు, కిశోర్ ఆశా ఒకటి. కిశోర్ సుష్మశ్రేష్ఠా ఒకటి మొదటి మూడూ మొదటి మార్కు నాల్గవది పాసు.రికార్డు కవరు వెచ్చని కౌగిళ్ళకూ వేడి నిట్టూర్పులకూ వలపుటద్దం. ఎస్.పి. లూ వున్నవి (6158 010)

ఎస్. పి. లు" దుల్హాన్" (2067 221,222) "వర్దాన్" (2067 224, 225) లోపీ వచ్చినవి.

పాలిడార్ పై ప్రైవేటు రికార్డులు.

'శ్రీరాం జయరాం' 'శ్రీరాంవివాహ్' 'శ్రీరామశక్తి హనుమాన్' అన్న మూడు యి. పి. లలో (2221 856, 852, 853) యింతకు ముందు విడుదలైన 'శ్రీరాం గీత్ గుంజన్' ఎల్ పి లో మంచి పాటలు చాలమట్టుకు తులసీదాసు భజనలు వేసి వున్నారు. పెళ్ళి పాటలది బాగా వున్నది.

వాద్య బృందం ద్వారా ఫిల్మ్ గీతాలు వినదలచిన వారికి దీపక్ కపాడియా (2221 861) హవాయియన్‌గిటార్ ద్వారా, రేవాచాంద్ శర్మా (2221860) అకార్డియన్ ద్వారా, రోటీ. కపడా. ఔర్ మకాన్ పాటలు వేర్వేరు వాద్యాల ద్వారా (2221 863) అన్నీ యి. పి. లే. వినదగ్గవనిపించగలవు

పాశ్చాత్య సంగీతం ఒక యి పి.లో సూపర్ పాప్స్ (2221 864) ఒక ఎస్. పి.లో ఫ్రెడ్డీ (2041 312) మొదటిది ఒక మారు వింటే మళ్ళీ వినరు. రెండవది ఎన్ని మార్లయినా వింటారు.

మీనా కుమారి తానే వ్రాసి పాడిన ఉర్దూ విరహ గీతాలు (2221 854) కామరాజ నాడార్ పై తమిళ గీతాలు (2221 875) కార్తిక్ కుమార్ లలిత సితార్ (2221 818) యిటీవలి యితర ఆకర్షణలు.

పాశ్చాత్య సంగీతం ఎల్.పి.లు

సూపర్ సాఫ్ట్ సౌండ్ (6300 069) మద స్పర్శల లాలనలూ. ఎ ప్లేస్ యిన్ మై హార్ట్ (6312 022) లో నానా మస్తో

మెలమెల్లని ప్రేమాలాపనలూ, క్రైవార్నర్ హై ఫై స్టీరియో (2371 162)లో గంభీర శబ్ద సౌందర్యము, ఎ టైమ్ ఫర్ అస్ (2316273) లో డానీ అస్మోండ్ యువో త్సాహమూ, గోల్డన్ ట్రంపెట్స్ (2371 413) లో సువర్ణ వాద్య సమ్మేళనమూ, అటెన్షన్. ది ప్లాటర్స్ (6430 046) లో కొత్త కొత్త రుచులూ, మాక్స్ గ్రెగర్ లో (2371 147) గ్లెన్ మిల్లర్ వికరమైన వంపు సొంపులూ, ప్రత్యేకా కర్షణలు.

—రి.బం,రి.కం, వై,రి.శ్రో.స. ★

జ్యోతిసరాగమాల చక్రవాకం పోటీ 24

విజేతల జాబితా

స్లోగన్‌లు బాగులేనందున నగదు బహుమతులు లేవు. వాటి బదులు మరి రెండు సాధారణ బహుమతు లివ్వబడినవి.

1 పి. పుణ్యవతి, శ్రీహరికోట 2 కె. సువర్ణకుమారి, హైదరాబాదు 3 బాబూ రావు, హైదరాబాదు 4 వరహాల అశోక్, మంథాని 5 మంగు తిరుమలరావు, తాడేపల్లి గూడెం 6 కె. రామక్రిష్ణ, మదనపల్లి 7 దొంటమ్‌శెట్టి హిమవంతరావు, ఏలూరు 8 యస్. భువనేశ్వరమ్మ, తిరుపతి 9 కె శ్రీరామ్‌మూర్తి, అంబాజీపేట 10 పి. వెంక టేశ్వర్లు, బరంపురం 11 కె. స్వర్ణ, పోచంపాడు ప్రాజెక్టు 12 వరద కామేశ్వరరావు, అమలాపురం 13 వి. పద్మలత, హైదరాబాదు.

జ్యోతిసరాగమాల పోటీ 25 విజేతల జాబితా

ఆడపిల్లల తండ్రి

స్లోగన్‌లు బాగులేనందున నగదు బహుమతులు లేవు వాటి బదులు మరి రెండు సాధారణ బహుమతు లివ్వబడినవి.

1 ఐ కుసుమకుమారి, మోటూరు 2 వి. యస్ యల్. నరసింహాశర్మ, పార్వతీ పురం 3 ఎ రామక్రిష్ణమూర్తి రాజామ్ 4 కె. భాస్కరన్, గున్నేపల్లి అగ్రహారం 5 నూలు సుజాత. రామచంద్రపురమ్ 6 కె. వసంతకుమారి, పత్తికొండ 7 కె యల్. కాంతారావ్, గుంటూరు 8 మహమ్మద్ వజీరు, పిఠాపురం 9 బి. బాలక్రిష్ణ యన్. వి పాలెం 10 ఐ. వి. గోపాలక్రిష్ణ, విజయవాడ 11 యమ్ నాగేశ్వరరావు, కర్నూలు 12 పరమేశ్వరప్ప. గుంతకల్లు 13 కె. రామక్రిష్ణ, మదనపల్లి.

దొరబాబు

నగదు బహుమతి రూ 102/- యస్ రాధాక్రిష్ణమూర్తి, తెనాలి

1 బి కాశీవిశ్వనాథరావు మువ్వా 2 యన్ యస్ దేవి, వాల్తేరు 3 టి వి. నారాయణరెడ్డి దోనకొండ 4 యస్. మృత్యుంజయరావు. రాజమండ్రి 5 పి సత్య వతి, దొండపర్తి 6 కారెడ్ల రామం, రామచంద్రపురం 7 ముత్యాల వెంకటరావు, పెద్దాపురం 8 యస్. వి. సుబ్రహ్మణ్యం, మండపం 9 చక్కా శ్రీరామక్రిషన్, అనకాపల్లి 10 బి. సుబ్రహ్మణ్యం. ఒంగోలు 11 ఐ విజయలక్ష్మి, మద్రాసు



పాపం వసంత! బస్సుకోసం ఎదురు చూస్తుంది. పాపం ఆవిడ ఇంటి పేరనుకునేరు! వసంతని తెలిసిన వాళ్ళందరూ అలానే అంటారు. కారణం! పాతికేళ్ళు దాటినా ఆమెకు పెళ్ళి కాలేదు. అలాగని అందం లేదనుకుంటే పొరపాటు. వసంత అందగత్తే! ఎంత అందమంటే

డి. రాజ్యలక్ష్మి

చిదిమి దీపం పెట్టొచ్చు అనుకునే అందం. కానీ ఆమె ఏ ఇంటికీ దీపం కాలేక పోయింది.

దూరంగా వస్తున్న బస్సు చూసి 'ఏదో బస్సు వస్తుంది! అది చిక్కడపల్లి బస్సయితే బావుణ్ను' అనుకుంటూ అటువైపే చూస్తూ నిల్చుంది నెమ్మదిగా నిండు చూలాల్లా వస్తున్న బస్ నంబర్ చూసి కాస్త నిరుత్సాహ పడింది వసంత. వసంత నిరుత్సాహంతో పనిలేని బస్సువచ్చి ఆగి కొంత మందిని దింపి మరికొంత మందిని ఎక్కించుకుని కదిలింది

వసంత రాని బస్సుమీద విసుక్కుంది. అంతవరకూ ఏదో కొంపలంటుకుపోయే పనంటూ ఆఫీస్‌లో వుంచేసిన సూపర్నెంట్‌నూ విసుక్కుంది అతని మాటకు ఎదురు చెప్పలేని తన అసమర్థతకు తన్ను తానే విసుక్కుంది.

ఓ కుఱ్ఱవాడు చేతికి ఓ బుట్ట తగిలించుకుని ''పల్లీబటానీ! గరమ్ గరమ్ పల్లీ బటానీ!!'' అంటూ బస్‌స్టాప్‌లోని మనిషి మనిషి దగ్గర అరుస్తున్నాడు కొంటారేమో అన్న ఆశతో! ఎవరూ కొనటంలేదు. చివరికో హిప్పీల తాలూకు జులపాలవాడు పదిపైసల పల్లీలు కొన్నాడు. అతి నాజూగ్గా పల్లీలు తింటూ, మధ్య మధ్య తల ఎగరేస్తూ ముందుపడిన జుట్టు వెనక్కి వేసుకుంటున్నాడు. అక్కడున్న అందరి కళ్ళూ అతనిమీదే వున్నాయి. వాడి కళ్లు మాత్రం వసంతమీదున్నాయి.

' ఎవడో జులపాల వెధవ ఇటే చూస్తున్నాడు! వాడు వాడిమొహం! అచ్చు జూలో చింపంజిలా వున్నాడు. ఏమిటి! నవ్వుతున్నాడు సిగ్గు లేకుంటే సరి! ' జులపాల వెధవను తిట్టుకుంటూ చూపు తిప్పుకుంది వసంత ఓ జంట!

ఒకర్నొకరు రాసుకుంటూ లోకం సంగతి మరిచిపోయి చేతిలో చెయ్యి వేసుకుని పోతున్నారు ..

' వీళ్ళకు సిగ్గనిపించదు గాబోలు! వీధిలో, రోడ్డుమీద అలా, ఛ ఛా! అతనికి లేకపోతే ఆమెకైనా! తనైతే అలా ఎన్నటికీ చెయ్యదు అతనికదే ఇష్టమైతే తను మాత్రం ఏం చేస్తుంది!... ఛా పాడుఆలోచనలు తన్నెవరు చేసుకుంటారు ఈ మొహానికి అది కూడానా!'

చిక్కడపల్లి వెళ్లే బస్సెక్కింది వసంత. కండక్టర్‌కు డబ్బులిచ్చి టికట్ తీసుకొనేటప్పుడు కండక్టర్ చెయ్యి కావాలనే పట్టుకోవడంతో వసంతకు ఎక్కడలేని కోపం వచ్చింది. ''డర్టీ బ్రూట్స్!'' అని తిట్టుకుంటూ గబుక్కున టికట్‌తోపాటు చెయ్యి తీసుకుని తనకొచ్చిన అన్ని భాషల్లోను లెక్కలేనన్ని సార్లు తిట్టుకుంది.

చిన్నగా ఏదో రాగం వినిపించడంతో వసంత ప్రక్కకు చూచింది. ఎవరో టక్ చేసుకున్నతను ట్రాన్సిస్టర్ ఆన్‌చేసి తిరిగి ఆపేశాడు. 'నాకూ రేడియో వుంది అని అందరికీ తెలియాలని కాబోలు ఏమిటది! అలా చూస్తున్నాడు! ఛీ మగవాళ్ళంతా ఇంతే!' వసంత తల విసురుగా తిప్పుకుంది.

''లిబర్టీ! ఉర్దూహాల్!! హిమయత్ నగర్!!!'' పది నిమిషాల్లో ఆరుసార్లు

అరిచాడు కండక్టర్। మూడు స్టాపులు దాటింది బస్సు.


మరోసారి ఎందుకో టక్‌వాలావైపు చూసింది వసంత అతను ఈసారికూడా నవ్వాడు వసంతకు చెప్పలేనంత కోపం వచ్చింది 'ఆ పళ్ళు పీకేస్తే సరి।' అనుకుంటూ చూపు తిప్పుకుంది కానీ అతని రూపం వసంత కళ్ళనుండి చెరిగి పోలేదు నొక్కులజుత్తు।బాలరాజు మీసం।। ఆ ముఖంలో ఎంతో అందంగా వున్నాయి. సూపర్నెంట్ మొహంలా కాకుండా। అందంగా వుంటేమాత్రం। పళ్ళికిలించాలా?

''నారాయణ గూడ।'' అన్న కేకతో టక్‌వాలా గబగబా చేతిలోని ట్రాన్సిస్టర్ జేబులో పెట్టుకుని దిగాడు. మరోసారి అతనివైపు చూసింది వసంత పట్టువదలని విక్రమార్కుడిలా మళ్లా నవ్వాడతను.

వసంత కలాంటి నవ్వులు కొత్తేం కాదు. చదువుకునే రోజుల్లో కొందరు కుఱ్ఱవాళ్ళు వసంతను చూసినప్పుడు అలానే నవ్వేవారు కొందరు మాస్టర్లనబడే బాస్టర్లు అలానే నవ్వేవారు. ఉద్యోగంలో చేరినప్పటి నుండి ఎత్తు పళ్ళను, ఎలక పళ్ళను, కొక్కిరి పళ్లను, బంగారు పళ్ళను ఇంకా ఎన్నో పళ్ళను చూసింది వసంతకు అందరి పళ్ళలోను ఒకే భావం కనిపించేది ఒక్క రాజు నవ్వులో తప్ప.

రాజు పద్మకు బీరకాయపీచు సంబంధంగా తమ్ముడవుతాడు. పద్మ. వసంత ఇల్లనబడే రెండు గదుల్లో వుంటున్నారు. పద్మకు పెళ్ళయినా ఒంటరి బ్రతుకే మిగిలింది. భర్తతోపాటు పద్మ ప్రైవేట్‌గా ఎం. ఏ. పరీక్షలకు కూర్చుంది. అతను ఫైలయినా పద్మకు క్లాస్ వచ్చింది.

అతనిలో 'ఇన్‌ఫీరియారిటీ కాంప్లక్సు।' అనబడే రోగం ముదిరి భార్యకు విడాకులిప్పించింది పద్మ స్వతంత్ర భావాలున్న మనిషైనందున ఉద్యోగంలో చేరి తన బ్రతుకు తను బ్రతుకుతోంది. పెళ్ళి కాని వసంత, పద్మలు తోడులేని జీవితాలలో



ఒకరికొకరు తోడుగా వుంటున్నారు.

"చిక్కడపల్లి!" అన్న కేకతో వసంత గబగబా బస్సు దిగి నెమ్మదిగా అడుగు లేస్తుకుంటూ పది నిమిషాలకు ఇల్లు చేరుకుంది.

వరండాలో మౌనంగా ఆలోచిస్తూ కూర్చున్న పద్మ, రాజులు వసంత రాకతో ఆలోచనల్ని కట్టిపెట్టి వసంత వైపు 'వచ్చావా' అన్నట్టు చూశారు.

"ఏమిటలా వున్నారు!" అడిగింది. వసంత

"ఏం లేదు! ఇంత ఆలస్య మైందేం! నీ కోసమే ఎదురు చూస్తున్నాం! ముందు ముఖం కడుక్కోనిరా!" అంది పద్మ.

"ఏమిటి అక్కా తమ్ముళ్లు నాకోసం ఎదురు చూస్తున్నారా!" అంటూ ఇద్దరి వంకా చూస్తూ కాస్త ఆశ్చర్యంగా అడిగింద వసంత పద్మ, రాజు అవునన్నట్టు చిన్నగా తలవూపారు. "అయితే ఇప్పుడే వస్తా!"అంటూ వసంత లోనికెళ్ళింది మరి కాస్సేపటికి పద్మ "కాఫీ తెస్తా!" నంటూ వెళ్ళి ఓ అయిదు నిమిషాల తరువాత మూడు కప్పులు ఓ ట్రేలో పెట్టుకొని వచ్చింది. ఆమె వెనకాలే వసంత తువ్వాలుతో ముఖం తుడుచుకుంటూ వచ్చింది, పద్మ వసంతకు రాజుకు చెరో కప్పు ఇచ్చి తనూ ఓ కప్పు తీసుకొని ట్రే క్రింద పెట్టింది

ఎవరూ ఎవర్ని మాట్లాడించకుండా కాఫీ త్రాగుతూ కూర్చున్నారు మసక చీకట్లు ముసురు కుంటూ ఎలక్ట్రిక్ దీపాల్ని మరింత తేజోవంతం చేస్తున్నాయి అల్లరి గాలి గిలిగింతలకు గోడకు వ్రేలాడుతున్న రెండు కాలండర్లూ ఎగిరెగిరిపడుతున్నాయి.

కాఫీ త్రాగడం ముగించి ముగ్గురూ ఒకరొనొకరు చూసుకున్నారు. ఆ మౌనాన్ని భరించలేని వసంత "ఏమిటలా బిగుసుకుపోయి కూర్చున్నారు" అంటూ అడిగింది.

"మా తమ్ముడు పెళ్ళిచేసుకుంటాడట!" అంది పద్మ.

'ఈ విషయం చెప్పడానికా!' అనుకుంటూ "కంగ్రాచులేషన్స్ రాజు. ఎప్పుడు?"కుతూహలంగా అడిగింది వసంత.

"ఎవర్నని అడగవేం?" అంది పద్మ. వసంత 'ఎవర్ని!' అన్నట్లు పద్మవైపు చూసింది. పద్మ 'చెప్పు!' అన్నట్లు తమ్ముడివైపు చూసింది. రాజు వసంత వైపుచూసి అలానే ఆ చూపు అక్కగారి వైపు తిప్పి "నే నెలా చెప్పను!" అన్నట్టు తలవంచుకున్నాడు. మరి కాస్సేపటికి ఇహ తప్ప దనుకొని "నిన్నే!" అంది పద్మ

"నన్నా!" ఆశ్చర్యంగా గొణిగింది వసంత "ఏమిటిది! ఇది నిజమా!! రాజు తన్ను పెళ్ళిచేసుకుంటాడా!!! తనకన్నా మూడేళ్లు చిన్నవాడు తనకెప్పుడూ అలాంటి ఆలోచనే లేదే !'

'ఔను వసంతా! నీకిష్టమైతే! వెంటనే!!' మధ్యలో ఆగిపోయింది పద్మ స్వరం

వసంతకు ఇదేదో చిత్రంగావుంది. ప్రేమించి పెళ్ళి చేసుకుంటారు! ఆ ప్రేమ రెండు వేర్వేరు కులాలకు చెందిన వారి మధ్య అంకురించిందన్నా ఆశ్చర్యపడ్డానికి వీల్లేదు అదీ సహజమే! కానీ తనకన్నా పెద్దదాన్ని ఏ పురుషుడూ పెళ్ళి చేసుకోవడం తనెక్కడా వినలేదు

"రాజు నిర్ణయం విని నేనూ నీలానే ఆశ్చర్యపడ్డాను తరువాత ఆలోచించి రాజు నిర్ణయం ఆవేశంతో తీసుకున్నది కాదని తెలుసుకున్నాను. కేవలం తనకన్నా

మూడేండ్లు పెద్దదైనంతమాత్రాన ప్రేమించ కూడదని ఎక్కడాలేదు. మగవాడు తన కూతురి వయసులోవున్న అమ్మాయిని మూడో పెళ్ళి చేసుకోంగా లేని తప్పు తన కన్నా కాస్త పెద్దదాన్ని చేసుకుంటే తప్పా? '' అంది పద్మ

''అక్కయ్యా! ఇందులో తొందర పడాల్సిందేమీ లేదు '' అంటూ పద్మకు చెప్పి వసంతను చూస్తూ ''మీరూ ఆలో చించండి! మీ కిష్టమైతేనే ఏదైనా మరి నే వస్తా!'' అంటూ శలవు తీసుకొని లేచాడు రాజు

పద్మ వసంతను ఏమీ బలవంతం చెయ్యలేదు కాకపోతే భోజనం చేసే టప్పుడు ''చేసుకోవడంలో తప్పలేదు!'' అని ఒకటికి పదిసార్లు నొక్కి చెప్పింది

ఆ రాత్రి పడుకుందన్న మాటేగాని వసంతకు కళ్ళు మూతలు పడ్డంలేదు మన సంతా భవిష్యత్ ను గూర్చే ఆలోచిస్తున్నది.

వసంత మధ్య తరగతి కుటుంబంలోనే పుట్టింది పుట్టిన వెంటనే తండ్రిని చంపిం దనే అపవాదుతో పెరిగింది. వసంత తల్లి తన అన్న తన కన్యాయం చెయ్యడని, వసంతను కోడలుగా చేసుకుంటా డను కుంది. దానికతను ఏనాడూ అడ్డు చెప్ప లేదు కాని వసంత ''కాలేజీలో చేరు తాను!'' అన్నప్పుడు మాత్రం నా కోడలు దొరసాని చదువులు చదివి మమ్మల్ని వుద్ధ రించాల్సింది లేదని ఖచ్చితంగా చెప్పాడు. వసంత ఎవరెన్ని చెప్పినా వినకుండ కాలే జీలో చేరింది ఆ ఏడే వసంత మామ అతని కొడుక్కు పెళ్ళిచేశాడు. ఉన్న ఒక్క ఆశ అలా అయిందని వసంత తల్లి ఎంతగానో బాధ పడినా కూతురు మనసు నొప్పించలేదు. ఈనాడు కాకుంటే రేపైనా ఎవరైనా చేసుకోరా అనే ఆశలో వూపిరి నిలుపుకుంది. వసంత ఉద్యోగంలో చేరడంతో ఆ ఆశ అడియాశయింది. ఒక రిద్దరు వసంతను చేసుకుంటామని వచ్చారు. ఆ వచ్చిన వాళ్ళకది రెండో కళత్ర మైనా వసంత తల్లి వసంతను ఎంతగానో బతి మాలింది. కాని లాభంలేకపోయింది. చివరకు కూతురికి పెళ్ళికాదు! ఇహ దానిది ఒంటరి బ్రతుకే!! అని వసంతను ఒంటరి దాన్నిచేసి తనదారి తాను చూసుకుంది.

'రాజును పెళ్ళిచేసుకుంటే బాగానే వుంటుంది రాధ కృష్ణుడికన్నా పెద్దదే నట ఎక్కడో చదివింది తను ఆ మాట కొ స్తే సీతకూడ రాముని కన్నా పెద్దదే అంటారు చాలామంది వాళ్ళు దేవతలు వాళ్ళేం చేసినా చెల్లుతుంది.

పాతికేళ్ళు దాటిన పడతులకు చాలా మటుకు పెళ్ళికాదు. అందునా ఉద్యోగస్తు లయితే ఇహ చెప్పక్కరలేదు వాళ్ళు జీవితాంతం కన్నెలుగానే జీవిస్తారు. అలాంటప్పుడు తన్ను మనసారా కోరు కొనే రాజును పెళ్ళిచేసుకోవడంలో తప్పేం వుంది! తనకూ అందరిలానే జీవితంలో ఓ తోడు కావాలి రాజు అందరిలాటివాడు కాదు అతనికేం తక్కువ లక్షణమైన ఉద్యోగం! కేవలం వయసులోని తేడాలు జీవితంలో విషాదపు నీడల్ని పరుస్తాయా! ఒకవేళ అలాగే అయితే తన కథ భావితరా నికి ఓ చేదునిజంలా వుంటుంది. ఏది ఏమైనా తను రాజును పెళ్ళిచేసుకుంటుంది. ఎవరేమన్నా పర్వాలేదు' అనుకుంది.

వసంత నిర్ణయానికి హర్షిస్తూ, రేపటి కధకు శుభం పలుకుతూ పక్కింటి గడి యారం పన్నెండుగంటలు కొట్టింది ★

కబుర్లు

చలసాని ప్రసాదరావు

రామాయణం అంతా ఓపిగ్గా విన్న ఓ సందేహాల సుబ్బయ్య గారు తీరిగ్గా పురాణం చెపుతున్న శాస్త్రిలుగార్ని ప్రశ్నించేట్ట "అయ్యా, ఇంతకూ సీతమ్మవారు రాములయ్యవారికి ఏమవుతారు?" అని.

సదరు శాస్త్రుర్లుగారు ఉత్తశాస్త్రుర్లేగానీ ఆదిభట్లనారాయణదాసు గారంతటి పండితులు గారు. ఆయనే అయితే అప్పటి కప్పుడే ఏదో థియరీ చెప్పి సుబ్బయ్యగారి సందేహాలకు పుల్‌స్టాప్ పెట్టేసి, ఆ బాపతు వాళ్ళ నోళ్ళు పెర్మనెంటుగా మూసేసి ఉండను.

ఎందుకంటే :

హరికథా పితామహులుగా సుప్రసిద్ధులైన శ్రీ మజ్జాడాదిభట్ల నారాయణదాసు గారు ఓ ఊళ్ళో హరికథ చెప్పేందుకు వెళ్ళినప్పుడు, సభలో ముందు వరసలో కూర్చున్న ఊరి మోతుబరుల్ని చూసి సవినయంగా "అయ్యా, ఈ రోజు హరికథ చెపుదునా? గిరి కథ చెపుదునా?" అని అడిగేరుట.

అందుపై ఆ మోతుబరులు "ఎవడ్రా! ఈ మాటల ట్విస్టుగాడూ! యింత నిర్లక్ష్యంగా హరిగిరి అంటూన్నాడూ అనుకుని లోలోన ఆగ్రహించుకున్నవారై, 'సరే గిరికథ చెప్పవయ్యా' అన్నారుట హేళనగా

మరుక్షణం నారాయణదాసుగారు చిడతలందుకుని "గిరిజా కల్యాణం" కథ మొదలెట్టి సదస్యులెల్లరూ సంభ్రమంలోంచి తేరుకునేలోగా వారందర్నీ మంత్రముగ్ధుల్ని చేసినట్లుగా "గిరి" కథ పూర్తి చేశేసేరుట.

పాండిత్యం అంటే అదిగదండీ! మరి, మన రామాయణ పురాణం చెప్తూన్న శాస్త్రిలుగారికి అదిలేదు. కనుక –

"రామాయణంలో నీ పిడకల వేట ఏమిట్రా సుబ్బడూ! పాప ప్రశ్నలు వెయ్యకు! సిట్‌డౌన్!" అనరిచేరుట. ఆ వెంటనే మిగిలిన శ్రోతలు కూడా అందుకుని "ఓ! యస్! సిట్‌డౌన్! డౌన్! డౌన్!" అనరుస్తూ సదరు సందేహాల సుబ్బయ్యగార్ని గోచీ పుచ్చుకు లాగి మరీ మందలో కూల వేసేరుట! "సందేహం అనే దానికి కాస్త నాజూకయిన పేరు జిజ్ఞాస. అదే గనుక లేకుంటే మనం ఈనాడిలా ఉండ

గలిగేవారిమే కాదు మీరుగాని. టార్జాన్ పిక్చర్లు చూశారా! అందులోని హీరోలా కోతుల్తో కాలక్షేపం చేస్తూ మనం కూడా చెట్లమీద బ్రతుకుతూండేవాళ్ళం సుమండి!" అంటారీ సుబ్బయ్యలు

ఇంతకూ సీత రాముడి కేమవుతుంది? అనే సందేహం రామాయణం చదివేవారికే వచ్చినట్లుందిగానీ శాస్త్రులు వారి పురాణం విన్న వారందరికీ వచ్చినట్టులేదు అందుకే నేమో! పవిత్ర గ్రంథాల్ని అపవిత్రులూ, సుబ్బయ్యలూ చదవరాదని శాసించారు మన పెద్దలు రామాయణం తెలుగులో తొలిసారి అచ్చేసిన పబ్లిషర్లు అందుకోసం పరమ పవిత్రులయిన సద్బ్రాహ్మల్ని కొందర్ని పోగుచేసి వారికి కంపోజింగ్ నేర్పి మరీ వారిచేతే రామాయణం మైలపడిపోకుండా కంపోజు చేయించి అచ్చేయించారట ఈనాడంటే కలికాలం గనుక అలాంటి శ్రద్ధాసక్తులు కరువైపోయాయనుకోండి అడ్డమైన వాళ్ళూ పవిత్ర గ్రంథాల్ని చదవటమే గాక వాటికి వంకలెన్నుతున్నారు కూడా

వెనక గురజాడవారు రాశారు "ఈ దేశంలో సీతమ్మవారు జలకమాడని గుంటలూ, రాములవారి కాళ్ళు తగిలి పవిత్రంగాని గులకరాళ్ళూ లే"వని.

"నిజమే! కనుకనే మనది పవిత్ర భారతం అయింది లేకుంటే ఇలాంటి తోకలు మనకు ఊరికే దొరికాయా! గుడి లేని ఊరుండదు మనదేశంలో. ప్రతి గుడి లోనూ ఓ చీకటి గదిలో రాములవారో, వారి బంధువులో ఎవరో ఒకరు వేంచేసి ఉండి, మనవద్ద టెంకాయలు పుచ్చుకుని పాపాలు ఏరోజు కారోజు చిల్లరగా గానీ, వారానికో శనివారం హోల్‌సేల్‌గా గానీ కడిగేస్తుంటారు.

ఇందుకు మనం కృతజ్ఞులమై ఉండాల్సింది పోయి మనలో పిలక ప్రశ్నలూ, పిడక సందేహాలు పైకితెచ్చే సుబ్బయ్యలెక్కువయిపోవటం ఘోరం

రాముడు సీతనోసారి అగ్నిలోకి దింపించి మర్డర్ కేసుకు పాలయ్యాడు గదా! మరోసారి డైవోర్సిచ్చి అడవికి పంపేశాడు గదా! ఇంకోసారి ఇంకేదో చేశాడు గదా! ఈ లెక్కన సీతమ్మవారు రాములవారికి ఏమవుతుంది? అని అడుగుతారీ సుబ్బయ్యలు వీళ్లు బహుశా సీతారామ యుద్ధం పిక్చరు చూసి ఉండరు రామాంజనేయ కళ్యాణం కూడా చూసి ఉండరు అందుకే ఇలాంటి ప్రశ్నలకు వారికి జవాబులు దొరకవు వీరిని చూసి జాలిపడటం మినహా మరేం చేయగలం చెప్పండి!

ఈ మధ్య ఇంకో రకం సుబ్బయ్యలు బయల్దేరారు రామలీలలు జరపటం దుర్మార్గం గనుక రావణలీలలు జరుపుదాం అంటున్నారు. వీరు రామలీలా ఉత్సవాల్లో రావణుడిని తగలేస్తున్నారు రాముడు ఆర్యుడు రావణుడు ద్రవిడుడు. మనం ద్రావిడులం కనుక రాముడిని తగలేయటం ద్రవిడ న్యాయం! అని వీరివాదం ఆర్యుల్నెందుకు తగలెయ్యాలో మాత్రం వీరు చెప్పరు. లోగడ తమిళనాడులో రామస్వామి నాయకర్‌గారు దేవుళ్ళ బొమ్మల్ని పబ్లిగ్గా ఊరేగిస్తూ వారిని చెప్పుదెబ్బల్తో

సత్కరిస్తూ ఆ విధంగా జనంలో వారికి అయిష్టులైన దేవుళ్ళమీద ఏహ్యభావం కలిగించేందుకు ప్రయత్నించేరు. ఫలితంగా తమిళనాడులో రాములవారి బొమ్మలు మిగిలాయో లేదోగానీ, వారి బంధువర్గంలో వారే అయిన బాలమురుగన్‌లాంటి దేవుళ్ళ బొమ్మలు మాత్రం నేటికీ విరివిగానే ఉన్నాయి ఈ మిగిలినవాళ్ళు బహుశా ద్రవిడ దేవుళ్లేనేమో! మంచివాళ్లు కూడా నేమో!

ఇంతకూ ఎవర్నయినా అసలు ఎందుకు తగలేయాలి? అని సుబ్బయ్యలు లోతుగా ఆలోచించినట్టు లేదు. "ఏమంటావురా" అనడిగేను మా రాస్కెల్ని.

"ఏడాదికోసారి, ఒకణ్ణి తగలేస్తే ఏం సర్దా నాన్నా! రోజుకొకణ్ణి తగలేస్తే బాగుణ్ణు గదా! మాకు స్కూలుకు శెలవులు కూడా దొరుకుతాయి గదా!" అన్నాడు వాడు

ఔరా! అనిపించింది నాకు. మా వాడికి తగలేయటంలో కొంత సరదా, ఇంకొంత సొంత లాభం కనుపించింది. అందుకోసం రోజుకు ఒకరికి చొప్పున ఎసరు పెట్టటాని క్కూడా వాడికి అభ్యంతరంలేదు అలాగే రామస్వామి నాయకర్‌గారి శిష్యులక్కూడా తర్వాత్తర్వాత మంత్రి పదవులు దొరికాయి గనుక వారికీ తగలేయటం ఎందుకనే ప్రశ్న రాదు. వారి జోలికి ఎవరూ పోరు కూడా పైగా వీరు తగలేస్తుంటే సర్దాగా తమాషా చూస్తూ హుషారిస్తుంటారు కూడా. గాను గెద్దుల్లా తయారయిన జీవాలకు అడపా దడపా ఇలాంటి సరదాలు రుచిచూపకపోతే వారేమయినా అయిపోగల ప్రమాదం ఉంది గదండీ!

కానీ, మరో రకం వారున్నారు. వారికి దేన్నయినా ఎందుకు తగలేయాలో తెలుసు. ఎలా తగలేయాలో కూడా తెలుసు వీరు ఆర్భాటాలు చేయకుండానే అనుకున్న పనిని పూర్తిచేయనూ గలరు వీరికి మంత్రి పదవులు అక్కర్లేదు. వారి ప్రాపూ అక్కర్లేదు

బాగానే ఉంది కానీ, వచ్చిన ఇబ్బం దేమంటే ఇలాంటివారిని అర్థంటుగా తగలే సేందుకు "ఎప్పుడో తగలేశాం" అనీ, "తగలెయ్యండీ" అనీ కబుర్లు చేప్పేవాళ్ళు గోపీలు బిగించ బూనుకోవటం. ఇదే ఈనాటి తమాషా

దీని సారాంశం ఏమనిపిస్తూన్నదంటే!

"సీత రాముడికేమవుతుందీ?" అని అడగటానికీ, "అసలు సీత ఎవరు? రాము డెవరు? వీళ్ళు దేవుళ్ళెలా అయ్యారు?" అని అడగ గలగటానికీ పెద్ద భేదం ఉందని

అలాగే,

దేవుళ్ళ బొమ్మల్నీ, వాళ్ళ పురాణాలున్న పుస్తకాల్నీ తగలేయటానికీ, మన మనసుల్లో వాళ్ళపట్ల జీర్ణించుకుపోయి ఉన్న నమ్మ కాల్ని తగలేయ జూడటానికీ కూడా పెద్ద భేదం ఉందని.

అవునా!

ఆ లెక్కన "సీత రాముడికి ఏమవు తుందీ?" అనడిగే ప్రముఖుల్ని పిడ్డౌన్ అనాల్సిందే గదా! **

ఆనవాయితీ

- సుశీలా రమణమూర్తి



"ఏఁవండీ! మనకి అర్జంటుగా ఓ తోటమాలి కావాలి. వాడికో పదో పరకో పారేస్తే-ఇటు తోట పని-అటు చిల్లరమల్లర పనులు కూడా వాడిచేత చేయించుకోవచ్చు. ఏఁవంటావు?"

"ఏఁవంటాను? - శ్రీమతిగారి చిత్తమంటాను."

* * *

"అమ్మగోరూ! మొక్కలకు నీళ్ల పోసేసానండి. పినబాబుగోర్ని- పెదబోబుగోర్ని తఁవరు 'రడీ' సేసేస్తే నాను సిటంలో ఆల్ని ఇస్కూలికి తోలుకుపోతానండి."

"మేమొచ్చింది ఇంకా నిన్ననేగా. వాళ్ళని యింకా స్కూలులో జాయిన్ చేయలేదు, ఆ సంగతలా వుంచుగాని, యిక్కడ బజార్లో మంచికూరలు గట్రా ఏఁవైనా దొరుకుతాయా? "

"దొకు్కతాయా? —— అంటారేటండి!! తల్లి మాలచ్చిమి వుంటే కొండమీది కోతిని కూడా దింపొచ్చు కదండీ !!

"అయితే ఈ పదిరూపాయలు పట్టుకెళ్లి —ఓ అరకేజీ వంకాయలు ఓ కేజీ బంగాళాదుంపలు—ఓ ఆనపకాయ . వేగంగా పట్రా! సంచి కావాలి కదూ?— ఆ మూల్నుంది తీసెకెళ్ళు "

"అలాగేనండి "

"ఇదిగో నీ పేరేఁవిటో నాకు తెలియదు గాని—"

"రాఁవుండంటారండీ!"

"రాఁవుడో - దేఁవుడో ఏదైతేనేం గాని బెండకాయలు తాజాగా వుంటే ఓ కేజీడు కూడా పట్రా!"

"అలాగేనండి "

* * *

"ఈ ఊర్లో శ్రీవారి బుర్ర మాయమాగా పన్జేస్తుందే!"

"అసలు సంగతేఁవిటో చెప్పు. ఏదైనా సినిమాకి తీస్కెళ్ళమంటావా చెప్పు తీస్కెళ్తాను. ఎందుకొచ్చిన ఈ కాకా !?"

"అబ్బబ్బబ్బ! ఎప్పుడు చూసిన ఈ కాకాలు - బట్టరింగులేదా?—"

"అయితే సంగతేఁవిటో చెప్పవోయ్!"

"ఉదయం ఏడుగంటలకి చెప్పిన విషయం - మరో గంటలోనే కార్యరూపం ధరించినందుకు నాకెంతో ఆశ్చర్యంగా వుందండి, ఈ శ్రీవారు ఇంతకీ మా శ్రీవారేనా!?- అని ఇలా చెప్పిందే తడవుగా అలా తోటమాలిని కుదిర్చినందుకు నేనే మిమ్మల్ని సినిమాకి తీస్కెళ్దామనుకుం

టున్నాను. కనుక సాయంత్రం కాస్త వేగంగా రండి.''

''నే నేంవిటి? తోటమాలిని కుదర్చడ మేంవిటి,?? నీకేమైనా మతుందా?- లేదా!?

''అబ్బబ్బ! ఏంవీ ఎరుగనట్లు ఎంత ఇదిగా మాట్లాడుతున్నారండి? నా చేతి లోనే గనుక పద్మశ్రీలుంటే మీ మెళ్లో పద్మశ్రీల మాలనే వేసి వుందును. ఎందు కనుకున్నారు? మీ నటనా చాతుర్యానికి!''

''అంటే ఎవడో నీ కంట్లో కారం గొట్టాడన్న మాట! ఎందుకైనా మంచిది కొత్తిల్లు—కొత్త ప్రదేశం ఇక మీదు ట్నుంచైనా జాగ్రత్తగా వుండు. ముందు సామాన్లన్నీ జాగ్రత్తగా వున్నాయో లేదో చూడు.''

''ఎందుకండీ మీరలా కంగారు పడి పోతారు? నా కంట్లోనే కారం గొట్టడానికి ఎన్ని గుండెలుండాలి ఎవడికైనా.''

''అవును నీవు సూర్యకాంతం చెల్లా యివని నాకు తెల్సినట్లు అందరికీ తెలియదు కదూ?''

''ఏంవిటండీ! మీలో మీరే గొణుక్కుం టున్నారు?''

''తమరి కంట్లో దుమ్ము కొట్టినవాడి గురించి ఆలోచిస్తున్నాను ఇప్పటికైనా ఇంట్లో వస్తువులన్నీ వున్నాయో లేదో చూస్తారా.''

''అబ్బో మీరు నన్ను మన్నించి మాట్లాడుతున్నారే అంటే శ్రీవారికి— కోపం వచ్చిందన్న మాట? ఇదుగో ఇటు చూడండి, మీ కంత అనుమానం వుంటే మీ వస్తువులన్నీ సరిగ్గా వున్నాయో లేదో చూసుకోండి. నాక్కూడా ఆ శ్రమదేనికి?''

''ఇంతకీ మన వరండాలో అలా గురక పెట్టి నిద్రపోతుం దెవరు?''

''అబ్బ! మీరింకా 'యాక్షన్' వంచే స్తున్నారండి? ఆ ఎవర్ గ్రీన్ హీరో మీ ముందు దిగదుడుపేనంటే నమ్మండి మీకు ఆస్కార్ పద్మశ్రీ యేం ఖర్మ! పద్మ విభూషణే ఇస్తాను''

''అనవసరపు దబ్బా కట్టిపెట్టి వా డెవడో చెబుతావా, లేదా?—''

''హుం, అయితే బాగా వినండి, వాడే మీరు పంపిన తోటమాలి!''

''అలా అని వాడు చెప్పాడా?''

''వాడేం చెప్పలా — 'అమ్మగోరూ! మొక్కలకి నీళ్లు పోసేసానండి సినబాబు గోర్ని! పెదబాబుగోర్ని తంవరు రడీ సేస్తే నాను పిటంలో అల్లని ఇస్కూలుకి తీసుకు పోతానండి!' అంటే వాడిని మీరే పంపిం చారనుకున్నాను.''

''ఆహా!''

''ఏంవండీ! అయితే నిజంగా మీరు వాడిని పంపించలేదా!?''

''లేదు''

''వాడి సంగతి తర్వాత కనుక్కుం దురు గాని-ముందు భోజనానికి లేవండి''

''ఆ సంగతి తెల్పుగాని, ముందు నీవు కాస్త ''

''నోరు మూసుకుని లోపలికి వెళ్ళ మంటారు అంతేనా?

'' ''

* * *

''ఓయ్! నిన్నే! ఎవర్నువ్వు?''

''నానాండి! నానాండి! నాను రాంవు డ్నండి!''

ట్వింకిల్ ట్వింకిల్ ఫిల్మీస్టార్!

లక్ష్మిచేసే ప్రతి కేరక్టర్‌లోనూ
ఉంటుందో గమ్మత్తు
లక్షలు మించి చేస్తాయి ఆ మహానటి
హావభావాల కిమ్మత్తు
వెండితెరకు ఆమె నటన సాటిలేని
రివార్డ్
అందుకు ప్రతిగా అభిమానులు
అందిస్తారు అభినందల ఎవార్డ్.

—జి. యన్. సూరి



"నీ పేరు కాదు నే నడిగింది - నీ వెవరివని? ఎందుకిక్కడికి వచ్చావని?"

"తంవరికి తెలవ నట్లడుగుతా రేటండి?"

"నిజంగానే నీ వెవరో నాకు తెలియదు"

"నేను రాఁవణ్ణండి"

"ఇదివరకే చెప్పావుగా! ఎందుకొచ్చావో చెప్పు."

"పనిసేయడానికండి!"

"నీకు ఉద్యోగం లేదా?"

"మా బలేవారండి! నాకుద్దేగం లేకపోటమేమిటండి?"

"ఐతే నీకు వస్తున్న జీతం చాలటం లేదన్నమాట!"

"సాలకపోడమేటండి? ఒకుద్దోగానికి రెండు జీతాలైతేను?"

"ఏఁవిటీ! ఒక ఉద్యోగానికి రెండు జీతాలా?"

"అవునండి. ఒకటి పెద్ద జీతం! రెండోది పిల్ల జీతం"

"ఆ చెప్పేదేవో అర్థమయ్యేట్లు చెప్పవోయ్?"

"ఏటండి! తంఁవరికి ఆ మాత్తరం అరదం కాదా?"

"   "

"నాను మీ ఆఫీసులో వున్నండి!"

"వాట్! నీవు మా ఆఫీసులో వ్యూవినా?"

"అవునండి."

"మరి ఆఫీసుకి రాలేదేం? లీవ్ అప్లై చేశావా?"

"ఏంటండి? - మీరు మరీను! ఎనకటికి ఓ పాతబాబుగోరు కూడా ఓతూరిలానే పరాసికం ఆడేరు నాతో. ఏంటో! - మీ వోల్లతీరంతా ఒకటే బాబూ!"

"మరోసారి చెబుతున్నాను ఆ చెప్పేదేదో సూటిగా అర్థమయేలా చెప్పు"

"ఉత్తిపున్నేనికి అలా కోప్పడ్తారేటండి? నానుముందే సెప్పేను కదండి! మీ ఆఫీసులో వున్నని! నా ఇరవయ్యేల సరివీసులో పందొమ్మిదేల్లు సిల్లర నానెప్పుడూ ఆఫీసు ముకం సూల్లేదండి—ఏదో పెతినెల జీతానికి తప్ప! ఒకోసారి


ఆ కేసీరు బాబే నాకాడ కొచ్చేసి. యేలి ముద్దరేయించుకుని జీతం యిస్తుంటా రండి. ఆ బాబు మా దొడ్డబాబునేండి.''

''అయితే నీ వెప్పుడూ ఆఫీసుకి వెళ్ళ వన్నమాట!!''

"ఆ అవుసురం నాకు నేదండి ''

''అయితే రోజూ నీవేం జేస్తుం టావ్?''

''సేసేదే(వుంది? - నిన్నటిదాకా ఆ పాత మానేజరు గోర్కి యే(వి సేసానో త(వకి కూడా అదే సేస్తానండి ''



''నీవిలా ఆఫీసు పని చేయకుండా— ఆఫీసర్ల సొంతపనులు చేస్తున్నట్లు పై అధికార్లకి తెలిస్తే నీ. ఉద్యోగం ఏమా తుందో తెలుసా?''

''ఆ బయం నాకు నేదండి నానాఫీ సుకి పోకపోయినా - ఎల్లినట్టు, నెల్లో జులోగ్గుతూరి నావెడ్తన్న యేలిముద్దరలు న్నాయి కదండి! ఒకేల మీరన్నట్టు ఈయి సయం పెద్దోల్లకి తెలిస్తే-ఈడున్న పెద్దో ల్లకి లేని భయం నాకెందుకండి? ఆఫీ సుకో పనిసేసినా - సేయకపోయినా నా జీతం నాకొత్తాది కదండి? ఇక పోతే మీలాంటి పెద్దోల్లు నా కట్టం ఎలాగూ వుంచుకోరు కదండి?''

''అయితే రా(వుడూ! ఒక మాటడుగు తాను సూటిగా సమాధానం చెబుతావా?''


''అడగండి, మరి!''

''నేను మా ఇంటికి నిన్ను రమ్మన కుండా ఎందుకొచ్చావ్?''

''మా బలేవారండి మీరు!? ఇది నా లాటోల్లందరికీ 'ఆనవాయితీ' అయితే మద్దిలో మీకు సెప్పేదేటండి? ఇలా సేయ లేదనే నిసకార్నింగా ఆ మద్దిన మా వా దొకడి వుద్దేగం పోనాది కదండి!''

'' ''

''ఏంటి. బాబూ! అలా నా ముకంలోకి సోద్దెంగా సూస్తున్నారు మీ గురించి అమ్మ గారు ఎదురుచూస్తున్నారు. ఎల్లి నాలుగు మెతుకులు ఎంగిలి పడండి. నానలా ఇంటి కాడ కెల్లొస్తాను.'' ★



విజ్ఞాన వీధుల్లో...

సముద్రంలోంచి మంచినీరు

ఎటు చూచినా ఎడతెగని యంత్రాల రొద. ఆ రూమునిండా వెచ్చని ఆవిరులు వీస్తున్నాయి. అలసట లేకుండా అదేపనిగా పనిచేస్తున్నాయి మిషన్లు. యంత్రాల పనిని జాగ్రత్తగా వీక్షిస్తున్నారు చురుకైన పనివాళ్ళు. ఇంతలో సముద్రజలం వచ్చింది. దాన్ని తీసుకెళ్ళి ఒక యంత్రంలో పోశారు. చూస్తుండగానే ఆ సముద్రజలం కొన్ని స్టేజీలు దాటి యంత్రం చివరిభాగం ద్వారా బయటకు వచ్చింది. కాని ఆశ్చర్యం! ఊహించ నలవిగాని వింత!! ఇప్పుడు బయటకు వచ్చిన సముద్రజలం స్వచ్ఛంగా వుంది. దానిలో ఉప్పదనం లేదు.

ఇది మంత్రమూ కాదు, తంత్రమూ కాదు. వైజ్ఞానిక ప్రగతి ప్రసాదించిన యంత్రం ఇది. సముద్రజలాన్ని స్వచ్ఛజలంగా మార్చే ఈ యంత్రం శాన్ డియాగోలో వుంది. దాని పేరు 'ది క్లెయిర్ ఏంజిల్ డీసాల్టింగ్ ప్లాంట్' దీనివల్ల సముద్రజలంనుండి రోజుకు ఒక మిలియను గాలన్ల స్వచ్ఛజలం లభిస్తుంది.

నేటి ప్రపంచంలో నీటి సమస్య ఎంతో భయావహంగా పరిణమిస్తోంది. ప్రకృతిలో పుష్కలంగా లభించవలసిన నీరు రోజురోజుకు మాయమయిపోతూ వుంది. ఇవ్వాళ్టిరోజున బక్కెడు నీళ్ళకోసం బాధపడేవాళ్ళు కొందరుంటే, గుక్కెడు నీళ్ళకోసం అలమటిస్తూ గుటకలు మింగేవాళ్ళుగూడా కనిపిస్తారు. ఒక్కోసారి నీటి వనరులు, వర్షాలు సక్రమంగా లేనప్పుడు మనం నీళ్ళను కొనుక్కోవలసిన ఆగత్యం ఏర్పడుతుంది.

మనదేశంలోనే కాదు—ఈ సమస్య ప్రపంచమంతటా ప్రళయతాండవం చేస్తుంది. కనుకనే విదేశాల విశేషజ్ఞులు దీనికి పరిష్కారాన్ని పరిశోధించారు. భూతలంలో 3/4 వంతు సముద్రజలంతో కప్పబడివుంది గనుక దానిని త్రాగడానికి పనికవచ్చేట్లు చేయడం లాభదాయకమని కనుక్కొన్నారు. ఫలితంగా డీసాలినేషన్ పుట్టింది. అంటే లవణహరణక్రియ. ఈ ప్రక్రియలో సముద్రజలం స్వచ్ఛజలంగా మారుతుంది.

ఉప్పునీటిని పానయోగ్యంగా తయారుచేయడానికి చాలా మార్గాలున్నాయి.

ఆలపాటి

కాని తక్కువ వ్యయంతో ఆ పని చెయ్యటం చాలా కష్టమైన విషయం. అనేక దేశాల్లో ఈ ప్రక్రియ అవలంబించబడుతుంది కాని, ఇంధనాలు చౌకగా లభ్యమయ్యే దేశాలకు ఈ ప్రక్రియవల్ల ఎన్నో ప్రయోజనాలు వున్నాయి. సముద్రజలాన్ని పరిష్కరించే ప్రక్రియల్లో ఎన్నో విధాలు వున్నాయి కొన్ని పద్ధతులు శతాబ్దాల తరబడిగా తెలిసినవైతే, కొన్ని ఇటీవలనే వెలుగును చూచినవి.

ఈ ప్రక్రియల్లో మరింత పాతపద్ధతుల్లో ఒకటి స్వేదనం. ఈ స్వేదనక్రియలో సముద్రజలాన్ని కాచినప్పుడు ఉప్పు అడుగుభాగంలో మిగిలిపోయి మంచినీటి ఆవిరి బయట పడుతుంది తరువాత ఆ మంచినీటి ఆవిరిని చల్లబరిచి మంచినీరు పొందబడుతుంది ఈ స్వేదనక్రియలో అనేక విధాలున్నాయి (1) వర్టికల్ ట్యూబ్ డిస్టిలేషన్ (2) మల్టిస్టేజ్ ఫ్లాష్ డిస్టిలేషన్, (3) మల్టీ ఎఫెక్ట్ మల్టిస్టేజ్ డిస్టిలేషన్, (4) వేపర్ కంప్రెషన్ డిస్టిలేషన్, (5) సోలార్ హ్యూమిడిఫికేషన్ వగైరా

ఈ విభిన్న విధానాలలోనూ అనేకరకాలుగా సముద్రజలం కాచబడి, దాని ఆవిరి చల్లార్చబడుతుంది అలా స్వచ్ఛజలం తయారు చేయబడుతుంది

సోలార్ హ్యూమిడిఫికేషన్ విచిత్రమైన విధానం ఇందులో 'సోలార్ స్టిల్' అనే సాధనం ఉపయోగించబడుతుంది సముద్రజలం ఈ సాధనం అడుగుభాగంలో వుంటుంది. దీని ఉపరితలం గాజుతో చేయబడి వుంటుంది నల్లటిరంగులో వున్న అడుగుభాగం గాజు ఉపరితలం ద్వారా సూర్యుని వేడిమిని గ్రహించి, వేడెక్కి ఆవిరౌతుంది గాజు ఉపరితలం నల్లటి అడుగుభాగంలాగా వేడెక్కకపోవటంవల్ల, దాని అంచుల కంటుకున్న ఆవిరి సంకోచించి స్వచ్ఛజలం ఏర్పడుతుంది ఇందులో ఇంధనాలు వాడకుండా, ప్రకృతి లభ్యమైన సూర్యరశ్మిని వాడుకోవడం విశేషం

ఇంకో ముఖ్యమైన పద్ధతి స్ఫటికీకరణం. లవణజలాన్ని కాచి చల్లబరిచినపుడు స్వచ్ఛజల స్ఫటికాలు ఏర్పడుతాయి. కనుక స్ఫటికీకరణంద్వారాగూడా సముద్రజలాన్నుండి స్వచ్ఛజలాన్ని పొందడం సాధ్యపడుతుంది. సముద్రజలంలోని వాయువుల్ని తొలగించి, దానిని వేడిమార్పిడిద్వారా చల్లబరిచి ఆవిరి చేయడంవల్ల స్వచ్ఛజల స్ఫటికాలు ఏర్పడతాయి. మిశ్రమంలోనుండి ఆ స్ఫటికాలను వేరుచేసి కరిగించడంతో స్వచ్ఛజలం లభిస్తుంది. ఇలాగే అయానీకరణం, ఎలక్ట్రో డయాలిసిస్, ట్రాన్స్‌పోర్ట్ డెప్లీషన్, రివర్స్ ఆస్మాసిస్ మున్నగు రసాయనిక, విద్యుచ్ఛక్తి సంబంధమైన పద్ధతులద్వారా సముద్రజలం స్వచ్ఛజలంగా మారుతుంది.

పైన చెప్పిన విభిన్న పద్ధతులద్వారా లవణహరణ క్రియను సాధించడానికి ప్రయత్నాలు జరిగాయి. ఈ దిశలో ఒక విషయం ముఖ్యంగా పేర్కొనాలి. సముద్రజలాన్ని స్వచ్ఛంగా మార్చడంతోబాటు విద్యుచ్ఛక్తి ఉత్పత్తినిగూడా సాధించవచ్చు. కాబట్టి ఈ రెండు ప్రయోజనాలను ఒకేసారిగా సాధించే ఉమ్మడి ప్రయత్నాలు ఆర్థికదృష్ట్యా అధిక ప్రయోజనకరం. అంతేకాదు, ఈ రెండు ప్రయోజనాలతోపాటు యింకో ప్రయోజనాన్నికూడా సాధించవచ్చు అదే సముద్రజలం

నుండి ఉప్పు, మెగ్నీషియం, పొటాషువంటి వ్యాపార విలువలు కలిగిన ఖనిజాలను వెలికి తీయడం.

బ్రిటను, అ సం. రా ఈ విషయంలో మొదట్లో శ్రద్ధ తీసుకున్నాయి. కాని, క్రమంగా జపాను, ఫ్రాన్సు, జర్మని, ఇటలీ మున్నగు దేశాలు ఉమ్మడి కృషి చేయనారంభించాయి 1965 నుండి బ్రిటిషు గవర్నమెంటు డీసాల్యూషన్ రిసెర్చి మరియు డెవలప్‌మెంటు కోసం శ్రద్ధ తీసుకుంది. దానికోసం యునైటెడ్ కింగ్‌డమ్ అటామిక్ ఎనర్జి అథారిటీని స్థాపించింది

ఇదివరలో డీసాల్యూషను ప్రక్రియకోసం ఆయిలు, నేచురల్ గాసు, బొగ్గు మున్నగు పదార్థాలను వాడుకున్నారు కాని ప్రస్తుతం బ్రిటను వగైరా దేశాల కృషితో శక్తిని యాంత్రికంగా గానీ, విద్యుచ్ఛక్తి ద్వారాగానీ వాడుకోవాలని ఆలోచిస్తున్నారు కారణం— ఆయిలు, బొగ్గు, నేచురల్ గాసు, వగైరా పాత ముడిపదార్థాల ధరలు విపరీతంగా పెరిగిపోవడమే!

తమిళనాడులో గూడా ఈ ప్రక్రియ ప్రారంభించాలని ఆలోచనలు జరిగాయి కాని విపరీతమైన ఖర్చు ఆ ఆలోచనలు కార్యరూపం దాల్చకుండా అడ్డు పడుతున్నాయి భారతదేశం గూడా ఈ విషయంలో ముందంజ వేస్తుందనీ, ఉమ్మడి ప్రాజెక్టులద్వారా సముద్రజలం నుండి స్వచ్ఛజలాన్నీ, విద్యుచ్ఛక్తినీ, ఖనిజాలనూ కైవసం చేసుకుంటుందని ఆశిద్దాం.

(ఈ వ్యాసం రాయడానికి కావలసిన సమాచారం అందించిన తమిళనాడు వాటర్ అండ్ డ్రైనేజిబోర్డు డిప్యూటీ ఛీఫ్ ఇంజనీర్ శ్రీ రామన్ గారికి కృతజ్ఞతలు.)

నిర్వచనాలు

భగవంతుడు లోకంలో ధనవంతులు, దరిద్రులు అను రెండు జాతులను సృష్టించిన మహానుభావుడు

జీవితం ప్రయివేట్ విద్యార్థిగా పాల్గొనడానికి వీలులేని పాఠశాల.

పెళ్ళి జీవితాన్ని కాపీరైట్స్ యిస్తూ అమ్ముకోవడం

భర్త యువతి బాల్య రుగ్మతలన్నీ కుదిర్చే ప్లాస్టరు పట్టీ

బంధువులు నిన్నెప్పుడూ సుఖంగా వుండనీయని జనం

సభాసదులు ఏమిటో చూద్దామనే జిజ్ఞాసకు ఫలితం అనుభవిస్తున్న వాళ్లు.

గ్రంథ చౌర్యం పేరు చెప్పిచేసే దొంగతనం.

సైకాలజిస్టు మన తత్వాం గ్రహించి మన మనసులో మాట ఏమిటని తన మనసుకు తోచిందే చెప్పి ఒప్పించే ఇంద్ర జాలికుడు.

—అంగర కృష్ణారావు.

మోడరన్ గీతోపదేశం

పాంచజన్యం పూరించవోయ్ బావా
అన్నాడు పార్థుడు తల ఎగురవేస్తూ.
ఆరడుగుల అర్జునుని, చేతిలోని గాండీవాన్ని
చూచి యదునందనుడిలా అన్నాడు.
"ఇది అలనాటి కురుక్షేత్రం గాదు
ఆటం బాంబులకు సుక్షేత్రం,
నీ అస్త్ర శస్త్రాలు పనికిరావు
అణ్వస్త్రాలు మెండుగా కావాలి,
ఈ నాలుగు గుఱ్ఱాల రథం లాభంలేదు
'గ్నాట్' విమానాలు–సోబర్ జట్‌లు కావాలి,
విల్లంబుల అక్షౌణీలు పనికిరావు
మరతుపాకుల బెటాలియన్స్ కావాలి,
జల స్తంభన విద్య ఈనాడూ వుంది
జలంతర్గాముల అవసరమూ వుంది,
అలనాటి పద్మ, గరుడవ్యూహాలు కాదు
ఈనాటి యుద్ధ తంత్రాలు తెలియాలి,
సూర్యాస్తమయంతో యుద్ధం ముగిసే దానాడు,
అప్పటినుండే అసలు యుద్ధం ప్రారంభ మీనాడు,
కురుక్షేత్ర మొక్కటే రణరంగ మానాడు
కీలక రంగాలన్నీ కురుక్షేత్రా లీనాడు,
భీష్మ, ద్రోణులతో పోరాడినట్లు గాదు
భీషణ ద్రోహులతో పోరాడా లీనాడు,
ఎదురెదురుగా నిల్చి పోరాడా రానాడు
ఎరక్క ఆ పని చేసేవు ఈనాడు"
గీతోపదేశం చేస్తున్న కృష్ణుని జూచి, కిరీటి
'ఇక పాంచజన్యం పూరించకు బావా
పలాయనం చిత్తగిద్దాం రావా' అన్నాడు.

—భాగవతుల నాగరాజు, L. M. E.



పాపారావు గారింట్లో దొంగలు పడ్డారనీ. చాలామట్టుకు దోచుకు పోయారనిన్నీ విన్న ఆ వూరిలో వారంతా- తమ ఇళ్ళల్లో దొంగతనం జరిగినట్టే భావించి చాలా విచారించారు

అతని విషయంలో అందరూ అలా అనుకున్నారంటే అందుకు అతని పలుకుబడీ మంచి పేరే కారణం!

రెండుసార్లు అతను మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికయినాడంటే ఆ వూరిలో అతనంటే ఎంత అభిమానమో తెలిసిపోతుంది. ఆ మంచితనంవల్లనే, యీసారి ఛైర్మన్‌గా కూడా ఎన్నికయాడు. వచ్చే ఎన్నికలకు ఎమ్. ఎల్. ఎగా నిలబడాలని కొందరు సలహా లిస్తున్నారుకూడ

అతను కౌన్సిలర్ గా వున్నప్పుడే తన హేను ఇళ్ళవాళ్ళకి కొళాయిలు వచ్చేట్టు వార్డుకు, కొళాయిలూ, ట్యూబులైట్లూ, చేశాడు.
తారు రోడ్డూ వేయించాడు. పది పది ఉపకారం అయితే చేస్తాడుగాని

ద్వివేదుల సోమనాథశాస్త్రి

దానికి తగ్గట్టుగా 'తింటాడు' అని కూడా కొందరంటారు మరి అవి కిట్టని మాటలో, ఏమో భగవంతునికే తెలియదు.

ఎవరెలా అనుకున్నా లోలోపలే_ పైకిమాత్రం అందరూ మంచివాడనే అంటారుగాని చెడ్డవాడని అనడానికి ధైర్యం చాలదో ఏమో!

ఈ దొంగతనం కూడా పాపారావు గారు వూర్లో వుంటుండగా చేయడానికి ఎవరికయినా ఎన్ని గుండెలుండాలి? అతను సకుటుంబ సమేతంగా, వారిదగ్గర బంధువుల వివాహానికి వెళ్లినపుడు జరిగింది.

తిరిగి రాగానే వూళ్ళో వాళ్ళందరూ పరామర్శించడంతోనే ఒక నెల్లాళ్ళు వూపిరి తిరక్కుండా పోయింది! ఎంత మంచివారయినా చైర్మన్ గారింట్లో దొంగ తనం జరగడం ఏమంత జరగకూడని పని కాదుగా .. కాని . అక్కడే అందులో విశేషం వున్నది.

ఇంత దొంగతనం జరిగినా చైర్మన్ గారు పోలీసు రిపోర్టు యివ్వలేదు! ఇదిగో యీ పనే అందరినీ ఆశ్చర్యంలో ముంచింది; సన్నిహితులూ, చాలా పరిచయం కల వాళ్ళూ ఎవరయినా "ఏమిటిది వూరుకున్నారేం?" అని అడిగితే_

"పోన్లెద్దురూ అయిందేదో అయిపోయింది_ ఇదంతా శాశ్వతమా ఎలా వచ్చింది అలాగే పోయింది. మళ్ళీ పోలీసులూ, గొడవా_ తీరా యిచ్చినా పోయినవి దొరకడం కల్ల! ఇహ ఈ ఎంక్వయిరీలూ, అవీ, మనస్సిమిత్తం లేకుండా పోవడం_ ఆ పట్టుకుపోయిన వాళ్ళనే బ్రతకనీండి! ఎవడు మూడు ఏళ్లలు బ్రతకాలి?_" అని నిర్వికారంగా అంటూంటే మరీ మరీ విస్తుపోయారు.

ఈ మాటలు విన్న వారందరికీ_ వెనకటికి బుద్ధుని కథల్లో మహానుభావుడు జ్ఞాపకం వచ్చాడు.

అందుకే అందరూ "మహానుభావులు అందరికీ అలా వూరుకోడం సాధ్యమా?" అనీ_

"మొదటినుండీ అతను అంతే, ఎంత మంచివాడు కాకపోతే .. అంత వితరణ సహనం వుంటుంది? .." అనీ అన్నారు.

"అదేంకాదు ఆయన మాటలు విన లేదా? ఎలా వచ్చింది అలానే పోయింది అంటే అర్థం ఏమిటి? పోయిందంతా అలా ఆర్జించినదే కదా! ఎంతమంది బుర్రలు కొట్టినదో? అందుకే గప్ చిప్ గా తేలుకుట్టిన దొంగలా వూరుకున్నాడు!" అని కూడా కొందరు అనుకోకపోలేదు నేపథ్యంలో.

చైర్మన్ గారింట్లో దొంగతనం విషయం అందరూ మరిచిపోయే వేళకి హఠాత్తుగా మరో వింత ప్రజలలో గుప్పుమంది___

"చైర్మన్ గారింట్లో పోయిన వస్తువులు కొన్ని దొరికాయి. దొంగలని పట్టుకున్నారు!" అన్నది.

"మంచి వాళ్ళకు దేముడే సాయం చేస్తాడు! ఆయన ఒకరికి అన్యాయం చేయలేదు .. కష్టార్జితం కాబట్టి దానంత టదే తిరిగి నడుచుకు వచ్చింది!" అని కొందరంటే___

"ధనవంతుల మూట దేముడే మోస్తాడంటారు_ మనలాటి వాళ్ళింట్లో దొంగతనం జరిగితే మళ్ళీ దొరకడం కూడానా? ఆయన చైర్మన్ కాబట్టి దొరికాయి" అని కొందరన్నారు ___

ఇంతకీ అవి ఎలా దొరికాయీ అంటే "తాడు కదిపితే డొంకంతా కదిలిం దంటారే" అచ్చంగా అట్లాగే అయింది

చైర్మన్ పాపారావు గారింట్లో దొంగతనం జరిగిన నెల్లాళ్ళలోనే పోలీస్ కమిషనర్ గారింట్లో కూడా దొంగతనం జరిగింది.

ఈ దొంగతనం జరగడం చాలామందికి సరదాగానే వుంది, ఎందుకంటే— దొంగ యింట్లో కన్నం వేసిన దొంగలంటే మాటలా? అందుకే అదే తాజావార్త అయింది అందరికీ!—

"వీడెవడో దొంగల్లో దొరలా వున్నాడురోయ్! ఎక్కడ వేయాలో అక్కడే వేశాడు!" అని అనుకున్నారు!


ఈ సంగతి అలావుంచి అసలు విషయం మరొకటి వుంది!

తమ స్వంత యింటిలో దొంగతనం జరిగింది కాబట్టి, పోలీస్ కమిషనర్ ప్రసాదరావుగారు, అహోరాత్రులూ, నిద్రాహారాలు మాని, ఆ వూర్లో పాత, క్రొత్త దొంగలను, పురుగులను ఏరినట్టు ఏరి పారేశారు!

ఆఖరికి దొంగ దొరికిపోయాడు కమిషనర్ గారి వస్తువులతోపాటు చైర్మన్ పాపారావుగారి, ప్రాణప్రదమయినవీ— అతి విలువయినవీ అయిన వస్తువులు, డాక్యుమెంటులూ, కొన్ని దొరికాయి. అదీ విశేషం!

అంతవరకూ బాగానే వుంది! అక్కడే వచ్చింది అసలు తంటా!

చైర్మన్ గారి శ్రేయోభిలాషులు చాలా సంతోషించారు యీ వార్త విని. అది సహజమే కదా? .. కాని ఏదో సామెత చెప్పినట్టు— అసలు పాపారావుగారికి— సంతోషం కలగకపోగా, మీదు మిక్కిలి చాలా విచారంతో కృంగిపోడం చూస్తే ఎవరికయినా ఆశ్చర్యం కలగక పోదు!



అందులో ఏం కుంభకోణం వున్నదో మరి!_

చైర్మన్ పాపారావుగారికి, పోలీస్ కమిషనర్ ప్రసాదరావుగారికి పడదని జనం సూచా వాచాకా అనుకుంటున్నా- యీసారి అందరికీ తెలిసిపోయింది. కాని ఎంత పడకపోయినా యిద్దరూ ఎన్నడూ మాటామాటా అనుకోలేదు!

ఇద్దరి మధ్యా పొగలూ, సెగలూ రగులుతున్నా మర్యాద అనే ముసుగు కప్పుకొని ఎవరూ బయట పడేవారు కారు! పెద్దమనుషుల నిజస్వరూపాలు యిలాగే వుంటాయి కాబోలు!

అయితే ఇప్పుడు జరిగిన సంఘటనలో ప్రసాదరావుగారు, పాపారావుగారికి వారి పోయిన వస్తువులనుకూడా పట్టుకొని వుపకారమే చేశారు గాని_యిందులో అప కారం ఏముంది? అని పామరులు అను కున్నారు! కాని_

"అసలు పోయిన వస్తువులు దొరకక పోయినా మంచిదే! ఆ దొంగ పట్టుబడ కండా వుండినా బావుండేది" అని పాపా రావుగారు ఎందరు దేముళ్ళకు మొక్కు కున్నారో!

ఆ దొంగను పట్టుకొని_ ఆ పోయిన సామాన్లను_ అనేకన్నా- పాపారావు గారి 'యింటిగుట్టు'ను బయట పెట్టి ప్రసాదరావు యీ నాటికి తన 'కసి' తీర్చుకున్నాడు.

తను చిత్తుగా ఓడిపోయినట్టే భావిం చాడు పాపారావు. ఏ క్షణంలో నయితే తన పోయిన వస్తువులు బయట పడ్డాయని విన్నాడో_ఆ పోయిన వాటిని నెమరు వేసుగుని గుండెలు పట్టుకున్నాడు!

వెంటనే వసుదేవుణ్ణి తలపోస్తూ కమిషనర్ గారింటికి బయలు దేరాడు.

అభినందించడం, కృతజ్ఞతచూపడం, పోయి ప్రాధేయ పడడం మొదలెట్టాడు.

ఛైర్మన్ గారిని చూస్తూనే కమీషనర్ గారు చిరునవ్వు లొలకబోశారు. అతనికి ముందే తెలుసును పాపారావు తన యింటికిలా రాక తప్పదని. అంచేత 'విష్' కూడా చేయలేదంటే, పాపారావు గారి స్థితి ఎంత దిగజారి పోయిందో తెలుస్తూంది!

"ఏమిటిలా చేశారు?" అనడిగాడు పాపారావు, పాపారావుగా_

"ఏముంది? నా విధి నేను నిర్వర్తిం చాను!" అన్నాడు కమిషనర్ హోదాలో ప్రసాదరావు.

"నేను మీకేమీ రిపోర్టు యివ్వలేదే?"

"ఎవరు రిపోర్టు యిచ్చినా, యివ్వక పోయినా నేరస్థులను పట్టుకోవడం మా పోలీసుల కర్తవ్యం, ఆ అధికారం మాకు వున్నదని తమకు తెలియదా? ఆ మాటకొస్తే దొంగలందరూ మాకు రిపోర్టు యిచ్చే దొంగతనాలు చేస్తు న్నారా? .. అలాగని దొంగలను పట్టు కోడం మానేస్తామా?"

దొంగలు_ దొంగలు అని మాటిమాటికీ ప్రసాదరావు అంటూంటే_ పాపారావుకి అదోలా వుంది. భుజాలు తడువుకుంటు న్నట్టు.

"దొంగలను పట్టుకున్నారు సరే!... కాని మా యింట్లో సామాన్లు తిరిగి దొరికినట్టు చెబితే చెప్పేరు అదీ బాగానే వుంది .. కాని_ నాదొక రిక్వెస్టు!"

"కొన్ని బయటపెట్టమంటారు...మరి

★ ఇంగ్లండులో హంఫ్రీ క్రై నాస్టన్ అనే గజదొంగ ఇసబెల్ అనే కులీన స్త్రీని పెళ్ళాడేసి అనక పదేళ్ళలో విడాకులు కూడా ఇచ్చేశాడు. పదిహేను సంవత్సరాల తర్వాత మేరియన్ అనే ఆమెను పెళ్లాడాడు. కాని పాపం! అతనికి మరో పదమూడేళ్ల తర్వాత తన మరణశయ్యపై నున్నప్పుడుగాని ఇసబెల్, మేరీయన్‌లు ఒక్కరేనని తెలియలేదు!

—సేకరణ 'జయ'

కొన్ని వద్దంటారు! అంతేనా?''

''మరేం! బాగా గ్రహించారు!''

''చూడండి మీకు జ్ఞాపకం వుందో లేదో! నేను ఆయా సందర్భాల్లో హెచ్చరిస్తూ వచ్చాను .. కాని అప్పట్లో మీ పదవి చూసుకొని ఖాతరుచేశారు కాదు! ఇప్పుడేం ప్రయోజనం చెప్పండి?''

''అంత నిర్మోహమాటంగా మాటాడకండి.. పదవులు అప్పుడూ వున్నాయి- యిప్పుడూ వున్నాయి కాకపోతే మనం మనం ఒకటే- యీ వుపకారం వృత్తి నేపోదు!''

''పాపారావుగారూ, క్షమించండి! మేమంత నిర్మోహమాటంగా వుండకపోతే యీ పోలీసు వుద్యోగం ఎలా చేయగలం?''

''మీరు నామీదే యింత కక్షకట్టడానికి కారణంఏమిటో తెలియడంలేదు!''

''ఏదో కొంతమందికి, ఉపకారాలు చేసి, వందిమాగధులను కూర్చుకొని- పేరు, పలుకుబడి సంపాదించి మసిపూసి మారెడుకాయి చేస్తే లాభం లేదండి! పాపారావుగారూ! . నోరు విప్పలేని ఎంతోమంది- మీ చర్యలవల్ల నామరూపాలు లేకుండా పోయారు! ఆ సంగతి నాకు తెలుసు!'' అని అన్నాడు ప్రసాదరావు గంభీరంగా.

''అయిందేదో అయిపోయింది యీ పదవిలో వున్నాక నేనొక్కడినే అలాటి పనులు చేస్తున్నానా? పోనీలెండి మీ మాటకు నే చెప్పడు కాదన్నాను? .. మీరూ మీ అభిప్రాయం ఏమిటో చెప్పండి! మనలో మనకు ముసుగులాట ఎందుకు?''

''మీరు చేసినవన్నీ కోర్టులో ఒప్పేసుకోండి! గవర్నమెంటు విధించిన శిక్ష ఆనందంగా అనుభవించండి. ఇదే నా అభిప్రాయం!''

ఆ మాట విని ఆశ్చర్యపోయాడు పాపారావు! ఎన్నివిధాల ప్రయత్నించినా ప్రసాదరావు లొంగకపోవడం అతనికి విచిత్రంగానే వుంది!

''అలాగే చేస్తే మీ వరకూ రావడం ఎందుకు? మరోసారి ఆలోచించండి! అభివృద్ధిలోకి రావలసినవారు!''అన్నాడు ఆఖరికి.

''మీ వుద్దేశ్యం తెలిసిందిగాని, అలాటి వాటికి ప్రలోభ పడేవాడినికాను అందువల్ల యిక యీ ప్రసంగం అనవసరం .. ఇహ మీరు దయచేయవచ్చు!'' అని అక్కడనుండి లేచిపోయాడు ప్రసాదరావు

ఒక పోలీసు కమిషనర్, చైర్మన్‌ని అలాటి మాటలాడి అమర్యాద చేశాడంటే మరో సమయంలో ఎలా పరిణమించేదో

గాని_ ఆ పరిస్థితిలో_ చైర్మన్ పాపారావు తలవంచుకు వెళ్ళిపోక తప్పలేదు!

తర్వాత కోర్టులో_ చైర్మన్ గారింట్లో దొంగతనం చేసిన దొంగ, చైర్మన్ గారూ కూడా బోనులో నిలబెట్టబడడం వింతలో వింత అయింది!

కాకపోతే చైర్మన్ గారింట్లో దొంగ లించిన దొంగ, అసలు గవర్నమెంటు దొంగను పట్టించాడు!

చైర్మన్ గారింట్లో దొంగతనం చేసి నందుకు ఆ పేరులేని దొంగనూ, గవర్న మెంటును మోసం చేసినందుకు పేరున్న పాపారావునీ పట్టుకున్నారు.

చైర్మన్ పాపారావుగారి అసలు స్వరూపం బయలుపడి అందరూ ముక్కుల మీద వ్రేళ్ళుంచుగున్నారు.

"దీనివెనక ఏదో రాజకీయపు ఎత్తు వుందని" కొందరన్నారు!

"ఈ దొంగతనం యాదృచ్ఛికంగా జరిగింది కాదని జరిపించిందని" కూడా మరికొందరు అన్నారు.

"కమిషనర్ గారింట్లో దొంగతనం జరగనే లేదని_ కాని ఆ మిష మీద చైర్మన్ గారింట దొంగతనంలో దొరికిన 'విలువయిన' వస్తువులను బయటపెట్టి పాపారావును పట్టుకోడం కోసం ఎవరో చేసిన తంత్రం యిదంతా!" అని కూడా చెప్పుకున్నారు.

"అసలు చైర్మన్ గారింట్లో ఈ ఎత్తు మీదే దొంగతనం జరిగిందని" నిశ్చయిం చారు కొందరు

ఆ పోయిన వాటిల్లో చాలా "బ్లాక్ మన్"కి సంబంధించిన కాగితాలూ లేండ్ సీలింగ్ వచ్చాక భూముల పంపకాలకు సంబంధించిన రహస్య పత్రాలూ బేంక్ ఎంకౌంట్లూ, యిలాటివెన్నో బయట పడ్డాయి.

ఇదంతా ఒక పథకం మీదే జరిగిందని అందరకూ తెలిసిపోయింది

చాలా కాలంనుండి చైర్మన్ పదవికి పోటీచేస్తూ పాపారావుగారి పలుకుబడికి విసిగిపోతూ వున్న "రాజారావు" ఆ స్థానాన్ని ఆక్రమించడానికి వేసిన ఎత్తే యీ రాజకీయ చదరంగంలో ఒక భాగ మని, పాపారావుగారి పతనానికి యిదే కిటుకని చాలామందికి తెలియదు! *

★ 'పురుషుడికి స్వర్గప్రవేశం లేకుండా చేసేది 'పాపం.' ఆ పాపానికి పునాది స్త్రీ. అందుచేత ఈ యూనివర్శిటీలో స్త్రీలకు ప్రవేశము నిషేధించబడినది.'

1377 లో ఇటలీలోని బొలోనా యూనివర్శిటీ చేసిన ప్రకటనలోని మొదటి వాక్యమిది. అంతకుముందు విశ్వవిద్యాలయాలలో స్త్రీలు చదువు తున్నప్పటికీ యీ ప్రకటన తర్వాత అతి స్వల్పకాలంలోనే పాశ్చాత్య దేశాలలోని విశ్వవిద్యాలయాలన్నీ స్త్రీల ప్రవేశం నిషేధించాయి. 456 సంవత్సరాల తర్వాతగాని ఉన్నత విద్యకు స్త్రీల కవకాశం కలుగలేదు. 1833 లో ఓహియోలోని ఒబర్లిన్ కాలేజి స్త్రీలకు విద్యాలయ ప్రవేశం పునః ప్రారంభించింది.

—సేకరణ : 'జయ'

వస్తుగుణ విశేషములు

సుగుణ

గోరింట

గోరింటాకు అలంకారానికే గాక ఆరోగ్యానికి కూడ మంచిది. గోరింటాకును ఇష్టపడని ఆడపిల్లలుండరు ఆషాఢ మాసంలోనూ తద్దిపండుగలకూ గోరింటాకు పెట్టుకోవడం మన ఆచారాల్లోనూ, అలవాట్లలోనూ వకటిగదా! ఉత్తర హిందూస్థానంలో పెళ్ళికూతుళ్ళకు అరిచేతులకూ, పాదాలకూ గోరింటాకుతో చక్కని డిజైన్లు పెట్టి అలంకరిస్తారు. గోరింటాకు పెట్టిన చేతులు, పాదాలు, గోళ్లు, వేళ్లు చక్కని ఎఱుపురంగుతో అందంగా ఉండటమే గాక గోళ్ళ సంబంధమైన వ్యాధులు రాకుండా కాపాడుతుంది

గోరింటాకు రసము కొబ్బరి నూనెలో కలిపి తలకు మర్దనచేస్తే వెంట్రుకలు గట్టిపడతాయి.

ఆకు నూరి కణతలకు పట్టువేస్తే తలనొప్పి తగ్గుతుంది గోరింటాకు కషాయము కాలిన పుండ్లు, వేడినీళ్ళవలన కలిగిన పుండ్లకు పూస్తే పుండు త్వరగా మాని మంట తగ్గును. గోరింట పువ్వులు మూట గట్టి తలక్రింద దిండుగా పెట్టుకుంటే త్వరగా నిద్రపడుతుంది.

గోరింటాకు కషాయంలో మాదీఫల కాయల చూర్ణం, కాచుచేర్చి పుక్కలించిననోటి పూత తగ్గుతుంది. ఈ యాకు రక్త దోషమును పోగొట్టును.

గజ్జి, చిడుము మొదలైన చర్మ వ్యాధులకు గోరింటాకు రసము పూసిన తగ్గును.

ఈ యాకు నూరి స్ఫోటకం వచ్చినవారి అరికాళ్ళకు కట్టిన కండ్లలో స్ఫోటకము తగులదు. పాదముల మంటలుకూడ తగ్గును.

ఆకు చూర్ణములో నీరు కలిపి ఉడికించి కట్టిన మేహవాత నొప్పులు తగ్గును. కుష్ఠు లాటి కఠిన చర్మవ్యాధులకు కూడ ఈ యాకు నూరి పూసిన తగ్గును. ఏ విధమైన గాయానికైనా గోరింటాకు నూరి కట్టిన గాయము త్వరగా మాని చర్మము త్వరగా దళసరి బారి బాగవుతుంది.

గోరింట గింజల చూర్ణము దాల్చిన చెక్క రసముతోగాని పాలతోగాని ఇచ్చిన గ్రహణి కట్టును

★ వోటర్ వాన్‌ట్వెల్లర్ అనే మహాశయుడు (1633-1638) కాలంలో న్యూ నెదర్లాండ్ గవర్నరుగా పనిచేశాడు ఆయన ఎత్తు 5 అడుగుల 6 అంగుళాలు కాగా, చుట్టుకొలత 6 అడుగుల 5 అంగుళాలేమరి। రోజులో 16 గంటలకాలం తిండికీ, నిద్రకీ అంకితం చేస్తున్నాడన్న అరోపణపై తిరిగి వాళ్ల దేశానికి పిలిపించారట ఆయనను ।

—సేకరణ : 'జయ'



ఎండ... భయంకరమైన ఎండ... రోళ్ళను రోకళ్ళను పగుల గొడ్తున్న రోహిణికార్తె ఎండ... ప్రపంచాన్నంతా నాపాం బాంబులా మాడ్చి మసిచేస్తున్న ఎండ... సమస్త ప్రాణకోటిని పెనంమీద వేయిస్తున్న ఎండ... కసిగా ఎండ... క్రూరంగా ఎండ కర్కశంగా ఎండ.

ఎండ తాచుపాములా బుసకొడ్తోంది.

కొండ చిలువలా ఆవులిస్తోంది.

పెద్దపులిలా గర్జిస్తోంది.

కార్చిచ్చులా వ్యాపిస్తోంది.

ఆ ఎండలో కూర్చొని రంగమ్మ కంకర రాళ్ళను పగులగొడ్తోంది. ఆమెతో పాటు అక్కడ ఇంకో పదిహేనుమంది దాకా ఆడవాళ్ళు పనిచేస్తున్నారు. పెద్ద పెద్ద రాళ్ళను తమ చేతుల్లో ఉన్న సుత్తెలతో చిన్నచిన్న కంకరరాళ్ళుగా పగుల గొడ్తున్నారు. వాళ్ళ సుత్తెల ధ్వనులు ఒక క్రమమైన పద్ధతిలో

మ్రోగుతూ ఒక వింత సంగీతాన్ని సృష్టి స్తున్నాయి.

అక్కడికి కొంచెం దూరంలో నలభై మంది దాకా మగవాళ్ళు పనిచేస్తున్నారు. వాళ్ళు అక్కడొక బ్రిడ్జిని కట్టే కార్య క్రమంలో నిమగ్నులై ఉన్నారు. కింద ఓ చిన్న నది. ఆ నదిలో మరో ముప్పయిమంది దాకా ఆడవాళ్ళు మగ వాళ్ళు నదిలోని ఇసికను ఓ లారీలోకి ఎత్తుతున్నారు. పనులన్నీ చకచకా జరిగిపోతున్నాయి. అంత భయంకరమైన ఎండ వాళ్ళమీద తన ప్రభావాన్ని చూపించలేక పోతున్నది. వాళ్ళంతా చెమటలు కారుతున్న అర్థనగ్న శరీరా లతో .. అచంచలమైన దీక్షతో ఆ బ్రిడ్జిని కట్టే పనిలో మునిగి ఉన్నారు. వాళ్ళతోపాటే కొంచెం దూరంలో గొడుగులు పట్టుకొని వాళ్ళకు ఆజ్ఞలు పురమాయిస్తున్నారు ఇద్దరు మేస్త్రీలు.

అక్కడ పనిచేస్తున్న వాళ్ళంతా వడ్డెరవాళ్ళు. బ్రిడ్జికి కొంచెం దూరం లోనే వాళ్ళ గుడిసెలున్నాయి. ఆ బ్రిడ్జి కట్టటం పూర్తికాగానే వాళ్ళు అక్క ణ్ణించి వెళ్ళిపోతారు మళ్ళీ ఎక్కడ పని దొరికితే అక్కడ గుడిసెలు వేసు కుంటారు వాళ్ళకొక స్థిరమైన ఇల్లు వాకిలీ అంటూ లేవు. ఆస్తిపాస్తులంటూ లేవు స్వంత ఊరు, రాష్ట్రం, ప్రాంతం అంటూ లేవు వాళ్ళకు భారతదేశంలో అన్నింటికంటె పవిత్రమైన ఓటు కూడా ఉందో లేదో చెప్పలేం వాళ్ళకు ఈ దేశాన్ని పాలిస్తున్న దెవరో తెలియదు. వాళ్ళకు తెలిసిందల్లా ఒక్కటే- ఎండా, వాన, చలి మొదలైన ప్రకృతి శక్తులకు అతీతంగా రెక్కలు విరుచుకుని పని చేస్తేనే వాళ్ళ పొట్ట గడుస్తుందని! వాళ్ళ పరిస్థితి మొదటి పంచవర్ష ప్రణా ళికలో ఎలా ఉందో నాల్గో పంచవర్ష ప్రణాళిక పూర్తయ్యేనాటికి కూడా అలాగే ఉంది.

రంగమ్మ ఆమె నంతా 'రంగి' అంటారు రంగికి ఇరవై యేళ్ళుంటాయి. కానీ నలభై యేళ్ళు దాటినట్టుగా కనిపి స్తుంది. ఇరవై యేళ్ళ ప్రాయంలో సహ జంగా ఓ స్త్రీలో ఉండే నిగనిగలు గానీ, మిసమిసలుగానీ రంగిలో బొత్తిగా లేవు. రంగి నెలరోజుల క్రితమే మూడో సారి ప్రసూతయ్యింది. ఇద్దరూ లేక ముగ్గురు అనే నినాదం వాళ్ళదాకా వెళ్ళినట్లు లేదు. వాళ్ళకు ఎంతమంది పిల్లలుంటే అంత సంపాదన అనే నమ్మకం. నాలుగైదు ఏళ్ళు దాటగానే వాళ్ళ పిల్లల చేత అదో ఇదో కూలి పని చేయించి కొంచెం సంపాదించుకో వచ్చునని వాళ్ళ ఆశ.

రంగి మొగుడు వీరయ్య. అతన్నంతా ఈరిగాడంటారు. ఈరిగాడికి ఇరవై ఎనిమిది యేళ్ళుంటాయి. వాడిప్పుడు అక్కడే బ్రిడ్జిమీద పనిచేస్తున్నాడు. వాడే ఈ రోజు రంగిని బలవంతంగా పన్లోకి తీసుకువచ్చాడు. నిజానికి రంగి యేనాడూ పనికి జంకలేదు మొదటి రెండు కానుపులప్పుడు పదిరోజులు తిర క్కుండానే పన్లో కొచ్చింది. కానీ ఈసారి రంగికి వంట్లో యేమాత్రం కూడా బాగులేదు. బొత్తిగా సత్తువ లేనట్టుగా అనిపించింది. యేదన్నా మందూ మాకూ తింటే బావుండు ననిపించింది. వాళ్ళ

ల్లోనే ఓ వైద్యుడున్నాడు అతడే ఏదో చెట్లమందు పోశాడు. అయినా రంగి శరీరం బాగుపడలేదు.

ఈరిగాడి సంపాదనలో సగానికంటె ఎక్కువగా వాడు తాగే కల్లుకే ఖర్చయిపోతున్నది. పిల్లలూ, తనూ ఓ పూటా పస్తుండాల్సి వస్తున్నది తను కూడా పన్లోకి వెళ్తే తనకూ రోజూ ఓ రెండు రూపాయల దాకా వచ్చేవి. తన పిల్లలకు రెండు పూటలూ తిండిపెట్టగలేది. తను కూడా సరిగ్గా తినక, వంట్లో బాగాలేక చంటిదానికి బొత్తిగా పాలు దొరకటం లేదు. అది యేడ్చి యేడ్చి సొమ్మసిల్లి పోతోంది. ఎలాగైనా సరే తనుకూడా మిగతా అందరి ఆడవాళ్ళతోపాటు బ్రిడ్జి కాడికి పనిచెయ్యటానికి వెళ్తే బావుండు నని రంగి ఎంతగానో అనుకొంది కాని తన శరీరం తన చేతుల్లో లేదు. తనేం చేస్తుంది?

ఈ రోజు ఈరిగాడు భార్యను కసిరాడు.

"గిట్ల ఎన్నాళ్ళు పంటవే . దునియాల నువ్వే నీళ్ళాడినవా . ఎంత సుఖేసి పానమైపోయెనేమె . మనం మారాజులంగాదు పంటే యెళ్ళటానికి. లేలే .. ఇయ్యాళ ఆముత్తీ, రామితో బ్రిడ్జికాడిరా."

"వంట్లె బలంలేదు . లేత్తే పడిపోయెటట్టున్న ఎట్ట రానయ్యా' అంది రంగి జాలిగా.

"గిట్ల మాట్లాడితే వళ్ళు మండ్తది పంటుంటె పండ బుద్దయితది. లేసి పని చేత్తాంటె చాతనయితది. పోరగాండ్లకింత బువ్వపెట్టి నువ్వింత తాగిరా . నే పోతానా... మల్ల ఇయ్యాళగిన తప్పించినవో చంపేత్త..." అంటూ ఈరిగాడు వెళ్ళిపోయాడు

రంగికి చాలా రోషం వచ్చింది యేడుపొచ్చింది. తనమీద తనకు జాలేసింది. తను యేనాడూ పనికి భయపడలేదు. కొంచెం చేతనయినా సరే వెళ్ళింది. కానీ ఈసారి కానుపొచ్చాక నెలరోజుల దాకా పనికి రాకపోయేసరికి ఈరిగాడికి తనమీద అసహ్యం వేస్తోంది తనను ఎందుకూ పనికి రానిదనుకుంటున్నాడు. చంపేత్తాడంట .. రంగి పిచ్చిగా నవ్వుకుంది. ఈరిగాడంత జాలిలేని వాడేం కాదు ఆడికి తనమీద కొంచెం 'ఇది' కూడా ఉంది. కానీ పాపం ఆడేం జేత్తడు. బొత్తిగా రోజు గడ్వటంలేదు. ఈమద్దె ఆడికి కడుపునిండా కల్లు దొరకటం లేదు. ఆడు కల్లు లేకుండా బతకలేడు. రోజంతా ఎర్రటి ఎండలో రెక్కలు ఇరుచుకుని పనిజేత్తడు . పొద్దుగూకేసరికి కడుపునిండా కల్లు తాగి గుర్రెట్టి నిద్దపోతడు.

చంటిపిల్ల గుక్కపెట్టి యేడ్వసాగింది. రంగి లేచి రొమ్ము నోట్లో పెట్టింది. కానీ తన రొమ్ముల్లో పాలు లేవని రంగికి తెలుసు. చంటిపిల్ల కాస్సేపు యేడుపు మానేసింది. పెద్దాడు తండ్రితోనే బ్రిడ్జి కాడికి పోయినట్టున్నాడు రెండోడు బయట ఆడుకుంటున్నాడు చంటిదాన్ని పడుకోబెట్టి రంగి లేచింది. ఇయ్యాళ పనికి పోకపోతే ఆడూరుకోడు. చచ్చిపోతనా పోతె . ఓ రెండు రూపాయలొస్తాయి.

'రామిగా' అని కేకేసింది రంగి.

ట్వింకిల్ ట్వింకిల్ ఫిల్మ్‌స్టార్!

ఎంతటి వాళ్ళకూ తప్పదు విధిప్రేరణ
హీరోగావచ్చి కృష్ణంరాజు చేయవల్సి
వచ్చింది దుష్టపాత్ర ధారణ
అంతమాత్రంచేత పొందలేదతను
డిసప్పాయింట్ మెంట్
ప్రైముకోసం ఎదురు చూడటంలోనే
అయ్యాడెంతో బ్రిలియంట్.

—జి. యస్. సూరి



బయటినుంచి ఓ మూడేళ్ళ కుర్రాడొచ్చాడు. వాడి శరీరంమీద గుడ్డ పేలికలు కూడా లేవు. 'యేందే' అంటూ వాడు లోపలకొచ్చాడు.

"బువ్వ బెట్ట రారా... ఇయ్యాళ నే బ్రిడ్జికాడి పోత. నువ్వు చెల్లెను సూత్తుండాలి... అది యేడ్తెగిన నాకొచ్చి చెప్పు..."

వాడు అలాగే నన్నట్టు తలూపాడు.

అక్కడే ఓ మూలనున్న కుండల్లోని ఓ కుండను తీసి దాంట్లో ఉన్న జొన్న గడకను రెండు చిప్పల్లో పెట్టింది రంగి. వాటిల్లో పక్కనే ఉన్న మరో కుండలోని మంచినీళ్ళను పోసి కలిపింది. ఒకటి తను తీసుకొని మరొకటి ఆ కుర్రాడికిచ్చింది. వాడు రెండు గుక్కల్లో ఆ గడక తాగేశాడు. రంగి ఆగడక తాగటానికి ప్రయత్నించింది. కాని ఒక్క గుక్క కూడా తాగలేకపోయింది. కడుపులో యేదో వికారం... బలవంతంగా తాగితే డోకొచ్చినట్టయ్యింది. లాభం లేదనుకొని తన చిప్పకూడా కొడుకిచ్చేసి తాగమంది. వాడు అది కూడా ఒక్క గుక్కలో తాగేసి బయట కెళ్ళిపోయాడు.

రంగి లేచింది. తన అస్థిపంజరంలాంటి శరీరం మీదున్న చీరె రవికలాంటి గుడ్డ పేలికల్ని కొంచెం సర్దుకొంది. తైల సంస్కారం లేక కొబ్బరి పీచులా వున్న వెంట్రుకల్ని సవరించుకుంది. ఓ మూల నున్న సుత్తెను తీసుకుంది.

"రంగమ్మో... ఒసే రంగీ..." బయటినుంచి ముత్తమ్మ కేక వినిపించింది. రంగి బయటకొచ్చింది.

"ఈరిగాడు యివ్వాళ నిన్ను తోలుక రమ్మన్నాడు. అత్తవా?" అంది ముత్తి.

"అత్తనే ఉన్న" అంది రంగి.

"పాణం బాగైందా?"

"పానం బాగయ్యేదాక కూకుంటె వెళ్తదా?"

"ఔ... గడిక తాగినవా!"

"ఆ! తాగిన."

వాళ్ళతోపాటు మరో ఐదారుగురు ఆడవాళ్ళు కలిసారు. అంతా బ్రిడ్జివైపు నడవసాగారు. అప్పటికే ఇంకో పదిమంది దాకా అక్కడచేరి కంకరాళ్ళనుతయారు చేస్తున్నారు.

రంగికి గుడిసెల దగ్గర్నుంచి బ్రిడ్జి దగ్గరకు నడిచేటప్పటికే విపరీతమైన ఆయాసం వచ్చేసింది. ఈ రోజు ఎండ కూడా కొంచెం ఎక్కువగానే ఉన్నట్టుంది. రంగి ఇలాంటి ఎండలు ఎన్నో చూసింది ఇలాంటి ఎండల్లో పనిచేసింది. తన వంట్లో బాగాలేక ఈరోజు ఎండకు భయపడాల్సి వచ్చింది రంగికి.

రంగి అందరితోపాటే రోడ్డుమీద కూర్చుని రాళ్ళను పగులగొట్టటం మొదలెట్టింది.

"ఆడన్నది నిజమే .. పంటూంటే పండ బుద్దయితది . గుడిసెల పన్నప్పుడు బిడ్జిదాక నడుతననుకున్నానా . గిట్ల సత్తె ఎత్తుతననుకున్నానా . రాళ్ళను పగుల గొడ్తననుకున్నానా గప్పుడే తనదగ్గర కొంచెం కంకర తయారైంది."

రంగికి కొంచెం ధైర్యం కల్గింది. కొంచెం తృప్తి కల్గింది. తను మళ్ళీ పని చెయ్యగల్గుతోంది తను మళ్ళీ సంపాదించగల్గుతోంది. ఆడికి తనమీద కోపం పోతుంది. ఆడికి నిజానికి తనమీద అంత కోపమేమీలేదు ఆడికి తనంటె కొంచెం 'ఇది' కూడా ఉంది

* * *

ఇరవై లక్షల ఖర్చుతో నిర్మించబడ్తున్న ఆ బ్రిడ్జి చకచకా తయారైపోతోంది. ఆ బ్రిడ్జిని ఆ జిల్లా కంతా పేరుమోసిన ఏవన్ కంట్రాక్టర్ జగన్మోహన్ రావు పట్టాడు. అతనికింద మరో ఐదారుగురు చిన్న కంట్రాక్టర్లు ఓ పది మంది దాకా మేస్త్రీలు పనిచేస్తారు. నాల్గో ప్రణాళికలో పథకాల్లో ఆ జిల్లాకు కేటాయించబడిన ముఖ్యమైన అభివృద్ధి పథకాల్లో ఆ బ్రిడ్జిని సాంక్షన్ చేయించటంలో ఆ జిల్లా నాయకులు, జగన్మోహన్ రావు, చీఫ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, సూపర్ వైజర్లు— అందరూ తమ తమ పరిధుల్లో సాధ్యమైనంతా చేశారు ఆ బ్రిడ్జి కట్టటంవల్ల ఆ జిల్లా స్వరూపమే ఎలా మారిపోతుందో, ఆ జిల్లాలో ఎంత బ్రహ్మాండమైన అభివృద్ధి జరుగుతుందో, బలహీన వర్గాల వాళ్ళకు ఆ బ్రిడ్జి కట్టటంవల్ల ఎంత లాభం చేకూరుతుందో వాళ్ళంతా ప్రభుత్వానికి నొక్కి చెప్పారు. వీళ్ళందరి ప్రయత్నాలవల్ల ఆ బ్రిడ్జి సాంక్షన్ కావటం, దాన్ని జగన్మోహనరావు చేపట్టటం, ఇరవై లక్షల రూపాయలు ఖర్చు కావటం, అందులో ఎవరెవరికి ఎంత వాటా చెందాలో నిర్ణయించటం— అన్నీ చకచకా జరిగిపోతున్నాయి.

ఆ బ్రిడ్జి సాంక్షన్ అయినందుకు సిమెంట్ వ్యాపారస్తులు సంతోషించారు. ఇనుము, ఉక్కు వ్యాపారస్తులు సంతోషించారు. విదేశాలనుండి దిగుమతి చేసుకోవాల్సిన సరుకుల విషయంలో విదేశ వ్యాపారం చేసే వాళ్ళూ సంతోషించారు తమకో ఐదారు నెలలపాటు పని దొరికింది కదా అని ఆ 60, 70 మంది కూలీలు సంతోషించారు.

ఎండ తీవ్రత ఇంకా ఎక్కువైంది. వడగాడ్పులు వీచటం మొదలెట్టాయి. భూనభోంతరాలు దద్దరిల్లిపోయేలా ప్రజ్వలిస్తున్నాడు సూర్యుడు. సమస్త జీవకోటి తమ తమ గూళ్ళను వదిలి బయటకు వచ్చే సాహసం చెయ్యలేకపోతున్నారు

కాని వాళ్ళు . ప్రకృతి శక్తుల్ని

జయించిన వాళ్ళు .. బండల్లాంటి శరీరాల వాళ్ళు .. వాళ్ళ ఘర్మబలంతో సమస్త విశ్వాన్ని ముంచెత్త గల్గిన వాళ్ళు . ప్రపంచంలో నేటివరకు తయారైన ఉత్పత్తి సాధనాల నన్నింటిని సృష్టించి సృష్టికి ప్రతిసృష్టి చెయ్యగల్గిన వాళ్ళు.

వాళ్ళు ఆ ఎండకు భయపడటం కాదు, ఆ ఎండే వాళ్ళకు భయపడుతున్నదా అనిపిస్తోంది. వాళ్ళు వాళ్ళ నుదుటి చెమటతో ఆ ఎండలోని వేడిని శీతలంగా మార్చగల్గిన వాళ్ళు వాళ్ళు సామాన్యులు కారు

2

ఏవన్ కంట్రాక్టర్ జగన్మోహన్ రావు తన బంగళాముందు తళతళ మెరుస్తున్న అంబాసిడర్ కారు దిగి లోపల కెళ్ళాడు. గేటు దగ్గరున్న గూర్ఖా అత్యంత వినయంగా సాల్యూట్ చేశాడు.

జగన్మోహన్ రావుకు నలభై యేళ్ళుంటాయి కాని యాభై యేళ్ళవాడిలా కనిపిస్తాడు. అందుకు ముఖ్యమైన కారణం అతని బట్టతల. చాలా సింపుల్ గానే బుషర్ట్, పాంట్ వేసుకున్నాడు. కళ్ళకు గోల్డ్ ఫ్రేమ్ కళ్ళజోడు. నోట్లో ప్లేయర్స్ సిగరెట్. రావును చూడగానే వెంటనే స్ఫురించే భావం బాగా డబ్బున్న వాడని.

జగన్మోహన్ రావును గూర్చి అతని మిత్రులంతా బాగా కష్టపడి పైకొచ్చాడని చెప్తుంటారు రావు మొదట్లో ఓ మధ్యతరగతి కుటుంబానికి చెందినవాడు. స్వాతంత్ర్యోదమ కాలంలో రావు నూనూగు మీసాల ప్రాయంలో వున్నాడు. అందరూ 'భారత మాతాకి జై' అంటే అతడూ అన్నాడు. కాని సహజంగా కొంత చొరవ, నేర్పు, సాహసం గల రావు అంతటితోనే ఆగిపోలేదు. వాళ్ళ ఊరిదొరమదన్ మోహన్ రెడ్డి ఆ జిల్లాలో కెల్లా పేరుమోసిన నాయకుడని తెలుసుకొని అతని పంచన చేరాడు 'కుర్రాడు చాకులా ఉన్నాడు పనికొస్తాడు' అనుకున్న రెడ్డిగారు రావును ప్రోత్సహించి తన ఆశ్రిత వర్గంలో ఒకన్నిగా చేర్చుకున్నాడు. రెడ్డి యేపని చెబితే ఆ పనిని న్యాయం అన్యాయం అని యోచించకుండా రావు తు చ తప్పకుండా చేశాడు. త్వరలోనే రావు రెడ్డికి 'నమ్మిన బంటు' అనే పేరు తెచ్చుకున్నాడు. ఇంతలోనే స్వాతంత్రియం వచ్చేసిందన్నారు.

స్వాతంత్రియంతో పాటు ఎన్నికలొచ్చాయి. ఎన్నికల్లో రెడ్డి పోటీ చేశాడు. రావు రాత్రింబవళ్లు నిద్రాహారాలు మానేసి రెడ్డికోసం ప్రచారం చేశాడు. రెడ్డి గెలిచాడు గెలవటమే

★ అలెగ్జాండర్ ది గ్రేట్ మృతదేహాన్ని బాబిలోన్ నుంచీ అలెగ్జాండ్రెయాకు నవ రత్న ఖచితమైన పేటికలో ఉంచి, ఆ పేటికను 64 గుర్రాలతో లాగించుతూ కీకారణ్యాలలో వెయ్యి మైళ్ల దూరం తీసికెళ్లారు అలెగ్జాండర్ అంత్యక్రియలకు 480 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చయినదట! అబ్బ! ఎన్ని నాగార్జున సాగరులో!

—సేకరణ : 'జయ'

కాదు మంత్రి కూడా అయ్యాడు. రావు ఎగిరి గంతేశాడు. రెడ్డి మంత్రి అయ్యాక రావును మరచిపోలేదు రావు శక్తి సామర్థ్యాలమీద రెడ్డికి మంచి నమ్మక మేర్పడింది రెడ్డి రావుకు మొదట్లో చిన్నచిన్న కంట్రాక్టులు ఇప్పించటం మొదలెట్టాడు చూస్తుండగానే రావు "ఇంతింతై వటు డింతై"నట్టుగా పైకొచ్చే శాడు. అతని సంపాదన మొదటి పంచ వర్ష ప్రణాళికలో వందల్లో ఉంటే, రెండో పంచవర్ష ప్రణాళికలో వేలై, మూడో పంచవర్ష ప్రణాళిక నాటికి లక్షల్లో పడింది, నాల్గో పంచవర్ష ప్రణాళిక నాటికి అతడు రాష్ట్రమంతా ప్రఖ్యాతి వహించిన ఏవన్ కంట్రాక్టర్ గా స్థిరపడిపోయాడు.

జగన్మోహన్ రావు మూడో ప్రణాళిక లోనే ఆ పట్నంలోకల్లా అందమైన బిల్డింగ్ కట్టించాడు. రావుకు ముప్ఫయేళ్ళ ప్రాయంలో పెళ్ళయ్యింది. యాభై వేల దాకా కట్నమిచ్చి బాగా డబ్బున్న వాళ్ళు, పేరున్న వాళ్ళు అతనికి సుహాసిని నిచ్చి పెళ్ళిచేశారు

సుహాసిని బి. ఏ దాకా చదివింది. రావు తను బి. ఏ ప్యాసయ్యాడని చెప్పు కుంటాడు గానీ అతడు మెట్రిక్యులేషన్ కూడా పూర్తిచెయ్యలేదని చాలామందికి తెలుసు.

రావు కారు దిగి రెండో అంతస్తులో ఉన్న సుహాసిని గదిలోకి వెళ్ళాడు. సుహాసినికోసం ఆ గదిని ఈ మధ్యనే ఎయిర్ కండిషన్ చేయించాడు.

రావుకు సుహాసిని అంటే విపరీతమైన అభిమానం. ఆమెను పువ్వుల్లో పెట్టి పూజించాలనుకుంటాడు తను ఆమెకు తగిన భర్తను కానని, యేదో అదృష్టం వల్ల తనకామె భార్యగా లభించిందని అతనికెందుకో ఓ గాఢమైన అభిప్రాయం ఉంది వయస్సులో తను ఆమెకంటె చాలా పెద్దవాడు చదువు, సంస్కారం, సాంప్రదాయం విషయంలో కూడా ఆమే తనకంటె ఎక్కువ. తనలోని లోపాల నన్నింటిని డబ్బుతో పూడ్చివేయాలని అతని ప్రయత్నం

డోర్ తెరచుకొని రావు ఎయిర్ కండిషన్డ్ గదిలో కొచ్చాడు. లోపల సుహాసిని యేదో మ్యాగజీన్ తిరగే స్తోంది ఎయిర్ కండిషన్డ్ గదిలో ఉన్నా ఆమె ఎంతో అలసిపోయినట్టుగా ఉంది. వాడిపోయినట్టుగా ఉంది. సుహాసినికి ముప్ఫై యేళ్లుంటాయి. కాని ఇరవై యేళ్ళ యువతిలా కనిపిస్తుంది. సుహాసిని అందంగా ఉంటుంది. ఆకర్షణీయంగా ఉంటుంది. వెంట్రుక వత్తుకుపోతే కంది పోయేంత సుకుమారంగా ఉంటుంది. ఏ దేవలోకమో, నందనవనమో తప్ప భూలోకమంటె తెలీని అప్సరసలా ఉంటుంది ఏడంతస్తుల వంటి స్తంభపు మేడలో బందీ చెయ్యబడిన రాజ కుమార్తెలా ఉంటుంది.

"అబ్బ! నరకంలోంచి స్వర్గంలో కొచ్చినట్టుగా ఉంది బయట ఎంత వేడిగా ఉందనుకున్నావు. మైగాడ్ .. ఈ రోజు టెంపరేచర్ 130 దాటి ఉంటుంది" అన్నాడు రావు సోఫామీద కూర్చుంటూ.

తన శాంతిని, యేకాంతాన్ని భగ్నం చేసిన ఈ రాక్షసుడెవరా అన్నంత విసుగ్గా చూసింది సుహాసిని.

"ఎయిర్ కండిషన్డ్ రూమని పేరేగాని

ట్వింకిల్ ట్వింకిల్ ఫిల్మ్ స్టార్!

కామెడీల గారడీలు హమేషా
అల్లి చేసేది కాంప్లికేటెడ్ తమాషా
తెలుగు వాళ్ళల్లో పుట్టిన రెండో రామలింగడు
తెనాలిలో పుట్టినవాణ్ణి స్ఫురింపచేస్తాడు అప్పుడప్పుడు
అచ్చులూ, హల్లులూ కలిపిన కొత్త రకం పేరెడీ
అతనంత చేయగలిగే వాడున్నాడా—అయితే ఏడీ?



—జి. యస్. సూరి

రెండు మూడు గంటలుండేటప్పటికి దీంట్లోను వేడిగానే ఉంటోంది. యే కాశ్మీర్ కో, స్విట్జర్లాండ్ కో వెళ్ళిపోవాల్సింది. ఈ సమ్మర్ లో. . ఈసారి స్విట్జర్లాండ్ వెడదామంటె మీ కెప్పుడూ రోడ్లు, బ్రిడ్జీలు... ఈ గొడవలతోనే సరిపోయె ..'' విసుగ్గా అంది సుహాసిని.

చీటికి మాటికి అలా విసుక్కోవటం, చిరుకోపాన్ని నటించటం సుహాసినికి చాలా యిష్టం. ఆమె అలా తన అందమైన కనుబొమల్ని ముడిచి, బుంగమూతి పెట్టి విసుక్కున్నప్పుడల్లా రావుకు ఎంతో అందంగా కనిపిస్తుంది. ఆమె అలా విసుక్కోవటం రావుకు చాలా యిష్టం.

“సారీ డియర్ .. నెక్స్ట్ సమ్మర్ కు స్విట్జర్లాండు తప్పకుండా తీసుకుపోతాను. ఈసారి ఈ బ్రిడ్జొకటి అడ్డమొచ్చింది. వర్కంతా వార్ ఫూటింగ్ లో నడుస్తోంది. ఈ బ్రిడ్జిమీద మనకెంత మిగుల్తుందో తెలుసా? లక్ష పైగా ..''

సుహాసిని 'ఆ!' అంటూ నోరు తెరుస్తుందని రావు ఆశించాడు. కాని ఆమె మామూలుగా విసుగ్గా మొఖంపెట్టి 'మీకెప్పుడూ లక్షల గొడవే. మరో లోకమే లేదు. ఓ సరదా లేదు సంబడమూ లేదు. ఇంత ఎండల్లో ఈ దిక్కుమాలిన ఊళ్ళో ఉండకపోతే యే కాశ్మీర్ కో తీసుకెళ్ళరాదూ. మా డాడీ, అయితే ప్రతి సమ్మర్ కు తీసుకెళ్ళేవాడు.''

రావు చిన్నబుచ్చుకున్నాడు. తనకు ఇంత డబ్బుండి కూడా సుహాసినిని తృప్తిపరచలేకపోతున్నాడు. ఈసారి ఎన్ని పనులున్నా సరే తప్పనిసరిగా స్విట్జర్లాండు తీసికెళ్ళాలి.

రావు ఫ్రిజ్ ఓపెన్ చేసి రెండు బీర్ బాటిల్స్ బయటకు తీశాడు. వాటిని ఓపెన్ చేసి రెండు గ్లాసుల్లో పోసి తనొకటి తీసుకొని సుహాసినికొకటిచ్చాడు. సుహాసిని నెమ్మదిగా సిప్ చెయ్యసాగింది. అతడు ఒక్క గుక్కలో తాగేసి మళ్ళీ గ్లాసు నింపాడు.

“పోనీయ్ గానీ ఇవ్వాళ మన ప్రోగ్రాం

యేంచేశావు?'' అన్నాడు రావు.

''ప్రోగ్రామేమిటి?'' అందామె కను బొమలు ముడిచి విసుగ్గా.

''మనమీ రోజు బ్రిడ్జి చూడటానికి వెడదామనుకున్నాం గదా.''

చాలా రోజులుగా రావు తన భార్యను తన అండర్‌లో తయారౌతున్న ఆ 20 లక్షల బ్రిడ్జిని మాపెట్టాలని ముచ్చట పడ్తున్నాడు. తనకింద ఎంతమంది పని చేస్తున్నారో, తను ఎంత పెద్ద కంట్రాక్టరో తన భార్య ఆ బ్రిడ్జి చూస్తేగాని నమ్మదని అతనికో నమ్మకం కల్గింది. అందుకే పదిరోజులుగా ఆమెను ఎన్నో విధాల బతిమాలి ఈరోజు ఆమె తనతో బ్రిడ్జి చూడటానికి వచ్చేట్టుగా వప్పించాడు.

''ఏమో బాబు .. బ్రిడ్జి చూడటానికి రమ్మని నా ప్రాణాలు తోడేస్తున్నారు. ఇంత ఎండలో ఈ ఎయిర్ కండిషన్డ్ రూమ్ బయటకొచ్చి నేను బతకగలనా?'' అంది సుహాసిని గోముగా. రావు నవ్వాడు.

''ఇప్పుడు నాలుగౌతోంది. ఎండ చాలావరకు తగ్గిపోయింది. మన కార్లో జస్ట్ హాఫెనవర్ ప్రయాణం. అలా షికారుకు వెళ్ళినట్టుగా వెళ్ళి వచ్చేద్దాము. ఇచ్చిన మాట తప్పకూడదు దేవీ!'' అతడు ఆమె దగ్గరగా వెళ్ళి ఆమె గదుమ పట్టుకున్నాడు

''ఆల్ రైట్ బాబా .. వస్తాను. కొంచెం స్నానంచేసి డ్రెస్ మార్చుకోనీయ్. లక్షలు లక్షలంటారు. ఓ ఎయిర్ కండిషన్డ్ కారన్నా కొన్నారుకాదు. ఆ డొక్కు అంబాసిడర్ కారుతో నెట్టుకొస్తున్నారు.''

''చాలా త్వరలోనే మనం 'ఇంపాలా' కారు కొనబోతున్నాము దేవీ! కొంచెం ఓపిక పట్టు. వెధవది ఈ దేశంలో అన్నీ కంట్రోల్స్ పెట్టేనారయె. మన డబ్బుతో మనం మన కిష్టమైన వస్తువులు కొనుక్కునే ఫ్రీడం లేదాయె. దేనికి పైరవీ, రికమెండేషన్ బోల్డు డిలే''

సుహాసిని స్నానం చెయ్యటానికి లేచింది.

''దేవిగారు తయారు కావటానికి ఎంత టైమ్ తీసుకుంటారో, చీకటి పడిపోదు గదా! బ్రిడ్జి దగ్గర మనుష్య సంచారం లేకుండా పోదు గదా'' అన్నాడు రావు.

తన భార్యకు తన కింద ఎంతమంది కూలీలు పని చేస్తున్నారో చూపించాలని వాళ్ళంతా తనిచ్చే రెండు మూడు రూపాయల కోసం ఎలా రెక్కలు విరుచుకొని ఆ ఎండలో పనిచేస్తున్నారో చూపించాలని అతనికెంతో ఆతురతగా ఉంది.

''త్వరగానే వస్తాను లెండి'' అంటూ సుహాసిని ఆ గదినుండి బయటకొచ్చి 'అబ్బ! ఎంత వేడిగా ఉంది బాబోయ్' అని కేకేసింది.

ఇద్దరు ముగ్గురు నౌకర్లు వచ్చి ఆమె ఆజ్ఞకోసం నిల్చున్నారు.

''స్నానం చెయ్యాలి త్వరగా'' అందామె.

వాళ్ళంతా బాత్‌రూమ్‌వైపు పరుగెత్తారు. కావలసినవన్నీ చకాచకా అమర్చారు. సుహాసిని అద్దంలా మెరుస్తున్న ఆ బాత్‌రూంలోకి ప్రవేశించింది. అనేక సువాసనలతో, లిక్విడ్స్ వాసనలతో ఆ గది గుబాళిస్తోంది. పాల

రాతి చెక్కడాలతో తళతళ మెరిసి పోతున్నదా బాత్ రూమ్

ఓ అరగంటసేపు స్నానంచేసి బయట కొచ్చింది సుహాసిని మరో అరగంట సేపు నిలువుటద్దం ముందు కూర్చొని అలంకరించుకొని బయటకొచ్చి జగన్మోహన్ రావు పక్కన కార్లో కూర్చుంది రావు కారు స్టార్టు చేశాడు

ఎండ తీవ్రత యేమాత్రంకూడా తగ్గ లేదు వడగాలి వీస్తోనే ఉంది.

"అబ్బ ఐదైనా ఇంకా ఎండ వేడిమి తగ్గనేలేదు మనం క్షేమంగా తిరిగి రాగలమంటారా? లేక మధ్యలో ఏ సన్ స్ట్రోకో వచ్చి పడిపోతామా?" అంది సుహాసిని.

"ఐదు దాటుతోంది ఇప్పుడేం సన్ స్ట్రోక్ లే ఒంటి గంట, రెండు గంటల ప్రాంతాల్లో ఉన్న ఎండ ఇప్పుడేం ఉంది లే మా కూలీలు చూడు అంత ఎండలో కూడా పని చేస్తూనే ఉంటారు వాళ్ళకు రాని సన్ స్ట్రోక్ మన కొస్తుందా?"

"ఏమో బాబు .. ఈ వడగాడ్పు చూడండి. అప్పుడే నా నోరారి పోతోంది. రానంటె మీకు కోపం వస్తుంది"

"నోరారిపోతుందా? జగ్ లో నీళ్ళున్నాయి, తాగుతావా?" అన్నాడు రావు ఆదుర్దాగా కారాపి గ్లాసులో మంచినీళ్ళు పోసి ఆమెకిచ్చాడు ఆమె మంచినీళ్ళు తాగి కొంచెం తేరుకుంది. ఆమె ముఖానికి పూసుకున్న క్రీమ్స్, వేసుకున్న పౌడర్స్ చెమటకు కరిగి పోతున్నాయి ఆమె తెల్లటి చెక్కిళ్ళు అప్పుడే కందిపోతున్నాయి ఐదారు మైళ్లుకూడా ప్రయాణం చెయ్యకుండానే అలా నీరుగారిపోయిన భార్యను చూస్తే రావుకు ఆశ్చర్యం, భయమూ కల్గాయి. ఈమెకు నిజంగానే సన్ స్ట్రోక్ వచ్చేట్టుంది అనుకున్నాడతడు.

''పోనీయ్ తిరిగి వెళ్ళిపోదామా?'' అన్నాడు రావు

''ఫరవాలేదు లెండి ఎలాగూ బయ లేరాం గదా . నా ఐయామ్ ఆల్ రైట్ కారు పోనీయండి'' అంది సుహాసిని.

రావు కారు స్టార్టు చేశాడు అతడు బాధ పడ్డాడని, అతన్ని ఉత్సాహ పరచాలని 'మీ కారు ఇంతకంటె వేగంగా పోదా బాబూ' అంది. అతడు ఆక్సిలేటర్ నొక్కాడు కారు 50 మైళ్ల వేగాన్ని అందుకుంది. ఆమె కిలాకిలా నవ్వింది

' ఫరవాలేదే . అంబాసిడర్ కారు కూడా 50 మైళ్ళ స్పీడును అందుకో గలదన్న మాట ''

అతడుకూడా నవ్వాడు. ఆమె సాధ్య మైనంత ఛీర్ ఫుల్ గా కనిపించటానికి ప్రయత్నించింది

కారు బ్రిడ్జిని సమీపించింది. బ్రిడ్జికి చాలా దగ్గరగా తీసుకవచ్చి ఆడవాళ్ళు రాళ్ళను పగులగొడ్తున్న చోట ఆపాడు రావు. వాళ్ళకేసి 'వీళ్ళూ మనుష్యు లేనా? అందులో ఆడవాళ్ళా?' అన్న ట్టుగా చూసింది సుహాసిని కారులో ఉన్న సుహాసిని కేసి 'ఈ మెకూడా మని షేనా' అన్నట్టుగా చూశారు ఆ రాళ్ళు పగులగొడ్తున్న ఆడవాళ్ళు.

కారు రావటం చూడగానే ఇద్దరు మేస్త్రీలు పరుగెత్తుకుంటూ వచ్చారు. వినయంగా నమస్కారం చేశారు

''ఏం లక్ష్మీపతి . వర్క్ ఎంతవర కొచ్చింది?''

''అవుతూనే ఉంది గదండి. సరి పోయేంత ఇసిక, కంకర బ్రిడ్జిమీదకు చేరటమే ఆలస్యం.''

''త్వరగా కానీయ్. అవసరమయితే ఇంకా ఎక్కువమంది కూలీలను పెట్టు.''

''అయ్యా అలాగే ''

కూలీలంతా ఆ రోజుకు పని ముగించు కొని వచ్చేస్తున్నారు అందరూ కారు కేసి, కారులో కూర్చున్న మనుష్యుల కేసి వాళ్ళేదో మరో గ్రహంనుండి వచ్చినవాళ్ళు మన్నట్టుగా చూశారు. అర్ధనగ్నంగా, చెమటలు కారుతున్న బండరాళ్ళల్లా ఉన్నవాళ్ళ శరీరాల్ని చూస్తుంటే సుహాసినికి తల తిరిగిన ట్టయింది ఆమెకు వాళ్ళేదో భయంకర మైన వింత జంతువుల్లా కనిపించారు వాళ్ళంతా రావుకు దండాలు పెడ్తూ కారుకు చాలా దగ్గరగా వచ్చారు. వాళ్ళ శరీరాల్నించి వెలువడిన చెమట వాసన సుహాసిని నాసికాపుటాల్ని బద్దలు చేసింది వాళ్ళందర్నీ అంత దగ్గరగా చూసేటప్పటికి సుహాసినికి వాళ్ళంతా తననూ, తన భర్తను తినేస్తారేమో నన్నంత భయం కల్గింది ఆమె గుండెలు వేగంగా కొట్టుకోసాగాయి కడుపులో తిప్పినట్టయింది గొంతు తడారిపోయింది, వాంతి వచ్చినట్టుగా ఫీలయ్యింది ఆమె విపరీతంగా వణికపోసాగింది. తనకేమో అవుతున్నది సందేహం లేదు తనకు సన్ స్ట్రోక్ తగిలింది

వాళ్ళంతా కారు చుట్టూ చేరి లోప లున్న సుహాసినికేసి కళ్ళప్పగించి చూడ సాగారు సుహాసిని వాళ్ళ చూపుల్ని భరించలేక పోయింది.

''ఏమండి నాకేదో అవుతోందండి, నా తల తిరిగిపోతోందండి'' అంటూనే

సుహాసిని అతనిమీదకు వొరిగిపోయింది. రావుకు పైప్రాణాలు పైనే లేచిపోయిన ట్టనిపించింది. సందేహం లేదు తన భార్యకు సన్‌స్ట్రోక్ తగిలింది జగన్మోహన్‌రావు భార్యను వెంటనే హాస్పిటల్‌కు తీసుకెళ్ళాలని కారును పట్టణం వైపు మళ్ళిస్తుండగానే కంకరరాళ్ళు పగులగొడ్తున్న ఆడకూలీల్లో పెద్ద కలకలం పుట్టింది. రంగి రాళ్ళు కొడ్తున్నది కొడ్తున్నట్టుగానే నేల కొరిగిపోయింది. రంగి నోట్లో తడి లేదు. మొహంలో జీవం లేదు. అక్కడున్న కూలీలంతా రంగి చుట్టూ చేరారు

"వడదెబ్బ రంగికి వడదెబ్బ కొట్టింది పట్నం తోలుకపోయి దవఖాన్ల యేస్తే బతుకతది" అన్నారంతా.

ఈరిగాడు భార్యను చేతుల్లోకి తీసుకున్నాడు.

ఆ గొడవేమిటో జగన్మోహనరావు పట్టించుకో దల్చుకోలేదు తన భార్యకు యేదో అయ్యింది సన్‌స్ట్రోక్ తగిలింది. వెంటనే హాస్పిటల్‌కు చేర్చాలి క్షణం ఆలస్యమైనా తన భార్య తనకు దక్కదు రావు కారు వెనక్కి తిప్పుతున్నాడు

"అరే ఈరిగా, దొర కాళ్ళు బట్టు కోరా. కార్లో పట్నం తీస్కపోయి దవాఖాన్ల జేర్పిస్తడు" అన్నారు ఆ గుంపులో ఎవరో

ఈరిగాడు వెంటనే రావు కారుకు అడ్డంగా పరుగెత్తాడు

"దొరా! నా ఆడదానికి వడదెబ్బ కొట్టింది దొరా. దబ్బున దవాఖాన్ల జేర్పిత్తే బతుకతది. మీ కార్లో యేసుకు పోండ్రి దొరా మీ కాళ్ళు పట్టుకుంట దొరా. మీ బాంచను దొరా. పిల్లలు గలోన్ని దొరా. దాని వంట్లె బాగ లేకున్నా, నేనే దాన్ని యియ్యాల పనికి రమ్మన్న దొరా. పేదోళ్ళం. దయ దల్చండి దొరా"

ఈరిగాడు గుండెలు పగిలేలా యేడ్చాడు, బతిమాలాడు. కాని, రావుకు వాడు చెబ్తున్నదేమిటో అర్థం కాలేదు. వాడి భార్యను కార్లో తీసుకుపొమ్మనటం మట్టుకు తెలిసింది. అలాంటి మనుష్యులు తన కార్లో కూర్చోవటాన్ని అతడు ఊహించలేకపోయాడు. పైగా ఆ క్షణంలో అతడి బుర్రలో ఒకటే భావం. తన భార్య, తన ప్రాణం, తన సర్వస్వం సుహాసినికి సన్‌స్ట్రోక్ తగిలింది ఒక్క క్షణం ఆలస్యమైనా ఆమె ప్రాణాలు పోవచ్చు ఈరిగాడ్ని గట్టిగా కసురుకుంటూ కారు ముందుకు పోనిచ్చాడు రావు. కారు పట్నంవైపు 60 మైళ్ళ స్పీడుతో పరుగెత్తింది. కారు వెనకాల పరుగెత్తబోయిన ఈరిగాడి కళ్ళల్లో దుమ్ము, కన్నీటి తెర కలిసి అతని కాళ్ళకు బంధం వేశాయి

"అరే ఈరిగా, రంగి మనకిక దక్క గురా" అన్నారు అక్కడివాళ్ళంతా. ఈరిగాడు చావుబ్రతుకుల మధ్య ఊగిసలాడుతున్న రంగిని తన చేతుల్లోకి తీసుకున్నాడు అందరూ కలిసి రంగిని ఓ చెట్టు కిందికి చేర్చారు. ఏవేవో ఉపచారాలు చేశారు. నీళ్లు తెచ్చి మొఖంమీద చిలకరించారు. తడిగుడ్డలు మొఖంమీద, నెత్తిమీద కప్పారు. కానీ రంగిలో

చలనం లేదు.

*   *   *

జగన్మోహన్‌రావు కారు ఆ పట్నానికంతా పెద్దదైన 'సాయిబాబా నర్సింగ్ హోమ్' ముందు ఆగింది. రావును గుర్తుపట్టిన ఇద్దరు నర్సులు కారు దగ్గరకు పరుగెత్తుకుంటూ వచ్చి సుహాసినిని వెంటనే ఎయిర్‌కండిషన్డ్ రూమ్‌లో చేర్చారు. డాక్టర్ రమణారావుకు ఈ వార్త తెలియగానే చూస్తున్న పేషంటును వదిలేసి సుహాసిని దగ్గరకు పరుగెత్తాడు.

"ఏమీ ప్రమాదం లేదు గదా డాక్టర్?" అన్నాడు రావు

సుహాసినిని పరీక్ష చేసిన డాక్టర్ చిరునవ్వు నవ్వాడు.

"ఇట్స్ నథింగ్. ఎండలో ప్రయాణం చేశారేమో, కొంచెం అలసిపోయినట్టుగా ఉంది దట్సాల్" అన్నాడు డాక్టర్.

"సన్ స్ట్రోక్ కాదంటారా?" అన్నాడు రావు

సుహాసిని కళ్ళు తెరిచింది పొరపాటున తప్పిపోయి తనకు తెలియని ఏదో పాడు ప్రపంచంలో పడిపోయి మళ్ళీ తన మామూలు ప్రపంచంలో కొచ్చాననిపించిందామెకు

"ఎలా ఉంది డియర్ ఆర్ యూ ఆల్‌రైట్" ఆదుర్దాగా అడిగాడు రావు.

సుహాసిని భర్తకేసి చూస్తూ చిరునవ్వు నవ్వింది.

"సారీ డియర్. ఈ ఎండాకాలం వెళ్ళేదాకా నిన్ను ఎయిర్ కండిషన్డ్ రూమ్‌నుండి బయటకు తీసుకెళ్ళను. వెరీ వెరీ సారీ డియర్" అన్నాడు రావు.

"అబ్బ .. మీరు కాస్సేపు ఊరుకోండురూ" అందామె విసుగ్గా

"నువ్విలా విసుక్కుంటే ఎంత అందంగా ఉంటావో తెలుసా?" అన్నాడు రావు

"ఊరుకోండంటే మీ కాదు" ఆమె మళ్ళీ విసుక్కుంది

అతడు హాయిగా నవ్వాడు.

*   *   *

తెల్లారి పొద్దున్నే ఆరోజు పేపరు తిరగేస్తోంటే జగన్మోహన్‌రావును ఓ వార్త ఆకర్షించింది. 'కరీంనగర్ జిల్లాలో మానేరు నదిమీద నిర్మిస్తున్న బ్రిడ్జిదగ్గర పనిచేస్తున్న ఓ స్త్రీ నిన్న వడదెబ్బ తాకి చనిపోయింది. దీనితో కరీంనగర్ జిల్లాలో వడదెబ్బ తాకి చనిపోయినవారి సంఖ్య 15కు పెరిగింది" అదీఆ వార్త. నిన్న బ్రిడ్జిదగ్గర పనిచేస్తున్న ఆడవాళ్ళల్లో కలకలం. వాడెవడో తన కారుకు అడ్డంగా రావటం, తన భార్యను కార్లో తీసుకు పొమ్మనటం, రావు కళ్ళ ముందు మెదిలింది. వాడన్నట్టు వాడి భార్యను తన కార్లో తీసుకువచ్చి హాస్పిటల్లో జాయిన్ చేయించివుంటే బ్రతికి వుండేదేమో నన్న భావం రావు బుర్రలో క్షణంసేపు మెదిలింది కానీ వెంటనే_

"ప్చ్ .. ఇలాంటివి జరుగుతూనే వుంటాయి. మనమేం ఆపగలం" అనుకుంటూ పేపర్లోని ఇతర వార్తలమీదకు తన దృష్టిని పోనిచ్చాడు యేవన్ కంట్రాక్టర్ జగన్మోహన్‌రావు. *



''డోంట్ వర్రీ'' అంది అనుపమ అంతా విని

తన సమస్యను అంత తేలికగా తీసేయటంలో ''నువ్వలా అంటావని తెలుసు!'' సరళ బాధగా అంది.

"అలా అనక ఎలా అననే పిచ్చిమొద్దూ! ఇది ఎన్నో శతాబ్దం! ఈ కాలంలో కూడా అమ్మాయిలు వెర్రి వెంగళప్ప చేసుకొన్నాడని వర్రి అవుతూ కూర్చోవాలంటావా?'' అంది అనుపమ విలాసంగా నవ్వేస్తూ.

''వెర్రి వెంగళప్పతో నా పెళ్లి నిశ్చయమయి సంవత్సరమైంది. సుందరాన్ని, నన్నూ కలిపి మీరందరూ మొన్న మొన్నటి దాకా వేళాకోళాలు, హాస్యాలు చేస్తూ వచ్చారు. నిన్నటిదాకా నువ్వుకూడా నన్ను 'సరళాసుందరం' అనే పిలుస్తూ, నన్ను సిగ్గుల్తో ముంచెత్తావు చాలామందికి నేనతని కాబోయే భార్యగానే తెలిసిపోయింది.

నేను కూడా ఈ సంవత్సరమంతా మధు రోహాలతో గడిపేశాను. మీరు చేస్తున్న హాస్యాలు, సుందర్‌ను నా మనో మంది రంలో ప్రతిష్ఠించుకునేలా చేశాయి. ఆ ఊహాలన్నీ '' సరళ కంఠం డగ్గుత్తిక పడింది.

'సరూ!' అంది అనుపమ దిగ్భ్రమతో.

''నిజం అనూ! మామయ్యను ఒప్పించ టానిక్కి మనసు రాకా, సుందర్ నాకేమీ కాడని మనసు మార్చుకోలేకా '' ఆగి పోయింది.

''మామయ్యే మంటున్నాడు?'' ఆరాగా అడిగింది అనుపమ

''ఏమంటాడు! వాళ్ల ఆత్యాశలకు, వక్రబుద్ధికీ మామయ్యకు అసహ్యమేస్తుంది. పెంచి పెద్దచేశామని, ఆస్తంతా దానికే ఇవ్వాలని రూలెక్కడుంది. నేను నిస్సంతు నయితే మాత్రం? ఏ సమాజానికో రాసే స్తాను. తాంబూలాలు పుచ్చుకున్న నాడు మాట్లాడుకొన్న కట్నాన్ని మించి పైగా ఇవ్వమంటున్నాడు. సుందరం తండ్రేమో, ఆస్తంతా పెళ్ళికిముందే రాస్తేగాని, పెళ్ళి పీటలమీద కూర్చోనివ్వ నంటున్నాడు.''

''అయితే సుందర్ ఏమంటాడు?'' క్యూరియస్‌గా అడిగింది అనుపమ.

''ఏమంటాడు! ఈ రగడ జరిగిన తర్వాత నాతో మాట్లాడింది ఒక్కటే మాట ''మామయ్యను ఒప్పించలేవా సరూ'' అని అంది సరళ.

''అబ్బ! మంచి మగాడే!'' ఎక సెక్కంగా అంది అనుపమ.

''దాదాపు సుందర్ వాళ్లు మా సంబంధం వదులుకున్నట్లే'' జీరగొంతుతో పలికింది.

అనుపమ సరళకేసి క్షణం చూసి ''సుందర్ కాదంటే మరో సంబంధమే రాదని నీకు భయం కదూ. నేను హామీ ఇస్తున్నాను. సుందర్‌లాగా డాక్టరుని తేలేకపోయినా భార్యను పోషించగలవాడ్ని నేను తెస్తాను సరా'' క్షణం ఆగి ''అతను కాదన్నాడని నువ్వీక పెళ్ళి కాదని కృంగి పోవటం ప్చ్! ఐ హేట్ దట్ '' అంది అనుపమ.

''నీకలానే వుంటుందిలే. ఆడపిల్లకు అన్నివిధాల కుదిరిన పెళ్లి ఆగిపోయిం దంటే-''

''అబ్బబ్బ! ఏం ముంచుకు పోదు కానీ లేలే! 'ముగ్గురమ్మాయిలు' సినిమా చూద్దువు అప్పుడైనా కాస్త ధైర్యం వస్తుంది'' అంది అనుపమ సరళ భుజం పట్టి లేపబోతూ.

'నాకు రావాలనే లేదు ..' అంది సరళ. అనుపమ కుర్చీలోంచి లేచిందల్లా తిరిగి కూర్చుంటూ ''అయితే సుందర్‌ను కాళ్లా వేళ్లా పడైనా పెళ్లి చేసుకుంటానంటావ్!? నీ బలహీనత తెలిసే అలా పేచీ పెడు తున్నారు. ఎప్పుడయితే వాళ్లలా పేచీ మొదలెట్టారో అప్పుడు నువ్వెంటనే ''మిష్టర్ సుందర్! నాకు కావలసింది కీలు బొమ్మకాదు వ్యక్తిత్వం,స్వతంత్రనిర్ణయం గల వ్యక్తి మిమ్మల్ని నేను చేసుకోను.. అని అనేయాల్సింది. అప్పుడు సుందరే రార్! ఆడపిల్ల నన్ను తిరస్కరించట మేమిటని,' నీ కాళ్ళవేళ్ళ పడి బ్రతిమాలు కుని '' మధ్యలోనే నిరాశగా నవ్వేసింది సరళ.

''సుందర్‌కేమిటి తక్కువ.''

''బుద్ధి తక్కువ'' చటుక్కున అనే

పింది అనుపమ

"అతను మగవాడు! అతను నా సంబంధం 'కేన్సిల్' చేసుకున్నంత మాత్రాన అతనికి సంబంధాలు రాకపోవు. అంతెందుకు మన లత వాళ్ల ఫాదర్ అప్పుడే నెగోషియేషన్స్ ప్రారంభించారు. రేపో ఎల్లుండో సుందర్ వెళ్తాడు '

"ఆఁ!" ఆశ్చర్యం వెలిబుచ్చింది 'మన లతేనా' అడిగింది అనుపమ

"అవును మన లతే" అని తల దించుకుంది సరళ

"సుందర్‌కూ నీకూ పెళ్ళి కాబోతుందని తెల్సు కదా "

"తెలుస్తే! సుందర్ వాళ్లు 'డ్రాప్' చేసుకున్నారని తెలుసు ఎమ్. డి. చదివి అందగాడయిన సుందరంలాంటి పెళ్ళికొడుకు కోసం, లతా వాళ్ల ఫాదరేమిటి డబ్బు ఇవ్వగల అందరూ ముందుకు వస్తారు "

"అదే అదే! అక్కడే వచ్చింది మీలాంటి ఖరీదయిన మనుష్యులందరూ అనవసరంగా డాక్టర్స్‌కీ, ఇంజనీయర్స్‌కీ ధర పెంచేశారు. అందుకే వాళ్లలా ఇంకా కొమ్మెక్కి కూర్చుంటున్నారు ప్రతివాళ్లు వాళ్ల వాళ్ల అమ్మాయిలను డాక్టర్స్‌కీ ఇంజనీయర్‌కీ ఇవ్వాలని ఉబలాటపడటం ప్రతి అమ్మాయి డాక్టర్ భార్య కావటం కోసం తహతహ పడటం-" తలదించుకుంది సరళ.

'ప్రొఫెషనల్ కోర్సెస్ చదివిన వాళ్ళు కంపేరిటివ్‌గా చూస్తే తక్కువ వుండటం, అందుకు పోటీలుపడి అమ్మాయిలు తండ్రులు ముందుకు రావటం-ఛ! ఛ! నువ్వూ అంతేలే! డాక్టరు భార్యవు కావాలని కలలు కన్నావ్ మామూలు ఉద్యోగస్తులు, మీలాంటి వాళ్ల దృష్టిలో పెళ్ళికొడుకులు కారా ఏం " సరళ చిన్నబుచ్చుకోవటం చూసి తగ్గింది-

"నిజం సరళా! డాక్టరయితే మాత్రం ఎందుకు కట్నం యెక్కువ ఇవ్వాలి ఏదో ఇంత ఇస్తాం మీ కిష్టమయితే చేసుకోండి అని బెట్టుసరిగా వుంటే వాళ్ళు 'రేట్స్‌లా' పెరిగిపోవు చచ్చినట్లు వస్తారు-"

"నువ్వనుకుంటున్నావు మనం కాక



పోతే ఇంకెవరూ ఆడపిల్లలే లేరన్నట్లు మాట్లాడతావు ''

''అందరూ అలాగే పట్టుపట్టాలి. ఒకే పాట పాడాలి అప్పుడు డాక్టర్సుకీ, ఇంజనీయర్స్‌కీ పెళ్ళి అవదు'' కసిగా అంది.

''ఫో! తిక్కమాటలు నువ్వూనూ అది జరిగే పనేనా. సుందర్‌నే తీసుకో లతా వాళ్ల ఫాదర్ అమెరికా పంపిస్తానని మరెక్కువ ఆశ చూపిస్తుంటే, మొగ్గు చూపకుండా వుంటాడా?''

'అమెరికా కెందుకూ! స్ట్రీకింగ్ చూసేందుకా? వేసేందుకా? అమెరికా పేరెత్తితే నాకు 'స్ట్రీకింగ్' గుర్తుకొస్తుంది- అయినా ఏ పనైనా జరిగేపని కాదులే అని ఎవరికివారు తప్పుగానే బదులు, జరుగుతుందేమోననే ఆశాభావంతో సహకరించరెందుకూ-' అంది జడ చివరలు మెలిపెట్టూ అనుపమ.

''అదే! అదే? ఇండియన్స్‌లో ముఖ్యం మన తెలుగువాళ్లలో లోపం చిందిి'' నవ్వేసింది సరళ

* * *

'లతా! ఏమిటోయ్ హడావుడి?' వస్తూనే ప్రశ్నించింది అనుపమ.

హడావుడిగా టీపాయిని సోఫాని అట్నుంచి ఇటు, ఇట్నుంచి అటు సర్దించే ప్రయత్నంలో వున్న నాగభూషణంగారు తలెత్తి 'లతకు పెళ్లిచూపులమ్మా సమయానిక్కి వచ్చావు. ఆ అబ్బాయి నే కోరుకున్నట్లుగానే డాక్టరు! అందగాడే లతనీ అతన్నీ వివాహానంతరం అమెరికా పంపిస్తాను సంబంధం కుదిరి పోయినట్లే'' మాట్లాడుతున్న ఆయన మాటల కడ్డు వస్తూ- ''అలాగా! కట్నం యెంతండీ'' అడిగింది అనుపమ.

కట్నానిదేముంది. మాకున్నది లత ఒక్కతి. నాకు సుమారు మూడులక్షల విలువచేసే ఆస్తి వుంది అతను డాక్టరు కనుక కట్నమెక్కువ ఇస్తేమాత్రం బంగారంలాంటి పిల్లాడు'' అనుపమ విప్లవ ధోరణి నెరిగివున్న భూషణంగారు గోడ మీద పిల్లి వాటంగా చెప్పారు.

ఆయన వాలకానికి నవ్వుకుని ''ఇంతకీ ఎవరండీ ఆ అదృష్టవంతుడు?'' ఎరగనట్లు ప్రశ్నించింది లత మొహం వాడిపోయింది

''రామలింగంగారి అబ్బాయి ''

''ఓహ్! అతనా! అతనిని, మా సరళకి అని నిశ్చయతాంబూలాలు ఏడాది క్రితమే పుచ్చుకొన్నట్లున్నారే ఇతను రెండో అతనా?''

''అహ! అతనే డబ్బులేనివాడు ముందు బోటెక్కి కూర్చున్నట్లు. క్రింది అంతస్తు వాళ్ళకి కూడా పై అంతస్తైక్కాలనే తాపత్రయంలో ఇలాగే బోర్లగిల పడుకుంటారు. కట్నం ఇవ్వలేకపోతే అది కాన్సిల్ చేసుకున్నారు'' నిర్లక్ష్యంగా అన్నాడు

''మరీ అన్యాయమండీ! చూడబోతే 'డబ్బు' ముఖ్య మనుకునే మనిషేమో అన్పిస్తున్నాడు చపల చిత్తుడు కాబోలు'' కవ్వింపు ధోరణితో అన్నది.

''అన్యాయమేమిటమ్మా?! నిజం మాట్లాడితే సరళ కంటే మీలతే బావుంటుంది డిగ్రీగల పిల్ల కావాలని అతనూ మోజు పడ్తున్నాడు అయినా నువ్వు మార్కెట్‌లో ఓ వస్తువు చూశావు ఆ

★ ఇంగ్లీషు నవలా రచయిత్రి మేరి రసెల్ మిట్ ఫోర్డ్‌కు తన పదోయేట వరుసగా మూడు రాత్రులు కలలో 7 నంబరు కనఫడించట. ఆ కల నాధారం చేసుకొని మూడుని ఏడుతో హెచ్చించి, వచ్చిన 22 నంబరు లాటరీ టిక్కెట్టు కొన్నది. తను చేసిన పొరపాటువల్ల లక్ష డాలర్సు (ఎనిమిది లక్షల రూపాయలు) బహుమతి కొట్టేసింది!

— సేకరణ , 'జయ'

వస్తువు నీకు నచ్చింది కొనాలనుకున్నావు సరిపడినంత డబ్బులేక మానుకున్నావు అమ్మేవాడు నీ వడిగినరేటుకి ఇవ్వలేదు... ఈలోగా నేనువచ్చి కొనుక్కున్నాను తప్పా?''

అనవసరంగా నవ్వేసింది ''హబ్బే! లతకూడా నాకు ఫ్రెండే కదండీ కాకపోతే సరళ మా దృష్టిలో అతని 'వుడ్ బి' గా నిలిచి పోయింది అఫ్‌కోర్స్ ఆ భావాన్ని ఎంతలోకి ఎవాయిడ్ చేస్తాం లెండి సుందర్‌లాంటి చేసుకోబోయేవాడే క్షణాల మీద మనసు తిప్పుకోగల సమర్థుడయితే''

చివ్వున తలెత్తి''నువ్వు నన్నిలా డిస్కషన్‌లోకిలాగకు వాళ్ళువచ్చే టైమయింది ''

లతా అనుపమ లోపలకు వెళ్ళారు. లత గదిలో మంచంమీద కూర్చున్నారు. లత మూడీగా వుండటం చూసి ''లతా! నన్ను మాస్తే నీకు కోపంగా వుందికదూ.. సరళ మన ఫ్రెండు అది పిచ్చిగా 'సుందర్' చుట్టూ ఆశలల్లుకుంది అలా అల్లుకోవటానికి సహకరించింది నువ్వూ, నేనూ కూడా దానిని అస్తమానూ మిసెస్‌సుందరం అంటూ వేళాకోళాలు పట్టించేవాళ్ళం మనకేం తెల్సు తాంబూలాలు పుచ్చేసుకుంటే పెళ్ళయిపోయినట్లే అనుకునే అమాయక ఆడపిల్లలం''

మధ్యలోనే అడ్డుకుంది లత. ''అనూ! నువ్వు నన్ను అపార్థం చేసుకోకు. మా డాడీకెంతో చెప్పాను. ఆయన వినటంలేదు ఇవ్వాళ తప్పించుకోవాలని ఎంతో ప్రయత్నించాను—ఆ టైముకు మీ ఇంటికి వచ్చేద్దామనుకున్నాను కానీ డాడీ, ఓ గంట కూడా కాలు కదప నీయటంలేదు—నేనేం చెయ్యనింకా '' మెల్లగా రహస్యం చెప్తున్నట్లు అన్నది అనుపమ మొహం లోకి వెలుగు వచ్చింది లతను గువ్చి కౌగలించుకుంది

''లతా! మోహయాని! నేనేం చేయగలనంటావేం నవ్వేంతైనా చేయగలవ్ నువ్వు నీ స్నేహితురాలి కోసమని సుందర్‌ను కాదంటావు

మరెవరో సుందరాన్ని చేసుకోరని (కొనరని) నమ్మకమేమిటి? అనవసరంగా పిచ్చివేషాలకి దిగి నిక్షేపంలాంటి సంబంధం చెడగొట్టకు అంటారు డాడీ సరళ నన్నో మిత్రద్రోహిలా చూస్తుంది కదూ -''

''లేదులే తన దురదృష్టానికే బాధ పడుతోంది—వాళ్ళ మామయ్య సంగతి నీకు తెల్సుగా ఆయనకి డౌరీ ఇవ్వటమే ఇష్టంలేదు అయినా సరళకోసం వాళ్ళ అత్తయ్య కోసం కట్నం ఇవ్వటానికి ఒప్పుకున్నారు. 'సరు' ను చిన్నప్పట్నుంచీ పెంచారు—పెళ్ళి చేస్తున్నారు సుందర్ వాళ్ళు 'సరు' ను దత్తత చెసుకొని ఆస్తి

అంతా పెళ్ళికి ముందే రాసి ఇవ్వాలనేసంకు చితత్వాన్ని బయటపెట్టారు. మామయ్య కోపదారి—తాంబూలాలనాడు ఎందుకడగ లేదంటే మీరలాగే ఇస్తారనుకున్నాము అంటారు వాళ్ళు మామయ్యేమో ఒప్పుకున్న కట్నాన్ని మించి పైసా ఎక్కువ ఇవ్వనంటున్నారు . అందుకు మాత్రం మామయ్యను మెచ్చుకోవాలి కానీ లోకం ఏమంటుందో తెల్సా! అదే కన్న కూతురయితే నిశ్చయమైన సంబం ధాన్ని తిప్పి కొట్టేవాడా! ఆపిల్ల మనసు తెలుసుకునే పితృహృదయం ఆయనకు లేదనుకుంటున్నారు.''

''అమ్మాయ్ లతా! మాటలు తర్వాత త్వరగా తయారవ్వు'' హాల్లోనుంచి లతా డాడీ అరుపు!

''లే లతా!జడవేస్తాను రా.'' అని అను పమ లతను ముస్తాబుచేసే ప్రయత్నంలో పడింది. మరో అరగంటకు సుందర్ అతని తండ్రి వచ్చారు. ఎందుచేతో పాపం ఆడవాళ్ళెవరూ రాలేదు. సుందర్ తండ్రి రామలింగానికి తగని డబ్బు దాహం! ఆ దాహం ఎప్పటికయినా తీరుతుందో లేదో మరి! లతను తగినట్లు అలంకరించింది

భూషణంగారి భార్య 'స్వీట్స్ హాట్స్' తినిపించింది టీ త్రాగుతుండగా లతను పిలిచారు లత ఆమె వెనుక అనుపమ హాల్లోకి వచ్చారు. అనుపమను ఎరుగున్న సుందర్ ఆమెనక్కడ చూస్తూనే త్రాన్నడి పోయాడు. అనవసరంగా ఓ మాటు కర్చీఫ్‌లో మొహం తుడుచుకున్నాడు. తలెత్తి లతకేసి చూడలేకపోయాడు

''ఆ అమ్మాయి మా లత స్నేహితురాలు అనుపమ'' అన్నారు భూషణంగారు ''నమస్తే! నేను లతకు 'కూడా' ఫ్రెండునే లెండి'' అంది.అనుపమ ఆ 'కూడా' లో గల అంతరార్థం సుందర్‌కు అర్థమయింది లతను ఫార్మాలటీ క్వొశ్చెన్స్ వేసారు. రామలింగం అడుగకుండానే తన అంతస్తు గురించి వివరించుకున్నారు భూషణంగారు.

''రండి! మా భవనం చూద్దురు'' అంటూ రామలింగంగార్ని లేపాడు భూషణం సుందర్ లేవలేదు. మొహమాట పడ్తూ కూర్చున్నాడు. హాల్లో సుందరం లతా అనుపమ మిగిలారు! ''మీరు అదృష్ట వంతులండీ'' అంది అనుపమ సుందరా న్నుద్దేశించి ఆ 'అదృష్టం' దేన్నిగురించో ననే కుతూహలం కన్పరచలేదు. ''మగ వాళ్ళయితే ఎంత హాయి లతా! స్వీట్ హాట్ పెళ్ళిచూపుల పేరుతో రోజుకోచోట కొట్టెయ్యొచ్చు'' సుందర్ అభిమానపడి తలెత్తాడు.ఇంకొంచెం కవ్వింపు ధోరణిలో ''సుందర్‌లా నేనుకూడా ఖరీదయిన వస్తు వునేసారి పెళ్ళికొడుకుని అయితే ఇలా పెళ్ళి చూపులకు అటెండ్ అవుతూనే జన్మంతా ఇంచక్కా గడిపేద్దును'' అనుపమ ఎటాక్ అర్థమవుతోంది ఇక ఎదుర్కోకపోతే లాభం లేదనుకున్నాడేమో

''మీ అభిరుచులేమిటి సాహిత్యం, సంగీతం లాంటి వాటిలో ప్రవేశమే మయినా వుందా?'' లత నుద్దేశించి అడిగాడు. లత పెదవి మెదిపేలోగా

''అవెందుకండీ? అవికూడా కావాలా?'' ఎంతో అమాయకత నటిస్తూ అడిగింది అనుపమ.

అక్కడన్నుంచి క్షణాలమీద పోవాలని

ట్వింకిల్ ట్వింకిల్ ఫిల్మ్‌స్టార్!

చందన అయ్యింది రంగనాథ్ నటజీవి
తానికి సిగ్నెల్ రెక్కా
కదలొచ్చంటూ ఊపారు కౌముదిరెడ్డి
జండా ముక్కా
చదువూ-సంస్కారం అయ్యింది అతని
ప్రయాణానికో చక్కని ట్రాక్
మంచిమనిషి మెప్పుతో జమీందారుగా
రమ్మాయిని చేపట్టం ఎంతైనా లక్
అంతులేని ప్రేషన్లమయం అతని
జీవితం
అందులో అతను నిర్వహించు
పాత్రలనంతం



—జి. యన్. సూరి

ఆత్రుత పడుతున్నాడు సుందర్.

"మిష్టర్ సుందర్! మీ నాన్నగారి వెనకాలే వెళ్ళే పనిలేకపోతే నా కూడా వస్తారా? మిమ్మల్నేం చెయ్యనులెండి" అడిగింది అనుపమ.

రాను అనే ధైర్యం నశించి "అలాగే" అన్నాడు సుందర్.

రామలింగంగారు భూషణంగారు సుందర్ లతల ప్రమేయంలేకుండా- 'బొమ్మలాట' ఆడుకుంటున్నట్టుగా తాంబూలాలెప్పుడు పుచ్చుకుందాం? ముహూర్తాలు ఎప్పుడు పెట్టుకుందాం పెళ్ళి ఏ సత్రంలో చేయిద్దాం. అమెరికాకు 'వీసా' లెప్పుడు సంపాయించమంటారు-?' అని మాట్లాడుకుంటూ వస్తున్నారు. మొత్తానికి భూషణంగారు ఇల్లు తోట చూపించి బాగానే ఆకట్టుకున్నారు. పెంచుకున్న తండ్రికాదు. కన్న తండ్రి. ఆస్తి మరెవ్వరికి పోతుందని భయంలేదు. ఏ సమాజానికి రాసేస్తాడనే భయంలేదు. ఆశయాలసలే లేవు. దారితప్పకుండా 'ఆస్తి' అంతా లతకే వస్తుంది. పెళ్ళికిముందే వీలునామా రాసిస్తాడట. అదీగాక అమెరికాకు పంపిస్తానంటున్నాడు. ప్రాక్టీసుకు కేపిటల్ పెడతానంటున్నాడు. ఇంకేం కావాలి?

లత సుందరం అనుపమా మొహామొహాలు చూసుకున్నారు.

రామలింగంగారు సుందరం బయల్దేరిన అయిదు నిమిషాలకి అనుపమ బయల్దేరింది. రామలింగంగారు తనకేదో పని వుందని మధ్యలోనే విడిపోయారు. ఈ లోగా అనుపమ సుందరాన్ని కలిసింది. ఇద్దరూ నడుస్తున్నారు.

"కంగ్రాట్యులేషన్స్! ఈసారి మరీ గొప్పింటి అల్లుడు కాబోతున్నారు," నవ్వుతూ అంది. ఆ నవ్వులో 'సెటైర్' అర్థమయింది.

"సారీ," అన్నాడు సుందరం.

"నా కెందుకండీ సారీ! మిమ్మల్ని

కంగ్రాట్యులేట్ చేస్తే సారీ అంటారే! థాంక్స్ అనక '' అందుకు అతనేదో చెప్తాడని ఆశించిన అనుపమకు ఆశాభంగ మయింది

''మీ ఉద్దేశ్యం నాకర్థమయిందిలెండి సరళ సంబంధం డ్రాప్‌చేసుకున్నా ననేగా.''

''హబ్బే' అలా ఎందుకనుకుంటాను భూషణంగారన్నట్లు వస్తువు అమ్ముకునే వాడు ఎక్కువ బేరంవస్తే అమ్ముకోక తక్కువ బేరానికే అమ్మటం వ్పు! వ్యాపార లక్షణంకాదు కదండీ'' అంది ఆ కవ్వింపు కయినా సుందర్ తనమీద తండ్రి ఒత్తిడిని గూర్చి చెప్తాడని ఆశించింది

''ప్లీజ్ స్టాపిట్.'' మొహం ఎర్రబడి పోతుండగా అన్నాడు అలా అంటూనే క్షణం నిలవకుండా మరోదారి వెళ్ళి పోయాడు అలా వెళ్లిపోతున్న అతనిని అలానే నిలబడి చూస్తుండిపోయింది

''ఏయ్ అనూ! ఏమిటలా రోడ్డుమీద ఆశ్చర్య భంగిమలో నిలబడిపోయావు అందరూ బొమ్మవనుకుని చూస్తున్నారు'' సకిలించాడు హరి. అతనిమాటలకు ఉలిక్కి పడి ,'' నువ్వా! ఈ భంగిమలో నన్నెపుడూ చూడలేదుగా నువ్వు అందుకని ''

''ఛా ల్లే! పోకిరీ ఎవరతను?'' అన్నాడు. గబుక్కున హరికేసి తిరిగి తీరు బాటు పడ్తున్న దానిలా 'అతనా?! అబ్బె! బ్బె! ఎవరూ లేరే'' అంది అనుపమ హరి క్షణం అనుపమ కళ్ళల్లోకి చూసి 'వెల్! నన్ను బుట్టలో వెయ్యాలని చూస్తున్నావు కదూ ''అంటూనే అనుపమ చేతిని ఒడిసి పట్టుకుని మెల్లగా నొక్కుతూ 'అనూ! నేను నిన్ను అనుమానించి ఆ ప్రశ్న అడిగాననుకున్నావు కదూ!'' అన్నాడు. 'ఆపని నాకు చాతకాదు' అన్న అతని మాటలతో అనుపమ మొహం వెలుగు నింపుకుంది.

''డియర్! ఈ అనుపమ ఈ హరిని తప్పితే వేరొకర్ని ప్రేమించదని నాకు తెలుసు'' అన్నాడు ధీమాగా.

''పోనీ ఈ హరి వేరొక అమ్మాయిని''

''ఊహుం హరికి వున్నది ఒకటే మనసు క్షణ క్షణాన్కి రంగులు మార్చు కొనేందుకు అది ఊసరవెల్లి కాదు''

అని అనుపమ చేతిని గట్టిగా నొక్కాడు.

''సారీ హరీ! ..నా వేళ్ళు పచ్చడవు తున్నాయి. వెయ్యివదులు'' అంది అను పమ ఇద్దరూజంటగా పార్కుకేసి నడిచారు.

హరికి విషయమంతా చెప్పింది.

''హరీ! నిన్ను చూడబట్టిగానీ లేక పోతే మొత్తం మీ మగజాతి అంతా ఇంతే ననుకుని వుండేదాన్ని ఈసారి మన 'సమాజం' ఇలాంటి వాటిల్లో కూడా జోక్యం కలుగచేసుకోవలసి వచ్చేలా వుంది-'' అంది

''సుందర్‌లాంటి యువకులు కూడా ఇలా ప్రవర్తిస్తున్నారంటే నాకే ఇన్‌సల్ట్‌గా వుంది '' అన్నాడు హరి

' పిచ్చి సరళ! దిగులుపడి పోతుంది... సుందరంకూడా వాళ్ళ నాన్న చేతిలో కీలు బొమ్మలా ఆడాలనుకున్నవాడు సరళకు గ్రీటింగ్స్ అవీ పంపి ఆశలు ఎందుకు రేపాడో '' సాలోచనగా అంది.

''మీ తేమంటుంది?'' అడిగాడు

''ఏమంటుంది వాళ్ళ నాన్నగారి బల వంతంమీద ఇవాళ పెళ్ళి చూపులకి

★ మెసాచుట్స్‌కు చెందిన శ్రీమతి అర్థర్ స్వీనీ, నలుగురు పిల్లల తల్లి పెద్దపిల్ల డోరిస్ 17-2-1957 న, రెండో పిల్ల జీన్ 17-2-1958 న, మూడు.లూపిల్ 17-2-1959 న, లియో 17-2-1960 న జన్మించారు. ఈ కరువు కాలంలో నలుగురు పిల్లల పుట్టిన రోజు పండగ ఖర్చులో మూడొంతులు కలిసిరావడం అదృష్టమే మరి!

—సేకరణ 'జయ'

కూర్చొందనిపించింది—సరళ దానికీ ఫ్రెండేగా—లత సరళ ఫ్రెండని సుందరానికి తెలియదు భూషణంగారు రామలింగంగార్ని చాలా ప్రలోభపెట్టేశారు. ఆయన దృష్టిలో వరుళ్ళంతా మార్కెట్‌లోని సరుకు సుందరంలాంటి వాళ్ళు 'స్కేరిసిటీగల కమోడిటీస్' ..డబ్బున్న వాళ్ళు బ్లాక్‌లో వస్తువులను కొన్నట్లే—

"నాకు తెలియకడుగుతాను మీ సరళ మాత్రం అచ్చమైన ఆడపిల్లలా ఎందుకలా బాధపడటం? ఆమాత్రం సంబంధం మరోటి రాదనేనా? మన 'సేవా సమాజం'లో పెళ్ళి కావలసిన కుర్రాళ్ళెంతమందో వున్నారు"

"అక్కడే పొరబడుతున్నావు ఇది కేవలం దానిని పూరడించటానిక్కి, దాని ప్రత్యక్షంగా అనాల్సిన మాటలు-సరళ సుందరాన్ని ప్రేమిస్తోంది ఆ ప్రేమ తాంబూలాలు పుచ్చుకోవడంతో మరింత పటిష్టంగా రూపు దాల్చుకొంది-పెద్దవాళ్ల పొరబాటు చేశారు తాంబూలాలు పుచ్చుకున్న వెంటనే పెళ్ళి చేసేయాల్సింది-నువ్వా ప్రేమికుడివేగా ఆలోచించు. నేను నిన్ను పెళ్ళిచేసుకోను పొమ్మనమనగానే వేరొక అమ్మాయి, నా పాటి చేయదా? అని వెంటనే మనసు మార్చేసుకుని..."

"పూల్! ఇక మాట్లాడకు నువ్వు పొమ్మనగానే పోతా ననుకున్నావా బలవంతానా పెళ్ళిచేసుకుంటాను" హరి కోపంగా అన్నాడు

"ఏమ్మా! అంత కోపం" ంది ఉడికిస్తున్నట్లు.

"అనూ! సుందరానికి బలవంతంగా సరళతో పెళ్ళిచేయాలి" అన్నాడు ఏదో ఆలోచిస్తూ.

"బలవంతంగా?! " అవును! సరళంటే అతనికీ ఆకర్షణ వున్నట్లే అన్పిస్తుంది నువ్వు చెప్తున్న దాన్నిబట్టి. పీ పెళ్ళికి రింతలకు భిమానపడి వెళ్లాడంటున్నావు కాబట్టి అతను తండ్రి బలవంతంలో వున్నాడేమో న్పిస్తుంది"

"హరీ! నాకో 'ఐడియా' వచ్చింది. మన 'సేవా సమాజం' తరఫున ఓ సండే నాడు నువ్వెళ్లి అతనిని ఇన్వైట్ చెయ్! ఫోర్సుచెయ్! రాక తప్పదను పొగుడు! మీలాంటి యువడాక్టర్స్ మా సమాజానిక్కి సందేశం ఇవ్వాలను-మొహ మాటస్థుడు గనుక వస్తాడులే అప్పుడు నేనో ట్రిక్ ప్లేచేస్తాను" అన్న అనుపమ మాటలకు— 'గెస్టుగా ఇన్వైట్‌చేసి ఇనసల్ట్‌చేసి పంపిస్తానంటావ్. ఛ! అది బావుండదు అనూ!' అన్నాడు హరి ఆలోచనగా.

"ఇన్‌సల్ట్‌కాదు హరీ—పెళ్ళి...పెళ్ళి

చేసి పంపిస్తాను.. నువ్వు, డాక్టర్ సంతోష్ కుమార్ వెళ్ళి ఇన్వైట్ చెయ్యండి. .మన సమాజానికి బేడ్‌నేమ్ తెచ్చే పని నే నెప్పుడూ చేయను . నేను సెక్రటరీని. ఆ మాత్రం సమాజం బాగోగులు నాకు తెలియవంటావా? ' భరోసా ఇస్తున్నట్లు అన్నది.

''నీ సమర్థత మీద నా కెప్పుడూ నమ్మక ముంది. కానీ 'మేరేజ్' అనేది పర్సనల్ మేటర్—''

''అవును ఒక్కోసారి దానికి పబ్లిక్ ఇంపార్టెన్స్ కూడా ఇవ్వాల్సొస్తుంది మరి-సరే ఈ విషయం నేను చూసు కుంటాను . నువ్వెళ్ళి అతన్ని మాత్రం ఇన్వైట్ చెయ్! . నేను వెళ్తే అతను రాక పోవచ్చు. మనస్పీచ్ వింటాన్కి రమ్మంటే ఎవరూ రారుకానీ,. మీ స్పీచ్ మేము వినే అవకాశం, మీకు కలిగిస్తాం. .ఓ గార్లెండ్ వేస్తాం రమ్మంటే.. ఎవరయినా వస్తారులే'' అంది ధీమాగా

''చిత్తం! తమ ఆజ్ఞ పాలిస్తాను.... ఇక నన్ను వదిలి పెట్తారా'' తమాషాగా అన్నాడు.

'తక్షణం' అంటూ నవ్వింది అనుపమ తనూ లేస్తూ.

* * *

''హలో హరీ! ఏమన్నాడు సుందర్?'' కౌతుకంగా అడిగింది అనుపమ. 'ఒప్పు కున్నాడు . నేను సక్సెస్ ఇక నువ్వే సక్సెస్ కావాలి .''అంటూ లోపలకు వచ్చిన హరి అక్కడున్న అమ్మాయిల గుంపుని చూచి వెనకడుగువేసి ''ఏయ్! అనూ! నా కంటికి ఒకళ్లు నలుగురుగా కనిపిస్తున్నా రేమిటి?'' నవ్వొచ్చింది అనుపమకు.''ఛాల్లే బడాయి! లింగులిటుకుమంటూ మన సమాజం మెంబర్సు పాతికమందే వస్తే ఏం బావుంటుంది ..నా క్లాస్ మేట్లుని కొట్టు కొచ్చాను'' అని, అతని చేతిని పుచ్చుకు హాల్లోకి లాగింది

''ఇతను హరి! మా సమాజానికి కుడిభుజం'' అంది అమ్మాయిలకు పరి చయంచేస్తూ. వినయంగా నమస్కరిం చాడు. ఆ అమ్మాలలో సరళ, లతకూడా వుండటం చూశాడు హరి.

అమ్మాయిల గుంపునుంచి దూరంగా లాక్కెళ్ళి ''ఇవ్వాళ సుందరం రావటాన్కి ఒప్పుకోవటం మన అదృష్టం-వచ్చే శుక్ర వారం మంచిరోజట, తాంబూలాలు కూడా పుచ్చుకోబోతున్నారు రామలింగం గారు .. భూషణంగారూను, లత ఒకటే ఏడ్పు— లతది చాలా మంచి హృదయం హరీ!'' అన్న అనుపమ మాటలకు నవ్వాడు ''ఏవ్వితా వేమిటి?'' అంది.

''లత, ప్రసాద్ లవర్స్ ..లత స్వార్థం కూడా లేకపోలేదు '' ఏస్తుపోవటం అను పమ వంతయింది.

''ఆఁ అనూ!'' పిక్స్ అయింది సుందరం వచ్చేస్తాడు.''అన్నాడు సంతోష్. ప్రసాద్ మొదలైన అబ్బాయిలు, అమ్మా యిలు ఆ విశాలమైన హాల్లో పరిచిన చాపల మీద కూర్చున్నారు. రాముం రికార్డ్సు వేస్తున్నాడు అందరూ సుందరంకోసం... ఆ తర్వాత జరగబోయే 'ఫన్' కోసం ఎదురుచూస్తున్నారు. సరళకు ధైర్యం నూరి పోస్తుంది అనుపమ. ప్రసాద్ వీలు చూసుకొని లతతో కబుర్లు చెప్తున్నాడు.

మరో పావుగంటకి సుందరం టిప్ టాప్‌గా తయారయి వచ్చాడు సుందరాన్ని చూడ గానే హరి, అనుపమకు సౌంజ్ఞ చేశాడు. అనుపమ, లత, సరళ, హాలుకి తెరలా కట్టిన దుప్పటి వెనక్కి వెళ్ళిపోయారు.

"సరళా! ఈ గార్లెండ్ అతని మెళ్ళో వేస్తావేమిటి? ఓ ఫోటో లాగిస్తాను." అంది అనుపమ

"అదిగో. .ఇలాంటి హాస్యాలు చేయ వద్దని నిన్ను బ్రతిమాలుకుంటానే అనూ" అంది సరళ భయంగా.

"బి బ్రేవ్ సరళా! ఈ దండ ఈరోజు అతనే నీ మెడలో వేస్తాడు. "అంది అను పమ దిలాసాగా.

"ఆ చేత్తోనే మరి రెండు దండలు తెప్పించి. నువ్వూ హరి కూడా" అంటున్న లత మాటలకు "ఆఁ మరే నీకూ ప్రసాద్‌కీకూడా" వెక్కిరించింది. "ఉష్! నెమ్మది!" అంది సరళ.

హరి ఓ గార్లెండ్ అతనికివేసి, ఆ చిన్న సభకు అతనిని ఆకాశాన్కి ఎత్తుతూ పరి చయంచేశాడు. ఓ పావుగంటకి అనుపమ తెరముందుకు వెళ్ళింది. హఠాత్తుగా ప్రత్యక్షమైన అనుపమను చూస్తూ ఏవేవో ఆశయాలని కోసేస్తున్న సుందర్ గొంతు నొక్కినట్లయి తడబడ్డాడు అనుపమ ఉద్దేశ్యం వినట్లుగానే లతా సరళా చెట్టా పట్టాలు వేసుకుంటూ, అనుపమ వెనకాలే వచ్చి కూర్చున్నారు

మైగాడ్! ఈ ముగ్గురమ్మాయిలు ఇక్కడెందుకున్నట్లు? తప్పదు! ఇవాళేదో జరుగుతుంది. ఏం జరుగుతుంది? అసలు ఈ సమాజంలో 'లేడీస్' వుంటారని తనూహించలేదు.

సుందర్ స్పీచ్ క్లుప్తంగా ముగించే శాడు

అతను కూర్చోగానే అనుపమ చిర్న వ్వుతో లేచింది సుందర్ హృదయంలో రైళ్ళు పరిగెట్టసాగేయ్! ఎర్రని పీరె జాకెట్టులో పచ్చని అనుపమ మెరిసి పోతుంది. దీపశిఖలా వున్న అనుపమను చూస్తుంటే ఏమిటో తెలియని చిన్నభయం!

మిష్టర్ సుందర్!

ఉలిక్కిపడ్డాడు హరి పిలుపుకు

"ఈవిడ మా సమాజాన్కి సెక్రటరీ- ఐడియల్ విమెన్! మిస్ అనుపమాదేవి బి ఏ" పరిచయం చేశాడు హరి.

"ఈయన నాకు తెలుసును హరిగారూ! ఎలా అని అడగకండి ప్లీజ్' అదోలా అంది అనుపమ సుందర్ కుడిప్రక్కను నిలబడి "ఫ్రెండ్స్-! ఏ సమాజంలో నయినా యెంతటి ఉత్తమ ఆశయాలతో యేర్పడినా రిక్రియేషన్ ఇంపార్టెన్స్ వుండి తీరుతుంది. సుందర్‌గారి గౌరవార్థం చిన్ని వినోద కార్యక్రమం ఈ వినోద కార్య క్రమంలో మీ రందరూ అఫ్ కోర్స్ సుందరంగారు కూడా ఒక పాత్రే ఈ ప్రొగ్రామ్ పేరు 'వేలంపాట' జస్ట్ లైక్ ఎ మాక్ పార్లమెంట్. "ప్రపంచమే ఒక నాటకరంగం' అన్నాడు షేక్సిపియర్. కానీ నేను ప్రపంచమే ఒక మార్కెట్ అంటాను నాటక రంగం అనేది అర్థం కాకపోతే కావచ్చు మార్కెట్ అనేది అర్థమవుతుంది. ఈ మార్కెట్‌లో మీరూ, నేనూ అందరం కమోడిటీస్‌మే! మెన్ మేడ్ కమోడిటీస్ కాదు కాని గాడ్

మేడ్ కమోడిటీస్ ఇన్ ఏ మేన్ మేడ్ మార్కెట్. ఫ్రెష్ ఎయిర్. వాటర్ ఆర్ ది రివర్స్ హేజ్ నో వాల్యూ బట్ హేవ్ లాట్ ఆఫ్ ఇంపార్టెన్స్. అచ్చం ఆ విధంగానే స్త్రీలందరూ నేచరల్ గూడ్స్ ఇకపోతే ఈ మార్కెట్‌లో అన్నిటికంటే ఖరీదయిన కమోడిటీ అంటే ఇకనమిక్ గూడ్స్ పురుషులు ప్లీజ్! డోంట్ ఇరిటేట్, ఇట్ ఈజ్ జస్ట్ ఫర్ ది సేక్ ఆఫ్ ఫన్ టేక్ ఇట్ లైట్ ఎవ్వరిబడీ నాకు తెలుసు నా మాటలు మన మెంబర్స్ యెవరినీ ఇరిటేట్ చెయ్యవు. మనమంతా కట్నాలు లేని సమాజంకోరే వాళ్లమే ఉయ్ హేట్ ద డౌరీ సిస్టం''

సుందరానికి అర్థ మయిపోయింది. కేవలం తనను అల్లరి చేయటానికే ఏర్పడ్డ సమావేశమని "అనుపమా!యూ డెవిల్!" కసిగా అనుకున్నాడు ఆ కసిగా అనుకోపటంలో నాలుక కరచుకున్నాడు

''అంటే మనగొప్ప సుందర్‌లాంటి వ్యక్తి స్కేర్సిటీగల కమోడిటీ మన పెద్దలు తమ మూఢత్వంతో యెటువంటి అపసవ్యం జరుపుతున్నారో మీరు చూడండి. ఇక్కడ పెళ్లి కావలసిన యువకుల కందరికీ వేలం పాట యేర్పాటయింది. ఇక్కడ పెళ్ళి కావాల్సిన లక్షాధికార్ల తాలూకు గారాబు కూతుళ్లున్నారు—వాళ్లు పాడుతారు పాట' ఇదొక రకం గేమ్!

అమ్మాయిలు, అబ్బాయిలు కూడా హుషారుగా నవ్వేశారు.

అదంతా ప్రీ ప్లాన్డు ఏమో నసే అనుమానం వచ్చింది. ముందె నిర్ణయించుకున్నట్లుగా ప్రసాద్ లేచి మన మెంబర్సులో స్కేర్సిటీగల కమోడిటీ డాక్టరు సంతోష్ ఒక్కడే కనుక అతనితో ప్రారంభించండి

సంతోష్ హుందాగా లేచి చిరునవ్వుతో వచ్చి అనుపమ ప్రక్క నిలబడ్డాడు

అతని గుణగుణాలను క్వాలిఫికేషన్స్‌నూ చెప్పి అనుపమ 'రంగు వెలవదు సుమండి ప్యూర్ బ్లాక్'' అంది. అందరూ గొల్లున నవ్వారు

ధైర్యంగల అమ్మాయిలు అబ్బాయిలు లక్షదాకా పెంచారు పాటని.

''ఒకటో బేరం రెండో బేరం, మూడో బేరం లక్ష పలుకుతున్నారు—ఏం మిస్టర్ సంతోష్ ఒప్పుకుంటారా?''

''నోనో నో మేడం మంచి బేరం వచ్చేదాకా ఆగుతాను ఈ లక్ష మా మామయ్యా ఇస్తానన్నాడు. మరో లక్ష ఎవరైనా ఇస్తే పెళ్లికి సిద్ధం.''

నవ్వులు! నవ్వులు!

ఆ నవ్వుల మధ్య యేడుస్తూ కూర్చున్న వ్యక్తి సుందర్

"లాభంలేదు మిస్టర్? వెళ్ళండి''అంది. సంతోష్ వెళ్లి తన సీట్లో కూర్చున్నాడు.

''ప్రసాద్! కమాన్'' పిలిచింది అనుపమ.

ఈ రోజుల్లో బ్యాంక్ ఉద్యోగి రేటు కూడా యెక్కువగానే వుంది. నెక్స్ట్ కేండిడేట్‌గా ఐ ప్రిఫర్ హిమ్ మీరెవరన్నా ఎమ్ ఎల్యే కావాలనుంటే అవసరార్థం అదర్శాలని యెలా వల్లెవేయాలో ఇతని దగ్గర నేర్చుకోండి'' అంది.

''ప్రసాద్! యూ ఆర్ బి కమింగ్

ఓల్డ్. ఈ రేటుకి ఒప్పేసుకుంటారా.'' అనుపమ

''నోనో, నో వేడం గోల్డులాంటి మగ వాడికి ఓల్డేజ్ లేదు'' ప్రసాద్ అన్నమాటలకు నవ్వులు! ఇంతలో అబ్బాయిలు కొందరు అనుపమను ఉడికించటానికి "హరి! హరి''అన్నారు. అనుపమ నవ్వుకుని "హరి బాబూ! కమాన్'' అంది

''హరిబాబు! హార్ట్ తప్పితే యూనివర్సిటీ డిగ్రీలేని కాండిడేటు. ఈ కాండిడేటుకి డిమాండు వుండంటే' ముంచుకొచ్చే నవ్వు ఆపుకుని ''ప్రొసీడ్'' అంది

''అనుపమ'' అన్నాడు ప్రసాద్

"ఏమిటి?'' అర్థం కాక ప్రశ్నించింది.

"బార్టర్ సిస్టం'' అనుమకు వెంటనే సిగ్గొచ్చింది. తమాయించుకుని ''మిష్టర్ హరీ! హర్టుని హార్ట్‌తో కొనటానికి'' నవ్వు తెరలు తెరలుగా వస్తుంటే చెప్పలేక "ఓ. కే. నా" అంది

'ఓ కే'' అన్నాడు హరి నవ్వుతూ. అందరూ నవ్వుల మధ్య క్లాప్‌చేసి గోల చేశారు వాళ్ల మధ్య ప్రణయాన్ని తెలియని సుందర్ ఆ సందర్భాన్ని అలక్ష్యంగా అర్థం చేసుకున్నాడు. ఆ కోలాహలం మధ్యనుంచి ప్రసాదే "మనగెస్టు సుందర్ గారు కూడా ఈ గేమ్‌లో పాల్గొనాల్సిందని

అనగానే అందరూ దాన్ని డిమాండుచేశారు. సుందరం కంగారు పడిపోయి నవ్వు పులుముకుని వారించాడు.

''సరదాకేగా మీరలా కంగారు పడి పోతారు దేనికి? రేపు నిజమే అయితే ఎంత కంగారు పడిపోతారో మరి'' అంటూ అనుపమ సుందర్‌ను ఎగ్జాగరేటివ్‌గా పొగిడేసింది మధ్యలో ఆగి మిస్ లతా అండ్ సరళా వై దోంట్యూ పార్టిసిపేట్ ఇన్ దిస్ గేం. ఇప్పుడు అన్నిటికంటే ఖరీదయిన వస్తువు అమ్ముడవబోతుంది.

సుందర్ అయోమయంలో పడి పోయాడు. 'గేం!' కపిగా అనుకోబోయి మళ్లీ నాలుక కరచుకుంటానేమో ననే భయంతో ఆగిపోయాడు. అనుపమ హెచ్చ రికతో సరళ, లత గొంతు విప్పారు.

ఎంతో నెమ్మదస్తురాలయిన సరళ, తనంటే విపరీతాభిమానంగల సరళకూడా ఆ మాకింగ్ గేంలో పాల్గొంటుందని ప్రూహించని సుందర్ నిరుత్తరుడయాడు సరళ గురించే ఆలోచిస్తున్న అతని మనసు పశ్చాత్తాపాగ్నికి గురయింది. ఏడాది క్రితం సరళతో తన పెళ్లి నిశ్చయించి తాంబూ లాలు పుచ్చుకున్నారు కేవలం తన చదువు రీత్యా వివాహం వాయిదావేశారు. సరళ మామయ్య అభ్యుదయవాది. కట్నాలు ఇవ్వడం పుచ్చుకోవడం ఆయనకు సుత రామూ నచ్చవు. ఆయనకు పిల్లలులేని కారణంగా సరళ చిన్నప్పట్నించీ దగ్గరకు తీసి పెళ్ళిచేయ సంకల్పించారు. పెళ్ళి చూపులనాడే సరళ తానూ కూడా పరస్పరా కర్షణకు గురయారు. ఆ ఆకర్షణ తాంబూ లాలు పుచ్చుకోవడంతో ప్రేమ రూపం దాల్చింది. తనూ, సరళా, సందాగా మాట్లాడుకోవటం, గ్రీటింగ్స్ పంపించు కోవటం సినిమాలకు వెళ్ళటం కూడా జరి గింది! ఆలోచించసాగాడు సుందరం

ఏడాది తిరిగేసరిక్కి రామలింగంగారిక్కి దుర్బుద్ధి పుట్టింది. సరళ మామయ్య కట్న రూపేణా ఇస్తానన్న దానికంటే ఎక్కువ ఆఫర్స్ రావడంతో, సరళ మామయ్య తన యావదాస్తిని సరళకు ఇస్తాడో ఇవ్వడోననే భయంతోనూ, పెళ్ళికి ముందుగానే సర్వమూ సరళకు రాసి ఇవ్వాలని పేచీపెట్టారు. ఆ పేచీ వ్యవహారం నచ్చని సరళ మామయ్య, ఒప్పుకున్న కట్నానిక్కి మించి పైసా ఇవ్వనని మొండికేశారు. నిస్సంతు అయిన సరళ మామయ్య మరో అబ్బాయిని దత్తత చేసుకోబోతున్నారనే పుకారు బంధువర్గంలో వ్యాపించింది. సంఘ సంస్కరణాభిలాష గల సరళ మేనమామ తన స్వార్జితమైన ఆస్తి ఏ సమాజానికో రాసేయగల ఉదా రుడు. అందుకే రామలింగంగారు మరింత పట్టుదల చూపారు ఈలోగ అంతకు మించిన సంపన్నులు భూషణంగారి సంబం ధం-సరళకంటె అందగత్తె అయిన లత ఆమె డిగ్రీ, ఆమె తండ్రి ఆస్తి. ఇవన్నీ చూపి ఫారిన్ వెళ్లాలనే కోరిక గల సుంద రాన్ని ప్రలోభపెట్ట ప్రయత్నిస్తున్నారు. ఆ ప్రలోభంలోకి నెమ్మది నెమ్మదిగా జారి పోతున్నవాడు సుందరం.

మైకంలో తూలిపోతున్న వాడ్ని లాగి నిలబెట్టి నట్లయింది!

''మిస్టర్ సుందర్! కాంపిటీషన్ వచ్చింది. హూమ్ డూయూ ప్రిఫర్?''

ఏదో ఆలోచనలో భయంతో బిగుసుకు

పోతున్న సుందర్ ఉలిక్కిపడ్డాడు.

'ఆఁ' అన్నాడు.

"మీరీ గేమ్‌ని సరిగ్గా ఎంజాయ్ చేయటం లేదు" అంది అనుపమ. నీరసంగా నవ్వేశాడు. అతని మనసులో లేస్తున్న తరంగాలని అర్థం చేసుకుంది అనుపమ.

"ఈ కార్యక్రమాన్ని ఇంతటితో ఆపేస్తున్నాను. ఇదంతా ఓ సెటైర్! చదువు సంస్కారం గల మనలాంటి యువత సమాజంలో పాతుకుపోయిన దురాచారం మీద చేసే సెటైరికల్ రివల్యూషన్!

అంతవరకూ బిగపట్టిన ఊపిరి వదిలాడు సుందర్.

"లత లలితగీతం వినిపిస్తుంది. ఆ తర్వాత లాస్ట్ ఐటమ్. ఓ విధంగా పతాక సన్నివేశం ప్రారంభమవుతుంది" అంది అనుపమ. సుందర్ మనసులో ఏవేవో నిర్ణయాలు చేసేసుకుంటున్నాడు. హాయిగా, మృదుమధురంగా వినిపిస్తున్న లలిత గీతాన్ని కూడా ఎంజాయ్ చేయలేకపోయాడు.

పాట ముగియగానే అనుపమ "ఫ్రెండ్స్! ఇప్పుడు సుందర్‌గారు జస్టిస్ పాత్ర వహించాల్సి వుంది."


సుందర్ అయోమయంగా చూసాడు.

"డాక్టరేమిటి? జస్టిస్ ఏమిటి అనుకోకండి. మానవత్వం గల ప్రతి వ్యక్తి. సత్యాన్వేషణ. ధర్మాధర్మవివక్షణా జ్ఞానం గల వాళ్లందరూ జస్టిస్‌లే!"

'ఇది ఇంకోరకం ఎటాక్ కాబోలు!' అనుకున్నాడు

'నేను మీకొక కధ చెప్తాను. ఆ కధ యొక్క ముగింపు సుందర్‌గారి తీర్పుపై ఆధారపడి వుంటుంది అనుపమ టైము చూసుకొని చెప్పటం ప్రారంభించింది. 'మన సమాజంలో అతి సాధారణంగా ఎదురయే వ్యక్తుల కధ '

"అనగా అనగా ఓ అబ్బాయి. ఆ



అబ్బాయి పెళ్ళి చూపులలో ఒక అమ్మాయిని చూసాడు. ఆ మేచ్ అన్నివిధాల నచ్చి ఇరుపెద్దలూ తాంబూలాలు పుచ్చేసుకున్నారు. ఆ అమ్మాయి, అబ్బాయి పరస్పరాకర్షణకు గురయారు.కాబోయే, భార్యాభర్తలగానే వూహించుకుంటున్నారు. కానీ అబ్బాయి చదువురీత్యా వారి వివాహం మరో ఏడాదికి వాయిదా వేయబడింది. కానీ ఈలోగా రూపాయి విలువ బాగా పడిపోయి మార్కెట్‌లో వస్తువుల ధరలన్నీ పెరిగిపోయినట్లుగానే, ఆ అబ్బాయి తండ్రి కూడా, తన 'వస్తువు'కు ఆటోమేటిక్‌గా ధర పెంచేశాడు. మూఢుడైన తండ్రి, మొదటి సంబంధాన్ని కేన్సిల్ చేసుకుని, రెండో సంబంధం కోసం పడిగాపులు కాస్తుంటే చదువు సంస్కారం గల ఆ యువకుడు ఈ తరంవాడు అయిన అతనెలా ప్రవర్తించాలి. గుర్తుంచుకోండి అతను బాగా చదువుకొన్నవాడు. సంస్కారం కలవాడు!''

అనుపమ వెనక్కి తిరిగి సుందర్‌కేసి చూపింది. సుందర్ మొహంలో కత్తివేటుకు నెత్తురు చుక్కలేనట్లు వాలిపోయింది. లతకేసి, అనుపమకేసి తలెత్తి చూడలేక పోతున్నాడు అతని అవస్థ గ్రహించి

''సుందర్ తీర్పు చెప్పేముందు చదువు సంస్కారంగల మీరంతా ఈ కధకు ముగింపు ఏమిటో చెప్పండి'' శ్రోతల నుద్దేశించి అడిగింది అనుపమ.

''చదువూ సంస్కారంగల వ్యక్తి అని మీరు నొక్కి చెప్తున్నారు కాబట్టి ఆ సంస్కారాన్ని మచ్చరాకుండా, ఆ అమ్మాయిని, తండ్రిని ఎదురించయినా పెళ్ళాడటం అతని కర్తవ్యం'' అన్నాడు సంతోష్ కుమార్. అమ్మాయిలూ, అబ్బాయిలూ అందరూ దాన్ని బలపర్చినట్లుగా ''కరెక్ట్! కరెక్ట్!'' అన్నారు.

''నిజమే! సంతోష్‌గారు చెప్పింది న్యాయం. . కానీ అతను మన మనుకున్నట్లుగా చదువూ సంస్కారంలేని మూఢుడయితే మాత్రం చెప్పలేం ''అంది లత ఎంతో ధైర్యంచేసి

''చెప్పలేమంటా రేమిటీ? అప్పుడు సంస్కారంగల వాళ్ళ మని బోరవిరుచుకు తిరుగుతున్న మనమైనా అతన్కి బుద్ధి చెప్పాలి'' ప్రసాద్ దుడుకుగా అన్నాడు. సుందర్ గుండెలు దడదడ లాడేయ్

''ఇదే మీ చెల్లెళ్ళూ, అక్కలూ అయితే ఏ న్యాయం చెప్తారో ఆ న్యాయాన్నే చెప్పండి స్వధర్మానికో న్యాయం పరధర్మానికో న్యాయం అన్నట్లుగా చెప్పకండి ప్రసాద్, అసలే మీ మాటలు నమ్మలేం'' హాస్యంగా అంది అనుపమ

అందరూ నవ్వేశారు.

'సరే మీరు చెప్పిన న్యాయం ఇప్పుడు రూపు దాల్చబోతుంది అంటే సుందర్ తన వ్యక్తిత్వాన్ని నిరూపించుకుంటున్నారు. ఆ కధలోని యువకుడే సుందర్! ఆ అమ్మాయి సరళాదేవి . సుందర్‌గారు మన యువతరాన్కి ఆదర్శ యువకుడు! ఆయన ''

'అనుపమా' సుందర్ కంగారుగా పిలిచాడు.

సరళ బెదిరిపోయి చూస్తుంది

''ఏం సుందర్‌గారూ! మీ న్యాయం వేరొకలావుందా?'' అడిగింది అనుపమ.

ఓల్డ్. ఈ రేటుకి ఒప్పేసుకుంటారా.'' అనుపమ

''నోనో, నో షేడం గోల్డులాంటి మగ వాడికి ఓల్డేజ్‌లేదు'' ప్రసాద్ అన్నమాట లకు నవ్వులు। ఇంతలో అబ్బాయిలు కొందరు అనుపమను ఉడికించటానికి "హరి!హరి''అన్నారు అనుపమ నవ్వుకుని ''హరి బాబూ! కమాన్'' అంది.

''హరిబాబు! హార్ట్ తప్పితే యూని వర్సిటీ డిగ్రీలేని కాండిడేటు ఈ కాండి డేటుకి డిమాండు వుందంటే' ముంచు కొచ్చే నవ్వు ఆపుకుని ''ప్రొసీడ్'' అంది

''అనుపమ'' అన్నాడు ప్రసాద్.

''ఏమిటి?'' అర్థం కాక ప్రశ్నించింది.

''బార్డర్ సిస్టం'' అనుమకు వెంటనే సిగ్గొచ్చింది. తమాయించుకుని ''మిష్టర్ హరీ! హర్టని హార్ట్‌తో కొనటానికి'' నవ్వు తెరలు తెరలుగా వస్తుంటే చెప్పలేక ''ఓ. కే. నా'' అంది

''ఓ కే'' అన్నాడు హరి నవ్వుతూ. అందరూ నవ్వుల మధ్య క్లాప్‌చేసి గోల చేశారు వాళ్ల మధ్య ప్రణయాన్ని తెలి యని సుందర్ ఆ సందర్భాన్ని ఆలస్యంగా అర్థం చేసుకున్నాడు. ఆ కోలాహలం మధ్యనుంచి ప్రసాదే ''మనగెస్టు సుందర్ గారు కూడా ఈ గేమ్‌లో పాల్గొనాల్సిందని

అనగానే అందరూ దాన్ని డిమాండుచేశారు. సుందరం కంగారు పడిపోయి నవ్వు పులుముకుని వారించాడు

''సరదాకేగా మీరలా కంగారు పడిపోతారు దేనికి? రేపు నిజమే అయితే ఎంత కంగారు పడిపోతారో మరి'' అంటూ అనుపమ సుందర్‌ను ఎగ్జాగరేటివ్‌గా పొగిడేసింది మధ్యలో ఆగి మిస్ లతా అండ్ సరళా పై డోంట్యూ పార్టిసిపేట్ ఇన్ దిస్ గేం. ఇప్పుడు అన్నిటికంటే ఖరీదయిన వస్తువు అమ్ముడవబోతుంది.

సుందర్ అయోమయంలో పడిపోయాడు. 'గేం!' కసిగా అనుకోబోయి మళ్లీ నాలుక కరచుకుంటానేమో ననే భయంతో ఆగిపోయాడు. అనుపమ హెచ్చరికతో సరళ, లత గొంతు విప్పారు

ఎంతో నెమ్మదస్తురాలయిన సరళ, తనంటే విపరీతాభిమానంగల సరళకూడా ఆ మాకింగ్ గేంలో పాల్గొంటుందని ఊహించని సుందర్ నిరుత్తరుడయాడు సరళ గురించే ఆలోచిస్తున్న అతని మనసు పశ్చాత్తాపాగ్నికి గురయింది ఏడాది క్రితం సరళతో తన పెళ్లి నిశ్చయించి తాంబూలాలు పుచ్చుకున్నారు కేవలం తన చదువు రీత్యా వివాహం వాయిదావేశారు. సరళ మామయ్య అభ్యుదయవాది. కట్నాలు ఇవ్వడం పుచ్చుకోవడం ఆయనకు సుతరామూ నచ్చవు. ఆయనకు పిల్లలులేని కారణంగా సరళ చిన్నప్పట్నించీ దగ్గరకు తీసి పెళ్ళిచేయ సంకల్పించారు. పెళ్ళి చూపులనాడే సరళ తానూ కూడా పరస్పరాకర్షణకు గురయారు. ఆ అకర్షణ తాంబూలాలు పుచ్చుకోవడంతో ప్రేమ రూపం దాల్చింది. తనూ, సరళా, సరదాగా మాట్లాడుకోవటం, గ్రీటింగ్స్ పంపించుకోవటం సినిమాలకు వెళ్ళటం కూడా జరిగింది। ఆలోచించసాగాడు సుందరం.

ఏడాది తిరిగేసరికి రామలింగంగార్కి దుర్బుద్ధి పుట్టింది సరళ మామయ్య కట్న రూపేణా ఇస్తానన్న దానికంటే ఎక్కువ ఆఫర్స్ రావడంతో, సరళ మామయ్య తన యావదాస్తిని సరళకు ఇస్తాడో ఇవ్వడోననే భయంతోనూ, పెళ్ళికి ముందుగానే సర్వమూ సరళకు రాసి ఇవ్వాలని పేచీ పెట్టారు. ఆ పేచీ వ్యవహారం నచ్చని సరళ మామయ్య, ఒప్పుకున్న కట్నాన్కి మించి పైసా ఇవ్వనని మొండికేశారు. నిస్సంతు అయిన సరళ మామయ్య మరో అబ్బాయిని దత్తత చేసుకోబోతున్నారనే పుకారు బంధువర్గంలో వ్యాపించింది సంఘ సంస్కరణాభిలాష గల సరళ మేనమామ తన స్వార్జితమైన ఆస్తి ఏ సమాజానికో రాసేయగల ఉదారుడు. అందుకే రామలింగంగారు మరింత పట్టుదల చూపారు ఈలోగా అంతకు మించిన సంపన్నులు భూషణంగారి సంబంధం-సరళకంటె అందగత్తె అయిన లత ఆమె డిగ్రీ, ఆమె తండ్రి ఆస్తి, ఇవన్నీ చూపి ఫారిన్ వెళ్లాలనే కోరిక గల సుందరాన్ని ప్రలోభపెట్ట ప్రయత్నిస్తున్నారు. ఆ ప్రలోభంలోకి నెమ్మది నెమ్మదిగా జారిపోతున్నవాడు సుందరం.

మైకంలో తూలిపోతున్న వాడ్ని లాగి నిలబెట్టి నట్లయింది।

''మిష్టర్ సుందర్! కాంపిటీషన్ వచ్చింది. హూమ్ డూయూ ప్రిఫర్?''

ఏదో ఆలోచనలో భయంతో బిగుసుకు

★ 'నీ సమాధిపై నా కపితీర గంతులేస్తాన'న్న తన గయ్యాళి భార్య ప్రతినను చెడ గొట్టేందుకు శామ్యుల్ బాల్విన్ అనే ఓ ఇంగ్లీషాసామీ తన శవాన్ని సముద్రంలో పాతిపెట్టించుకొన్నాడట! ఇది 20-5-1736 న జరిగిన సంఘటన.

సేకరణ 'జయ'

"అహ! హ కాదు" కంగారుగా అనేశాడు.

సుందరాన్ని ఆకాశాన్కి ఎత్తి పొగిడేసింది. ఆ పొగడ్తలకు కుంచించుకుపోయాడు ఏమైనా సరే సరళనే పెళ్ళి చేసుకోవాలనే నిశ్చయాన్కి వచ్చేశాడు.

"వారిరువురు మన సమాజంలో మన ఆధ్వర్యం క్రింద దండలు మార్చుకొంటారు ఏం సుందర్ రెడీయేనా" అడిగింది.

'సుందర్ హిపిప్ హుర్రే' హుషారయిన వాళ్లు అరిచారు. సుందరం దగ్గరకు వచ్చి కంగ్రాట్యులేట్ చేశారు.

సుందరానికి ఒక్కసారి మెలుకువ వచ్చినట్లయింది. అంతదాకా కొయ్యలా బిగుసుకుపోయిన అతను ఆ హుషారయిన వాతావరణంలోంచి చైతన్యం పుంజుకున్నట్లు లేచాడు.

"చేసిన తప్పు ఒప్పుకోవటంలో కూడా హాయి వుంటుందని నాకు తెలియదు కానీ ఒప్పుకోకుండా దానిని ఒడిలో నిప్పులా వుంచుకోవటం కూడా నాకు సాధ్యం కావటంలేదు. కానీ మీ అందర్కీ ఓ చిన్న నిజమైన ఎడ్వైజ్ పెళ్ళి కావలసిన మీరందరూ 'మారేజ్'ని మీ పర్సనల్ మేటర్‌గా తీసుకుని స్వయం నిర్ణయం చేసుకునే అధికారం పొందండి....నాలా పెద్దవాళ్ల ఒత్తిడికి లోబడి తప్పటడుగులు వేయకోకండి-అనుపమగారు చెప్పినట్లు నేనూ సరళా మీ ముందు దంపతులం కాబోతున్నాము దీనికి మీ రందరూ సాక్షులు-" అన్నాడు నిండుగా నవ్వుతూ. సరళ కళ్లు రెపరెప లాడించింది.

హరి, అనుపమా ఆశ్చర్యానందాలలో మునిగిపోయారు లత, సిగ్గుపడుతున్న సరళను లేపి సుందర్ సరసకు తెచ్చింది-అనుపమ కర్టెన్ వెనక్కి పరిగెత్తి తయారుగా వుంచిన దండలు తెచ్చింది. అప్పటి కప్పుడు కిరణ్‌కుమార్ వారి వివాహ జీవితాన్కి శుభకాంక్షలు తెలుపుతూ కవిత చదివాడు. వారిరువురు దండలు వేసుకున్న తర్వాత ప్రసాద్ ఫోటో తీశాడు.

'సరళా! నన్ను క్షమించు' అన్నాడు సమయం చూచి సుందర్. సరళ సిగ్గుపడిపోయి ఉష్! అంది. అనుపమకు ఎంతో హాయిగా వుంది. ఆనందంతో, ఉత్సాహంతో మెరుస్తున్న అనుపమను దీక్షగా చూసాడు హరి.

"సుందర్! మీరిలాగే . సరళ మామయ్య దగ్గరకి వెళ్ళి ఆయన ఆశీర్వాదాలు, మీ నాన్నగారి ఆశీర్వాదాలు పొందండి" అన్నది అనుపమ.

ఈ శుభ సందర్భంలో 'టీ' అంటూ సంతోష్ ఎదురుగావున్న హోటల్‌కి వెళ్ళి ఆర్డరిచ్చి వచ్చారు. మరో గంటకి హాలంతా ఖాళీ అయిపోయింది—ఆ హాల్లో అనుపమా, హరీ మిగిలారు.

"నా కివాళ ఎంతో సంతోషంగావుంది

హరీ''

"అనూ! సుందర్‌కి పెళ్ళి చేశావు మరి నా కెప్పుడు చేస్తావు?" అడిగాడు.

"అంత తొందర అయితే ఎలా సార్! లేట్ మారెజెస్ కూడా ఒన్ ఆఫ్ ది మేటర్స్ ఆఫ్ ఫామిలీ ప్లానింగని మాల్థస్ చెప్పాడు.. అందుకని మనం దేశోపకరణమైన..'' అని చిలిపిగా నవ్వుతున్న అనుపమ నవ్వు హరికి మత్తెక్కించింది

"అనూ!'' అన్నాడు ఆమెను చేయి చాచి దగ్గరకు లాగుతూ ఆ పిలుపులో తేడాని అర్ధంచేసుకున్న అనుపమ 'ఓ! నేను వెళ్తా హరీ మనిద్దరమే వున్నా మిక్కడ. చాలా ప్రమాదమే తెచ్చేలా వున్నావు ' తన భుజాలమీద అతని చేతులని తోసేయటానికి ప్రయత్నిస్తూ అంది.

"అంత ప్రమాదం రానీనులే పిల్లా. .''

"ఊహూ అబ్బ! వదులు హరీ! మనిద్దరం పెద్దవాళ్ళు అంగీకరించని పెళ్ళి చేసుకోబోతున్న వాళ్లం తొందర పడకూడదు—మనకి సరియైన ఫైనాన్షియల్ పొజిషన్ రావాలి-ప్రేమ తినే వస్తువు కాదుగా మరి అదే తింటూ బ్రతికేయటానికి.. నాకూ జాబ్ రానీ...ఆ మరుక్షణమే మన పెళ్లి'' అంది బుజ్జగిస్తూ.

"నీకంత పట్టుదల దేనికి'' అడిగాడు హరి సీరియస్‌గా. అతని సీరియస్‌నెస్ గమనించి "నీకు తెలియదు హరీ! ఎంత హాటుగా ప్రేమించుకున్న వాళ్ల మధ్య

నయనా, సరియైన ఆర్థికస్థితి లేకపోతే ... రవరవలు లేస్తాయి. అలా రావటం నాకిష్టం లేదు-అదీగాక కట్నం పోగొట్టుకున్నానని నువ్వా ''

బలంగా పట్టుకున్న తన చేతులను హఠాత్తుగా విదిలించగానే తూలిపోయింది. అనుపమ. గబుక్కున పొదివి పట్టుకున్నాడు హరి హరికి దగ్గరగా అనుపమ.

'హరీ' అని ఎవరిదో పిలుపు. ప్రసాద్ లోపలకు వచ్చేశాడు. అక్కడే వదలేసిన తన కెమేరా తీసుకుని వెళ్ళిబోతూ ''అనుపమా! మీ రిద్దరూ ఇలా లేట్ చేస్తూ కూర్చుంటే, నేనే పూనుకుని చేయాల్సి వచ్చేలావుంది''-అన్న ప్రసాద్ మాటలకు అందంగా సిగ్గుపడింది అనుపమ 'ఆ ఛాన్సు మీకేం ఇవ్వను లెండి'' అంది. ''లాభం లేదోయ్ జీవన తరంగాలులో విజయ్‌లా అనుపమను నువ్వు బలవంతంగా పెళ్ళాడ్డం తప్పదు-'' ప్రసాద్ హరిని రెచ్చగొట్టిన్నట్లు అన్నాడు వెళ్ళిపోతూ.

అనుపమకు కూడా తమ మధ్య ప్రణయం అందరకూ తెల్సి, తాము పెళ్ళి చేసుకునేందుకు నిశ్చయించుకునీ ఇలా 'లేట్' చేయడం అర్థరహితంగా తోచింది. అందుకే-''హరీ! నీ ఇష్టం నా అభ్యంతరాలేమీ లేవు-'' అనేసింది హరి మొహంలో వేయి సూర్యుల కాంతి అతని కన్నుల్లో కోటి దీపాల వెలుగు-ఆ వెలుగులో మెరిసి పోతున్న అనుపమ! ★

సినిమా

మద్రాసులో అక్కినేని!

ఇటీవల అమెరికా యాత్ర చేసి వచ్చిన పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు మద్రాసు వచ్చారు జనవరి నెలలో. 'కమిటీ ఆఫ్ హోస్ట్స్'గా కొందరు నిర్మాతలు అక్కినేనికి అమెరికాలో ఆపరేషన్ జరిగిన తర్వాత సంపూర్ణారోగ్యంతో స్వదేశాని కొచ్చినందుకు తమ సంతోషాన్ని వ్యక్తం చేసేందుకుగాను ఒక సభను ఏర్పాటు చేశారు పద్మశ్రీ ఎన్. టి. రామారావు అధ్యక్షతన జరిగిన ఆ సభలో జగ్గయ్య, ఆత్రేయ, జమున మాట్లాడారు. 'ఎంతో ఉల్లాసంగా కన్పించిన నాగేశ్వరరావుపై 'అక్కినేని కుర్రవాడిగా కన్పించటంకోసం సినిమాలలో విగ్గు ధరిస్తాడు. కాని అమెరికాలో ఆపరేషన్ తర్వాత పుంజుకొన్న ఆరోగ్యంతో కళకళ లాడుతున్న ఆయన ముఖంతో పోలిస్తే, సహజమైన ఆయన బట్టతల విగ్గులా కన్పిస్తుందన్న'.ఆత్రేయ ఛలోక్తికి సభ అంతా నవ్వులతో.చప్పట్లతో మార్మోగింది. ఈ సభ అయిపోయిన వెంటనే ఫిల్మ్ జర్నలిస్ట్స్ ఫ్రెటర్నిటీ అక్కినేనిని డిన్నరుకు ఆహ్వానించి గౌరవించింది. రెండు సభలలోనూ తనకు



'పరివర్తన'లో లక్ష్మి, జమున

జరిగిన ఆపరేషను గురించి వివరించారు నాగేశ్వరరావు. 'మరో ఆరు నెలలు విశ్రాంతి తర్వాత సినిమాలో నటిస్తాననీ, ప్రస్తుతానికి ఆలోచనలో వున్న చిత్రాలలో అంజలీపిక్చర్స్ పతాకంక్రింద 'క్షేత్రయ్య' వి.బి. రాజేంద్రప్రసాద్ చిత్రం 'బంగారు బొమ్మలు' వున్నాయన్నారీ నటసామ్రాట్.

ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ – నిర్మాత జి. హనుమంతరావు విమర్శ!

పద్మాలయా పిక్చర్స్ అధినేత జి.హనుమంతరావు ఇటీవల ఢిల్లీలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో పాల్గొని వచ్చారు. తమ అనుభవాలు వివరించేందుకు ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల గోష్టిలో ఆయన వరసగా 'పాయింట్ బై పాయింట్' వివరిస్తూ దాదాపు అరగంట సేపు 'ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్'ఎంత అస్తవ్యస్తంగా నడిచిందో వివరించారు. ఒక పద్ధతి

లేని నిర్వాహకుల ఆధ్వర్యంలో, సరైన సమాచారం కూడా అందించలేని 'సమాచార కేంద్రం'తో, గెస్టులుగా ఆహ్వానించిన వారికి ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో ప్రదర్శించిన చిత్రాలను చూసేందుకు సీట్లు ఖాళీలేని అయోమయస్థితిలో జరిగిందట ఆ ఫెస్టివల్ అంతేకాదు భారత చలన చిత్రాలు విదేశాలకు 'మార్కెట్' చేసుకొనేందుకు అక్కడ ప్రయత్నం చేసుకొన్న నిర్మాతలు పడ్డ అవస్థలు కూడా వర్ణించాడీ నిర్మాత. ఇంత గొడవలతో జరిగే ఫిలిం ఫెస్టివల్స్ భారతదేశంపై విదేశీయులకు ఎంత తేలికభావాన్ని కలుగజేస్తాయో మరి! పద్మాలయా చిత్రాలు కొన్నిటి విషయంలో విదేశాలతో వ్యాపారానికి ఒప్పందాలు కుదిరాయని చెప్పారు జి హనుమంతరావు.

తెలుగు చిత్రంలో హేమా – మాలిని!

త్వరలో ఆనందమోహన్ (నటుడు కాదు!) నిర్మించే ఓ తెలుగు రంగుల చిత్రంలో హేమా-మాలిని నటిస్తున్నారు. వీరిద్దరూ తెరకు కొత్తగా పరిచయం చేయబడుతున్న వారే! హేమా చౌదరి, గీతా మాలినిగా పూర్తిపేర్లు గల యీ తారలతో పాటు రాజేష్‌బాబు అనే నూతన నటుడు కథానాయకుడిగా నటిస్తున్నాడు. వీరు ముగ్గురూ మద్రాసులోని ఫిల్మ్ ఇన్స్టిట్యూట్‌లో శిక్షణ పొందినవారు యాభై చిత్రీకరణ దినాలలో రెండునెలల వ్యవధిలో హైదరాబాదులో నిర్మించ తలపెట్టిన యీ చిత్రానికి దర్శకత్వంతోపాటు, కెమేరాను కూడ చేపట్టింది మనోజ్‌కుమార్ చిత్రాల (ఉపకార్, పూరబ్ ఔర్ పశ్చిమ్)

ఢిల్లీలో ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో కలుసుకొన్న రాజ్‌కపూర్, పద్మాలయా పిక్చర్స్ అధినేత జి హనుమంతరావు







అరుణా ఇరానీ 'బాబు'లో వాణిశ్రీ

కెమేరామెన్ వి. ఎన్. రెడ్డి, సంగీతం సత్యానిది:

'ప్రయోగాత్మక చిత్రం స్వాతంత్ర్యం వచ్చింది'

నటుడు డా॥ ప్రభాకరరెడ్డి 'గాంధీ పుట్టిన దేశం' వంటి సంచలనాత్మక చిత్రం నిర్మించి విజయం సాధించారు. జయప్రద మూవీస్ బానర్లో ప్రభాకరరెడ్డి నిర్మించిన కొత్తచిత్రం మరింత సంచలనాత్మకమైనది. గణేష్‌పాత్రో రచించిన రెండు నాటికలు ('కొడుకు పుట్టాల'; 'పావలా') ఆధారంగా తయారయిన చిత్ర కథకు చిత్రీకరణను సర్కారు, తెలంగాణా, రాయల సీమలలో జరిపి చిత్రాన్ని పూర్తిచేశారు. బెస్తవారి అస్తవ్యస్తమైన జీవితాలు కథావస్తువుగాగల యీ చిత్రానికి స్క్రీన్‌ప్లే దర్శకత్వం: లక్ష్మీదీపక్. కృష్ణంరాజు, గుమ్మడి, నాగభూషణం, పద్మనాభం, రాజబాబు, ప్రభాకరరెడ్డి, జానకి, ప్రభ, శుభ, కె. విజయ మొదలగువారు నటిస్తున్నారీ చిత్రంలో.

'అన్నదమ్ముల కథ'

నటుడు బాలయ్య సమర్పిస్తున్న కొత్త చిత్రం 'అన్నదమ్ముల కథ'. అన్నగా బాలయ్య, తమ్ముడిగా నూతన నటుడు సత్యేంద్రకుమార్ నటిస్తున్న ఈ చిత్రంలో తదితర తారాగణం: చంద్రమోహన్, రావు గోపాలరావు, రావికొండలరావు మిక్కిలినేని, శివరామ్, ప్రభ, సుజాత, రోజారమణి మొదలైనవారు. దర్శకత్వం: డి. యస్. ప్రకాశరావు. సంగీత దర్శకత్వం: ఎస్. రాజేశ్వరరావు.

రామానాయుడు కొత్త చిత్రం

నిర్మాత 'హాట్ ట్రిక్ రామానాయుడు' (ప్రేమనగర్ చిత్రాన్ని మూడు భాషలలో నిర్మించారీయన) తమ నూతన చిత్రంగా జ్యోతి



'బలిపీఠం'లో శారద

సురేష్ ఇంటర్నేషనల్ పతాకం క్రింద నిర్మించే చిత్రం ప్రారంభమయింది. రామకృష్ణ, చంద్రమోహన్, చంద్రకళ, లక్ష్మి, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, కె. వి. చలం, రావికొండలరావు, రమాప్రభ మొదలైనవారు నటిస్తున్నదీ 'అమ్మాయిల శపథం'. విజయభాస్కర్ సంగీత సారథ్యం వహిస్తున్న యీ చిత్రానికి దర్శకులు జి. వి. ఆర్. శేషగిరిరావు.

భాగస్థులు

ఇద్దరు బాల్య స్నేహితులు. ఒకడు నిరుపేద. నిరుపేదకు ఆసరా ఇచ్చి తన వ్యాపారంలో భాగాన్నిచ్చి ఆదుకొన్నాడు రెండో మిత్రుడు. అయితే నిరుపేద ఆస్థిపరుడై గర్వం తలకెక్కి, కృతఘ్నత ఒంటినిండా పాకి తిన్న ఇంటి వాసాలే లెక్కపెట్టాడు. తన నాదుకొన్న మిత్రుడినే వంచించాడు. అతనిని హేళనచేశాడు. అంతేకాదు తనకు మంచిని బోధించబోయిన మిత్రుని భార్యను కూడా అవహేళన చేశాడు. ఆ స్త్రీ శక్తి స్వరూపిణి అయింది. నయవంచకునికి బుద్ధిచెప్పేందుకు కంకణం కట్టుకొంది. ఎలా బుద్ధి చెప్పిందీ అన్నది 'భాగస్థులు' చిత్రంగా రూపొందింది. కీ॥శే॥ కోదండపాణి చివరిగా సంగీత దర్శకత్వం నెరపిన దీ చిత్రం ప్రముఖ నటుడు నాగభూషణం ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న యూ. రవి ఆర్ట్ థియేటర్స్ చిత్రానికి ఏ. భీమ్‌సింగ్, దర్శకుడు. నాగభూషణం, జయంతి, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, చంద్రమోహన్, రాజబాబు, జయసుధ, కె. విజయలు నటించే యీ చిత్రానికి నిర్మాతలు: పి. హెచ్. రాఘవరావు, కె. బసవయ్య.

'చిన్ననాటి కలలు'

ప్రముఖ నిర్మాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి సమర్పణలో ధృవచిత్ర పతాకం క్రింద తయారయిన 'చిన్ననాటి కలలు' చిత్రానికి టి. లెనిన్‌బాబు దర్శకుడు. త్వరలో విడుదలయే యీ చిత్రంలో కృష్ణంరాజు, జయంతి, ప్రమీల, గుమ్మడి, అల్లురామలింగయ్య, రమాప్రభ మొదలైనవారు నటించారు. సంగీతం టి. చలపతి



'చదువు సంస్కారం'లో
సత్యనారాయణ

రావు. నిర్మాతలు: టి. భరద్వాజ్, డా॥ ఇ. ఎస్. రెడ్డి.

సంక్షిప్త సమాచారమ్!

★ యువ నిర్మాత రామకృష్ణారెడ్డి, B.E. వైకుంఠపాళి చిత్రం నిర్మిస్తున్నాడు. కె. బాపయ్య దర్శకుడు, రచయిత: పాలగుమ్మి పద్మరాజు. సంగీతం: కె. వి. మహాదేవన్; శారద, రంగనాథ్, నాగభూషణం, రాజబాబు, అల్లు రామలింగయ్య, కె. వి. చలం, కె. విజయ మొదలగువారు నటిస్తున్నారు. శ్రీరామకృష్ణా ఆర్ట్స్ పతాకం క్రింద నిర్మితవుతున్న చిత్రమిది.

★ త్రిమూర్తి ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న 'అభిమానవతి' చిత్రం పూర్తయింది. కృష్ణ ద్విపాత్రాభినయంగల యీ చిత్రంలో వాణిశ్రీ, ఎస్వరలక్ష్మిలు ప్రధాన పాత్రలలో కన్పిస్తారు. దర్శకత్వం: డూండీ. నిర్మాతలు: జి. సాంబశివరావు, పి. బాబ్జీ.

★ భాస్కర చిత్ర నిర్మాత ఎ. పుండరీకాక్షయ్య నిర్మిస్తున్న నూతన చిత్రంలో పద్మశ్రీ ఎన్. టి రామారావు, వాణిశ్రీ, ప్రధాన పాత్రలలో కన్పిస్తారు. బి. వి. ప్రసాద్ దర్శకుడు.

★ నిర్మాత రాఘవ ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్ పతాకం క్రింద నిర్మించిన నూతన (రంగుల) చిత్రం చదువు సంస్కారం అతి త్వరలో విడుదల అవుతుంది. నూతన దర్శకుడిగా రచయిత రాజశ్రీని పరిచయం చేస్తున్న యీ చిత్రంలో 'సునంద భార్గవి' అనే నూతన తారకు కూడా అవకాశం కల్పించబడింది. గుమ్మడి, సత్యనారాయణ, రంగనాథ్, శుభ, మమతలు కూడా నటిస్తున్న యీ చిత్రానికి సంగీతం రమేష్‌నాయుడిది.

★ 'సంతానం-సౌభాగ్యం' చిత్రాన్ని నిర్మిస్తున్నాడు కేశన జయరామ్. రవిరాజ్ కంబైన్స్ పతాకం క్రింద నిర్మితమయ్యే యీ చిత్రంలో కృష్ణ, విజయనిర్మలలు ప్రధాన పాత్రలలో కన్పిస్తారు. దర్శకుడు డి. ఎస్. ప్రకాశరావు.


★ లక్ష్మి ఫిలింస్ పంపిణీలో పద్మశ్రీ ఎన్. టి. రామారావు నటిస్తున్న మొదటి చిత్రాన్ని నిర్మిస్తున్నది యువ నిర్మాత పి. అశ్వనీదత్. వైజయంతీ మూవీస్ పతాకం క్రింద నిర్మితమయే యీ రంగుల చిత్రం జనవరి 6న తన షూటింగ్ ప్రారంభం చేసుకున్నది. వాణిశ్రీ కథానాయకి. దర్శకత్వం: బాపయ్య.

★ ఎ. ఎన్. ఆర్. ఫిల్మ్ ఫాన్స్ అసోసియేషన్, విశాఖపట్నం వారు పంపిన సమాచారం ప్రకారం వారు నిర్వహించిన బాలెట్ పోటీలో ఉత్తమ చిత్రంగా ఎవరికివారే యమునాతీరే, ఉత్తమ నటుడిగా ప్రేమలు పెళ్ళిళ్లు ఎ. నాగేశ్వరరావు, ఉత్తమ నటిగా ఊర్వశి శారద, ఉత్తమ దర్శకుడుగా



'బాలనాగమ్మ'లో త్యాగరాజు

'వైకుంఠపాళి'లో రంగనాథ్, నాగభూషణం, రాజబాబు, కె. విజయ



బాపయ్య (ఊర్వశి) ఎన్నికయారు.

★ శ్రీలక్ష్మిసత్యామూవీస్ నిర్మించే 'అనురాగబంధం' చిత్రం నూతన దర్శకుడు కె ఎస్.రావు సారథ్యంలో చిత్రీకరించబడుతుంది. మద్దిపాటి నాగేశ్వరరావు నిర్మించే ఈ చిత్రంలో అందరూ కొత్త తారలే నటిస్తారు.

★ 'పిచ్చోడి పెళ్ళి'లో పిచ్చివాడిగా రాజబాబు నటిస్తున్నాడు. కె. మురళీకృష్ణ (మురళీకృష్ణా ఎంటర్‌ప్రైజెస్) నిర్మించే యీ చిత్రానికి కె. యస్. రెడ్డి దర్శకుడు. రామకృష్ణ, చంద్రమోహన్, గుమ్మడి, విజయనిర్మల, సూర్యకాంతం, వై. విజయలు తారాగణంలోని సభ్యులు.

★ రవీంద్రా ఆర్ట్ పిక్చర్స్ నిర్మాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి నిర్మిస్తున్న నూతన చిత్రం 'పెళ్ళికానితల్లి'లో కృష్ణంరాజు, ప్రభలు నాయకా, నాయికలు. జయసుధ, చంద్రమోహన్, రమాప్రభ, అల్లు రామలింగయ్యలు కూడా నటిస్తున్న యీ చిత్రానికి దర్శకుడు: టి. లెనిన్‌బాబు.

★ 'బ్రతుకే మాయ' చిత్రం అయిదు రీళ్ళకు పైగా తయారయింది. కనకదుర్గ కంబైన్స్ నిర్మించే ఈ చిత్రాన్ని వి. జి. రాధాకృష్ణబాబు సమర్పిస్తున్నారు. ఎస్. వి. రావు దర్శకుడు. ఉషాచౌదరి, రాజ్‌కుమార్‌లు ప్రధాన పాత్రలలో కనిపిస్తారు.

★ జర్నలిస్ట్ గౌతమ్ దర్శకత్వంలో తయారవుతున్న వనజ - గిరిజ చిత్రంలో టైటిల్ ద్విపాత్రాభినయం జమునది. రామకృష్ణ, చంద్రమోహన్ సత్యనారాయణ, కృష్ణకుమారి, విజయలలిత, పద్మనాభం, మొదలగువారు కూడా నటిస్తున్న యీ చిత్రానికి నిర్మాత ఇ. కుప్పుస్వామి.



భారతదేశం నిర్వహించిన ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌కు అతిథిగా వచ్చిన హాలీవుడ్ తార గినాలోలాబ్రిగెడా



'రాజ్యంలో రాబందులు'లో విజయలలిత



'చీకటి వెలుగులు'లో కృష్ణతో వాణిశ్రీ, పద్మప్రియ

★ ప్రముఖ రచయిత డా॥ కొర్రపాటి గంగాధరరావు నవల 'అంబాదోళ్ళ రాందాసు' తెరకెక్కుతోంది. రామ విజేతావారు నిర్మించే యీ చిత్రం బాబూరావు దర్శకత్వంలో తయారవుతుంది. నిర్మాత కె. ఎ. ప్రభాకర్.

★ నవతచిత్ర పతాకం క్రింద ఎస్. కృష్ణంరాజు నిర్మించిన 'జమీందారుగారి అమ్మాయి' విడుదల కాబోతోంది. శారద, రంగనాథ్‌లు నటించిన యీ చిత్రానికి దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు.

జ్యోతి నవలానుబంధం



(రెండవ భాగం)

"ఏమిటి అలా చూస్తారు? కూర్చోండి!"

హడలిపోయి చటుక్కున కూర్చున్నారు శేఖర్, కిరీటీను.

"ఊ! ఈ మారు కానియ్యండి మీ కథ" అన్నాడు జగత్పతిరావు కాలిమీద కాలు వేసుకుంటూ.

నాలికల్ని తడిచేసుకొని, ఎండిపోయిన గొంతు సవరించుకొని, గుటకవేస్తూ, మధ్య మధ్య ఒకళ్ళకేసి ఒకళ్ళు చూసుకుంటూ, ఇద్దరూ చెరోకాస్తా చొప్పున కబాడీ కూతలా, గుక్క తిప్పుకోకుండా మొత్తంమీద శ్రీరాములు మొదలు చిత్తగించవలెను దాకా జరిగిందంతా చెప్పారు, వీరరాజూ రాణీల ప్రేమ వృత్తాంతం, అది ఫలించడానికి ఉపదేశించిన చిట్కాలూ, మాత్రం మినహాయించి.

అంతావిని హాలు మారు మ్రోగిపోయేలాగ నవ్వాడు జగత్పతిరావు. నవ్వి "హారి పిచ్చివాళ్ళల్లారా ఈమాత్రం దానికి ఇంత అవస్థపడ్డారా?" అంటూ మళ్ళీ నవ్వబోయి ఆగి వెనక్కి తిరిగి "అమ్మా మాధురీ! ఇటురా అమ్మా" అంటూ కేకేశాడు జగత్పతిరావు

అప్పటికే స్నానంచేసి బట్టలు మార్చుకుని వెన్నెలరంగు చీరా, జాకెట్టూ వేసుకొన్న మాధురి, అప్పుడే పాలకడలిలోంచి లేచిన లక్ష్మీదేవిలాగా నడిచివచ్చింది.

ఆమెని చూస్తూనే తప్పుచేసినవాళ్ళలాగా తలలు వంచేశారు శేఖర్, కిరీటీను.

"నువ్వు అనవసరంగా గాభరా పడ్డావమ్మా. నువ్వనుకున్నట్లు వీళ్ళు రౌడీలేంకాదు. ఇతను ఎమ్మే, అతను ఎం. డి చదువుతున్నారు" అన్నాడు జగత్పతిరావు

"నిజంగా?" అన్నట్లు ఆశ్చర్యంగా చూసింది మాధురి. కూతుర్ని తన పక్కని సోఫామీద కూర్చోబెట్టుకుని ముంగురులు దువ్వుతూ "నిన్ను పొద్దుటినుంచీ వాళ్ళు ఎందుకు వెంబడించారో తెలుసా?" అని అడిగి, నవ్వుతూ "చెప్పండయ్యా" అంటూ వాళ్ళకేసి తిరిగాడు జగత్పతిరావు.

"నువ్వుచెప్పు" అంటే "నువ్వుచెప్పు" అని ఒకళ్ళనొకళ్ళు సైగ చేసుకోసాగారు శేఖర్, కిరీటీను.

ఇది ఇంతటితో తెమిలేలాగలేదని, "ఎవరో ఒకరు చెప్పండయ్యా" అన్నాడు జగత్పతిరావు గట్టిగా. ఆకేకకి అదిరిపోయి, రాబోయిన రెండుముక్కలూకూడా వాళ్ళ నోట్లోంచి రాకుండా ఆగిపోయాయి.

"అయితే సరే - నేచెప్తానువిను. ఇతగాడు ఒక రేడియోనాటిక రాశాట్ట! అందులో వీణవాయించే ఒక అమ్మాయి కావాలట! ఆపాత్ర నువ్వు వేస్తే వీళ్ళు ఒకట్రూప్ లా రేడియో స్టేషన్ కివెళ్ళి ప్రోగ్రాం ఇచ్చివేస్తారట! ఏం అంతే కాదుటయ్యా?"

"అంతేనండి అంతే" అన్నాడు శేఖర్ ఉత్సాహంతో.

"ఆ విషయం నిన్ను ఎలాగ అడగాలో తెలియక తికమకపడుతూ పాపం

పొద్దుటినుంచీ నీవెనకాల తిరిగారట!'' ఇలా అంటూన్న జగత్పతిరావు ప్లేబేక్ మాటలకి అనుగుణమైన హావ భావాల్ని కళ్ళూ ముఖం కదపకంవ్వారా అందించి, మూగినటుదులా అభినయిస్తూన్న కిరీటిని చూసేసరికి, మాధురికి నవ్వు ఆగలేదు

ఆమెనవ్వుకి తన మందహాసాన్ని కూడా జోడించి ''ఇంకనేమయ్యా! మా అమ్మాయి ఒప్పుకుంది మీ రిహార్సల్ ప్రయత్నాలేవో మీరు ప్రారంభించుకోవచ్చు ఊ... ఇంకేవిటి?'' అన్నాడు జగత్పతిరావు

''తాము వింటూన్నది కలా నిజమా?'' అన్నంత ఉక్కిరిబిక్కిరి అయిపోయి, సంతోషంతో నోటమాటలేక ఉండిపోయారు శేఖర్ కిరీటీను

వాళ్ళ మౌనాన్నిచూసి మరోలా అర్థంచేసుకుని ''మీకేం భయంలేదు. బ్రహ్మాండంగా నటించేస్తుంది.అది ఎవరనుకున్నారు? నటసమ్రాట్ నటశేఖర, రంగమార్తాండ, అభినవ అభినయ విశారద, జగత్పతిరావు కూతురు అవును కానీ - నాక్కూడా ఓ చిన్న పోర్షన్ ఇవ్వకూడదుటయ్యా, జమాయించి వేసేస్తాను" అన్నాడు జగత్పతిరావు రహస్యం చెప్పబోతున్నట్లు సోఫాదివరికివచ్చి, ఎదురుగుండాఉన్న కిరీటిమీదికి ఒంగుతూ.

''ఈ చిన్న నాటకంలో తమలాంటి పెద్దవాళ్ళకి '' అంటూ నసిగాడు శేఖర్.

''అవునులే - అవునులే ఇప్పుడు వస్తూన్నవన్నీ సాంఘికాలు కదూ? ఈమాటు మాంఛి పౌరాణిక నాటకం ఒకటి రాయి. పద్యాలు రసగుల్లాల్లా ఉండాలి. తెలిసిందా?''

కిరీటి ''చిత్తం'' అన్నాడు.

''అబ్బే - రచయిత చిత్తం అనకూడదయ్యా అవసరమయితే బెత్తం తీసుకోవాలి - లోకానికి పాఠం చెప్పేవాడివి నువ్వు. ఆమాటకొస్తే మేమే నిన్ను గౌరవించాలి ఏమంటావయ్యా అబ్బాయి! నీపేరేవిటి చెప్పావు?''

''ఇంకా చెప్పలేదండి.''

''ఇప్పుడు చెప్పవయ్యా ''

''నాపేరు శేఖర్ ''

''మరి మన కవిగారిపేరు?''

''కిరీటి ''

'కిరీటి .కిరీటి పాశుపతమున్ గొని మీమూకన్ చెండుచున్నప్పుడు ఒక్కండును నీ మొర ఆలకింపడు కురుక్ష్మానాధ!'' అంటూ అహనా రంగంలో అందుకొని, జగత్పతిరావు శేఖర్ మీదిమీదికివెళ్ళి అభినయించ సాగాడు

''ఆ పద్యంలో 'కిరీటి' కాదండి - ఫల్గుణుడు'' అంటూ సర్దబోయాడు కిరీటి.

''ఎవరైతేనేం లేవయ్యా- అయినా ఇద్దరూ ఒకటేకదా? అర్జునుణ్ణి కిరీటి అంటే యేం? ఫల్గుణుడు అంటేనేం' ఫల్గుణుడు అంటేకాని పలకడా?''

''హమ్మో! పలకకుండా ఉండటమే? మీరు పిలిచాక పలక్కుండా ఉండటానికి ఎన్ని గుండెలుండాలి?''అన్నాడు కిరీటి అమాయకంగా.

అంతా నవ్వారు.

"ఏవయ్యోయ్! మెత్తగా కనిపిస్తున్నావు కానీ, నీకూ గట్టి హ్యూమర్ వచ్చే! ఊ! ఏమైనా కిరీటిపేరు బాగుంది. చాలా బాగుంది కాదమ్మా మాధురీ!"

మాధురి సన్నగా నవ్వుతూ తల ఆడించింది.

కిరీటి సిగ్గుపడ్డాడు "హమ్మయ్య! ఈ సమస్య ఇలా పరిష్కారం అయింది" అనుకొని తృప్తిగా నిట్టూర్చాడు శేఖర్

"అమ్మాయ్! బట్లర్‌తో నాలుగు కాఫీలు తెమ్మని చెప్పు" అన్నాడు జగత్పతి రావు.

"కాల్చేస్తానన్న పెద్ద మనిషి కాఫీలు తెప్పించడం ఏవిటి అదృష్టం కాకపోతే!" అనుకున్నాడు కిరీటి

కాఫీలు పట్టించుకు రావడానికి మాధురి లోపలికి వెళ్ళింది.

"రండయ్యా మైడియర్ యంగ్ ఫ్రెండ్స్! ఈలోగా నాకత్తులూ గదలూ చూపిస్తాను" అంటూ లేచాడు జగత్పతిరావు. 'ఈ గన్‌కి తోడు గదలు కూడా ఉన్నాయా నాయనా, మమ్మల్ని చంపడానికి?' అనుకున్నాడు శేఖర్. హాలుకి అటువైపు ఉన్న గది తలుపు తెరిచేసరికి, కత్తులూ ఆభరణాలూ కిరీటాలూ మీద లైటుపడి. కళ్ళు జిగేల్ మన్నాయి.

"ఇదిగో ఇది ఏం గద అనుకున్నారు? వెండి గద! దీన్ని మనకి విజయనగరం పరిషత్తులో బహూకరించారు. ఈ కత్తి చూశారా? దీని పిడిమీద అతికినవి అసలు కెంపులు! దీన్ని రాజమండ్రి సన్మానంలో ఇచ్చారు. ఇదిగో ఈ గద ఎత్తండి చూద్దాం. దీన్ని గుంటూరు పోటీల్లో భీముడు పాత్రకి ప్రథమ బహుమతిగా ఇచ్చారు. అదిగో చెమ్కీకుట్టిన ఆ ముఖమల్ కోటు నెల్లూరులోనూ, స్టాండ్ మీద ఉన్న ఆ కాశ్మీరు శాలువా బళ్ళారి పరిషత్తులోనూ, బహూకరించారు. అదిగో! టేబిల్ మధ్యలో ఉన్న ఆ కిరీటం చూశారా? అది అట్టదికాదు సుమా, వెండిది. పైన బంగారపు పూత పూశారు. అది మనకి ఎక్కడ వచ్చిందో చెప్పుకోండి చూద్దాం మద్రాసులో మద్రాసులో ఉన్న ఆంధ్రులంతా మన నటనకి మెచ్చి ఇది ప్రజంటు చేశారు. ప్రవాసాంధ్రులంతా కలిసి ఖర్గపూర్ పోటీల్లో ఈ మొమెంటో ఇస్తే, నిజాం నవాబుగారి దివాను ఈ హైదరాబాదు పట్నంలో "

"అంటే సుమారు పాతికేళ్ళ క్రితం ?" అంటూ అనుమానం ప్రకటించబోయాడు శేఖర్.

"అవునయ్యా. అప్పటివే ఇవన్నీను. ఆ తర్వాత మనం నాటకాలు వేసింది ఏదీ? మరీ ఇరవై ఏళ్ళయి, అదే మా మాధురి రెండో ఏటనుంచీ, మొహానికి రంగే కొట్టుకోలేదు."

"అదేవండీ!"

"అది అంతేలే " ఆ మాట అంటూండగా జగత్పతిరావు ముఖం విషాదంతో నిండిపోయింది. పాత జ్ఞాపకాల బరువుతో తలవాలి పోయింది

ఉస్సురంటూ కణతలు నొక్కుకొని, అతి ప్రయత్నంమీద భారంగా అడుగులు వేసుకుంటూ హాల్లోకివచ్చి సోఫాలో కూలబడ్డాడు.

జగత్పతిరావులో హఠాత్తుగా వచ్చిన ఆ పరిణామానికి కారణం ఏమిటో తెలియక శేఖర్, కిరీటీ చేతులు కట్టుకొని వెనకాలేవచ్చి హాల్లో చెరో సోఫామీదా కూర్చున్నారు.

వాళ్లు జగత్పతిరావుకేసి ఆశ్చర్యంగా రెప్ప వాల్చకుండా చూస్తున్నారు.

కళ్లు మూసుక్కూచున్న జగత్పతిరావులో పాత జ్ఞాపకాలెన్నో కళ్ళు తెరుచుకున్నాయి.

అవును! ఆ సంఘటన తర్వాత తను మళ్ళీ ముఖానికి రంగూ కొట్టుకోలేదు. స్టేజి ఎక్కి వేషమూ వెయ్యలేదు.

తన నిజ జీవితంలోనే రంగూ వెలుగూ మాయమై పోయింది తన బ్రతుకులోంచి ఆనందం శాశ్వతంగా నిష్క్రమించింది అంత జరిగాక తనకీ నాటకాల రంగులూ వేషాలూ ఎందుకు తన డార్లింగ్‌ని తననుంచి శాశ్వతంగా దూరం చేసిన ఈ నాటక కళ, తనకి ఇంక ఎందుకు?

తన బతుకులో వెన్నెలలు పండించిన తన భార్య, మామూలుగా అయితే తనకి దూరం అయి ఉండకపోను అది అంతా అలా వచ్చింది, తన దురదృష్టం కొద్దీ ఆ సంఘటన అయితే తర్వాత జరిగింది కాని, మొదట్లో, అంటే, కాపురానికి వచ్చిన కొత్తలో ఆమె తనకి మామూలు భాషలోనే చెప్పింది. "రాత్రిం పగళ్ళూ, నెలకి ముప్ఫై రోజులూ ఈ నాటకాలేవిటి, కీర్తి ధనాలకోసం అంతులేని ఈ ఆరాటం ఏవిటి? విలువైన ఈ రోజులు వేచి ఉండడానికీ, నిద్రలేని కళ్ళతో ఎదురు చూస్తూ ఉండడానికీ ఖర్చు అయిపోవలసిందేనా?" అంటూ, తెల్లవారుతూన్న సమయాల్లో తను ఇంటికి చేరుకున్నప్పుడు, కన్నీళ్ళతో ప్రార్థిస్తూ, నిష్ప్రయోజనంగా జడలో వాడిపోయిన మల్లెల్ని ఒక్కొక్కటే తుంపి నేలమీద పడేస్తూ మనస్సులో వేదనని తనకి చెప్పుకుంది.

తను అర్థం చేసుకుంటేనా? ఆ తర్వాత ఒక రోజున ఓ నాటకంలో శృంగార ఘట్టంలో తను నటించడం, ఆ నాటకాన్ని తన భార్య చూడ్డం తటస్థించింది.

ఇంటికి వచ్చాక పెద్ద పేచీ పెట్టింది. "ఇంక మీరు నాటకాలు వెయ్యడానికి వీలులేదు మనకేం లేదా పోదా?" అంటూ వాదించి వాదించి చివరకి తనచేత ఒట్టు కూడా వేయించుకొంది "ఇంక నేను నాటకాల్లో వేషం వెయ్యను" అని చేతిలో చెయ్యి వేశాక చెవిలో మెల్లగా చెప్పింది "త్వరలో మనింట్లో పాప వెలుస్తోందని." మాధురి పుట్టిన తర్వాత ఏడాది రెండేళ్ళవరకూ ఆ మాట తను నిలబెట్టుకున్నాడు! ఎంత డబ్బు ఇస్తానని ఎవరు వచ్చినా, ఎవరు ఎంత మొహమాట పెట్టినా నాటకంలో వేషం వెయ్యలేదు. చిన్నారి మాధురితో కబుర్లు చెబుతూ ఇంట్లోనే హాయిగా కాలక్షేపం చెయ్య

సాగాడు. సంపాదించింది కావలసినంత ఉంది. డార్లింగ్‌వంటి అనురాగవతితో తనకి రోజులు నిముషాలులా గడిచి పోతున్నాయి.

ఆ సమయంలో వచ్చింది తనకీ చిన్ననాటి స్నేహితుడు భీమ్‌సింగ్ దగ్గర్నుంచి ఉత్తరం. అతని కోరిక ప్రకారం ఆ ఉత్తరం సంగతి ఎవ్వరికీ, ఆఖరికి డార్లింగ్‌కి కూడా చెప్పకుండా తను భీమ్‌సింగ్‌ని కలుసుకోడానికి వెళ్ళాడు. "నా మీద ఒక హత్యా కేసు ఉంది. నాకు బాహాటంగా బతకడానికి అవకాశంలేదు" అంటూ అంతటి పైల్వానూ కళ్ళ నీళ్లు పెట్టుకొనేసరికి తను కరిగి పోయాడు "నా దగ్గర ఉండు రహస్యంగా. పోలీసులుకాదు. ఫాలాక్షుడు కూడా నిన్ను పట్టుకోకుండా దాస్తాను" అని తను అన్నాడు. కాని భీమ్‌సింగ్ "అదేం అవసరం లేదు ఒక్క బెనిఫిట్ షో వెయ్యి. ఆ డబ్బుతో నేను ఏ ఉత్తర దేశమో పోతాను" అన్నాడు. ఎంత చెప్పినా వినిపించుకోలేదు. చివరకి నిష్ఠూరంగా "మారు మూలపట్నంలో నువ్వు వేషంవేస్తే నీ భార్యకేం తెలుస్తుంది? నా కోసం ఈ ఒక్క మారూ నీ భార్య కిచ్చినమాట తప్పలేవా?" అన్నాడు.

భీమ్‌సింగ్ కళ్ళల్లో నీళ్లు తనని కరిగించి వేశాయి.

ఆ ఊరు చాలా దూరం, ఆ ఊళ్లో నాటకంలో తను వేషంవేస్తే డార్లింగ్‌కి ఎలా తెలుస్తుంది?

ఆ ధీమాతోనే వేషం వేశాడు రెండేళ్ళనుంచి తను నాటకాలలో పాల్గొనకం లేదేమో కలెక్షన్ విపరీతంగా వచ్చింది. జనం కిటకిట లాడుతున్నారు తను ఎంతో ఉత్సాహంగా సైడ్ కర్టెన్‌లోంచి స్టేజిమీదకివచ్చి అద్భుతంగా నటిస్తున్నాడు

"డాడీ!" అని ముందు వరసలోంచి కేక!

చూస్తే మాధురి, మాధురి ప్రక్క డార్లింగ్!

ఏమైందో తను అర్థం చేసుకొనేలోగా ఆడిటోరియమ్‌లోంచి స్టేజిమీదకి ఉన్న మెట్లు ఎక్కి మాధురి తనని సమీపించి తన చిటికెనవేలు పట్టుకుని నిలబడింది. చివాల్న లేచి డార్లింగ్, ఇంకో ఆమెతోటీ, ఆమెతో ఉన్న ఆరేళ్ళ కుర్రవాడూ అర్నెల్ల పసి పిల్లతోటీ కలిసి హాలు దాటి వెళ్లిపోయింది.

తను నాటకం ఆపి డార్లింగ్ వెనకాలే వెళ్ళి జరిగిన సంగతి చెప్పి క్షమార్పణ అడుగుదాం అనుకున్నాడు కాని నాటకం వేస్తేనేకాని కదలడానికి వీల్లేదని ప్రేక్షకుల రభస-అలజడి-సైడ్ కర్టెన్‌లోకి చూస్తే భీమ్‌సింగ్ మాయం. ఈ అల్లరిలో తన సంగతి ఎక్కడ పొక్కుతుందో అని పారిపోయి ఉంటాడు.

జనాన్ని సర్ది, నాటకం ఎలాగో అలాగ అయిందనిపించి మాధురిని తీసుకుని స్టేషనుకి వచ్చేసరికి రైలు తప్పిపోయింది. కౌంటరులో, తన ఊరికి రెండున్నర ఫస్ట్ క్లాస్ టిక్కెట్లు ఖర్చు కావడాన్నిబట్టి తనకి అర్థం అయింది, డార్లింగ్ ఆమె ఎవరితోటో కలిసి వాళ్ల పిల్లలతోసహా తన ఊరు వెళ్లింది. తను కొంతవరకు కుదుటబడ్డాడు

కాని ఆ రైలు యాక్సిడెంట్ అయిందని వెంటనే వచ్చిన వార్తతో కంగారు పడ్డాడు. కారులో యాక్సిడెంట్ అయిన స్థలానికి వెళ్ళి చూస్తే అంతా భీభత్సంగానూ

భయంకరంగానూ ఉంది. రెండు మూడు పెట్టెలు తుక్కు తుక్కు అయిపోయాయి. రక్తపు వరద- గుర్తుతెలియని శవాలు. నామరూపాలు లేకుండా తయారైన మాంసపు ముద్దలు- కేకలు-పెడబొబ్బలు-అల్లరి-హాహాకారాలు. తన డార్లింగ్ క్షేమంగానే ఉండి ఉంటుందని ఆశించాడు. కాని కాని ఆమె వేనిటీ బేగ్ దగ్గర్లో తెగిపడిన ఒక అందమైన స్త్రీ హస్తం. పక్కనే గుర్తు తెలియకుండా పూర్తిగా చెక్కుకుపోయిన మొహం!

ఇంకేం కావాలి! తన స్వర్గం కూలిపోయిందనడానికి ఇంతకంటే ఇంకే సాక్ష్యం కావాలి? ఇక్కడింక తనకేం ఉంది? ఇంకా ఆగి ఏం నిశ్చితం చేసుకోవాలి? తునాతునకలై ఉన్న ఆ మృతదేహాల దగ్గిరికి, వరదలుగా పారుతూన్న ఆ నెత్తురు మడుగులోకి ఇంకా వెళ్ళడం ఎందుకు? వికృతంగా మారిన తన డార్లింగ్ మృతదేహాన్ని చూడడానికా? అసలక్కడ మృతదేహం మాత్రం ఏదీ? నెత్తుటిలో తేలుతూన్న మాంసపు ముద్దలుమాత్రం ఉన్నాయి. ఆ దృశ్యాన్ని తాను చూడలేకపోయాడు. తాను ఇంకా అక్కడ నిలబడితే డార్లింగ్ బదులు ఆ మాంస ఖండాల్ని స్వీకరించవలసి వస్తుంది, దహన సంస్కారం చెయ్యడానికి ఆ పరిస్థితిని తను చూడగలడా? చూసి తట్టుకోగలడా

తన లోకం చీకటైపోయింది! తన వెలుగు ఆరిపోయింది. గుండెల్లోంచి భరించలేని మంట ఉవ్వెత్తుగా లేచింది.

మాధుర్ని గట్టిగా హృదయానికి హత్తుకొని "అమ్మ నామీద కోపగించుకొని వెళ్ళిపోయిందమ్మా" అంటూ బావురుమన్నాడు.

అంతే.

ఆ తర్వాత చుట్టూవున్న మనుష్యులతోటీ, ఆ యాక్సిడెంట్కి సంబంధించిన వివరాలతోటీ తనకేమి పని అనుకున్నాడు. ఇంటికి తిరిగి వచ్చేసి డార్లింగ్ లేని ఆ ఇంట్లో ఉండలేక ఇల్లూ, ఆస్థీ అన్నీ అమ్మేసి వచ్చిన పాతిక లక్షల రూపాయలూ పట్టుకుని వారం తిరక్కుండా ఈ హైదరాబాదు వచ్చేశాడు భార్య జ్ఞాపకాల జ్వాలలకి దూరంగా ఉండడంకోసం.

అలా తన నాటకజీవితం నిజజీవితాన్ని విషాదాంతం చేసింది ఆ జ్ఞాపకాలన్నీ ఒక్కమారు మనస్సులో మెదిలి హృదయం అంతా వికలం అయిపోయి కళ్ళు మూసుకుని ఆ మట్టునే సోఫాలో ఉండిపోయాడు జగత్పతిరావు

బట్లర్చేత కాఫీలు పట్టించుకొని వచ్చిన మాధురి, తండ్రిని ఆ స్థితిలో చూసి కంగారుగా "డాడీ! డాడీ!" అంటూ అరిచింది. రావు ఉలిక్కిపడి తన ఆలోచనల్లోంచి తేరుకొని తొట్రుపడి సర్దుకుంటూ "అబ్బే ఏం లేదమ్మా" అన్నాడు నవ్వడానికి ప్రయత్నిస్తూ.

మాధురి విషాదంగా నిలబడిపోయింది.

ఏ ఆయిదారు నెలలకో, తండ్రి ఇలా మానసిన క్షోభకి గురి కావడం, మళ్ళీ

తనని చూసి అంతల్లోనే సర్దుకొని 'అబ్బే-ఏం లేదు' అంటూ నీరసంగా నవ్వడం జరుగుతూ ఉండేదే.

శేఖర్‌కీ కిరీటికీ మాత్రమే ఏం అర్థం కాక ఆ మట్టునే తెల్లబోయి చూస్తూ ఉండిపోయారు.

ఒక్క క్షణంలో రావు మళ్ళీ మామూలు మనిషయి ముగ్గుర్నీ నవ్వించి తాగుతూన్న కాఫీని పొలమారేలా చేశాడు. లేని ఉత్సాహంతో కబుర్లూ చెప్పాడు కాని ఏం చేసినా అతని ముఖంలో విషాదచ్ఛాయ మాత్రం అలాగే మిగిలిపోయింది

5

బంగారంలాంటి నీరెండ, దేవాలయ శిఖరంమీదా చెట్ల చివళ్ళమీదా, కళ్ళని జిగేల్ మనిపించేలా పసుపుని పండించి, సూర్యుడు పశ్చిమాన కళ్ళు ఎర్ర జెయ్యడంతో, కంపించిపోయి, భయంవల్ల ముఖం అంతా కందగడ్డలా మారి, లోకం మొహాన్ని కుంకం పులిమింది పగలల్లా ఎక్కడెక్కడో తిరిగి వచ్చిన పక్షులన్నీ చుట్టూ ఉన్న చెట్ల మీదకి జేరి అరుపులతో కూతలతో ఆ ప్రదేశాన్నంతా సందడి చేయసాగాయి గోదావరి మీదనుంచి వస్తూన్న చల్లని గాలులు ధ్వజస్తంభం చివర ఉన్న గంటల్ని కదిపి, గూళ్ళలో ఉన్న పావురాల్ని కవ్వించి ఊరునిండా పరుచుకుంటున్నాయి పగలల్లా ఎండలో వేగిపోయిన శరీరాలకి ఆ గాలులు తల్లియొక్క చల్లని చేతివేళ్ళలా ఎంతో హాయినీ సుఖాన్నీ ప్రసాదించి సేద దీరుస్తున్నాయి

చల్లని తల్లిలాంటి గాలి'

ఆలోచనల్లోంచి సువర్చల చటుక్కున అదిరిపడి లేస్తూ దీర్ఘంగా నిట్టూర్చింది. అయినా గాలికీ మనుష్యులకీ ఏవిటి సంబంధం? ఎందుకది వాళ్ళని పిల్లగా నిమిరి తల్లిలా ఆదరిస్తుంది? దానికి తన పిల్లలెవరూ లేరా ఆప్యాయంగా చూసుకోడానికి? వెట్టిగాలి, అదీ తనలాగే ఊరి సేవచేసి ఆనందిస్తోందన్నమాట'

తనూ అంతే కదా' సావిత్రికి అవసానదశలో ఇచ్చిన మాట ప్రకారం, కిరీటినీ జయనీ కంటికి రెప్పలా పెంచుకుంటూ వస్తోంది! నిజానికి వాళ్ళకీ తనకీ ఏవిటి సంబంధం' వాడు తన స్నేహితురాలి కొడుకూ, అది మేనకోడలూను, వాళ్ళిద్దర్నీ తన చేతిలో పెట్టి తన స్నేహితురాలు సావిత్రి కన్ను మూసింది నిశ్చింతగా —ఈ బాధ్యత తన గత జీవితాన్ని గురించి తలచుకోడానికే అవకాశం ఇవ్వకుండా, బరువుగా తనమీద వచ్చి పడింది తలుచుకుని మాత్రం తను ఏం చెయ్యగలదు? తనవాళ్ళని కలుసుకోడానికి చెయ్యవలసిన ప్రయత్నమంతా చేసింది. ఏం లాభం లేకపోయింది తనవాళ్ళు, తనకి ప్రాణసమానమైన వ్యక్తులు ఇద్దరూ, ఇప్పుడెక్కడున్నారో ఏమో— ఇంకా వాళ్ళని కలుసుకుంటాం అనే ఆశవల్లే తను బ్రతికి ఉంది భగవంతుడు తన ఆశని ఏం చేస్తాడో మరి! భవిష్యత్తుగురించి ఆలోచించేసరికి నిలువెల్లా ఒణికిపోయింది

సువర్చల భయం తనచుట్టూ చీకటిలా వ్యాపించింది. భగవంతుడా! నా ఆశని వృధా చెయ్యకు.

సువర్చల కంగారు చూసి, అప్పుడే ఆకాశంలో విరిసిన నక్షత్రం ఒకటి తెల్లగా నవ్వింది. ఎదురుగుండా చెట్టుమీద వాలిన తెల్లకొంగ తపతపమంటూ రెక్కలు కొట్టు కుంది భీతితో సువర్చల గుండెలుకూడా కొట్టుకున్నాయి ఆలోచనల్లోంచి మరిపించి తన మనస్సుకి మరో వ్యాపృత్తి కలిగించడంకోసం సువర్చల అక్కడినుంచి లేచింది

సందెగుమ్మా లూడ్చి నీళ్లు చిలకరించి ముగ్గు పెట్టింది తను ఈ పదిహేను పదహారేళ్ల నుంచీ కళ్ళల్లో పెట్టుకుని పెంచుతున్న పారిజాతానికి, కడవతో పట్టుకు వచ్చి నీళ్లు పోసింది లైటు వెలిగించి మెళ్లో మంగళసూత్రాలు కళ్లకి అద్దుకొని, నొసటనున్న బొట్టుమీద కుంకం అద్దుకుంది. మొహం తిప్పిచూస్తే గోడ నున్న పాత గడియారం ఆరూ నలభై చూపిస్తోంది.

సువర్చల టైముచూసి ఉలిక్కిపడింది. ఏమిటి ఇంత ఆలశ్యం అయినా జయ రాలేదు! చీకటి పడేదాకా ఎక్కడా ఉండొద్దు అని ఎన్నిసార్లు చెప్పినా మళ్లీ మామూలే. బొత్తిగా చెప్పినమాట వినిపించుకోవడం లేదు ఈ మధ్య. వయస్సు వచ్చిన ఆడపిల్ల లతో ఇదే చిక్కు. పోనీ అని ఊరుకుంటే వాళ్ల ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తారు. "ఆఁ!" అని కళ్ళెర్రజేశామో, అలగనేనా అలుగుతారు, ఎదిరించనేనా ఎదిరిస్తారు ఇంతకంటే మొగపిల్లలే నయం బాధ్యత తెలిసి భయభక్తులతో ఉంటారు అంతెం దుకు? కిరీటి ఉన్నట్లు జయ అదుపాజ్ఞలలో ఉంటోందా? అప్పుడేనీ పదిహేనురోజు లయింది కిరీటి ఉత్తరం రాయలే దేవిటి చెప్మా? పంపించిన మనిఆర్డరు అందిందో లేదో—ఎలా ఉంటున్నాడో, ఏం చదువుతున్నాడో,

సువర్చలకి ఆలోచనలు తోరణాల్లా వస్తున్నాయి అలా ఆలోచిస్తూ కూర్చుంటే వాటికి అంతు అంటూ ఉండదు. అందుకే, గడప అవతల తలుపుకి జేర్లాబడి కూర్చుని, గజేంద్రమోక్షంలో పద్యాలు ఒక్కొక్కటే నెమరు వేసుకో సాగింది. చదివిన పద్యాన్నే మరిచిపోయి మళ్ళీ మళ్ళీ చదువుతూ విసుగొచ్చి, "ఇంకా దీనికి ఇల్లు కనిపించలేదు కాబోలు" అని కోపంగా లేస్తూన్నసమయంలో, తాళంచెవులులేని ఉత్తి తాళాలగుత్తిని వేళ్ళతో విలాసంగా తిప్పుతూ, ఒంటికి బిగుతుగా చుట్టికట్టిన చీర కుచ్చిళ్ళని మోకాళ్ళతో ముందుకితోస్తూ, కాలినున్న స్లిప్పర్లు మడమలకి తగిలి లయబద్ధంగా చప్పుడుచేస్తూంటే, నడకలో ఒకరకమైన హొయలు కనబరుస్తూ ఇంట్లోకి అడుగు బెట్టింది జయ.

"ఆగు! ఇప్పుడు టైము ఎంతయింది!" అంది గట్టిగా సువర్చల

"ఏం ఎంతైతే?"

"ఇంటికి పెందరాళే రమ్మని నీకెన్నిసార్లు చెప్పాను?"

"నేనూ వద్దాం అనే లేచాను. కాని "

"స్నేహితులు రానియ్యలేదు. అవునా?"

"ఇంక నువ్వు రేపటినుంచి ఇల్లుకదిలి వెళ్ళడానికి వీలులేదు."

"ఇప్పుడు ఏం అయిందని?"

"మాట్లాడితే అనోహాటి ఏమైనా కాకపోయినా, ఆడపిల్లఅన్న తరవాత అర్ధరాత్రి దాటేదాకా అక్కడా ఇక్కడా పెత్తనాలేవిటి. పెందరాళే ఇంటికి జేరుకోవద్దూ?"

"ఆడపిల్ల! ...ఆడపిల్ల! ఆడపిల్లయితే ఇంకేం సరదాలూ ఉండకూడదా?"

"పెళ్ళయాక నీయిష్టం, వాడు ఒప్పుకుంటే ఏపెత్తనాలకెళ్ళినా పేరంటాలకెళ్ళినా కాదనను అందాకా మాత్రం కొన్నిహద్దుల్లో ఉండాలి పెంకితనం చెయ్యక చెప్పినట్లువిను"

"అంతగావస్తే నేనసలు పెళ్ళే చేసుకోను"

"ఊ చేసుకోవు చెవులుమెలేసి. రేపొద్దున్న మెళ్ళో కిరీటి తాళికడితే తలవంచి మరీ ఒప్పుకుంటావు" వస్తూన్న నవ్వుని ఆపుకుంటూ అంది సువర్చల.

ఆ మాటలతో జయ తాడెత్తున లేచింది.

"మాట్లాడితే నువ్వేమిటి కిరీటి కిరీటి అంటావు? నేనా బుద్ధావతారాన్ని చస్తే చేసుకోనని ఎన్నిసార్లు చెప్పాను?"

"నువ్వు ఎంత ఎగిరినా చివరకి వాడిని చేసుకోకతప్పదు ఎంత మేనత్తకొడుకైనా వాడిలాంటి మొగుడు నీకెక్కడ దొరుకుతాడే!"

"అవునవును అలాంటి బుద్ధావతారం, గట్టిగా మాట్లాడితే సమాధానం చెప్ప లేని పెసరపప్పు. ఎవరేం చెప్పినా తలాడించే గంగిరెద్దూ నిజమే. ఎక్కడా దొరకడు."

"జయా!"

ఆ కేకకి జయ అదిరిపడింది.

"చిన్నపిల్లవి కదా ఎందుకెందుకని ఊరుకుంటూంటే నీ ఆగడం రోజురోజుకీ ఎక్కువవుతోంది. వాడు గంగిరెద్దా? ఊ ఆ గంగిరెద్దుతోటే నీ పెళ్ళి జరిపిస్తాను . ఎలా కాదో నేను చూస్తాను" అని కోపంగా అంటూ విసురుగా లోపలికి వెళ్ళిపోయింది సువర్చల.

జయ ఒక్కక్షణం స్తబ్ధురాలై ఉండిపోయింది. అన్నప్రకారం చేసినా చేస్తుంది పిన్ని. మామూలుగా ఉన్నప్పుడు ఫరవాలేదు కాని కోపం, పట్టుదలా వస్తేమాత్రం పిన్నిని ఎవరూ కాదనలేరు ఎంతటివాళ్ళయినా సరే ఆమె చెప్పినట్లు ఒప్పుకొని తీరాల్సిందే. ఒప్పుకోకపోతే వాళ్ళని ఎలా ఒప్పించాలో ఆమెకి తెలుసు చుట్టుపక్కవాళ్ళకికూడా పిన్ని అంటే తెగ భయం. కిరీటి బావకూడా బహుశా ఇందువల్లే పిన్నిపేరు చెప్తే గడ గడలాడుతూ ఉంటాడేమో!

ఎవర్ని ఏ అదుపాజ్ఞలలో పెట్టినా తనని మాత్రం గారంగానే చూస్తుంది ఇప్పటికి ఏ ఒకటి రెండుసార్లో తప్ప తనని అసలు కేకలే వెయ్యలేదు. అదయినా ఒక సారి "మా అమ్మా, నాన్నా ఏమయ్యారు? ఇద్దరూ గోదావరిలోనే మునిగిపోయారటగా, పట్టుచీర అత్తయ్య చెప్పింది" అన్నపుడూ. మరోసారి "నన్ను కాలేజీలో జేరనియ్య

కుండా, బావని ఎమ్మే చదివించడం ఎందుకు? మానిపిస్తే ఇద్దర్నీ మానిపించెయ్యి చదువు'' అంటూ పేచీ పెట్టినప్పుడూను. అప్పుడు మాత్రం గట్టిగా చీవాట్లు పెట్టింది - ''ఈ మాటు ఆ పట్టుచీరల దానిదగ్గర కెళ్ళావంటే తోళ్ళు ఒలిచేస్తాను జాగ్రత్త'' అంది.

అలాగే ''ఎవర్ని ఎంతవరకూ చదివించాలో నాకు తెలుసు పెద్ద కబుర్లు చెప్పక నోరు మూసుకుని లోపలికి వెళ్ళు'' అంటూ గుడ్లురిమి చూసింది - ఆ రెండు సార్లే కేక లేసింది.

అంతే మళ్ళీ తనవెప్పుడూ ఇంత గట్టిగా కేకలెయ్యలేదు ఎప్పుడూ కసురు కోని పిన్ని కసురుకుంది కనకే జయకి భయం వేసింది ''ఏం ఇంకా భోజనానికి వేళ కాలేదవిటి?'' అంటూ లోపలినుంచి సువర్చల కంఠం ఖంగ్ మనడంతో ఆలోచన లోంచి తేరుకొని ఉలిక్కిపడి ''వస్తున్నా పిన్నీ'' అంది జయ.

రాత్రి భోజనాలదగ్గర ఎవరూ ఏం మాట్లాడలేదు. జయ తల వంచుకుని గబగబా రెండు మెతుకులు నోట్లో వేసుకుని లేచింది సువర్చల. జయ వేసుకున్న బట్టల తీరునీ, చెవులమీదకి వచ్చేలా పైకి దువ్వుకొని మధ్యలో రిబ్బను కట్టి చివళ్లు వదిలేసి అల్లుకున్న జుట్టునీ, కళ్ళ చివర గీతలా పొడిగించిన 'ఐ లేష్' నీ చిరాగ్గా చూసి దీర్ఘంగా నిట్టూర్చింది.

భవిష్యత్తు గురించి భయంగా ఊహించుకోవడంతో జయకి రాత్రి తెల్లవార్లూ నిద్దర పట్టలేదు.

గతం అంతా, ఆలోచనల్లో బాధగా సుడి తిరగడంవల్ల, సువర్చలకీ కంటిమీద కునుకు లేదు

ఇద్దరి కళ్ళూ తెల్లవారేపరికి జ్యోతుల్లాగే ఉన్నాయి బద్ధకంగా మనస్సంతా తిక్కగా ఏదో ఇబ్బందిగా ఉంది రాత్రి నిద్రలేమితనం ఇద్దరి మొహాలమీదా స్పష్టంగా కనిపిస్తోంది ఒకరిని ఒకరు పలకరించకుండా ఇద్దరూ ఎవరి పనులు వాళ్లు చేసు కుంటున్నా, విసుగ్గానే ఉంది మొత్తంమీద ఇద్దరికీ

సువర్చల కళ్ళాపుజల్లిన వాకిట్లో, మామూలు ప్రకారం జయపెట్టిన ముగ్గు అష్టవంకర్లుగానూ కనిపించిందారోజు సువర్చలకి క్రితంరోజున సువర్చల, ముందు పెరట్లో చెట్లకి చేసిన బోదెలన్నీకూడా అలాగే ఉన్నాయనిపించింది జయకి రోజూ లాగే సువర్చల పాలు పిండుతూంటే, దూడని పట్టుకున్న జయ పరధ్యానంగా ఒకటి రెండుసార్లు వదిలివేయడంతో, కోపంగా చూసింది సువర్చల జయకేసి బావిదగ్గర బట్టలుతుకుతూన్న సువర్చల మరో రెండు బొక్కెనలు తోడమనే టప్పటికి జయ విసుక్కుంది

ఇలా ఇద్దరిమధ్యా మౌనంగా అంతర్యుద్ధం సాగుతూనే ఉంది మధ్యాహ్నందాకా ఆ సమయంలో వచ్చింది కిరీటి దగ్గర్నుంచి ఉత్తరం. సమయానికి కళ్ళజోడు దగ్గర లేకపోవడంవల్ల జయని చదవమని కార్డు ఇచ్చింది సువర్చల కార్డు తీసేసుకుని మౌనంగా

చదువుకుంటూన్న జయనిచూసి విసుగ్గా "లోపల చదువుకుంటావేమిటి? ఎవరు రాశారు?'' అంది సువర్చల

''ఇంకెవరు? హైదరాబాదునుంచి'' అంది జయ ఎగతాళిగా.

''కిరీటా? హైదరాబాదునుంచి అని పొడిగా అనకపోతే బావదగ్గర్నుంచి అని చెప్పలేవు?''

జయ ఏం మాట్లాడలేదు

''పైకి చదువు ఏం రాశాడు?''

''ఏముంది రాయడానికి? బాగా చదువుతున్నాట్ట-ఈ శలవలకి ఇక్కడే ఉంటాను సంక్రాంతి శలవలకి కాని రాను అని రాశాడు ''

''అంత ఉత్తరంలోనూ ఆ నాలుగు ముక్కలే?''

''కాకపోతే, మహాలక్ష్మి సమానురాలైన అత్తయ్యకు నమస్కారములు అని కూడా ఉంది ఉత్తరం మొదట్లో. చివర చిత్తగించవలెను, సంతకం-ఇంతకు మిక్కిలి ఏం లేదు కావలిస్తే చూసుకో'' అంటూ ఉత్తరం సువర్చల ఒళ్లో పడేసి, అవతలి గదిలోకి వెళ్లి పెద్ద పందిరి పట్టిమంచంమీద వెల్లకిలా పడుకొని వారపత్రిక పేజీలు తిప్పసాగింది జయ

సువర్చల విసుక్కుంటూ లేచివెళ్లి, అలమార్లో ఉన్న కళ్ళజోడు తెచ్చుకుని ఉత్తరం చూసింది.

నిజమే: . జయ చెప్పిన ఆ నాలుగు మాటలే ఉన్నాయి ఆ ఉత్తరంలో కానయితే జయ ఎలా ఉంది. అడిగానని చెప్పు అనికూడా రాశాడు వెనకవైపున ఇంత కాళీ వదిలెయ్యకపోతే ఇంకో నాలుగు సంగతులు రాయకూడదూ? ఈ రెండు ముక్కల కోసం ఇంతకార్డు వృధా చెయ్యడమా? కార్డు విలువా ఖర్చు విలువా తెలియకపోతే ఎలా? సువర్చలకి, కిరీటికూడా డబ్బు దుబారాగా ఖర్చుపెట్టే మనిషిగా తయారవుతున్నాడనే అనుమానం వచ్చింది. ఇలా ఓ పక్కని కిరీటీ, మరోప్రక్కని జయా, ఉన్న కాస్త ఆస్తినీ ఖర్చుపెట్టేస్తే ముందు ముందు వాళ్ల పరిస్థితి ఏం అవుతుంది? ఇన్నాళ్ళనుంచీ తను జాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చింది ఇందుకేనా? ఎలాగేనా ఈ ఇల్లు ఆ నాలుగెకరాల భూమీ వాళ్ళకి నిలబెట్టాలనీ, తనమీద నమ్మకం ఉంచి పసివాళ్ళని తన చేతిలో పెట్టి కన్నుమూసిన సావిత్రి ఆత్మ సంతోషించాలనీ కదా, తను ఇంత తాపత్రయపడి పొదుపుగా రోజులు గడుపుతూన్నది'

సువర్చల మనస్సు అసంతృప్తితో నిండిపోయి వెలితిగా బాధగా అనిపించింది 'ఇప్పటి పిల్లలు ఏ బాధ్యతలూ పట్టకుండా ఇలా పెరుగుతున్నారేమిటి' అని మథన పడుతూన్న సమయంలో, చేను కౌలుకి చేస్తూన్న రైతువచ్చాడు వచ్చి ఆ కబురూ ఈ కబురూ చెప్పి అనుకొన్న ప్రకారం ఈ ఏడు మక్తా పూర్తిగా ఇవ్వలేననీ, పంట దిగుబడి చాలా తగ్గిపోయేలా ఉంది అనీ చెప్పాడు.

"అదేవిటి? తగ్గిస్తే ఎలా?"

"ఏం చెయ్యమంటారు? భూసారమేమో ఏడాది కేడాదికీ తగ్గిపోతోందాయెను. ఖర్చులు చూద్దాం అంటే ఆకాశాన్నంటుతున్నాయి కాలవలో నీరా తగ్గిపోయి ఇంజన్‌తో తోడిస్తే కాని చేనుకి ఎక్కడం లేదు ఇంజన్ అద్దె ఇచ్చి, వందలుపోసి ఎరువులుకొని, కూలి మనిషికి రోజుకి ఆరు రూపాయలిచ్చి ఇంక ఈ వ్యవసాయం చెయ్యడంకన్నా ఎక్కడైనా కూలి పని చేసుకుని బతకడం మంచిది" అన్నాడు ఆవేశంతో రైతు

"అందరూ ఏడాది ఏడాదికీ మక్తా ఓ బస్తా హెచ్చిస్తూంటే నువ్వు తగ్గిస్తాననటా వేమిటయ్యా?"

"కిట్టకపోతే ఏం చెయ్యమంటారు? లేకపోతే మీరు మరో రైతు కిచ్చుకోండి చేను, నాకభ్యంతరంలేదు" అంటూ తలవంచుకొని, చేతి కర్రని గచ్చునేలమీద నెమ్మదిగా తూలిస్తూ దానికేసే చూస్తూ అన్నాడు.

సువర్చల త్రుళ్లిపడింది. అతనికేసి కళ్ళప్పగించి చూసింది "ఓహో ఇదా ఎత్తు! ఊళ్లో రైతు కట్టడి ఉండడం మూలాన ఒకడు వదిలేసిన చేనుని మరొకాడు కౌలుకి తీసుకోడు ఇంకో రైతుకి చేను అప్పుచ్చుకోండి అన్నాడు కాని ఎవరికీ అమర్చ లేమని అతనికీ తెలుసు. అందుకే ఈ బెదిరింపు ఊ సరే కానీ " అనుకుంది.

ఆమె మౌనంగా ఉండడాన్ని చూసి, రైతు తలెత్తి సువర్చల ముఖంలోకి చూశాడు తన ముఖంలోని ఆందోళనని అతనికి కనిపించ నియ్యకుండా మామూలుగా చూస్తూ "నీ కంత కష్టమైతే ఈ పంట కోసేసుకొన్న తర్వాత చేను వదిలెయ్యి" అంది కంఠంలో ఏ భావమూ కనిపించ నియ్యకుండా.

సువర్చల దగ్గర్నుంచి అటువంటి సమాధానం వస్తుందని అనుకోలేదేమో అతను తెల్లబోయాడు "ఊ వదిలేస్తే?" అన్నాడు

"అందు కిష్టమైన వాడే వచ్చి చేను చేసుకుంటాడు "

గట్టిగా నవ్వి. "ఏవిటి నాకు కిట్టుబాటు కానిది వాడికి కిడుతుందా? హుం! నేను వదిలేసిన చేను మరొకాడు తీసుకుంటాడా ఊళ్లో?" అన్నాడు రైతు.

ఆ మాటలో బెదిరింపు ఉంది. ఎల్లా తీసుకుంటాడు అనే ఛాలెంజికూడా ఇమిడి ఉంది.

సువర్చల గ్రహించింది. కొత్తగా వస్తూన్న భూసంస్కరణల బిల్లుని ఆసరాగా తీసుకుని రైతులందరూ ఈనాందార్లని బెదిరించే బెదిరింపు ఇది ఇవాళ దీనికి లొంగిపోతే, రేపొద్దున్న మొత్తం భూమి అంతా స్వంతంచేసుకొని వెళ్ళిరా అన్నా అనొచ్చు. కోర్టులూ ప్రభుత్వమూ కూడా రైతుకి అనుకూలంగానే తీర్పులు చెప్తాయి.

సువర్చల ఒక్కక్షణం ఆలోచించింది. ఆమె ఏం సమాధానం చెప్తుందా అని రైతు చూశాడు.

"ఎవరికీ కిట్టుబాటు కాకపోతే మేమే స్వంత వ్యవసాయం చేసుకుంటాం."

"మీరా?"

"అవును ఏం? అంతగావస్తే కిరీటిని చదువు మానిపిస్తాను. బి. య్యేలూ ఎమ్మేలూ పేసయి వీళ్ళు చేసే ఉద్యోగాలూ, చాలీ చాలని జీతాలూ వీటికంటే హాయిగా రెండెకరాలు కొంచ్రం దున్నుకుంటే సుఖించి వాళ్ళు తినొచ్చు, పదిమందికి పెట్టొచ్చు. చూస్తున్నాంగా వ్యవసాయాలు లాభమో ఉద్యోగాలు లాభమోను ఉద్యోగస్థులు అప్పులు చేసి ఉన్న ఆస్థులు అమ్ముకుంటూంటే రైతులు ఎకరాన్ని పదెకరాలుచేసి మేడలమీద మేడలు కడుతున్నారు-"

రైతు ఏం మాట్లాడలేదు.

అతనికేసి నిశితంగా చూస్తూ మళ్లీ సువర్చలే అంది "నువ్వు చేను వదిలేసే మాటైతే ఒకనెల ముందుగాచెప్పు. చదువూ అదీ కట్టిపెట్టిరమ్మని కిరీటికి రాస్తాను" అని.

"చాల్లెండమ్మా శుభ్రంగా చదువుకుంటూన్న అబ్బాయిని స్వంత వ్యవసాయం పేరిట చదువు మానిపిస్తారట నష్టం అయితే అయింది ఏటా నాలుగేసి బస్తాలు మీరు మరీ అంతకాదూ కూడదంటే ఇవ్వక తప్పుతుందా?"

రైతు అలా దిగిరావడంతో సువర్చలకి కూడా పెద్దభారం తీరినట్లయింది. హమ్మయ్య! 'అయితే ఇదిగో చేను స్వాధీనం చేసుకోండి' అని ఎక్కడంటాడో అని ఓ పక్క భయపడుతూనే ఉంది. సరే చూద్దాం అనుకుని ఆ భయం రైతుకి తెలిస్తే మరీ ఆడిస్తాడనే అలా బింకంగా మాట్లాడింది. నిజానికి ప్రతిమనిషీ ఏదో ఒక క్షణంలో ఇలా తెగించకపోతే లాభంలేదు. లోకం బొత్తిగా లోకువకట్టేస్తోంది అవసరం అయితే అరక దున్నడానికి సిద్ధం అయే రైతుతో అలా మాట్లాడింది తను. నిజంగా అతను చేను వదిలేస్తే ఆపని చేసినా చేసివుండేది మరేం చేస్తుంది? భయపడి లొంగి పోవడంకన్నా ఎదిరించి శ్రమపడడం నయం

ఇలా సువర్చల ఆలోచిస్తూంటే "వెళ్ళివస్తానండి" అంటూ లేచాడు రైతు.

"భోజనంచేసి మరీ వెళ్ళు" అంది సువర్చల.

"ఎందుకండీ చేలకు అడ్డంబడి ఒక గంట కాలు సాగించానంటే ఇంటికి వెళ్ళి పోతాను."

"అన్నం తిన్నాక అలావెళ్ళినా వెళ్ళగలవు."

అతను ఇంక కాదనలేకపోయాడు. అడిగి అడిగి తల్లిలా కడుపునిండా అన్నం పెట్టి మరీ పంపించింది సువర్చల. దారిలో 'అమ్మగారు దేవతకదా!' అనుకొన్నాడు రైతు. తను ఆమెని దబాయించి మోసగించ బోయినందుకు పశ్చాత్తాప పడ్డాడుకూడా. ఇంట్లోకీ పెరట్లోకీ ఏం తోచక అలంగం తిరుగుతూన్న జయనిచూసి నవ్వుతూ "ఏం? తోచటంలేదా?" అంది సువర్చల. జయ కోపంతో బుంగమూతిపెట్టి మొహం అటు తిప్పేసింది.

"అలా ఓ గంట స్నేహితులతోటి కబుర్లుచెప్పి వస్తావేమిటి?"

ఏడిపించడానికి కాకపోతే పిన్ని నిజంగా అంటున్న మాటలేనా అవి, అయిష్టంగా చూపింది జయ.

''పెందరాళే వచ్చెయ్యి బాగా చీకటిపడేదాకా ఉన్నావంటే ఇంకోమాటు వెళ్ళనిచ్చేదిలేదు, ఆఁ !'' ''నిజంగా!'' జయ కళ్ళు సంతోషంతో మెరిశాయి

''వెఱ్ఱినానా. నీ సరదాలు నేనుమాత్రం కాదంటానా? మన సరదాలతోపాటు సంఘంయొక్క కట్టుబాట్లని కూడా చూసుకుంటూండాలి ''

జయ తలవంచుకుని నిల్చుంది.

''వెళ్ళిరా .వచ్చాక ఇద్దరం కలిపి భోంచేద్దాం.''

''చెట్లకి నీళ్ళుపోసి వెళతా.''

''పిచ్చిపిల్లా అది నేను చూసుకుంటాలే. గట్టిగా కేకలేస్తే వెఱ్ఱినాగమ్మలా అతి మంచిగా అయిపోతావు నువ్విలా నెమ్మదిగా ఉండడంకంటే అల్లరిగా ఆకతాయిగా ఉంటేనే బాగుంటావు కాని '' సువర్చల కంఠం బొంగురుపోయింది

జయ కంగారుగా ''పిన్నీ!'' అంది. కళ్ళల్లో నిలిచిన నీటిని కన్పించనియ్యకుండా అతిప్రయత్నంమీద నవ్వి, జయని తన సందిట పొదువుకుంది సువర్చల. ఆప్యాయమైన ఆ కౌగిలిలో కరిగిపోతూ ''అమ్మా '' అంటూ అలౌకికమైన సుఖంతో నిట్టూర్చింది జయ సువర్చలకి ఏదో జ్ఞాపకంవచ్చి గుండె కలుక్కుమంది.

6

''ఎవరండీ రూమ్‌లో!''

రూములో ఉన్న కిరీటి ఉలిక్కిపడ్డాడు. రాస్తూ రాస్తూన్న పెన్ చేతిలోంచి ఆ మట్టునే జారిపోయింది

''హమ్మో! ఎవరో వచ్చారు ఆడవాళ్ళ గొంతులా వుంది. ఇంటి యజమానురాలు కాదుగదా! మళ్ళీ వచ్చింది కాబోలురా భగవంతుడా రెండు నెలల అద్దె ఇస్తారా ఖాళీ చేస్తారా అంటూ, ఈ మహంకాళికి నేనెలా జవాబు చెప్పేది? వాడుంటే ఏదో సర్ది చెప్పి పంపేవాడు ప్రత్యేకం ఈవిడ వాడులేకుండా చూసి వచ్చింది నా ప్రాణానికి. ఎలాగిప్పుడు? అయినా ఇడియట్ బుద్ధిలేకపోతే, రూముకి ఎవరొస్తారో ఏమిటో అని కాస్త ఉండొద్దూ రూములో? ఇరవైనాలుగు గంటలూ పురపర్యటనా కార్యక్రమం నగర సంకీర్తనాను. ఇప్పుడు ఏవిటి దారి నాకు?

తడబడుతూన్న గొంతు సవరించుకొని, ''వాళ్ళు ఇంట్లోలేరు మళ్ళీ రండి'' అన్నాడు కిరీటి వణుకుతూన్న కంఠంతో సన్నగా అతి సన్నగా శ్రావ్యంగా స్త్రీ స్వరంలా వున్న ఆ కంఠం విని మాధురి అదిరిపడింది. ఆడవాళ్ళు ఎవరు వచ్చారు చెప్మా ఈ రూములోకి. వాళ్ళిద్దరూ ఖాళీ చేశారా? ఖాళీ చేసి ఎక్కడికి వెళ్ళారో? వీళ్ళకి తెలిసే వుంటుంది. తలుపు తట్టింది మాధురి.

అబ్బబ్బ! ఈ శని వదిలేలాలేదు.

"ఎవరూ లేరంటే నీక్కాదూ?" అంటూ విసురుగా తలుపు తీశాడు కిరీటి.

ఎదురుగుండా మాధురి!

"మి మ్మి మ్మి మ్మీరా?"

అతను పడుతూన్న కంగారుచూసి, అనుమానంగా తల దగ్గర్నుంచి కాళ్లదాకా ఉన్న అతని పొడవుని కళ్లతో కొలిచి, అతణ్ణి తప్పించుకొని లోపలికి వచ్చింది మాధురి. ఆమె వెనకాలే కిరీటి వచ్చాడు

"ఏవిటలా వెతుకుతున్నారు?" అన్నాడు కిరీటి కంగారుగా. గది అంతా కలియ చూసింది ఏమైందా అమ్మాయి? మాధురికేం అర్థంకాలేదు. ఎక్కడ దావాడా అమ్మాయిని? ట్రంకుపెట్టె—చుట్టబెట్టిన బెడ్డింగూ పరుపూ—తలుపుల్లేని అలమారు—కిరీటి మోళీ కట్టేవాడుకాదుగా, వీటిలో ఎక్కడో ఆ అమ్మాయిని దాచాడనడానికి? ఇరవై ఏళ్ల అమ్మాయి చీమా దోమా ఎక్కడో అక్కడ దాగుకోడానికి?

స్టూలుకింద చూసింది ఓ కాలు విరిగిపోయిన కర్రకుర్చీ క్రిందకి ఒంగి పరిశీలించింది. మూలని గూడులా నిలబెట్టిన చాపని చూసేసరికి మాధురికి అనుమానం బలబడింది. "ఓహో! ఆ అమ్మాయిని కిరీటి ఇక్కడ దాచాడా?"

మాధురి రెండు అడుగులు అటు వేసేటప్పటికి "అటు వెళ్లకండి" అన్నాడు కిరీటి కంగారుగా. "అనుమానం లేదు. అక్కడే వుంది" మాధురి చాప తియ్యబోయింది "ఏమండీ!" అరిచాడు కిరీటి.

మాధురి కాలిధాటికి ఆగలేక మూలని గుండ్రని గోడలా నుంచోపెట్టిన చాప కూలిపోయింది

మాసిన బట్టలూ, చిత్తుకాగితాలూ, గది ఊడ్చిన తుక్కూ, సిగరెట్టు పీకలూ మాధురిని వెక్కిరించాయి

కావాలని కిరీటి తనని మోసంచేశాడు. ఏడిపించాడు! లేకపోతే మనిషిలేకుండా మాట వినిపించడం ఏమిటి!

మాధురి కళ్ళు ఎర్రబడ్డాయి ఆ కళ్లలో సన్నని నీటిపొర కూడా ఏర్పడింది. కోపంతో గుండెలు అదురుతున్నాయి కిరీటికేసి రుసరుసా చూసి "ఏది? ఎక్కడుంది?" అంది.

"ఎవరు?"

"అదే వాళ్ళులేరు మళ్లీ రండి అన్న అమ్మాయి."

"అదా? అదేం లేదు లెండి అద్దెకోసం మా యింటి యజమానురాలు వచ్చిందేమో అని భయపడి కంగారులో నేనే అలా అన్నాను."

"ఆ కంఠం మీదా?"

"అవును...మీకు అనుమానంగా వుందా? మళ్లీ అననా?" అంటూ కిరీటి అదే

కంఠంతో "మొగాళ్లులేరు. మళ్ళీ రండి" అన్నాడు. మాధురి గుడ్లప్పగించి ఆశ్చర్యంగా వింటోంది.

అప్పుడే లోపలికి వస్తూన్న శేఖర్ "ఒరేయ్ నీ అసాధ్యం గూలా! చెట్టంత మనిషిని ఆవిడని రూములో పెట్టుకునీ కూడా, మొగాళ్లులేరంటావేమిట్రా?" అన్నాడు అతి సీరియస్‌గా.

శేఖర్ విట్టుకి కిరీటి కంగారుపడి, మాధురి ఏం అనుకుంటుందో అనే భయంతో "సారీ . ఆమె ఉంది అనుకోలేదు, రూమ్‌లో మన ఇద్దరమే ఉన్నాం అనుకుని అలా అన్నాను" అన్నాడు తడబడుతూ

అంతక్రితం శేఖర్ వేసిన జోక్‌కి కోపంవచ్చి పుల్లూ పుల్లూ చూస్తూన్న మాధురి, వెంటనే చప్పట్లుకొట్టి "వెరీ ఫైన్ వెరీ ఫైన్ . అలా ఉండాలి 'రిపార్టీ' అంటే" అంది.

కిరీటికి ఏం అర్థంకాక బెదురుతూ ఇద్దరి మొహాలకేసీ చూశాడు. శేఖర్ చేసే దేంలేక నీరసంగా నవ్వి "ఒరేయ్ . నీకు కూడా మాట్లాడ్డం చేతనయిందే!" అన్నాడు అంతకంటే ఏం అనలేక.

గోడని ఆన్చిఉన్న కుర్చీ లాగి కూర్చోబోయింది మాధురి. వెంటనే శేఖర్ ఆమెని వారిస్తూ "కుర్చీమీద కాదు. మీ రలా స్టూల్‌మీద కూర్చోండి" అన్నాడు.

"ఏం ? మీరే కూర్చోండి దానిమీద"-కోపంగా అంది మాధురి ఇంటికి వచ్చిన అతిధిని ఎలా గౌరవించాలో తెలియని శేఖర్ అహంకారాన్ని అసహ్యించుకుంటూ.

"ఆగండి ఆగండి—కుర్చీమీదే కూర్చోదలుచుకుంటే, అది అలా గోడని ఆన్చి ఉండగానే కూర్చోండి."

'ఎందుకట?" మాధురి కంఠంలో ఇంకా కోపమే ధ్వనించింది.

"కోపగించకండి. అది మూడు కాళ్ళ కుర్చీ, నాలుగోకాలు సరిగాలేదు. అందుకే దాన్ని గోడకి చేర్చిఉంచాం. ముందుకులాగి కూర్చున్నారో, పడతారు. ఆనక మీ ఇష్టం" అన్నాడు శేఖర్.

"ఓ...అదా? ఐ యాం సారీ" అని చిరునవ్వు నవ్వుతూ మాధురి స్టూల్ మీద కూర్చుంది.

"ఇంకా వీర్రాజు రాలేదా ?" అన్నాడు శేఖర్.

కిరీటి జవాబు చెప్పేలోగానే. "వచ్చేశా" అన్నాడు వీర్రాజు, మెళ్లోఉన్న గళ్ళ రుమాలు తీసి మొహం తుడుచుకొని ప్రవేశిస్తూ.

"మనం ఇంక ఇవాళ ఫైనల్ రిహార్సల్ వేసెయ్యాలి. రేపే రికార్డింగ్" అన్నాడు కిరీటి అందరివేపూ చూస్తూ.

"రైట్ ! అయితే బండి స్టార్ట్‌చెయ్యి" అన్నాడు వీర్రాజు. మామూలు ప్రకారం కుర్చీని వెనక్కి, గోడవారకి చేర్చి దానిమీద కూర్చుంటూ.

పెట్టిమీద ఒకరూ బెడ్డింగ్‌మీద ఒకరూ కూర్చున్నారు, శేఖర్ కిరీటీను.

డైలాగ్ మధ్యలో ఆపి, "ఒరేయ్ కిరీటీ! నువ్వు మరీ అంత సహజంగా నన్ను ఇడియట్, రాస్కెల్ అంటూంటే బాధ వస్తోందిరా" అన్నాడు వీర్రాజు ముఖం చిన్నబుచ్చుకుని.

"ఏంచేస్తారు ఆయన మాత్రం? అది డైలాగ్‌లో ఉంది" అంది మాధురి తన పోర్షన్ కాగితాలు మడిచి చేత్తో పట్టుకుంటూ.

"వాటిని అంత సహజంగా అనకపోతే నాటకం రక్తి కట్టదురా" అన్నాడు శేఖర్.

"అలాగేం?...ఆయితే, కిరీటి నీ చెంపమీద చెళ్ళుమనిపించే సందర్భంలో కూడా. సహజంగా ఉండడం కోసం. నిజంగా దవడ వాయగొట్టనీ" అన్నాడు కోపంగా వీర్రాజు.

మాధురి ఫక్కున నవ్వింది.

శేఖర్ ఏం మాట్లాడలేదు.

"శ్రవ్యనాటికకి శబ్దమేకాని దృశ్యం ప్రధానంకాదు. చెంపమీద కొట్టిన శబ్దాన్ని మనం సృష్టిస్తే చాలు. నిజంగా కొట్టక్కర్లేదు" అన్నాడు కిరీటి శ్రవ్య దృశ్య నాటికలకి గల భేదాన్ని వివరిస్తూ.

"నువ్వు లెక్చరు కొట్టక్కర్లేదు. నోరుమూసుకుంటే చాలు" అన్నాడు ఉడుకు మోతు తనంతో వీర్రాజు.

ముగ్గురూ నవ్వారు. 'ఏమైనా సరే, వాళ్ళ ముగ్గురూ మంచి పోర్షన్లు తీసుకుని తనకో చివాట్లు మారిచెపడేసి ఉంటారు' అనే అనుమానం వచ్చింది వీర్రాజుకి.

అటు చూసి ఇటు చూసి చిటికవేసి. "బ్రిలియంట్ ఐడియా!" అన్నాడు వీర్రాజు.

ముగ్గురూ అతనికేసి చూశారు.

"ఏమిటి?" అన్నాడు కిరీటి.

"పోర్షన్లు మనం ఒకళ్ళవి ఒకళ్ళు మార్చుకుంటే!"

"ఎందుకు?" అంది మాధురి.

"తెల్లారితే రికార్డింగ్ అనగా ఇప్పుడా?" అన్నాడు శేఖర్.

"అంతకంటే నాటకం మానేద్దాం అను. అది మంచిది" అన్నాడు కిరీటి కోపంగా.

"సాఫీగా నడుస్తున్న దానిని నడవనియ్యకుండా ఏమిటా ఈ పేచీ?" అన్నాడు శేఖర్ బతిమాలే ధోరణిలో.

మాధురి విసుగ్గా "ఎలా మార్చాలంటారు పోర్షన్లు?" అంది.

చాప చివరనున్న ఒక ముక్క తెంపి పళ్లు కుట్టుకుంటూ నిర్లక్ష్యంగా "నా పోర్షన్ కిరీటిని వెయ్యమనండి వాడి హీరో పోర్షన్ నేను వేస్తాను" అన్నాడు వీర్రాజు.

దుమ్ముకొట్టుకుపోయి అక్కడక్కడ ఆయిల్ మరకలతో అసహ్యంగా ఉన్న కాకీ పేంటూ కోటూ, మాసిపోయిన గెడ్డం, కొబ్బరి నూనె తగలక రాగి రంగులోకి మారిపోయి, గాలి కెగురుతూన్న పెరిగిన జుట్టూ, పుల్లని పదార్థం ఉంచడంవల్ల పొక్కిపోయిన అల్యూమినం పళ్లెంలా మెటిమలతో ఎగుడు దిగుడుగా ఉన్న మొహం-ఇతనితోటా తను హీరోయిన్ వెయ్యడం?

వెంటనే కళ్ళు తిప్పి కిరీటికేసి చూపింది.

పచ్చని ఒళ్ళూ-పక్క పాపిడితీసి అటూ ఇటూ కొంచెం వెనగ్గా దువ్విన నల్లని బిరుసైన ఉంగరాల జుట్టూ-నున్నని పొడుగైన మెడా-బరువైన కళ్ళల్లో పసివాడి అమాయకత్వం-బలమైన బుజాలూ విశాలమైన ఛాతీ - ఆ తెల్లని లాల్చీపై జమాలో ఆడ పిల్లలా ముడుచుకొని కూర్చున్న ఆకర్షణ.

అతనికీ ఇతనికీ పోలికా అనుకొంది మనస్సులో.

మాధురి మౌనంగా ఉండడం చూసి "పోనీ హీరోగా శేఖర్‌ని వెయ్యమనండి. శేఖర్ పోర్షన్ నేను వేస్తే నా పోర్షన్ కిరీటి వేస్తాడు" అన్నాడు వీర్రాజు.

"ఎందుకీ మార్పంతా?" అంది మాధురి.

"అంతే-ఇలాంటి చివాట్లు తినే పాత్రని సృష్టించినందుకు శిక్షగా ఆ పాత్ర రచయితే వెయ్యాలి. నేను వెయ్యను. ఏం? హీరోగా కిరీటి ఉంటే యేం శేఖర్ ఉంటే యేం? మీకేవిటి అభ్యంతరం?"

ఇలా సూటిగా అడిగే సేటప్పటికి మాధురి ఏం సమాధానం చెప్పలేక పోయింది. అక్కడికీ "నా అభ్యంతరం ఏవిటి? కిరీటి ఒప్పుకుంటే సరి" అంటూ బాధ్యతని కిరీటి మీదకి నెట్టింది అతడు ఒప్పుకోడనే ధైర్యంతో.

కాని వెంటనే కిరీటి 'సరే' అన్నాడు.

మాధురి బిత్తరపోయింది. ఏం పట్టనట్లు రపీమని అలా ఒప్పేసుకుంటాడేమిటి? తనతో కలిసి వెయ్యాలనే సరదా తనలాగే అతనికి కూడా లేదా? ఏవిటా నిర్లిప్తత? కోరగా కిరీటికేసి చూసింది మాధురి. తలవంచుకొని కుడి చూపుడు వేలితో ఎడం అరచేతిలో ఏవో పిచ్చి గీతలు గీసుకుంటూ కూర్చున్నాడు కిరీటి. మాధురికి చిరాకేసింది. తన పక్కని హీరోగా వెయ్యడం ఇతనికి ఇష్టంలేదా? మాధురికి అహం దెబ్బతింది. ఎందుకు ఇష్టం లేకపోవాలి?

ఏమైనా సరే, తన పక్కని అతనే హీరోగా వెయ్యాలి. వేసి తీరాలి! అతన్ని తప్పించి ఎలాగైనా ఆ హీరో వేషం తను వెయ్యాలని చూస్తున్నాడు ఈ శేఖర్. అందుకే ఈ వీర్రాజుని ముందుకుతోసి తనకేం తెలియనట్లు తటస్థంగా కూర్చున్నాడు. ఏమైనా వీళ్ళ ఎత్తు సాగనియ్యకూడదు. కిరీటి సహకరించినా సహకరించకపోయినా వీళ్ల ఎత్తుగడని తను ఎదుర్కొని తీరుతుంది.

ఇలా నిర్ణయించుకొని. "హీరోగా ఎవరు వేసినా ఒకటే అనుకోండి. కాని రచయితే హీరో వేస్తే ఉండే ఆ పద్ధతి వేరు. ఆ పాత్రని ఏ ఉద్దేశంతో సృష్టించిందీ

రచయితకి తెలిసినంతగా ఇతరులికి తెలియదు కదా?''అంది మాధురి ముగ్గురికేసిచూస్తూ.

కిరీటి ఏం మాట్లాడలేదు. గ్లాసులో నీళ్లు కొద్దిగా ఒక గుక్కెడు తాగి, తిరిగి గ్లాసుమీద ఓ పాతకార్డు మూతబెట్టి, జాగ్రత్తగా గ్లాసు పక్కని బెట్టాడు. మాధురి శేఖర్‌కేసి తీక్షణంగా చూస్తూ, కిరీటి ఏం చేసినదీ గమనించలేదు. తర్వాత చాలా సేపటి వరకూ వీర్రాజుకీ మాధురికీ చాలా వాగ్వాదం జరిగింది. చివరకి కిరీటే హీరోగా వెయ్యడానికి నిర్ణయం అయింది. వాదించి వాదించి ఉందేమో, ఆఖరికి తన మాటే నెగ్గడంతో 'హమ్మయ్య' అని ఊపిరి పీల్చుకుని వెంటనే పక్కనున్న గ్లాసులో నీళ్లు రెండు గుక్కలయితే తాగేసింది. ఇంకా ఒక పక్కనుంచి 'ఆగండి. ఆగండి' అని శేఖర్ అంటూన్నా వినిపించుకోకుండా.

గ్లాసుకింద బెడుతూ ''ఏం?'' అంది మాధురి.

''ఆ నీళ్ళు ఎంగిలి నీళ్లు-ఇందాకా కిరీటి కొంచెం తాగాడు.''

మాధురి ఉలిక్కి పడింది ...ఆ . .అవి ఎంగిలి నీళ్లా? కిరీటి తాగినవా?.... నిజంగా? .కిరీటి అవునన్నట్లు తల ఊపాడు .ఇప్పుడెలాగ? ...మాధురికేం తోచలేదు. పైగా వీర్రాజు శేఖర్ నవ్వుతూ తనకేసి చూస్తున్నట్లు నిపించింది. దాంతో మాధురికి కోపం పౌరుషం వచ్చేశాయి. కాని అవేం ముఖంమీద కనిపించ నియ్యకుండా తేలిగ్గా నవ్వేస్తూ ''ఆయన ఎంగిలి తాగితే తాగాను లెండి. కాస్త కవిత్వమేనా వస్తుంది అందువల్ల'' అంది నీరసంగా.

పైకి అలా సింపుల్‌గా అనేసిందే కాని మనస్సులో ఏదో చెప్పలేని ఆరాటం, ఏమిటి ఇలా జరిగింది అనే ఆవేదన!

ఆ తర్వాత రిహార్సల్‌లో మాధురి సరిగ్గా నటించలేకపోయింది. మొత్తంమీద ఏదో అయిందనిపించే టప్పటికి బాగా చీకటిపడింది.

టైం చూసుకుని ''అమ్మో చాలా అయిందే!'' అంటూ ఒక్క పరుగుతీశాడు వీర్రాజు.

''బాగా చీకటిపడింది'' తనలోతను అనుకున్నట్లు పైకి అంది మాధురి.

''సాయం రమ్మంటారా?'' అడిగాడు శేఖర్.

మాధురి సాభిప్రాయంగా కిరీటికేసి చూపింది.

''వాడు మీకు సాయం రావడానికి వీలులేదు'' అన్నాడు అరిచేతులు చూసుకుంటూ శేఖర్.

ఆ మాటలో ఏదో వ్యంగ్యం ధ్వనించింది మాధురికి.

''వస్తేయేం?'' కనుబొమలు చిట్లించి కోపంగా అడిగింది మాధురి.

''మీరు వాడినే సాయం తీసుకువెళ్లే మాటైతే నేనూ రావలసి ఉంటుంది మీతో'' దూలాలకేసి చూస్తూ సిగరెట్ పొగని రింగురింగులుగా పైకి వదులుతూ అన్నాడు శేఖర్.

మాధురికి వళ్ళు మండుకొచ్చింది.

''ఆయన్నే తీసుకెళ్తాను. అయినా మీరు రా నక్కర్లేదు.''

"అయితే ఓపని చెయ్యండి. ఈ రాత్రికి మీ ఇంట్లో పడుకోబెట్టి పొద్దుట పంపించండి వాడిని" సిగరెట్టు నుసి యాష్‌ట్రేలో విదిలిస్తూ నెమ్మదిగా అన్నాడు శేఖర్.

మాధురి సహనం హద్దులు దాటింది.

"ఏయ్ మిష్టర్! ఏం మాట్లాడుతున్నారో తెలుస్తోందా?" అంది గట్టిగా గద్దిస్తూ.

ఆమె కంఠంలోని తీవ్రతకి కిరీటి అదిరిపడ్డాడు.

శేఖర్‌మాత్రం తొణక్కుండా "ఎందుకంతకోపం ఉన్నమాటంటే?" అన్నాడు.

శేఖర్‌ని తినేసేలా చూసింది మాధురి.

"వాడసలే పిరికి సన్యాసి. తీరా మిమ్మల్ని ఇంటిదగ్గర దిగబెట్టాక వెళ్ళిరండి అని మీరంటే ఒక్కడూ వెనక్కి తిరిగి రాలేడు. సాయంలేకపోతే గుండెపగిలి చస్తాడు. అందుకే నేనూ వస్తానన్నాను. లేదా రాత్రికి అక్కడ వుంచేసి పొద్దున్న పంపించమన్నాను. ఇందులో మీరేదో లేనిపోని అర్థాన్ని ఊహించుకొని కోపం తెచ్చుకుంటున్నారు." అన్నాడు శేఖర్. "నిజంగా?" అన్నట్లు కిరీటికేసి చూసింది. కిరీటి తల దించేశాడు. మాధురి ముసిముసి నవ్వులు నవ్వుతూ "అయితే మీ ఫ్రెండ్‌ని ప్రొద్దుట పంపిస్తానులెండి" అంది శేఖర్‌తో.

7

"రండి, లోపలికి రండి" అంది మాధురి. ఆ మాటలో లక్ష ఆహ్వానాల్నీ కోటి కోరికల్నీ ద్యోతకంచేస్తూ.

"ఎందుకండీ, ఒక్కణ్ణీ వెళ్ళిపోగలను" అన్నాడు కిరీటి మొహమాటపడుతూ.

"ఆ! మీధైర్యం గురించి శేఖర్ చెప్పారుగా? బెట్టుచెయ్యకరండి. పొద్దున్న వెళుదురుగాని. పైగా మాడాడీ కూడా ఊళ్లోలేరు. ఏదో అర్జంటుగా టెలిగ్రాంవస్తే ఊరు వెళ్ళారు. నే నొక్కత్తెనీ ఉండాలి ఇంత ఇంట్లోనూ."

ఆమె ముఖంలో కనిపించిన ఆప్యాయతనీ, ఒక్కత్తే ఉండలేక పడుతూన్న భయాన్నిచూసి కాదనలేకపోయాడు కిరీటి. అన్నీ టేబిల్ మీద పెట్టేసి ఇంటికి వెళ్ళమంది బట్లర్‌ని. వీధితలుపు గడియవేసి హాలులో పక్క వేసుకోమని పురమాయించింది నౌఖరుకి. తను బట్టలు మార్చుకొని, కిరీటికోసం అని చాకల్దితెచ్చిన పంచె ఒకటి ఇచ్చింది.

డిన్నర్ టేబిల్‌దగ్గర కూర్చుని తనచేత్తో వడ్డిస్తూ, నవ్వుతూ కబుర్లు చెబుతూ కడుపునిండా భోజనంపెట్టింది కిరీటికి. టేబిల్ దగ్గర్నుంచి లేస్తూ, "అబ్బో ..రోజూ ఇలా తిన్నానంటే ఇంకవేరే అడగక్కర్లేదు ఆరునెలలు తిరక్కుండా పొట్ట చుట్టుకొలత అరడుగులు మించిపోతుంది" అన్నాడు కిరీటి.

"అబ్బ! గొప్ప! ఏం తిన్నారని? స్వీట్సు ఆ మట్టునే ఉండిపోయాయి, గిన్నెలో పాయసం కదల్నేలేదు" అంది మాధురి విషూరంగా.

"చాల్లెండి ఇప్పటికే నామీద ఓవర్‌లోడ్ కేసు పెట్టొచ్చు ఏ బ్రేక్ ఇనస్పెక్టరేనా

చూశాడంటే'' అన్నాడు కిరీటి అటూ ఇటూ పచార్లుచేస్తూ, అతని మాటలు వింటుంటే మాధురికి నవ్వువచ్చి పొలమారింది. నడినెత్తిని అరిచేత్తో అదుముకుంటూ ''ఊహూ! ఒంటరిగావుంటే మీరు కబుర్లు బాగా చేప్తారే! పదిమందిలోనూ బుద్ధిమంతుడిలా ఉంటే ఇంకా ఏమిటో అనుకున్నాను!'' అంది మాధురి. కిరీటి తబ్బిబ్బు పడ్డాడు. బుద్ధిమంతుని. తనానికి లోటువచ్చేమాట ఇప్పుడేం అన్నానా అని ఆలోచించసాగాడు. కంటిచివర నుంచి అతనికేసి కొంటెగా చూస్తూ, ''ఏమిటి ఆలోచిస్తున్నారు? నిద్రవస్తోందా? మేడ మీద ముందువరండాలో పక్క వేయించాను వెళ్ళిపడుకోండి'' అంది మాధురి.

''అబ్బే-ఇంకా నిద్దర రావడంలేదు'' అందాం అనుకున్నాడు. కాని అలా అంటే తను బుద్ధిమంతుడు కాదని ఆమె ఎక్కడ అనుకుంటుందో అనే భయంతో ''అలాగే నండి.'' అని వినయంగా అంటూ, మేడమీదకి వెళ్ళిపోయాడు కిరీటి.

''నిజంగా బుద్ధావతారమే! లేకపోతే ఏమిటి? 'అప్పుడే నిద్దర రావడంలేదు. కాస్సేపు మీకు సాయం కూర్చుంటాను. ఏకంగా ఇద్దరం ఒకమాటే మేడమీదకి వెళదాం' అనొద్దూ? . ఇందాకా భోజనం వడ్డిస్తూన్నప్పుడూ అంతే. 'మీరు కూడా కూర్చోండి కలిసి తిందాం' అంటారేమో అని యెదురుచూస్తే-అబ్బే-ఆ సరదా ఏంలేదు. తలవంచుకొని యేదో తప్పని సరిగా నాలుగు మెతుకులు నోట్లో వేసుకున్నారు. ఇలాంటి ముడిసరుకుని యెంత రిపేరు చెయ్యాలో యేమో, కావలసిన రూపంలోకి మార్చుకోవా నికి'' అనుకొంది మాధురి.

కాని, గ్లాసుతో పాలు తీసుకుని పైకి వెళ్లేటప్పటికి, తను భయపడ్డట్టు కాళ్ళ దగ్గర్నుంచి తల దాకా ముసుగుతన్ని గుర్రుపెట్టి నిద్రపోవడంలేదు సరికదా, గుండెల మీద పుస్తకం ఆన్చుకొని, తలాపు దిక్కున ఉన్న స్టాండ్ లైటు వెలుగులో, తన ఫిజియాలజీ పుస్తకం తాలూకు పేజీలు తిప్పుతున్నాడు కిరీటి.

హమ్మయ్య ఫరవాలేదు అనుకొంది.

ప్రక్కనున్న టేబిల్ మీద చప్పుడయేలా గ్లాసు పెట్టింది. ఒక్క నిముషం అక్కడే వేచి ఉండి కిరీటిని నిండుగా చూసి నవ్వుకుంది. కాస్సేపు ఆగి, కావాలని గొంతు సవరించుకొని దగ్గింది.

ఉహుఁ! కిరీటిలో చలనం ఏం కన్పించలేదు.

''ఆ పుస్తకం అంత ఆసక్తికరంగా ఉందా?'' అంది మాధురి. కిరీటి తలెత్తి ''ఆ...ఆ...'' అని మళ్లీ పుస్తకం చూడడం ప్రారంభించాడు.

''ఎదురుగుండా మాట్లాడడానికి మనుష్యులు లేనప్పుడు కదా, ప్రాణంలేని ఆ పుస్తకాలతో కాలక్షేపం చెయ్యడం'' అంది.

కిరీటి జవాబు చెప్పలేదు

''కాస్సేపు ఏదైనా మాట్లాడండి, ఆ పుస్తకం పక్కని పడేసి'' అంది విసుగ్గా.

ఆనమాలు కోసం పుస్తకంలోంచి వేలు తియ్యకుండా, దాన్ని మూసి చేత్తోపట్టు కుంటూ ''ఏవిటి? కబుర్లా? ఏవున్నాయి?'' అంటూ మళ్లీ పుస్తకం తెరవబోయాడు కిరీటి.

"మీరలా పుస్తకంలో తలదూర్చి కూర్చుంటే యెదురుగుండా నేనెందుకు? నేనూ హాయి హాయిగా పడుకుంటాను" అంది మాధురి బెదిరింపుగా.

"రైట్! అలా చెయ్యండి" అందాం అనుకున్నాడు. కాని ఆమె ముఖం చూసేసరికి తడబడుతూ "అబ్బెబ్బే వద్దు. వద్దు" అన్నాడు కిరీటి.

మాధురి నవ్వుతూ "మరయితే యేమైనా కబుర్లు చెప్పండి"అంది, పక్కనున్న పడక కుర్చీ లాక్కుని కూర్చుంటూ.

"కబుర్లా! కబుర్లకేం ఉన్నాయి? తెల్లారితే మన రేడియో నాటిక రికార్డింగు! ఈ సిటీ బస్సులూ అవీ మనకి సరిగ్గా దొరుకుతాయో దొరకవో, ఒక గంట ముందే బయలు దేరడం మంచిది. లేకపోతే మా వీర్రాజు ఆటో రిక్షాలో ఒకళ్లు వెళితే, ఇంకో దాంట్లో తక్కిన ఇద్దరూ వెళ్లొచ్చు. పాపం వాడివాళ ఇలా ఆటో రిక్షా నడుపుకోవలసి వచ్చింది కాని, ఏ ఉద్యోగంలోనైనా చేరి ఉంటేనా, ఈపాటికి పై ఆఫీసరుని తమాషాచేసి ప్రమోషన్లమీద ప్రమోషన్లు సంపాదించి ఉండును అంతకంటే వాడి తెలివి బిజినెస్‌లో ..."

"చాల్లెండి!"

ఆ కేకకి అదిరిపడి కిరీటి చేత్తో నోరు మూసుకున్నాడు. మాధురి అతనికేసి కోపంగా చూస్తూ "ఏవిటండీ! కబుర్లు చెప్పండీ అంటే ఇవా? నాలుగు నవ్వొచ్చేవో, సరదాగ ఉండేవో చెప్పాలి కాని బస్సులూ, రిక్షాలూ, ప్రమోషన్లూనా? ఎప్పుడేం మాట్లాడాలో తెలియదేవిటండీ మళ్లీ యెమ్మే చదువుతున్నారు!" అంది.

దాంతో కిరీటికీ కోపం వచ్చింది 'ఎమ్మే చదివితే మాత్రం మాట్లాడ్డం తెలియాలని ఉందా? మెడిసన్ చదువుతున్న వాళ్ళందరికీ చాపలల్లడం వచ్చునా అంటే యెలా ఉంటుంది? ఈ మెడిసన్, ఇంజనీరింగ్ చదివే వాళ్ళందరికీ ఎమ్మే వాళ్ళంటే లోకువ. ఆ శేఖర్‌గాడికీ అంతే. మాట్లాడితే తీసి పారేస్తూ ఉంటాడు. ప్రొద్దుటే రూంకి వెళ్ళగానే మరిచి పోకుండా రెండు తన్నాలి వాడిని. అప్పుడు కాని వాడికీ వాడితోపాటు మెడిసన్ చదివే వాళ్ళందరికీ బుద్ధిరాదు...మరీ యెందుకెందుకని పోనిస్తూంటేనూ '

"ఏమిటలా ముఖం అంతా ఎర్రబడిపోయింది. కోపం వచ్చిందా?" అంది మాధురి అనునయంగా. మనస్సులో లేచిన భావాన్ని పైకిరాకుండా దాచుకోలేనందుకు సిగ్గుపడి "లేదు లేదు... అబ్బే. ఉహూ—భలేవారే! కోపం ఎందుకు?" అన్నాడు కిరీటి తడబడుతూ.

"నవ్వొచ్చే కబుర్లు నాలుగు చెప్పండీ" అంది మాధురి గునుస్తూ.

"నాకేంవచ్చు?...కావలిస్తే తెనాలిరామకృష్ణుని కథలు చెప్తాను...చెప్పనా?"

"ఏ అక్కర్లేదుకాని...మీ క్లాసులో అమ్మాయిలు ఎంతమంది వున్నారు?"

"ఉంటారు. ఓ డజనుమందిదాకా."

"అంతమందే!...అందులో ఎవరేనా అందమైన వాళ్ళున్నారా?"

"అందం అంటే...ఖరీదైన బట్టలు కట్టుకుంటారు..... పౌడర్లకీ లిప్‌స్టిక్‌లకీ

ఇంక లో టుండదనుకోండి...కొందరు ఒక జడా కొందరు రెండు జడలూ వేసుకుంటారు. మూడు జడలు వేసుకున్న వాళ్లెవర్నీ చూడలేదు. ఆ...కొందరు, గూనివాళ్ళలా వంగి నడిస్తే, కొందరు ఓ కాలు పొట్టిగా ఉన్నట్లు కుంటుతూ నడుస్తారు...ఇకపోతే...''

వస్తున్న నవ్వుని ఆపుకొని ''ఊరుకోండి!...భలే కొంటెగా మాట్లాడతారే!... ఇదంతా అందమా?'' అంది మాధురి చిరుకోపం నటిస్తూ. ''అందంగా వున్నాం అనుకొనేకదా ఇదంతా మరి! కాకపోతే? '' నవ్వుతూ అన్నాడు కిరీటి.

''ఇప్పుడు నేను వున్నాననుకోండి...మీ కంటికి ఎలా కనిపిస్తున్నాను?''— ఇలా అడుగుతున్నప్పుడు వైట్ కాంతిపడి మాధురి కళ్ళు మెరిశాయి.

ఆమె సిగ్గుతో ముడుచుకుపోతూంటే, పాదాలదగ్గరనుంచి తలదాకా పరిశీలనగా ఆమెని చూసి ''మీకేం! అజంతా శిల్పసుందరిలా వున్నారు'' అన్నాడు కిరీటి.

మాధురి హృదయం ఝల్లుమంది. ఆనందంతో వణికిపోతూన్న కంఠాన్ని అదుపులోకి తెచ్చుకుంటూ, సిగ్గుతో తలవంచుకొని ''మీ క్లాస్‌మేట్స్‌లో ఎవరేనా నా కంటే అందంగా ''—ఆ వాక్యాన్ని ఓర చూపుతో పూర్తిచేసింది.

కిరీటి సమాధానం చెప్పలేదు.

అతను రహీమని సమాధానం చెప్పాలనీ, ఆ చెప్పడం కూడా 'మీ కాలిగోటికి సరిపడే వాళ్లెవరూ లేరని'' ఖచ్చితంగా చెప్పెయ్యాలనీ ఆమె కోరిక. తను ఆశించిన ఆ సమాధానాన్ని చెప్పడానికి ఇంత ఆలశ్యం ఎందుకబ్బా!

ఒకటి రెండు మూడు...

అయిదు నిముషాలు గడిచినా అతని దగ్గర్నుంచి సమాధానం రాలేదు. ఇంక వుండబట్టలేక తలెత్తి అతణ్ణి చూసింది చూస్తే ?

అతను రెప్పవాల్చక తననే పరిశీలిస్తున్నాడు.

ఆ చూపులో, కోటికోట్ల యుగాలనుండి పురుషుడు స్త్రీ సౌందర్యాన్ని ఆరాధిస్తూన్న వివశత్వం, కాంతివంతమైన చైతన్యరూపాన్ని కళ్ళతో త్రాగేయాలనే గాఢమైన కాంక్ష—

కిరీటి చూపులు చంద్రకిరణాల్లా వచ్చి తన శరీరాన్నంతా తాకడంతో, నవమల్లికలా నిలువెల్లా పులకించిపోయిందె మాధురి. అక్కడ ఒక్క క్షణం నిలబడలేక, ఆనందంతో వణికిపో తూ తన పడకగదిలోకి పరిగెట్టింది

ఆ తర్వాత అరగంటకి కాని ఆమె స్థిమితపడలేదు—తలమునకలుగా చుట్టబెట్టేసిన సిగ్గు ఆమెని విడిపోలేదు. అరగంటయ్యాక జ్ఞాపకం వచ్చింది టేబిల్‌మీద గ్లాసు పెట్టేసి వచ్చేశానన్న సంగతి. ఆయన చూసుకుంటారో లేదో! పాల సంగతి జ్ఞాపకంలేక నిద్రపోయినా పోవచ్చు- ఏం చెప్పం? ఉత్త చలిమిడీ, పెసరపప్పేను' నవ్వుకుంది.

లేచి వరండాలోకి వచ్చింది.

లైటు వెలుగుతూనే వుంది. కిరీటి ఇంకా దీక్షగా చదువుతూనే వున్నాడు ఫిజియాలజీ పేజీలు తిప్పుతూ.

"చాలా లేటయింది. ఇంక పడుకోకూడదూ?" సన్నగా తలుపు వెనకనుంచి అంది మాధురి.

కిరీటి ఉలిక్కి పడ్డాడు. అంతలోనే సర్దుకుని, ఏం వినిపించనట్లు మళ్ళీ చదువుతున్నాడు.

'మిమ్మల్నే' మరికాస్త దగ్గరగా వచ్చింది మాధురి.

ఇందాకా ఆమెని వళ్ళంతా కళ్ళుచేసుకుని చూసినందుకు, తప్పుచేసినవాడిలా సిగ్గుపడుతూ, తలఎత్తి ఆమెకి సమాధానం చెప్పలేక, పుస్తకంమీంచి దృష్టిమరల్చకుండా "అలాగేలెండి నాకు ఇంకా నిద్దర రావడంలేదు" అన్నాడు కిరీటి.

ఏదో చిలిపిప్రశ్న వెయ్యాలని నోటివాకావచ్చీ కూడా ఆగిపోయింది మాధురి. కాస్సేపు ఉండి "మీరింకా చదివారంటే లైటార్పేస్తానంతే" అంది బెదిరిస్తూ. వెంటనే కిరీటి కంగారుగా "ఆ పనిమాత్రం చెయ్యకండి మీకు పుణ్యం ఉంటుంది. నా కసలే చీకటి అంటే భయం" అన్నాడు.

శబ్దం రాకుండా నవ్వుకుంది మాధురి.

"మరయితే కళ్ళజోడు తీసేసి నిద్రపోండి "

"పడుకున్నప్పుడు కూడా అప్పుడప్పుడు కళ్ళజోడుతోటే నిద్రపోతానండీ."

వచ్చేనవ్వు ఆపుకొంటూ "ఏం? కలలో ఏమైనా చదవాల్సి వస్తుందనా?" అంది మాధురి

"అని కాదనుకోండి ."

"మారాం చెయ్యక నిద్రపోదురూ" అంటూ చొరవచేసి, వనువుగా దగ్గరికి వచ్చి, వెనకనుంచి సుతారంగా రెండుచేతుల్తోటీ కళ్లజోడు తీసేసింది.

"ఏవండీ ...ఏవండీ." అంటూ కిరీటిలేచి ఆమెవెనకాల పడ్డాడు

మాధురి కిలకిలా నవ్వుతూ అతణ్ణి మంచంచుట్టూ తిప్పి, ఆ వరండాలో ఉన్న స్తంభాలన్నింటికీ ప్రదక్షిణం చేయించి, చిక్కినట్లే చిక్కి తప్పించుకుంటూ, పేరాపెట్‌వాల్‌ని ఆనుకొని కిందికి వీధిలోకి ఆ కళ్ళజోడుని జారవిడవబోయింది. కిరీటి గాభరా పడిపోతూ, ఆమె మీదుగా పేరాపెట్‌వాల్ పైకివంగి, ఆమె చేతిలో స్పెక్ట్స్‌ని లాక్కోబోయాడు. ఎవరేనా చూస్తే మాధురిని కిరీటి కౌగలించుకోబోతున్నట్లుంది ఆ దృశ్యం. సరిగ్గా ఆ సమయంలో, ఆవీధిలోకి టర్న్ తిరిగిన టాక్సీ తాలూకు హెడ్‌లైట్ల కాంతి, మేడపైకి వాళ్లిద్దరి మీదకీ, ఫోకస్ అయింది.

హఠాత్తుగా మీదపడిన ఆ వెలుగుకి, కిరీటి మాధురీ ఇద్దరూ అప్రతిభులై ఆ మట్టునే నిలబడిపోయారు.

టాక్సీ వాళ్లింటిముందే ఆగడం, అందులోంచి జగత్పతిరావూ, మెడనుంచి పిక్కలదాకా పెద్ద కాశ్మీరు శాలువా కప్పుకున్న మరో గెడ్డపాయనా దిగడం, దిగుతూనే

జగత్పతిరావు గుడ్లురిమి పైకిచూసి, టాక్సీడ్రైవరుకి డబ్బిచ్చి పంపించేసి నౌఖరు తలుపు తెరిచీ తెరవడంతోనే విసురుగా మేడమీదకి వచ్చేయ్యడం ఇవన్నీ ఒక్కక్షణంలో జరిగి పోయాయి. రావు వెనకాలే గెడ్డం ఉన్న ఆ స్వామీజీ కూడా మేడమీద వరండాలోకి వచ్చేసి క్రీనీడలో నిలబడ్డారు.

గుడ్లప్పగించి తెల్లబోయి చూస్తూన్న కిరీటినీ మాధురినీ గుడ్లురిమి చూశాడు జగత్పతిరావు.

అతని కళ్ళు ఖణఖణలాడుతున్నాయి.

పెదిమలు కోపంతో వణుకుతున్నాయి.

ఆవేశంతో ఊగిపోతున్నాడు

"యూ! .. గెటవుట్!!" మృత్యువులా అరిచాడు. ఆ కేకకి కిరీటి గుండె ఆగినట్లయింది. చేతిలోవున్న కళ్ళజోడు నేలమీద పడిపోయింది.

"డాడీ!" అంటూ మాధురి వచ్చి రావుని అల్లుకోబోయింది. రావు ఆమెని పక్కకితోసేసి కిరీటివేపు తిరిగి "ఊ వెళ్ళిపో ఇక్కడనుంచి, లేకపోతే ." పళ్ళు పటపటా కొరికాడు.

"అ ది కా దండీ" కిరీటి మాటలు గొంతులోనే ఉండిపోయాయి.

"కిరీటీ!" బిల్డింగ్ అంతా మారుమ్రోగింది ఆ కేకకి.

నేలమీదకి వంగికళ్ళజోడు తీసుకుని నెమ్మదిగా అడుగులువేస్తూ బయలుదేరాడు కిరీటి.

"చీకట్లో ఆయన ఒక్కరూ వెళ్ళలేరు డాడి " దావాపు ఏడుస్తూ అరిచింది మాధురి.

జగత్పతిరావు ఏం మాట్లాడలేదు.

"ఈ అర్ధరాత్రివేళ నిర్దాక్షిణ్యంగా ఆయన్ని పంపించేస్తే నేను ఊరుకోను" పిచ్చి ఆవేశంతో అరిచింది మాధురి.

"మాధురీ!"

మాధురి భయపడి వెనక్కి తగ్గింది.

స్తంభానికి ఆనుకొని నిర్జీవంగా నిలబడిపోయింది.

"ఊ ." గద్దించాడు జగత్పతిరావు కిరీటిని.

క్రీనీడలో నిల్చుని ఉన్న బావాజీ యేదో చెప్పబోయాడు. ఆవేశంతో ఊగిపోతూన్న జగత్పతిరావు ఇప్పుడు యెవరి మాటనీ వినిపించుకొనే స్థితిలోలేడు. కిరీటిని కళ్ళతో దహించివేస్తూ నిలబడ్డాడు.

ఓ పక్క భయంకరమైన జగత్పతిరావు కోపాన్ని చూసి ఒళ్ళంతా వణికిపోతూంటే, మరో ప్రక్క 'గెటవుట్' అన్నమాట అనిపించుకున్నందుకు పౌరుషంతో మనస్సు మండిపోతూంటే, అవమానంతోనూ కోపంతోనూ హృదయం అంతా క్రుంగి

పోతూంటే, తన స్థితి తనకే అర్థంకాని ఒక అయోమయ స్థితిలో అచేతనంగా ఒక్క-క్షణం ఉండి పోయాడు కిరీటి.

ఆ తర్వాత దీర్ఘంగా శ్వాసవదిలి, భారంగా అడుగులు వేసుకుంటూ అక్కడ నుంచి కదిలాడు.

తలవంచుకొని అలా చీకట్లో వెళ్ళిపోతూన్న కిరీటిని చూసేసరికి, మాధురికి ఆపుకోలేనంత దుఃఖం వచ్చింది. తన నిస్సహాయ స్థితికి తనమీద తనకే కోపంవచ్చి మౌనంగా ఏడుస్తూ ఆ మట్టునే కూలబడి పోయింది.

పౌరుషం, కోపం, అవమానం, వీటితో ఒళ్లు తెలియకుండా, ఏదో ఒక పిచ్చి తెగింపుతో, చీకటి అనే సంగతే మరిచిపోయి, అంధకారాన్ని చీల్చుకుంటూ తన రూం వైపు వెళ్లిపోయాడు కిరీటి.

గుండెలు అవిసేలా మాధురి యేడుస్తూనే ఉంది.

జ్వాలల్లా మండుతూన్న ఆలోచనలతో జగత్పతిరావు ఆ మట్టుని నిలబడే ఉన్నాడు.

ఏమీతోచక బావాజీ ఆ వరండాలో అటూ ఇటూ పచార్లు చేస్తూనే ఉన్నాడు.

దీపాలు వెలుగుతూనే ఉన్నాయి.

తెల్లవారింది! పాపం. కిరీటి ఒక్కడూ ఆరాత్రి రూంకి యెలా చేరుకున్నాడో. ఏమో పీకట్లో!

8

"తనతో తీసికెళ్తే తీసి కెళ్ళాల్సిందే తప్ప ఇంకెవ్వరితోటీ యెక్కడికీ పంపించడే మావయ్య!" ఇలా మనస్సులో అనుకున్నాను అనుకొంది రాణీ కాని పక్క-పక్కనే నడుస్తూన్న వీర్రాజు పకపకా నవ్వి "మరయితే ఇవాళ నాతో యెందుకు పంపించినట్టు?" అంటూ నవ్వుతూ తన కళ్ళల్లోకి చూసేసరికి అర్థమైంది రాణీకి, తను ఆ మాటలు పైకే అన్నాను అన్న సంగతి. నాలిక కరుచుకుంది. వీర్రాజు ముఖంలోకి చూడలేకపోయింది. రాణీ సిగ్గుచూసేసరికి వీర్రాజుకి ముచ్చటేసింది. "ఎంత ముద్దరాలు! ఇటువంటి అమాయకురాలినా తను వేషం మార్చి మోసం చేస్తూన్నది? తను నిజంగా తెలుగు యెమ్మే చదవడం లేదనీ, ఆటో రిక్షా నడుపుకుంటూ పొట్ట పోషించుకుంటూన్న ఒక దురదృష్టవంతుడిని అనీ చెప్పేస్తే? "

"ఏమండీ "-ఎంతో ఆప్యాయతతో వీణలా పలికిన రాణీ కంఠం వినేసరికి ముగ్ధుడయిపోయాడు వీర్రాజు. తనలో ఉవ్వెత్తుగా లేచిన సంతోష తరంగాల్ని అదుపులో పెట్టుకుంటూ, "అలా ఆడవాళ్ళు యెవర్ని పిలుస్తారో తెలుసా?" అన్నాడు నవ్వుతూ.

వెంటనే రాణీ ముఖంలో రంగులు మారాయి. గులాబీలు విరిసినట్లు అప్పటి

దాకా అందంగా కనిపించిన ఆ చెక్కిళ్లు, కోపంతో యెర్రబారాయి. కళ్లు పెద్దవిచేసి వీర్రాజుకేసి కోపంగా చూసింది.

ఇంతలో ఈ మార్పేమిటి, ఈ కాళికా రూపం ఏవిటి. చెప్మా అని గాభరాపడి పోయాడు వీర్రాజు. వెంటనే తడబడుతూ "అంటే . నా అభిప్రాయం యేమిటంటే." అంటూ నీళ్లు నమలసాగాడు.

"ఇదిగో చూడబ్బాయ్ చనువుగా ఉంటున్నానని మరోలా అనుకుంటున్నావేమో . నా మనస్సుకి నచ్చాలంటే యెలా ఉండాలో తెల్సా నువ్వు?"

"మళ్లీ ఏ కరువు పెట్టకు మహాతల్లీ! నాకు తెలుసు-అయిదున్నర అడుగుల యెత్తూ, నూట యేభై పౌన్ల బరువూ, ముప్పై ఎ, ముప్పై అయిదు ఛాతీ-నీకు గామా లాంటి రాక్షసుడు తప్ప నాలాంటి బక్క జీవి ఓ పట్టాన నచ్చడు. అందుకేగా ఈ అవస్థంతా" అనుకున్నాడు వీర్రాజు మనస్సులో.

వీర్రాజు మనస్సులో మాటవింది కాబోలు, తనకి నచ్చే వరుడియొక్క వివరాలు మళ్ళీ చెప్పడం మొదలెట్టలేదు రాణీ. కాని మౌనంగా తలవంచుకొని నిలబడిఉన్న వీర్రాజుకేసి చూస్తూ ఉండిపోయింది.

"తను తొందరపడి అనేసిన మాటలకి ఏమనుకున్నాడో! సాపం బాధపడుతున్నాడో ఏమో-నిజమే మరి పాతికేళ్లు వచ్చిన యువకుణ్ణి పట్టుకుని మొహంమీద "ఇదిగో చూడబ్బాయ్' అంటూ చంటికుర్రాణ్ణి విదిలించి పారేసినట్లు పారేస్తే ఎవరేనా చిన్నబుచ్చుకుంటారు. అందులో అలా అవమానించిన వ్యక్తి పద్దెనిమిది ఇరవై యేళ్ళ అమ్మాయి అయితే మరీను. తను నిజంగానే తొందరపడింది, కోపంతో అనేసింది. నిజానికి తనకి కోపం రావలసినంత మాట అతడేం అన్నాడని? 'ఏవండీ!' అని ఆడది ఎవర్ని పిలుస్తుందో తెలుసా? అన్నాడు. ఆ మాత్రానికే తను వళ్ళంతా చేసేసుకొని శివం ఎక్కిపోవాలా!—తన చేత అలా పిలిపించుకొనే వ్యక్తి రావాలనీ. త్వరలో వస్తాడనీ తనూ అనుకుంటోందిగా? ఎంత గాఢంగా ఎదురుచూస్తోంది కూడా! తను మనస్సులో అనుకున్న మాటనే ఇతను పైకి అన్నాడు. అందులో తప్పేం ఉంది?

ఇలా తనలో తను వితర్కించుకొనేసరికి రాణికి వీర్రాజుమీద తాత్కాలికంగా వచ్చిన కోపం, గాలి వేసిన మేఘంలా ఎక్కడి దక్కడ చెల్లాచెదరై పోయింది. తిరిగి ముఖం ప్రసన్నంగా తేటగా హాయిగా మారిపోయింది. పెదవులమీద చిరునవ్వు, చోటు చేసుకుంది. అలా నవ్వుతూనే వీర్రాజుకేసి చూసింది రాణి. వీర్రాజు ఎటో చూస్తూ ఆలోచిస్తూన్నాడు. తన మాటలవల్ల అతని మనస్సు గాయం అయిందో ఏమో-అతను ఇంకా బాధపడుతున్నాడు కాబోలు. రాణి ఇంక ఒక్క క్షణం ఆలస్యం చెయ్యకుండా "ఏవండీ. అయిందేదో అయింది. ఇంక దానిగురించి మరిచిపోండి" అంటూ జాలిగా వీర్రాజువైపు చూసింది. వీర్రాజు దీర్ఘంగా నిట్టూర్చాడు. "మీరింకా మనస్సులో మధనపడుతున్నారు. నామీద కోపం వచ్చిందా?" అంది బేలగా.

వీర్రాజు తల అడ్డంగా ఊపి "నా మాట అలా ఉంచు, అసలు సంగతి తెలిస్తే నామీద కోపం వస్తుంది" అన్నాడు తప్పుచేసినవాడిలా తలవంచుకుంటూ. వినయంగా, పెద్దమనిషిలా ప్రవర్తిస్తూన్న వీర్రాజుని చూసేసరికి రాణీకి అతనంటె ఎంతో గౌరవం ఏర్పడింది. తను అనవసరంగా అతని మనస్సు నొప్పించినందుకు బాధపడింది. మనిషి చాలా మంచివాడు. మర్యాదస్తుడు. తమాషాగా సరదాగా మాట్లాడతాడు. అన్నీ బాగానే ఉన్నాయి. కానయితే మనిషి బాగా పొట్టి, సన్నం. లేకపోతే మావయ్య కోరిక ప్రకారం ఇతణ్ణి పెళ్ళిచేసుకోడానికి తనకి అభ్యంతరం ఏమిటి? వీర్రాజుని చూసిన కొలదీ అతనిమీద అభిమానం పెరగసాగింది రాణీకి.

"నా అసలు సంగతి తెలిస్తే నీకు కోపం వస్తుందా?" మళ్ళీ అడిగాడు వీర్రాజు.

"అలా ఎందుకు అనుకోవడం మీరు? రాదు. ఒక్కనాటికి రాదు" అంది రాణీ, వీర్రాజు మంచితనాన్ని మనస్సులో మననం చేసుకుంటూ.

"నాపేరు ఏవిటనుకుంటున్నావు?"

"కి. రీ—టి!"

"కాకపోతే?"

"కాకపోతే కృష్ణుడు, రాముడు, సుబ్బారావు, సూర్యం, ఎవ్వైతేనేం? కావలసింది మనిషికాని, పేరు కాదుగా?"

'హమ్మయ్య!' అనుకున్నాడు వీర్రాజు. రాణీ మాటలతో అతని మనస్సు కొంత తేలికపడింది.

"నేను ఏం చదువుకుంటున్నానని నీ అభిప్రాయం?"

"తెలుగు ఎం. ఏ. అని మీరేగా చెప్పారు?"

"అది కాదనుకో. అప్పుడు?"

"అయితే ఏం? ఏదో ఒక చదువు. అంతా ఆ తెలుగు ఎం. ఏ యే చదవాలని ఏం ఉంది? మా మావయ్యలాంటి వాళ్ళ కెవరికేనా ఉంటే ఉండొచ్చు ఆ చాదస్తం."

'సరే.' తృప్తిగా నిట్టూర్చాడు వీర్రాజు.

"నేను ప్రస్తుతం చదువు మానేశాను."

"ఆ!" అన్నట్లు ఆశ్చర్యంగా చూసింది రాణి "అంతేకాదు. రోజు గడవక ఆటోరిక్షా నడుపుతున్నాను."

"ఆ టో . రి . క్షా!"—రాణీకి చటుక్కున జ్ఞాపకం వచ్చింది. అవును ఇతణ్ణి ఎక్కడో చూసిన జ్ఞాపకం అనుకుంటోంది ఇన్నాళ్ళూ. తనకి ఆటోరిక్షా కట్టాడు కమా రెండు మూడు సార్లు! అతనా ఇతను? ఆ గళ్ళ రుమాలూ, ఎగదువ్విన క్రాపూ, కాకిబట్టలూ ఏవయ్యాయి? ఈ పంచే, లాల్చీ, పక్క పాపిడి ఇదంతా ఏవిటి? ఈ వేషం ఎందుకు వేసినట్టు? ఇన్ని అబద్ధాలు ఎందుకు ఆడినట్టు? మావయ్యా, మావయ్యతోపాటు, తనూకూడా ఇతను యూనివర్సిటీలో చదువుకుంటూన్న తెలుగు ఎం. ఏ. అనుకున్నారు

కాని ఇలా ఆటోరిక్షా తొక్కేవాడు అనుకోలేదే! ఎందుకు చేసినట్లు ఈ మోసం ఇతను-?
రాణీ ఏక ఆలోచిస్తూ వీర్రాజుకేసి చూస్తూ వుండిపోయింది.

"అబద్ధాలు చెప్పి మోసం చేశానని కోపంకదూ?" ప్రాధేయపూర్వకంగా అన్నాడు వీర్రాజు.

రాణీ తడబడుతూ "అబ్బెబ్బె అదేంలేదు" అంది. మరెందుకలా మౌనంగా వుండిపోయావు?'' అన్నాడు వీర్రాజు.

''ఆహా . మీరెంత తమాషా అయిన మనిషా? ఎంత చిత్రంగా వేషం మార్చి నమ్మించారా అవి ఆశ్చర్యంగా చూస్తున్నాను'' అంది రాణీ.

''నిజంగా? అయితే నీకు నామీద కోపం లేదన్నమాట! థేంక్సు అయితే అలా వెళదాం వస్తావా? గేరేజీలోంచి బండితీసి, నిన్ను ఎక్కించి టేంక్ బండ్ మీదుగా అలా అలా తిప్పి తీసుకువస్తాను ఏం?''

రాణీ ఏం మాట్లాడలేదు.

''నాతో రావడానికి సంశయిస్తున్నావా? వీడు అబద్ధాలకోరు. వేషాలు మార్చే రకం. ఏం మోసం చేస్తాడో ఏమో అని తటపటాయిస్తున్నావు అవునా?''

''ఉహూ అబ్బే . కాదు ...అదేంకాదు.'' దాంతో ఇంక ఆమెకి అవకాశం ఇవ్వకుండా ''అయితే రా వెళదాం'' అంటూ రాణీని తీసుకుని మరికొంతదూరం నడిచి, తన షావుకారు దగ్గర బండి తీసుకుని, ఆ ఆటోరిక్షాలో రాణీని కూర్చోపెట్టి టాంక్ బండ్ వేపు పోనిచ్చాడు వీర్రాజు .....

ఆటోరిక్షా వీర్రాజుతోపాటు దిగి, అటూ ఇటూ అడుగులు వేస్తూన్న రాణీ శరీరాన్ని హాయిగా నిమురుతోంది, చల్లనిగాలి-

వీర్రాజు మాటలు నవ్వు తెప్పిస్తూ మనస్సుని గిలిగింతలు పెడుతున్నాయి.

హృదయం సుఖంగా తేలిగ్గా ఏ స్వర్గాలవైపో దూదిపింజలా మెత్తగా తేలిపోతోంది.

రాణీకి ఈ విచిత్రమైన అనుభూతి ఆనందంగా, హాయిగా, ఉన్నా, 'ఇతని శరీరం ఇంకా దృఢంగా బలంగా ఎత్తుగా ఉండి, తను కోరుకున్న రీతిగా ఉంటే ఎంత బాగుండేది?' అనే ఆలోచనవచ్చి, ఉండుండి మనస్సంతా వికలం కాసాగింది. ఈ తెలివి తేటలకీ, గడుసుదనానికీ మంచితనానికీ తోడు, మనిషి ఆకారంకూడా బాగా ఉంటేనా?... తియ్యగా ఆలోచించసాగింది రాణీ. వీర్రాజు యేదో చెప్పుకొని పోతూంటే పరధ్యానంగా ఊకొడుతోందే కాని, ఆమె ఆలోచనలన్నీ, వీర్రాజు చుట్టూనే తిరుగుతున్నాయి.

మాటల మధ్యలో వీర్రాజు వేసిన ప్రశ్నలకి రాణీ సమాధానం చెప్పక తబ్బిబ్బు పడడంతో, ఆమె దృష్టి ఎటో వుందని కనిపెట్టాడు అతను. కనిపెట్టి ''యేమిటి ఆలోచిస్తున్నావు?'' అన్నాడు. కనురెప్పవాల్చకుండా అతనికేసి చూస్తూ ''అదికాదు .. భగవంతుడు మీకే అందమైన శరీరాన్ని ఇస్తేనా. అంటూ వాక్యం పూర్తి చెయ్యబోయి. వెంటనే, తను పరధ్యానంగా అనబోయిన మాటకి సిగ్గుపడి, అంతటితో ఆగి

పోయింది రాణీ.

వాక్యం పూర్తి చెయ్యకపోయినా ఆమె భావం అర్థం అయిపోయింది వీర్రాజుకి. రాణీ మనస్సులో గాఢంగా నాటుకుపోయిన ఆ అభిప్రాయాన్ని ఎలాగైనా పోగొట్టా లనుకున్నాడు. అనుకొని, వాచీ చూసుకున్నాడు అయిదున్నర కావస్తోంది.

ఈ పాటికి శేఖర్ పబ్లిక్ గార్డెన్స్‌కి వస్తూ వుంటాడు!

"తాలింఖానాకి వెళదామా? అక్కడ మంచి మంచి వస్తాదులూ, గామాలూ, కుస్తీపడుతూ వుంటారు. నీకు అలాంటి వాళ్ళని చూడాలని మహా సరదా అను కుంటాను. యేం? వెళదామా?"

రాణీ సమాధానం చెప్పలేదు.

"రా-కూచో-రిక్షాలో" అన్నాడు వీర్రాజు.

ఆటోరిక్షా శక్రటరియేట్‌నుంచి అడ్డంగా రవీంద్ర భారతివైపు రాసాగింది. డౌన్ దిగుతూండగా అనుకొన్న ప్రకారం శేఖర్ కనిపించాడు. తెల్లకేన్వాస్ బూటూ, బనీనూ నిక్కరూ వేసుకుని, చేతిలో రేకెట్ తరవాయిగా టెన్నీసు ఆటగాడిలా దర్జాగా హుందాగా నడిచివెళుతున్నాడు.

అతణ్ణి చూడగానే వీర్రాజుకి ప్రాణం లేచివచ్చింది.

తను ఊహించిన రూపంలో, బలంగా ఎత్తుగా ఉన్న ఆ యువకుణ్ణి చూసేసరికి, రాణికీ ప్రాణం లేచివచ్చే వుండాలి. లేకపోతే రోడ్డు దాటుతూన్న శేఖర్‌మీదకి, ఆటో రిక్షా వేగంతో ఉరికినప్పుడు. అంతకంగారుగా కెవ్వుమని ఎందుకు అరుస్తుంది?

వీర్రాజు సడన్‌బ్రేక్ వేసి, ఆటో రిక్షా పక్కకితీసి. దిగడం, శేఖర్ తనమీదకి విసురుగా ఆటోరిక్షాని నడపబోయిన వాడెవడా అని కోపంతో వెనక్కి తిరిగి చూడడం రెండూ ఒక్కక్షణంలోనే జరిగిపోయాయి. వీర్రాజుని చూస్తూనే సంతోషంతో శేఖర్ అరవబోయాడు. వెంటనే వీర్రాజు కళ్ళతో సంజ్ఞచేసి "ఏమయ్యా? అలా ఇష్టంవచ్చి నట్లు రోడ్డుక్రాస్ చేస్తే ఎలా? ఇంకొంచెం ఉంటే ఆటోరిక్షా కిందపడివచ్చి ఉందువు" అన్నాడు దురుసుగా.

వీర్రాజు చేసిన సంజ్ఞని అర్థంచేసుకుని శేఖర్ మరింత కోపంతో "ఆటో రిక్షా తగలవలసింది చెబుదును" అన్నాడు.

"ఏవిటయ్యా నువ్వుచెప్పేది?" అంటూ మీదమీదకి వెళ్లాడు వీర్రాజు.

"అలా మీదమీదకివస్తే జాగ్రత్త!"

"ఏం చేస్తావేం?"

"ఏం చేస్తానా? . రెండుచేతుల్తోటీ నిన్నూ నీ రిక్షానీ కలిపి ఎత్తి అవతల పడేస్తాను."

రాణీ అతని మాటల్ని కుతూహలంగా వినసాగింది. 'మగాడంటే అలా బలంగా ధైర్యంగా ఉండాలి. నిజంగా అతను అన్నంతపనీ చేసినా చేస్తాడు' అనుకొంది. విశాల మైన శేఖర్ ఛాతినీ, బలమైన అతని బుజాల్నీ రెప్పవాల్చకుండా చూస్తూ.

"ఏవిటీ? పడేస్తావా? ముందు నిన్ను నేనే పడేస్తాను చూడు" అంటూ శేఖర్‌ని ఒక్కతోపు తోశాడు వీర్రాజు. తూలి పడబోయిన శేఖర్‌ని చూసి ఆశ్చర్యపోయింది రాణీ. "పైకి సన్నంగా ఉన్నా కిరీటి బలమైనవాడనే!" అనుకొంది. పడకుండా నిల ద్రొక్కుకొని శేఖర్ ముందుకి అడుగేశాడు.

ఇద్దరూ కాస్సేపు ఒకళ్ళ నొకళ్ళు తోసుకున్నారు. చుట్టూజనం పోగయ్యేసరికి. శేఖర్ చేతులు రెండూ వెనక్కి విరిచి పట్టుకుని "లావుగా బలంగా ఎత్తుగా ఉన్నాం కదా అని ఎగిరావంటే జాగ్రత్త! నీకంటే రెట్టింపు బలమైన వాళ్లని తన్ని తరిమేస్తాను ఏమనుకున్నావో-ఊరికే మాంసం కండా కాదు . ఎముకబలం ఉండాలి-తెలిసిందా ఎముక బలం! నాతో ఆట్టే గొడవపెట్టుకోక పో ఊ .పొమ్మంటూంటే!" అంటూ ఒక్క అదలింపు అదిలించి వదిలాడు వీర్రాజు. అతని రెండు చేతులూ-శేఖర్ మారుమాట్లాడ కుండా తలవంచుకొని వెనక్కి తిరిగి వెళ్ళిపోయాడు, వీర్రాజు చేసిన సంజ్ఞని అర్థం చేసుకుని.

"ఏమైంది అసలు?" అంటూ చుట్టూ మూగిన జనం వీర్రాజుని అడిగారు.

"ఆ ఏదో అయింది పోనిద్దురూ ." అంటూ చేతులు దులుపుకొని, నిర్ల క్ష్యంగా ఆటో రిక్షా ఎక్కి స్టార్ట్‌చేశాడు వీర్రాజు.

కళ్ళు ఇంత లేసిచేసి వీర్రాజుని ఆశ్చర్యంగా చూసింది రాణీ. ఆమె కళ్ళకి అతను ఒక వీరాధివీరుడులాగో, శాపగ్రస్తుడై పొట్టిగా సన్నని రూపంలో తిరిగి జన్మించిన ఏ భీమసేనుడులాగో కన్పించాడు. నిజమే. ఈయన అన్నట్లు ఎముక బలం ఉండాలి కాని ఊరికే లావుగా ఉంటే ఏం లాభం? ఇన్నాళ్ళూ తను యెంతో తప్పుగా ఊహిం చింది. బలంగా. గామాలా ఉన్నవాడే మనిషిలా కనిపించేవాడు తనకి ఇప్పటివరకూ, ఇప్పుడర్థం అయింది మనిషి రూపానికీ బలానికీ సంబంధంలేదని-ఇందాకటి వ్యక్తి యెంత బలంగా ఉన్నాడు! అయితే ఏం లాభం?

"దిగు" అని వీర్రాజు అనడంతో, రాణీ తన ఆలోచనలకి స్వస్తి చెప్పి, ఆటో రిక్షా దిగుతూ "ఏవిటి యిక్కడికి తీసుకువచ్చారు? తాలింఖానాకి వెళదాం అన్నారు కదూ?" అంది. ఎదురుగుండా ఉన్న అందమైన మొక్కల్నీ అల్లిబిల్లిగా అల్లుకున్న పొదరిండ్లనీ చూస్తూ.

ఆటోరిక్షాని పక్కని ఆపి, ఆమెకేసి చిలిపిగా చూసి, "ఆ .. ఆ . .ఇదోరకం తాలింఖానాలే! ఇక్కడ కుస్తీపట్టే ఇసుక స్థలాలు కావు, కులాసాగా కబుర్లు చెప్పుకొనే చక్కని 'లాన్స్' ఉంటాయి. దండేరో బస్కీలూ తీసే హారిజాంటల్ బార్స్ కనిపించవు. దర్జాగా కూర్చుని కబుర్లు చెప్పుకొనే సిమెంటు బెంచీలు దర్శనమిస్తాయి. ఈ తాలింఖా నాలో మనుష్యులు చెడుగుడు ఆడరు, చక్కగా చెట్టపట్టాలు వేసుకొని ఆడా మగా ఇంచక్కా తిరుగుతూ ఉంటారు" అన్నాడు వీర్రాజు,

"అవునవును ...ఇక్కడ ఆంజనేయ విగ్రహాలుండవు....మీలాంటి వీరాంజ నేయులు గస్తీ తిరుగుతూ ఉంటారు" అంది రాణీ వచ్చే నవ్వు ఆపుకొంటూ.

"కరెక్ట్! ఓ మాటు అంజనేయులు ఏం చేశాడో తెల్సా?"

"ఏం చేశాడేం?"-కనురెప్ప లాడిస్తూ తమాషాగా చూపింది రాణీ. "నీలాంటి సంజీవిని అమాంతం ఎత్తుకుని .."

"చాలు చాలు అంతటితో ఆపండి ...మీ ప్రత్యక్ష రామాయణాన్ని ఎవరైనా చూశారంటే సిగ్గు చేటు."

"చూస్తారనా నీ భయం? లేకపోతే అభ్యంతరం లేదన్నమాట!"

రాణీకి నవ్వు వచ్చింది. కాని వెంటనే కోపంగా ముఖంపెట్టి "మరీ చిలిపిగా మాట్లాడకండి. ఇంతవరకూ పెద్దమనిషికదా ఎందుకెందుకని ఊరుకున్నాను. ఇదే మరొకడైతేనా?" అంది.

"ఊ మరొకడైతే? ఏం చేసి ఉందువు?"

"ఏం చేద్దునా? ఏం చేద్దునంటే...రెండు దవడలమీదా మెత్తగా నాలుగంటించి ఉందును."

"అయితే-ప్లీజ్ .దయఉంచి నన్ను మరొకడిలా చూడ్దూ" అంటూ వీర్రాజు దగ్గరగావచ్చి, తన రెండు చెంపలూ ఆమె చేతులదగ్గరగా వచ్చేలా ఒంగున్నాడు.

పంటితో కింది పెదవి నొక్కి, వచ్చేనవ్వుని ఆపుకొంటూ "మీరిలా అల్లరిచేస్తే నేను వెళ్ళిపోతానంతే" అది రాణీ బుంగ మూతి పెట్టి.

"హమ్మమ్మ .ఆ పని మాత్రం చెయ్యకు, నీకు పుణ్యం ఉంటుంది" అంటూ లేచి మామూలుగా నిలబడ్డాడు వీర్రాజు.

"మరైతే అలా బెంచీమీద కూర్చుందాం నడవండి."

"ఇక్కడా? .నలుగురూ నడిచే ఈ చోటులోనా? అబ్బెబ్బె . లాభంలేదు."

"ఏం?"

"ఇక్కడ కూచుంటే నే నేదో చిలిపిమాట అనకా మానను, నువ్వు చేత్తో నా చెంపని సర్దకా మానవు. దాంతో దారిన పోయేవాళ్ళు అంతే మహ ముచ్చట పడిపోయి, "మా చెంపలుకూడా కాస్త సర్దండి ప్లీజ్!" అంటూ పెద్ద క్యూలో వచ్చి నిలబడి పోతారు, నీ ఆటోగ్రాఫ్ కోసం. నీకు చెడ్డ ఇబ్బంది అయిపోతుంది .. ఎందుకొచ్చింది దంతా! హాయిగా గుబురుగావున్న ఆ పొద దగ్గర కెళ్ళి కూచుందాం పద."

"అక్కడికా? ...ఆ మూలకి నేను రాను."

"ఏం? నేను కొంటెగా ప్రవర్తిస్తానని భయమా? నిన్ను తాకకుండా దూరంగా కూచుంటాను. సరా?"

రాణీ కోపంగా చూపింది. (సశేషం)

Edited and Published by V. Leelavathy Raghavaiah, 7-A, Sivaji Street, Madras-600 017 and Printed by D. Hanumantha Rao, at Kranti Press, 12, Francis Joseph Street, Madras-600 001.